Saeed's

# షైన్ ఇండియా



తెలుగు మాసపత్రిక


సంపుటి - 8 సంచిక - 3 ఆగస్ట్ - 2021 పేజీలు : 92 వెల : 35



చీఫ్ ఎడిటర్ :
సయ్యద్ రాజా (సయీద్)

మేనేజింగ్ డైరెక్టర్(ఫైనాన్స్) : షేక్ ఫారుక్ అహ్మద్

మేనేజింగ్ డైరెక్టర్(అడ్మిన్) : మహమ్మద్ ఫయాజ్ అలీ

సయీద్ పబ్లికేషన్స్ (OPERATIONS HEAD) : విజయ ప్రసాద్

అసోసియేట్ ఎడిటర్స్

షేక్ రియాజ్, అజయ్ బాబు, మునీర్ బాషా, పోలిశెట్టి రాజశేఖర్

సబ్ ఎడిటర్స్

జగన్ మిట్టపెల్లి, షేక్ మసూద్
ఆర్. రాజశేఖర్, సలావత్ రమేష్
పార్థసారధి రెడ్డి, షేక్ నదీమ్, ఎం.ఎ అక్బర్
షేక్ మౌలాలి, లాలం సురేష్ నాయుడు
జిలాని పఠాన్, ప్రదీప్, కవిత
భూక్యా లోకేశ్వరరావు, కారుపోలు శివకుమార్

డిటిపి ఆపరేటర్స్

పి. అజయ్ కుమార్, సరిత, పి. రాజశ్రీ
ఉమా మహేశ్వరరావు, రామ్మూర్తి, అబ్దుల్ రహమాన్

టెక్నికల్ టీమ్

తాజుద్దీన్, ఫిరదౌస్, హనీఫ్, రమణ, చరణ్, కిశోర్, మాలతి, మహాలక్ష్మి, అమరేందర్, షిమన్

కవర్‌పేజ్ డిజైన్స్ : శివ దేవరశెట్టి

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ : బి. సురేందర్‌రెడ్డి



సయీద్ పబ్లికేషన్స్

(షైన్ ఇండియా ట్రెండ్‌సెట్టర్స్ ప్రై. లిమిటెడ్)

ఫ్లాట్ నెం. 101, ఇం.నెం. 3-6-565,డి.యం.ఎస్టేట్స్, స్ట్రీట్ నెం.8, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029

ఫోన్ : 8142502155, 040-27652786

E-mail : shineindiamonthlymonthly@gmail.com


## విషయ సూచిక


1. కవర్ పేజీ స్టోరీలు
   - తెలంగాణలో కొలువుల జాతర ---- 6
   - కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ---- 8
   - ఎనిమిది రాష్ట్రాలకు నూతన గవర్నర్లు ---- 10
   - రూ.6.28 లక్షల కోట్లతో ఉద్దీపన ప్యాకేజీ ---- 11
   - నూతన ఐ.టి. చట్టం.. ట్విట్టర్ వివాదం ---- 13
   - 'వర్జిన్ గెలాక్టిక్' అంతరిక్ష యాత్ర విజయవంతం ---- 16
   - 'అగ్ని ప్రైమ్' క్షిపణి పరీక్ష విజయవంతం ---- 18
   - కృష్ణా, గోదావరి బోర్డుల పరిధి ఖరారు ---- 19
   - ఏడవ అంతర్జాతీయ యోగా దినోత్సవం-2021 ---- 23
   - 2019 జనన, మరణాల గణాంకాలు విడుదల ---- 24
   - 2019 ఎన్నికలపై అట్లాస్ విడుదల ---- 26
2. అంతర్జాతీయ అంశాలు ---- 27
3. భారత్ మరియు ప్రపంచం ---- 31
4. జాతీయ అంశాలు ---- 32
5. పాలిటీ అండ్ గవర్నెన్స్ ---- 36
6. పర్యావరణం & జీవవైవిధ్యం ---- 37
7. తెలంగాణ ---- 38
8. ఆంధ్రప్రదేశ్ ---- 57
9. ఇతర రాష్ట్రాల సమాచారం ---- 61
10. ఆర్థిక అంశాలు ---- 63
11. కమిటీలు - నివేదికలు ---- 66
12. సైన్స్ & టెక్నాలజీ ---- 69
13. వార్తల్లో వ్యక్తులు ---- 71
14. అవార్డులు ---- 76
15. క్రీడాంశాలు ---- 77
16. ప్రదేశాలు ---- 81
17. సదస్సులు - సమావేశాలు ---- 82
18. దినోత్సవాలు ---- 83
19. కరెంట్ అఫైర్స్ ప్రాక్టీస్ బిట్స్ ---- 84
20. ప్రత్యేక బుక్‌లెట్ ...... 39-54

తెలంగాణ ఉద్యోగార్థులకు శుభవార్త. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావుగారే తెలంగాణాలో 50 వేల పై చిలుకు ఉద్యోగ ఖాళీల భర్తీ ప్రక్రియను మొదలు పెట్టనున్నట్లు ప్రకటించారు. ఏ నిరుద్యోగి నష్టపోకుండా యూపీఎస్సీ తరహాలోనే ప్రతి సంవత్సరం ఉద్యోగ ఖాళీలను ఎప్పటికప్పుడు వార్షిక ఉద్యోగ క్యాలెండర్ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించారు. తెలంగాణాలో నూతన జోనల్ వ్యవస్థకు ఇటీవలే కేంద్రం ఆమోదం తెలుపడంతో అన్ని పోస్టుల భర్తీకి మార్గం సుగమం అయ్యింది. స్థానికులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో రూపొందించిన ఈ నూతన జోనల్ విధానం నిరుద్యోగుల పాలిట వరం కాబోతున్నది కావున తెలంగాణా అభ్యర్థులు ప్రిపరేషన్‌ను ముమ్మరం చేస్తూ గమ్యం వైపు అడుగులు వేయండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత నెలలోనే ఉద్యోగ క్యాలెండర్ ఇయర్ ప్రకటించినా, పోస్టులు తక్కువగా ఉన్న కారణంగా నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఇటీవల జరిగిన ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో APPSC కమిషన్ సభ్యుడొకరు రానున్న రోజుల్లో పోస్టుల సంఖ్యను పెంచుతున్నామని, పెంచిన వాటికి అనుగుణంగానే నోటిఫికేషన్స్ రిలీజ్ చేస్తామని, నిరుద్యోగులు ఆందోళన చెందకుండా ప్రిపరేషన్ కొనసాగించాలని సూచించారు. కాబట్టి అపోహలకు పోకుండా ప్రిపరేషన్‌ను ప్రారంభించండి.

TSPSC/APPSC గ్రూప్-2 కోచింగ్ నూతన బ్యాచ్‌లు ఆగష్టు 5వ తేదీన ప్రారంభించబోతున్నాం. పరిమిత సంఖ్యలో గల అడ్మిషన్స్ కోసం ముందస్తుగానే అడ్మిషన్ తీసుకొని మీ ప్రిపరేషన్ ప్రారంభించగలరు.

మన సయీద్ పబ్లికేషన్స్ నుండి రానున్న నెలలో ఉద్యోగార్థుల కోసం భారీగా నూతన/అప్డేటెడ్ పుస్తకాలను తీసుకురాబోతున్నాం. ఆగస్ట్ మొదటివారంలో '6 నెలల కరెంట్ అఫైర్స్' మ్యాగజైన్‌ను, త్వరలో 'ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతి', తెలంగాణ విద్యార్థులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న 'తెలంగాణా ఉద్యమ చరిత్ర', 'భారతదేశ ఆర్థిక వ్యవస్థ', 'అర్థమెటిక్' పుస్తకాలను రిలీజ్ చేయబోతున్నాం. రాబోవు రోజుల్లో మరిన్ని మంచి పుస్తకాలను, మంచి కంటెంట్‌తో అందించడానికి ప్రయత్నిస్తున్నాం.

2021-22 విద్యా సంవత్సరానికి గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే విద్యార్థులు మన షైన్ ఇండియా డిగ్రీ విత్ సివిల్స్ కాలేజీ నుంచి అడ్మిషన్ తీసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోగలరు. పరిమితంగా ఉన్న అడ్మిషన్స్ కోసం ఎల్.బి.నగర్ కాలేజీ బ్రాంచ్ నందు సంప్రదించగలరు.

షైన్ ఇండియా అకాడమీలో ఆఫ్ లైన్ క్లాసెస్ ప్రారంభమయినా కూడా ఆన్లైన్ క్లాసెస్ యథావిధిగానే జరుగుతున్నాయి. ఆఫ్‌లైన్ కోచింగ్‌కు అనువుగా లేని వారు మన ఆన్‌లైన్ కోచింగ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోగలరు. నైపుణ్యమైన ఫ్యాకల్టీచే ఆన్‌లైన్ కోచింగ్ బోధన జరుగుతుంది. కాబట్టి ఉద్యోగార్థులు ప్రస్తుత పరిస్థితుల్లో ఇరు రాష్ట్రాల్లో రానున్న నోటిఫికేషన్స్‌ను దృష్టిలో ఉంచుకొని కోచింగ్ గైడెన్స్ (ఆఫ్‌లైన్/ ఆన్‌లైన్ ) తీసుకోవడం అనేది ఉత్తమమైన విషయం.

మీ సయీద్ ...

# Readers' Response







పోటీ పరీక్షల ప్రపంచంలో వర్తమాన అంశాలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఇలాంటి వర్తమాన అంశాలను ప్రచురించే మ్యాగజైన్‌లలో ది బెస్ట్ షైన్ ఇండియా మ్యాగజైన్. ఇంత మంచి మాస పత్రికను అందిస్తున్నటువంటి సయీద్‌సార్‌కి కృతజ్ఞతలు. కేంద్ర, తెలుగు రాష్ట్రాల ఆర్థిక సర్వేలు, బడ్జెట్‌ల గురించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు షైన్ ఇండియా మ్యాగజైన్‌లో ప్రచురించడం వలన ఆర్థిక పరమైన అంశాల గురించి సులభంగా తెలుసుకోగలుగు తున్నాము. తెలంగాణలో ఎస్.ఐ, కానిస్టేబుల్ నోటిఫికేషన్లు రానున్న నేపథ్యంలో వాటికి సంబంధించిన పుస్తకాలను మీ పబ్లికేషన్ నుంచి విడుదల చేయగలరు.

**- పి. శివప్రసాద్ (p.shivaprasad1994@gmail.com)**

సయీద్ సార్‌కి ముందుగా నమస్కారం పోటీ పరీక్షల ప్రపంచంలో తెలుగు రాష్ట్రాలలో అత్యున్నత సంస్థగా వెలుగొందుతున్న 'షైన్ ఇండియా అకాడమీ' జాతీయ స్థాయిలో పోటీ పరీక్షలకు సంబంధించిన కోచింగ్‌ను అత్యున్నత ప్రమాణాలతో అందించినందుకు గాను క్రికెటర్ సౌరభ్ గంగూలీ నుంచి Rising Star Award"అందుకోవడం గర్వించదగ్గ విషయం. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల కోసం మీరు చేస్తున్న నిర్విరామ కృషికి ఇది ఒక నిదర్శనం.

**-సీహెచ్. ఈశ్వర్ (eswarchalam1611@gmail.com)**

షైన్ ఇండియా కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్ ఏడు వసంతాలు పూర్తి చేసుకొని ఎనిమిదవ వసంతంలోకి అడుగుపెట్టినందుకు ముందుగా షైన్ ఇండియా టీమ్‌కి శుభాకాంక్షలు. నేను గత రెండు సంవత్సరాల నుండి షైన్ ఇండియా మాసపత్రికను చదువుతున్నాను. మీరు గత సంచికలో ప్రచురించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీ 2020-21, 44వ +రా మండలి సమావేశం, 31వ నాటో శిఖరాగ్ర సదస్సు-2021 వంటి కవర్‌స్టోరీలు విపులంగా వివరించిన విధానం చాలా బాగుంది. అలాగే ఇతర రాష్ట్రాల సమాచారం, పాలిటీ & గవర్నెన్స్‌కు సంబంధించిన అంశాలు మరింత ఎక్కువ సమాచారాన్ని జోడించి ఇవ్వగలరని కోరుతున్నాము.

**- రవి మురమళ్ల (muramallaravi700@gmail.com)**

ప్రస్తుత పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు షైన్ ఇండియా మాసపత్రిక ఎంతగానో ఉపయోగపడుతుంది. షైన్ ఇండియా మాసపత్రిక ద్వారా చాలా మంది కవర్ స్టోరీలు, న్యూస్ పేపర్‌లో రాని అంశాలను ఇస్తూ మా ప్రిపరేషన్‌కి ఎంతగానో సహాయపడుతున్నారు. మీరు గత నెల సంచికలో ఇచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2021-22, 40 ఏళ్ల కనిష్ఠానికి భారతదేశ వృద్ధిరేటు ఆర్టికల్స్ గురించి చాలా క్షుణ్ణంగా వివరించారు. త్వరలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రాబోయే నోటిఫికేషన్స్‌కి ఉపయోగపడే విధంగా, ప్రతీ ఎగ్జామ్స్‌కు సంబంధించిన ప్రాక్టీస్ పేపర్లు, మోడల్ పేపర్ల పుస్తకాలు ప్రచురించాలని మేము కోరుకుంటున్నాము.

**- సుశాంత్ బడా (susanthbada4444@gmail.com)**

నమస్తే సార్ ! మాకోసం మీకృషి అమోఘం. మీ మన షైన్ ఇండియా మాస పత్రికలో గతంలో ఇచ్చినటువంటి మ్యాప్స్ మరియు చార్ట్స్ చాలా ఉపయోగకరంగా ఉంటున్నాయి. షైన్ ఇండియా తెలుగు మాస పత్రిక చాలా అద్భుతంగా ఉంటుంది. అదే విధంగా షైన్ ఇండియా ఇంగ్లీష్ మాసపత్రికను ప్రచురించాలని చాలా మంది అభ్యర్థులు కోరుకుంటున్నారు. మీరు జులై సంచికలో ప్రచురించినటువంటి నదుల అనుసంధానంతో బహుళ ప్రయోజనాలు, అణ్వాస్త్ర సామర్థ్యంపై సిప్రి నివేదిక కవర్ స్టోరీలు చాలా అర్థవంతంగా ఉన్నాయి.

**- పబ్బు శివకుమార్, అన్నవరం(sivakumarpabbu@gmail.com)**

మీ యొక్క అభిప్రాయాలు, సలహాలు, సూచనలను ఈ మెయిల్ / ఉత్తరాల ద్వారా తెలియజేయగలరు. 'షైన్ ఇండియా' మ్యాగజైన్‌ను మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు మీ వంతు సహకారం అందించగలరు.

– చీఫ్ ఎడిటర్


Saeed's షైన్ ఇండియా తెలుగు మాసపత్రిక

'షైన్ ఇండియా' తెలుగు మాసపత్రిక సంవత్సర చందా కావలసినవారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా రూ. 999లను Saeed Publication పేరు మీద డి.డి. గానీ, ఎం.ఒ గానీ చెల్లించి మీ వివరాలను క్రింది అడ్రస్‌కు పంపగలరు.

SHINE INDIA MONTHLY MAGAZINE
C/o Saeed Publication
Flat No.101, H.No.3-6-565, D.M. Estates, Street No.8,
Himayathnagar,Hyderabad - 500029
Ph : 8142502155, 040 - 27652786
E-mail : shineindiamonthlymonthly@gmail.com



# తెలంగాణలో కొలువుల జాతర

ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎంతోకాలంగా ఆశగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ తక్షణమే ప్రారంభించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగాల భర్తీపై జులై 9న ప్రగతిభవన్‌లో అధికారులతో సమావేశమైన కేసీఆర్ మొదటి విడతలో 50వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆదేశించారు. నూతన జోనల్ విధానానికి ఇటీవలే అడ్డంకులు తొలగిపోయిన నేపథ్యంలో.. ఖాళీల భర్తీ ప్రక్రియను ప్రారంభించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అన్నిశాఖల్లో కలిపి దాదాపు 50 వేల ఉద్యోగాలను మొదటి దశలో భర్తీ చేయాలని.. ఇందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం ఆదేశించారు.

### ఉద్యోగ ఖాళీల వివరాలు

రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలపై వివిధ శాఖలు సమర్పించిన వివరాలు అసంపూర్తిగా ఉన్నాయని మంత్రిమండలి అభిప్రాయపడింది. అన్ని విభాగాల నుంచి మరల పూర్తి సమాచారాన్ని సేకరించి అందజేయాలని సూచించింది. వివిధ ప్రభుత్వ శాఖలు తమ పరిధిలో 56,979 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు నివేదించాయి. ఇందులో 21,507 హోం (పోలీసు) శాఖలో కాగా 10,048 వైద్య ఆరోగ్య శాఖ, 3,825 ఉన్నత విద్య, మరో 3,538 బీసీ సంక్షేమశాఖ పరిధిలో ఉన్నాయి. మిగిలిన శాఖల్లో 1,000 కంటే తక్కువ సంఖ్యలోనే ఖాళీలున్నాయి. ప్రతి విభాగంలో మంజూరైన పోస్టుల సంఖ్యను, వివిధ కేటగిరీల్లో ఉన్న ఖాళీల వివరాలను ఇచ్చారు.

### వివిధ శాఖల్లో ఖాళీల వివరాలు

| | | |
|---|---|---|
| 1. | హోం | 21,507 |
| 2. | వైద్య, ఆరోగ్యం | 10,048 |
| 3. | ఉన్నత విద్య | 3,825 |
| 4. | బీసీ సంక్షేమం | 3,538 |
| 5. | ఎస్సీ సంక్షేమం | 1,967 |
| 6. | గిరిజన సంక్షేమం | 1,700 |
| 7. | రెవెన్యూ | 1,441 |
| 8. | మైనారిటీ సంక్షేమం | 1,437 |
| 9. | పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి | 1,391 |
| 10. | సెకండరీ విద్య | 1,384 |
| 11. | నీటిపారుదల | 1,222 |
| 12. | పురపాలక | 1,148 |
| 13. | అటవీ | 1,096 |
| 14. | కార్మిక | 980 |
| 15. | ఆర్థిక | 838 |
| 16. | స్త్రీ,శిశు సంక్షేమం | 800 |
| 17. | వ్యవసాయం | 742 |
| 18. | పశుసంవర్థక | 628 |
| 19. | రవాణా, రోడ్లు భవనాలు | 492 |
| 20. | పరిశ్రమలు | 292 |
| 21. | సాధారణ పరిపాలన శాఖ | 220 |
| 22. | సాంస్కృతిక, పర్యాటక | 69 |
| 23. | ప్రణాళిక | 65 |
| 24. | పౌరసరఫరాలు | 48 |
| 25. | శాసనసభ | 38 |
| 26. | ఇంధన | 33 |
| 27. | న్యాయశాఖ | 26 |
| 28. | ఐటీ శాఖ | 4 |
| | మొత్తం ఖాళీలు | 56,979 |

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## నూతన జోనల్ విధానంలో నియామకాలు

తెలంగాణలో జోనల్ వ్యవస్థలో మార్పులకు, చేర్పులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపగా... దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం నారాయణపేట జిల్లా.. జోగులాంబ జోన్‌లో, ములుగు జిల్లా.. కాళేశ్వరం జోన్‌లో, వికారాబాద్ జిల్లా చార్మినార్ జోన్‌లో ఉంటాయి. మార్పులకు ఈ సంవత్సరం ఏప్రిల్ 19న రాష్ట్రపతి ఆమోదం తెలియజేయగా... కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. దానిని కేంద్ర హోంశాఖ తెలంగాణ ప్రభుత్వానికి పంపించగా....రాష్ట్రంలో అమలుకు వీలుగా తాజాగా జీవో 128 ఇచ్చింది. దీని ద్వారా జోనల్ వ్యవస్థ పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చినట్లే. ఇప్పటి వరకు ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయినందున ఉద్యోగ నియామకాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాలకు రాష్ట్రం ఈ కొత్త జోనల్ విధానాన్ని వర్తింపజేయనుంది.

తెలంగాణ ఆవిర్భావం తర్వాత అన్ని ప్రాంతాల్లో సమాన అవకాశాలకు తోడు స్థానికులకు ప్రయోజనాలు కల్పించేందుకు రాష్ట్రం జోనల్ వ్యవస్థలో మార్పులు చేసింది. రెండు జోన్లను ఏడు చేసింది. కొత్తగా రెండు బహుళ జోన్లను ఏర్పాటు చేసింది. మొదటి నాలుగు జోన్లను ఒక బహుళ జోన్‌లో, మిగిలిన మూడు జోన్లను రెండో బహుళ జోన్‌లో చేర్చింది. ఉద్యోగాలను జిల్లా, జోనల్, బహుళ జోన్, రాష్ట్ర స్థాయి కేడర్లుగా మార్చి మొదటి మూడింటిని ప్రత్యక్ష నియామకాల ద్వారా చేపట్టాలని, రాష్ట్ర స్థాయి పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. ఒకటి నుంచి ఏడు తరగతుల్లో వరుసగా నాలుగేళ్లు చదివితేనే స్థానికులుగా పరిగణించింది. విద్య, ఉద్యోగాలకు జిల్లా, జోనల్, బహుళ జోనల్ పరిధిలో 95 శాతం స్థానిక, అయిదు శాతం – ఓపెన్ కేటగిరీగా ప్రకటించింది. రాష్ట్ర కేడర్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ అవుతున్నందున వాటికి రిజర్వేషన్లతో సంబంధం ఉండదని పేర్కొంది. ఈ ప్రతిపాదనలను 2018 మేలో కేంద్రానికి పంపించగా... అవి ఆగస్టులో ఆమోదం పొందాయి. ఆ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ 31కి తోడు అదనంగా ములుగు, నారాయణపేట జిల్లాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. 2019 ఫిబ్రవరిలో దీనిపై ఉత్తర్వులు జారీచేశారు. రెండు కొత్త జిల్లాలను చేర్చడంతో పాటు ప్రజల విజ్ఞప్తి మేరకు వికారాబాద్ జిల్లాను జోగులాంబ జోన్ నుంచి చార్మినార్ జోన్‌కు మార్చాలని రాష్ట్రం కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఏప్రిల్‌లో ఆమోదం తెలిపింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఇప్పటిదాకా ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న రెండు జోన్లు, 10 జిల్లాల విధానం కిందనే నియామకాలను చేపడుతున్నారు. విద్యాపరంగా సైతం ఇంజినీరింగ్, వైద్య విద్య ప్రవేశాలకూ దీనినే పాటిస్తున్నారు. తాజాగా కొత్త జోనల్ విధానం పూర్తిగా ఆమోదం పొందడంతో ఇకపై 33 జిల్లాలు, ఏడు జోన్లు, రెండు బహుళ జోన్ల ప్రాతిపదికన కొత్త ఉద్యోగ నియామకాలు జరగనున్నాయి. జిల్లా,జోన్, బహుళ జోన్ల కింద ఉద్యోగుల వర్గీకరణ ప్రక్రియ కూడా సాగనుంది. జిల్లాలు పెరిగిన సందర్భంగా ఉద్యోగులను అప్పట్లో తాత్కాలికంగా సర్దుబాటు చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే ప్రతీ జిల్లాలో ఉండాల్సిన ఉద్యోగుల సంఖ్య (కేడర్ స్ట్రెంత్)ను ప్రభుత్వం ఖరారు చేయాలి. పోలీసు శాఖకు చెందిన ఎస్పీ కార్యాలయాలు, కమిషనరేట్లకు సంబంధించిన జోన్లు, బహుళజోన్లను సైతం ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. జిల్లా, జోన్, బహుళ జోన్ స్థాయి పోస్టులను నిర్ధారించాలి.

### పోస్టుల విభజన ఇలా

కొత్త జోనల్ విధానం మేరకు.. ముందుగా జిల్లా, జోన్, బహుళ జోన్ స్థాయి పోస్టులను ప్రభుత్వం నిర్ధారించాలి. ఇప్పటికే ఉద్యోగ, అధికార సంఘాలు నాలుగో తరగతి నుంచి జూనియర్ అసిస్టెంట్ స్థాయి వరకు పోస్టులను జిల్లాస్థాయిగా, సీనియర్ అసిస్టెంటు స్థాయిలోని వారిని జోనల్ పోస్టులుగా, గెజిటెడ్ అధికారులను బహుళ జోన్‌గా వర్గీకరించాలని అభ్యర్థించారు. ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దీనిపై ప్రభుత్వం అన్ని శాఖల కార్యదర్శులకు ఆదేశాలు ఇవ్వనుంది. ఆయా శాఖలు తమ పరిధిలో పనిచేసే వివిధ స్థాయిల ఉద్యోగుల వివరాలు అందజేశాక విభజన జరుగుతుంది.

## ఆంధ్రప్రదేశ్‌లో పెరగనున్న ఉద్యోగ ఖాళీలు

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ ఖాళీలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ కాలెండర్‌పై నిరుద్యోగులు అసంతృప్తిని వ్యక్తం చేయడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడినట్లు సమాచారం. వారి అసంతృప్తిని చల్లార్చేందుకు మరిన్ని పోస్టులను కలిపి గ్రూప్స్ నోటిఫికేషన్ వెలువరించే అవకాశం ఉంది. ఈ అంశాలను ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) సభ్యుడు షేక్ సలాంబాబు సూచనప్రాయంగా వెల్లడించారు. గ్రూప్-1, గ్రూప్-2 పోస్టుల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'గ్రూప్-2 పోస్టులు పెరిగే అవకాశం ఉంది. పోస్టుల భర్తీ నోటిఫికేషన్ జారీ నాటికి అదనపు పోస్టుల వివరాలు కమిషన్‌కు అందుతాయి. ఇవికాకుండా వివిధ శాఖలకు చెందిన 1,180 (15 నోటిఫికేషన్లు) పోస్టుల ఖాళీల వివరాలు కమిషన్ వద్ద సిద్ధంగా ఉన్నాయి. నోటిఫికేషన్లు జారీచేసినా భర్తీకాని పోస్టులు 325 వరకు ఉన్నాయి. వీటి భర్తీకి ప్రభుత్వ అనుమతి పొందాల్సి ఉంది. జాబ్ క్యాలెండర్ అనుసరించి ఆగస్ట్ నెలలో ప్రకటనలు ఇస్తాం' అని అన్నారు. సలాంబాబు వెల్లడించిన వివరాల ప్రకారం నోటిఫికేషన్ల జారీకి సిద్ధంగా ఉన్న, మిగులు పోస్టుల వివరాలు క్రిందివిధంగా ఉన్నాయి.

**నోటిఫికేషన్ల జారీకి సిద్ధంగా:**

రెవెన్యూ శాఖలో 670 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, అసిస్టెంట్ ఇంజినీర్లు 190, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు-గ్రేడ్-3 (దేవాదాయ)-60, హార్టికల్చర్ ఆఫీసర్-39, తెలుగు రిపోర్టర్లు-5, ఇంగ్లిష్ రిపోర్టర్లు-10, మెడికల్ ఆఫీసర్లు (యూనాని)-26, హోమియో మెడికల్ ఆఫీసర్లు-53, ఆయుర్వేద వైద్యులు-72, అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్-9, జిల్లా ప్రజా సంబంధాల అధికారులు-4, ఆయుష్ అధ్యాపకులు 27 (హోమియో కళాశాలలకు చెందినవి-24), జూనియర్ కళాశాలల లెక్చరర్లు (రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ) 10, డిగ్రీ కళాశాలలో 5 లెక్చరర్ల పోస్టుల చొప్పున ఖాళీ ఉన్నాయి.

**మిగులు పోస్టులు:**

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు-10, ఫారెస్ట్ రేంజి ఆఫీసర్లు-1, అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు-2, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (గ్రేడ్-1-చైల్డ్ వెల్ఫేర్) 19, అసిస్టెంట్ కమిషనర్లు (దేవాదాయ శాఖ) 3, అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్-5, జూనియర్ లెక్చరర్లు (ఇంటర్ విద్య)-52, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్-10, గ్రూప్-2- 7, డిగ్రీ కళాశాల అధ్యాపకులు-37, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్-30, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్-28, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్-48, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్-51, గెజిటెడ్ పోస్టులు-17, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే శాఖ) 06, ఫిషరీస్ డెవలప్ ఆఫీసర్లు-11, గ్రూప్-2 ఉద్యోగాలు 25, మరికొన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

# కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణ



2019లో రెండోసారి అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తరువాత తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర కేబినెట్‌ను పునర్వ్యస్థీకరించారు. ఇంతకుముందు ఉన్న 53 మంది మంత్రుల నుంచి 12 మందిని వివిధ కారణాలతో తొలగించారు. 36 మంది కొత్త మంత్రులను తీసుకోవడంతోపాటు ఏడుగురు సహాయ మంత్రులకు కేబినెట్ హెూదా కల్పించారు. దీంతో కేంద్ర క్యాబినెట్‌లో మొత్తం మంత్రుల సంఖ్య 78కి చేరింది.

- 2021 జులై 7న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఏడుగురు మహిళలు సహా మొత్తం 43 మంది కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో 36 మంది కొత్త వారు కాగా.. ఇప్పటికే స్వతంత్ర, సహాయ మంత్రులుగా ఉన్న ఏడుగురు కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. మొత్తం 15 మంది కేబినెట్ మంత్రులుగా, 28 మంది సహాయ మంత్రులుగా రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.
- తాజా మార్పులతో ప్రధానితో కలిపి మంత్రుల సంఖ్య 78 కి చేరగా, గరిష్టంగా 81 మంది వరకు మంత్రులుగా ఉండవచ్చు
- కేంద్రంలో మహిళా మంత్రుల సంఖ్యాబలం మరింత పెరిగింది. కొత్తగా మరో ఏడుగురు జులై 7న సహాయ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. వీరితో కలిపి మొత్తం మహిళా మంత్రుల సంఖ్య 11కి చేరింది.
- కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా నియమితులైన జి. కిషన్‌రెడ్డి తెలంగాణ ఆవిర్భవించాక కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రం నుంచి కేబినెట్ హెూదా దక్కించుకున్న తొలి నేతగా గుర్తింపు పొందారు.
- కొత్తగా నియమితులైన కేంద్ర మంత్రుల్లో పశ్చిమబెంగాల్‌కి చెందిన 35 ఏళ్ల నిశిత్ ప్రమాణిక్ చిన్న వయస్సులోనే కేంద్రమంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నాడు. నిషిత్ ప్రామాణిక్‌కు హెూం, యువజన, క్రీడాశాఖ సహాయ మంత్రిగా అవకాశం కల్పించారు.

### పదోన్నతి పొందిన మంత్రులు

సహాయ మంత్రులుగా ఉంటూనే పనితీరుతో మెప్పించిన నలుగురు స్వతంత్ర మంత్రులు, ముగ్గురు సహాయ మంత్రులకు కేబినెట్‌లో స్థానం కల్పించారు.

- స్వతంత్ర హెూదాలో క్రీడల శాఖ మంత్రిగా ఉన్న కిరెణ్ రిజిజు, విద్యుత్తు శాఖ మంత్రిగా ఉన్న ఆర్కే సింగ్, గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్న హర్దీప్‌సింగ్ పూరి, షిప్పింగ్ శాఖ మంత్రిగా ఉన్న మన్‌సుఖ్ ఎల్.మాండవీయలకు కేబినెట్ ర్యాంకు లభించింది.
- హెూం శాఖ సహాయ మంత్రిగా ఉన్న గంగాపురం కిషన్‌రెడ్డికి, ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా ఉన్న అనురాగ్‌సింగ్ ఠాకూర్‌కు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ సహాయ మంత్రిగా ఉన్న పర్షోత్తమ్ రుపాలాకు కేబినెట్ హెూదా దక్కింది.

### 12 మంది మంత్రులు రాజీనామా

కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో 12 మంది కేంద్ర మంత్రులు 2021 జులై 7న జరిగిన మంత్రివర్గ విస్తరణకు ముందు రాజీనామాలు సమర్పించారు. ఈ మేరకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 12మంది కేంద్ర మంత్రుల రాజీనామాలను ఆమోదించారు.

**పదవి కోల్పోయిన మంత్రులు :**

1. **తావర్‌చంద్ గెహ్లాట్ :** సామాజిక, న్యాయశాఖ మంత్రి (కేబినెట్ హెూదా)
2. **డా. హర్షవర్ధన్ :** ఆరోగ్య శాఖ మంత్రి (కేబినెట్ హెూదా)
3. **డి.వి.సదానంద గౌడ :** రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి (కేబినెట్ హెూదా)
4. **రవి శంకర్ ప్రసాద్ :** కేంద్ర న్యాయ, ఐటీ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి (కేబినెట్ హెూదా)
5. **రమేష్ పోఖ్రియాల్ నిశాంక్ :** విద్యాశాఖ మంత్రి (కేబినెట్ హెూదా)
6. **ప్రకాశ్ జవదేకర్ :** పర్యావరణ శాఖ మంత్రి (కేబినెట్ హెూదా)
7. **సంతోష్ కుమార్ గంగ్వార్ :** కార్మిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హెూదా)
8. **దేబోశ్రీ చౌదరి :** మహిళా, శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి
9. **సంజయ్ ధోత్రే :** మానవ వనరులు, కమ్యూనికేషన్, ఐటీ శాఖ సహాయ మంత్రి
10. **రతన్‌లాల్ కటారియా :** నీటి వనరులు, సాంఘిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి
11. **ప్రతాప్ సారంగీ :** మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, పాడి పశుగణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి
12. **బాబుల్ సుప్రియో :** అటవీ పర్యావరణ శాఖ సహాయ మంత్రి



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## పునర్ వ్యవస్థీకరణ తర్వాత మంత్రివర్గ రూపం

ప్రధాని - నరేంద్ర మోడీ : శాస్త్ర సాంకేతిక, సిబ్బంది వ్యవహారాలు, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణుఇంధనం, అంతరిక్ష విభాగం, ముఖ్యమైన విధాన నిర్ణయాలు, ఇతర మంత్రులకు కేటాయించని మంత్రిత్వ శాఖలు.

**కేబినెట్ మంత్రులు- వారి శాఖలు**

1. రాజ్‌నాథ్ సింగ్ : రక్షణ శాఖ
2. అమిత్ షా : హోంమంత్రిత్వ శాఖ, సహకార శాఖ
3. నితిన్ గడ్కరీ : రహదారులు, రవాణా శాఖ
4. నిర్మలా సీతారామన్ : ఆర్థిక శాఖ, కార్పొరేట్ వ్యవహారాలు
5. నరేంద్ర సింగ్ తోమర్ : వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ
6. సుబ్రహ్మణ్యం జైశంకర్ : విదేశీ వ్యవహారాలు
7. అర్జున్ ముండా : గిరిజన వ్యవహారాలు
8. స్మృతి ఇరానీ : మహిళా, శిశుసంక్షేమశాఖ
9. పీయూష్ గోయల్ : వాణిజ్యం, పరిశ్రమలు, జౌళిశాఖ, ఆహార, ప్రజా పంపిణీ
10. ధర్మేంద్ర ప్రధాన్ : విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్
11. ప్రహ్లాద్ జోషి : పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖ
12. నారాయణ్ రాణే : చిన్న, మధ్యతరహా పరిశ్రమలు
13. శర్వానంద సోనోవాల్ : ఓడరేవులు, జలరవాణా, ఆయుష్ శాఖ
14. ముక్తార్ అబ్బాస్ నఖ్వీ : మైనారిటీ వ్యవహారాలు
15. డాక్టర్ వీరేంద్ర కుమార్ : సామాజిక న్యాయం, సాధికారత
16. గిరిరాజ్ సింగ్ : గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్
17. జ్యోతిరాదిత్య సింధియా : పౌర విమానయాన శాఖ
18. రామచంద్ర ప్రసాద్ సింగ్ : ఉక్కు శాఖ
19. అశ్వినీ వైష్ణవ్ : రైల్వే, ఐటీ కమ్యూనికేషన్లు
20. పశుపతి కుమార్ పారస్ : ఆహార శుద్ధి మంత్రిత్వ శాఖ
21. గజేంద్రసింగ్ షెకావత్ : జల్‌శక్తి
22. కిరణ్ రిజిజు : న్యాయశాఖ
23. రాజ్‌కుమార్ సింగ్ : విద్యుత్, పునరుత్పాదక ఇంధన శాఖ
24. హర్‌దీప్ సింగ్ పూరీ : పట్టణ అభివృద్ధి, పెట్రోలియం శాఖ
25. మన్‌సుఖ్ మాండవీయ : ఆరోగ్యశాఖ, రసాయనాలు, ఎరువులు
26. భూపేంద్ర యాదవ్ : పర్యావరణ, అటవీ, ఉపాధి, కార్మిక శాఖ
27. మహేంద్రనాథ్ పాండే : భారీ పరిశ్రమల శాఖ
28. పర్షోత్తమ్ రూపాల : డెయిరీ, మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖ
29. కిషన్‌రెడ్డి : పర్యాటక, సాంస్కృతిక శాఖ, ఈశాన్య ప్రాంత అభివృద్ధి
30. అనురాగ్‌ఠాకూర్ : సమాచార-ప్రసారాలు, యువజన వ్యవహారాలు, క్రీడలు

**సహాయ మంత్రులు (స్వతంత్ర హోదా) - వారి శాఖలు**

1. రావు ఇందర్‌జిత్ సింగ్ : గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ (స్వతంత్ర హోదా), ప్రణాళిక మంత్రిత్వ శాఖ (స్వతంత్ర ఛార్జ్), కార్పొరేట్ వ్యవహారాలు సహాయ మంత్రి
2. డా. జితేంద్ర సింగ్ : శాస్త్ర సాంకేతికాభివృద్ధి, ఎర్త్ సైన్స్(స్వతంత్ర), ప్రధాని కార్యాలయం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖ(సహాయ)

**సహాయ మంత్రులు - వారి శాఖలు**

1. శ్రీపాద యశోనాయక్ : ఓడ రేవులు, షిప్పింగ్, పర్యాటక శాఖ
2. ఫగన్ సింగ్ కులస్తే : ఉక్కు, గ్రామీణాభివృద్ధి
3. ప్రహ్లాద్ సింగ్ పటేల్ : జల్‌శక్తి, ఆహార శుద్ధి పరిశ్రమలు,
4. అశ్వినీ కుమార్ చౌబే : వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, పర్యావరణం, అటవీ శాఖ, వాతావరణ మార్పులు
5. అర్జున్ రామ్ మేఘవాల్ : పార్లమెంటరీ వ్యవహారాలు, సాంస్కృతిక శాఖ
6. వీకే సింగ్ : రవాణా, రహదారులు, పౌరవిమానయానశాఖ
7. కృషన్ పాల్ : విద్యుత్, భారీ పరిశ్రమలు
8. దన్వే రావ్‌సాహెబ్ దాదారావ్ : రైల్వే, బొగ్గు, గనులు
9. రామ్‌దాస్ అథవాలే : సామాజిక న్యాయం, సాధికారత
10. సాధ్వీ నిరంజన్ జ్యోతి : వినియోగదారుల వ్యవహహారాలు, ఆహార, ప్రజాపంపిణీ, గ్రామీణాభివృద్ధి
11. సంజీవ్ కుమార్ బాల్యన్ : మత్స్యశాఖ, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ
12. నిత్యానంద రాయ్ : హోం శాఖ
13. పంకజ్ చౌదరీ : ఆర్థిక శాఖ
14. అనుప్రియ సింగ్ పటేల్ : వాణిజ్య, పరిశ్రమల శాఖ
15. ఎస్పీ సింగ్ బఘేల్ : న్యాయశాఖ
16. రాజీవ్ చంద్రశేఖర్ : నైపుణ్యాభివృద్ధి, ఎలక్ట్రానిక్స్, ఐటీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్
17. శోభా కరంద్లాజే : వ్యవసాయం, రైతు సంక్షేమం
18. భానుప్రతాప్ సింగ్ వర్మ : సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ
19. దర్శన విక్రమ్ జర్దోష్ : రైల్వే, జౌళి శాఖ
20. మురళీధరన్ : విదేశీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ
21. మీనాక్షి లేఖీ : విదేశీ వ్యవహారాలు, సాంస్కృతిక శాఖ
22. సోమ్ ప్రకాశ్ : వాణిజ్యం, పరిశ్రమల శాఖ
23. రేణుకా సింగ్ : గిరిజన వ్యవహారాలు
24. రామేశ్వర్ తేలి : పెట్రోలియం,నేచురల్ గ్యాస్, ఉపాధి, కార్మికశాఖ
25. కైలాస్ చౌదరీ : వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ
26. అన్నపూర్ణ దేవి : విద్యాశాఖ
27. నారాయణ స్వామి : సామాజిక న్యాయం, సాధికారత
28. కౌశల్ కిశోర్ : గృహ, పట్టణ వ్యవహారాల శాఖ
29. అజయ్ భట్ : రక్షణ, పర్యాటకం
30. బీఎల్ వర్మ : ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సహకార శాఖ
31. అజయ్ కుమార్ : హోంశాఖ
32. దేవ్‌సిన్హ్ చౌహాన్ : కమ్యూనికేషన్ల శాఖ
33. భగవంత్ ఖుబా : పునరుత్పాదక శక్తి, రసాయనాలు, ఎరువుల
34. కపిల్ మోరేశ్వర్ పాటిల్ : పంచాయతీ రాజ్
35. ప్రతిమా భౌమిక్ : సామాజిక న్యాయం, సాధికారత
36. సుభాశ్ సర్కార్ : విద్యాశాఖ
37. భగవత్ కిషన్‌రావు కరడ్ : ఆర్థిక శాఖ
38. రాజ్‌కుమార్ రంజన్ సింగ్ : విదేశీ వ్యవహారాలు, విద్యాశాఖ
39. భారతీ ప్రవీణ్ పవార్ : ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం
40. బిశ్వేశ్వర్ తుడు : గిరిజన వ్యవహారాలు, జల్ శక్తి
41. శాంతను ఠాకూర్ : పోర్టులు, షిప్పింగ్, జలరవాణా
42. ముంజపర మహేంద్రభాయ్ : ఆయూష్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ
43. జాన్ బర్లా : మైనారిటీ వ్యవహారాలు
44. ఎల్. మురుగన్ : పాడి, పశుసంవర్ధక, మత్స్య, సమాచార, ప్రసారశాఖ
45. నిశిత్ ప్రామాణిక్ : హోంశాఖ, యువజన, క్రీడా శాఖ



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

# ఎనిమిది రాష్ట్రాలకు నూతన గవర్నర్లు

కేంద్ర ప్రభుత్వం ఎనిమిది రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. ఇందులో నలుగుర్ని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయగా, మరో నలుగురికి కొత్తగా అవకాశం కల్పించింది. ఈ మేరకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జూలై 6న ఉత్తర్వులు జారీ చేశారు.

**నూతన గవర్నర్లు**

| పేరు | రాష్ట్రం |
|---|---|
| థావర్‌చంద్ గెహ్లాట్ | కర్ణాటక |
| బండారు దత్తాత్రేయ | హరియాణా |
| కంభంపాటి హరిబాబు | మిజోరం |
| మంగుభాయ్ చగన్‌భాయ్ పటేల్ | మధ్యప్రదేశ్ |
| రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ | హిమాచల్‌ప్రదేశ్ |
| రమేష్ బైస్ | జార్ఖండ్ |
| సత్యదేవ్ నారాయణ్ ఆర్య | త్రిపుర |
| పీఎస్ శ్రీధరన్ పిళ్లై | గోవా |

### మిజోరం గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు



విశాఖపట్నం మాజీ ఎంపీ డాక్టర్ కంభంపాటి హరిబాబును మిజోరం రాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచేశారు. మిజోరం ప్రస్తుత గవర్నర్ శ్రీధరన్ పిళ్లై స్థానంలో కంభంపాటి హరిబాబు బాధ్యతలు చేపట్టనున్నారు. హరిబాబు ప్రకాశం జిల్లా తిమ్మసముద్రం గ్రామంలో 1953, జూన్ 15న జన్మించారు. పాఠశాల విద్య పూర్తి చేసిన తరువాత ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బీటెక్ పూర్తి చేశారు. విద్యార్థి దశలోనే నాయకుడిగా అనేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1977లో క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. జనతా పార్టీలో చేరి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా సేవలందించారు. 1999లో విశాఖపట్నం -1 నియోజకవర్గం నుంచి బీజేపి తరపున హరిబాబు పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014 మార్చిలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అదే ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో విశాఖపట్నం ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. తన పదవీ కాలం ముగిసిన తరువాత తిరిగి ఎన్నికల్లో పోటీ చేయలేదు.

### కర్ణాటక గవర్నర్‌గా థావర్‌చంద్ గెహ్లాట్



కర్ణాటక గవర్నర్‌గా థావర్ చంద్ గెహ్లాట్ నియమితులయ్యారు. వాజుభాయ్ వాలా స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. గెహ్లాట్ మధ్యప్రదేశ్‌లోని రుపేటా గ్రామంలో 1948, మే 18న దళిత కుటుంబంలో జన్మించారు. బీజేపీ ద్వారా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. సజాపూర్ లోక్‌సభ స్థానం నుంచి 1996-2009 మధ్య ఎంపీగా పలుమార్లు గెలుపొందారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన గెహ్లాట్ ప్రధాని నరేంద్ర మోడీ మంత్రివర్గంలో 2014 నుంచి మంత్రిగా పనిచేసారు.

### హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్




హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ నియమితులయ్యారు. బండారు దత్తాత్రేయ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈయన గోవా బీజేపీ నేత. ఆ రాష్ట్ర మంత్రిగా, శాసనసభ సభాపతిగా పనిచేశారు. ఆర్ఎస్ఎస్ సభ్యుడిగా ఉన్న అర్లేకర్ 1989లో బీజేపీలోకి వచ్చి క్రియాశీలకంగా ఉన్నారు.

### మధ్యప్రదేశ్ గవర్నర్‌గా ఛగన్‌భాయ్ పటేల్



గుజరాత్ మాజీ మంత్రి, గిరిజన నేతగా ఉన్న మంగూభాయ్ ఛగన్‌భాయ్ పటేల్ మధ్యప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. 9వ తరగతి వరకు మాత్రమే చదువుకున్న పటేల్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. యూపీ గవర్నర్‌గా ఉన్న ఆనందీబెన్ పటేల్ ఇప్పటివరకు అదనంగా మధ్యప్రదేశ్ బాధ్యతలు నిర్వహించారు.

### బదిలీ అయిన గవర్నర్లు





- తెలంగాణకు చెందిన సీనియర్ నాయకుడు బండారు దత్తాత్రేయ హిమాచల్‌ప్రదేశ్ నుంచి హర్యానాకు గవర్నర్‌గా బదిలీ అయ్యారు.
- హర్యానా గవర్నర్‌గా ఉన్న సత్యదేవ్ నారాయణ్ ఆర్యను త్రిపుర గవర్నర్‌గా నియమించారు.





- త్రిపుర గవర్నర్‌గా ఉన్న రమేశ్ బైస్‌ను జార్ఖండ్ గవర్నర్‌గా నియమించారు.
- ఇప్పటివరకు మిజోరం గవర్నర్‌గా ఉన్న శ్రీధరన్ పిళ్లైని గోవా గవర్నర్‌గా నియమించారు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# రూ.6.28 లక్షల కోట్లతో ఉద్దీపన ప్యాకేజి

కరోనా వైరస్ సెకండ్ వేవ్‌తో ప్రతికూల ప్రభావాలు ఎదుర్కొంటున్న దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత ప్రోత్సాహమివ్వడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా కోవిడ్ ప్రభావిత రంగాలకు రూ.1.10 లక్షల కోట్ల రుణ హామీ పథకం సహా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూన్ 28న ఎనిమిది కీలక చర్యలతో రూ.6,28,993 కోట్ల ఉద్దీపన ప్యాకేజీ ప్రకటించారు. వీటితో పాటు ఆర్థిక వృద్ధికి తోడ్పడే మరో ఎనిమిది సహాయక చర్యలు కూడా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ ఉద్దీపన ప్యాకేజీకి కేంద్ర కేబినెట్ జూన్ 30న ఆమోదముద్ర వేసింది.

- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 15 విభాగాల్లో విభిన్న రకాల ఉపశమనాలు ప్రకటించారు. ఇందులో కొన్ని కొత్తవి కాగా, మరికొన్ని పాత పథకాల పొడిగింపులున్నాయి. ఆరోగ్య రంగం బలోపేతం, కొవిడ్ కారణంగా దెబ్బతిన్న రంగాలకు చేయూత, రైతుల ఆదాయం రెట్టింపు, విద్యుత్తు సంస్కరణలు, ఎగుమతుల ప్రోత్సాహం, ఉపాధి కల్పన విభాగాలను దృష్టిలో ఉంచుకొని 'మహమ్మారి నుంచి ఆర్థిక ఉపశమనం' పేరుతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ప్రకటన చేశారు.

### వైద్య, ఆరోగ్య రంగానికి రూ.50వేల కోట్లు

ఆరోగ్య రంగంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతోపాటు కరోనా ప్రభావిత రంగాల కోసం రూ.1.10 లక్షల కోట్ల రుణ హామీ పథకాన్ని అమలు చేయనున్నారు. ఇందులో ఒక్క వైద్య ఆరోగ్య రంగానికి రూ.50వేల కోట్లు సమకూరుస్తారు. దేశంలోని 8 ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలు మినహా మిగిలిన ప్రాంతాలకు మాత్రమే ఇది వర్తిస్తుంది. దీంతో కలిపి ఆరోగ్య రంగంలో సదుపాయాల అభివృద్ధికి మొత్తం రూ.73,220 కోట్లు సమకూర్చనున్నారు. కోవిడ్ ప్రభావిత రంగాలకు రుణ వితరణలో భాగంగా ఆరోగ్య రంగంలో మౌలిక వసతుల కల్పనకు రూ. 50 వేల కోట్ల మేర రుణాలకు నేషనల్ క్రెడిట్ గ్యారంటీ ట్రస్ట్ (ఎన్‌సీజీటీసీ) గ్యారంటీ ఇస్తుంది. ఇది విస్తరణకు, కొత్త ప్రాజెక్టులకు కూడా వర్తిస్తుంది. విస్తరణ ప్రాజెక్టులకైతే 50 శాతం, కొత్త ప్రాజెక్టులకైతే 75 శాతం గ్యారంటీ వర్తిస్తుంది.

- వైద్య సదుపాయాలు విస్తరించని ప్రాంతాల్లో వాటిని కల్పించేవారికి గరిష్ఠంగా రూ.100 కోట్ల చొప్పున రుణం ఇస్తారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్‌లోని కడప, విజయనగరం, విశాఖపట్నం, తెలంగాణలోని ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, గ్రామీణ వరంగల్ జిల్లాలకు అదనపు ప్రయోజనం కలగనుంది. గరిష్ఠంగా 7.95 శాతం వడ్డీకి రుణాలు ఇవ్వాలి.
- ఆసుపత్రుల్లో పిల్లల వైద్యసేవల కోసం ఐసీయూ పడకలు, ఆక్సిజన్ సరఫరాను పెంచుతారు. అవసరమైనన్ని పరికరాలు, మందులు, టెలి కన్సల్టేషన్, అంబులెన్స్ సేవలు అందుబాటులోకి తెస్తారు.
- కొవిడ్ ప్రభావానికి గురైన వైద్యేతర రంగాలకు రూ.60వేల కోట్ల రుణాలు గ్యారంటీతో అందిస్తారు. వీటిపై వడ్డీ 8.25% ఉంటుంది. గ్యారంటీ లేని సాధారణ రుణాలపై వడ్డీ 10-11% ఉంటుంది.

### చిన్నారుల ఆరోగ్య రంగంలో మౌలిక వసతుల కల్పనకు రూ. 23,220 కోట్లు

కొవిడ్ మూడో ఉద్ధృతిపై అంచనాల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు కొత్తగా రూ. 23,220 కోట్ల మేర 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసేందుకు కొత్త పథకాన్ని ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఆరోగ్య సిబ్బంది నియామకం, జిల్లా, సబ్ జిల్లా స్థాయిలో ఐసీయూ పడకలు, ఆక్సిజన్ సరఫరా ఏర్పాట్లు, వైద్య పరికరాలు, మందులు, టెలీకన్సల్టేషన్, అంబులెన్స్ వసతులపై ఈ నిధులు వెచ్చిస్తారు.

### డీఏపీ ఎరువులకు అదనంగా రూ. 14,775 కోట్ల సబ్సిడీ

డీఏపీ (డై అమ్మోనియం ఫాస్ఫేట్) ఎరువులకు అదనంగా రూ. 14,775 కోట్ల మేర సబ్సిడీని ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు వర్తించేలా ఆర్థిక శాఖ ఆమోదించింది. ఈ సబ్సిడీ పెంపును కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. నిధులను తాజాగా విడుదల చేసినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు.

### రైతులకు అధిక దిగుబడులిచ్చే వంగడాలు

రైతులకు అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలను పంపిణీచేసి అటు పోషకాహార లోపాన్ని, ఇటు వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే నష్టాన్ని అధిగమిస్తారు. అన్నింటినీ తట్టుకొని నిలిచే వరి, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు, మొక్కజొన్న, సోయాబీన్, క్వినోవా, గోధుమ, బీన్స్, కంది, జొన్నలకు చెందిన 21 రకాల నూతన వంగడాలను రైతులకు అందుబాటులోకి తెస్తారు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

Downloaded at : www.ourstudycircle.in











Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# నూతన ఐ.టి. నియమాలు.. ట్విట్టర్ వివాదం

ఇటీవల నూతన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నియమాల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వానికి, ట్విట్టర్ మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ట్విట్టర్ మధ్యవర్తిత్వ వేదిక హెూదాను రద్దు చేసింది. ఈ నేపథ్యంలో ట్విట్టర్‌కు, కేంద్ర ప్రభుత్వం మధ్య వివాదానికి కారణాలు, నూతన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనల ముఖ్యాంశాలు తెలుసుకుందాం.

### భారత్ - ట్విట్టర్ వివాదానికి కారణాలు ఏంటి?

- సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న ఉద్యమంపై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ మొత్తం 1,158 ఖాతాలను నిలిపివేయాలని ట్విట్టర్‌ను కేంద్రం ఆదేశించగా... సుమారు 500 ఖాతాలపైనే చర్యలు తీసుకున్నామంటూ ట్విటర్ వివరణ ఇచ్చింది. కానీ, భారత్‌లో మాత్రమే వాటిని స్తంభింపజేస్తున్నామని, ఇతర దేశాల్లో అవి యథావిధిగా పనిచేస్తాయని తేల్చిచెప్పింది. దీంతో ట్విట్టర్‌కూ, భారత ప్రభుత్వానికీ మధ్య ప్రతిష్టంభన మొదలైంది.
- కరోనా కట్టడిలో మోదీ సర్కారు పూర్తిగా విఫలమయ్యిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ పోస్ట్ చేసిన 'టూల్ కిట్' వ్యవహారం, బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర ట్వీట్‌పై 'మ్యానిపులేటెడ్ మీడియా' అంటూ ట్విట్టర్ పేర్కొనడంతో కేంద్రం.. ట్విట్టర్ మధ్య తీవ్ర సంఘర్షణ ఏర్పడింది.
- ట్విట్టర్‌లోని ట్వీట్ లైఫ్ సెక్షన్‌లో భారత్‌లో అంతర్భాగమైన జమ్మూ కశ్మీర్, లడఖ్‌లను వేరే దేశంగా చూపించింది. పైగా సగ భాగాన్ని చైనాకు చెందిన ప్రాంతంగా ప్రదర్శించింది. దీన్ని గుర్తించిన నెటిజన్లు ట్విట్టర్‌పై కేంద్ర హెూంశాఖకు ఫిర్యాదులు చేశారు. దీంతో ఆలస్యంగా ఆ చిత్రాన్ని తొలగించింది ట్విట్టర్.
- భారతీయ సంతతికి చెందిన భారతీయులపై మరియు భారతీయ సంతతికి చెందిన వ్యక్తులపై వివక్షపూరిత విధానాన్ని ట్విట్టర్ అనుసరిస్తోంది. బి.1.617 ఉత్పరివర్తనానికి హానికరమైన ట్యాగింగ్ కారణంగా 'ఇండియన్ వేరియంట్' గా ప్రచారం జరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలకు విరుద్ధంగా జరిగిన ఈ నకిలీ కథనాలు మరియు ట్వీట్లపై కూడా ట్విట్టర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

ఈ వివాదాలు కొనసాగుతుండగానే సామాజిక మాధ్యమాలపై నియంత్రణ పేరుతో.. మే 26 నుంచి కేంద్ర ప్రభుత్వం నూతన ఐటీ నిబంధనలను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం.. 50 లక్షల ఫాలోవర్స్ దాటిన అన్ని సామాజిక మాధ్యమాలు నోడల్, గ్రీవెన్స్, చీఫ్ కంప్లయన్స్ అధికారిని నియమించాలి. అయితే.. మిగతా సామాజిక మాధ్యమాలన్నీ ఈ నిబంధనలు పాటించేందుకు ముందుకురాగా.. ట్విట్టర్ మాత్రం ససేమిరా అంది. ఈ విషయంలో ట్విట్టర్‌కు కేంద్రం ఎన్నోసార్లు నోటీసులు పంపింది. అయినా.. కేంద్రం మాటలను ఆ సంస్థ వినిపించుకోలేదు. ఆఖరి హెచ్చరికగా జూన్ 5న మరోసారి నోటీసులు పంపుతూ.. నూతన డిజిటల్ నిబంధనలు పాటించకుంటే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది కేంద్రం. ఐటీ, ఇతర చట్టాల ప్రకారం సంస్థపై చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పింది. కేంద్రం పంపిన తుది హెచ్చరికల ఫలితంగా ట్విట్టర్ దిగొచ్చింది. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధనలను పాటించేందుకు సిద్ధమేనని.. అయితే, వాటి అమలుకు మరికొంత సమయం కావాలని కోరింది. ఈ క్రమంలోనే.. ట్విట్టర్‌కు ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ విభాగ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమన్లు జారీ చేసింది. జూన్ 18న సాయంత్రం 4లోపు తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. ఈ పరిస్థితుల్లో స్పందించిన ట్విట్టర్.. ట్వీట్ల పరంగా తమకు వచ్చే ఫిర్యాదుల పరిశీలనకు సంధానకర్తగా ఓ అధికారిని నియమించినట్లు జూన్ 16న వెల్లడించింది. అయితే.. అదే రోజు ట్విట్టర్‌కు కేంద్రం షాక్ ఇచ్చింది. నూతన నిబంధనలు పాటించని కారణంగా ట్విట్టర్ మధ్యవర్తిత్వ వేదిక హెూదాను కోల్పోయినట్లు ప్రకటించింది.

### నూతన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనల నేపథ్యం

సామాన్య పౌరులు తమ సృజనాత్మకతను ప్రదర్శించేందుకు, ప్రశ్నలు సంధించడానికి, సమాచారం తెలుసుకోవడానికి, తమ అభిప్రాయాలను ఇతరులతో పంచుకునేందుకు సామాజిక మాధ్యమ వేదికలు దోహదపడుతున్నాయి. వారు ప్రభుత్వాన్ని, ప్రభుత్వ ఉద్యోగులను, అధికారులను విమర్శించేందుకు కూడా ఇవి ఉపయోగపడుతున్నాయి. సామాజిక మాధ్యమాలు విపరీత స్థాయిలో పెరగడం ఒకవైపు పౌరులకు సాధికారత కల్పించినప్పటికీ, దాని పర్యవసానాలు ఇటీవలి కాలంలో అనేక ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి. కొందరు సామాజిక మాధ్యమాలను వినియోగించి నకిలీ వార్తల వ్యాప్తి



Downloaded at : www.ourstudycircle.in

Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




చేయడం, ఉగ్రవాదాన్ని ప్రేరేపించడం, సమాజ సామరస్యతను దెబ్బతీయడం, ఆర్థిక నేరాలు వంటి చర్యలకు పాల్పడుతున్నారు. డిజిటల్ మీడియాకు సంబంధించి వినియోగదారుల పారదర్శకత, జవాబుదారీతనం, హక్కుల గురించి ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో 2021వ సంవత్సరపు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నియమ నిబంధనలను, మధ్యవర్తిత్వ మార్గదర్శక సూత్రాలను, డిజిటల్ మీడియా నైతిక సూత్రాల నియమావళిని ప్రభుత్వం నోటిఫై చేసింది. వివిధ వర్గాల ప్రజలతో, భాగస్వామ్యవర్గాలవారితో విస్తృతస్థాయి సంప్రదింపుల అనంతరం ఈ నిబంధనలను తయారు చేశారు. 2000 సంవత్సరపు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 87(2) ప్రకారం ప్రభుత్వానికి దఖలు పడిన అధికారాలతో ఈ నిబంధనలకు రూపకల్పన జరిగింది. 2011వ సంవత్సరపు మార్గదర్శక సూత్రాల స్థానంలో ఈ కొత్త నిబంధనల రూపకల్పన జరిగింది. 'నూతన ఐ.టి. నిబంధనల' పేరిట ఈ నిబంధనావళిని 2021 ఫిబ్రవరి 25వ తేదీన నోటిఫికేషన్ ద్వారా వెలువరించారు. ఇవే నిబంధనలు మధ్యంతరంగా 2021 మే 26వ తేదీ నుంచి అమలులోకి వచ్చాయి.

**నూతన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనలు -2021 ముఖ్యాంశాలు**

1. **సామాజిక మాధ్యమాలకు సంబంధించి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అమలు పరచవలసిన మార్గదర్శక సూత్రాలు:**

- **మధ్యవర్తిత్వ సంస్థలు పాటించవలసిన జాగరూకత:** సామాజిక మాధ్యమ సంస్థలు, సంబంధిత మధ్యవర్తిత్వ సంస్థలు తగిన జాగరూకతను నిబంధనలను నిర్దేశిస్తాయి. ఈ జాగ్రత్తలను సదరు సంస్థలు పాటించని పక్షంలో వారికి భద్రతా నిబంధనలను వర్తింపజేయరు.
- **ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం:** సామాజిక మాధ్యమ సంస్థలు, మధ్యవర్తిత్వ సంస్థలు ఫిర్యాదుల పరిష్కార యంత్రాగం ఏర్పాటు చేయడాన్ని నిర్బంధం చేస్తూ నూతన నిబంధనలను రూపొందించారు. తద్వారా వినియోగదారులకు, బాధితులకు తగిన సాధికారత కలుగుతుంది. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకంగా ఒక అధికారిని మధ్యవర్తిత్వ సంస్థలు నియమిస్తాయి. సదరు అధికారి పేరును, ఇతర వివరాలను ఆ సంస్థలు వెల్లడి చేస్తాయి. సదరు అధికారి కూడా 24గంటల్లోగా ఫిర్యాదును గుర్తించడంతోపాటుగా, అందిన 15రోజుల్లోగా ఫిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.
- **ఆన్‌లైన్ భద్రతకు హామీ, ప్రత్యేకించి మహిళా వినియోగదారుల గౌరవ మర్యాదల రక్షణకు చర్యలు:** ఏదైనా సామాజిక మాధ్యమ సంస్థ ఎలాంటి అసభ్యతకు పాల్పడినా సదరు సంస్థ ఇంటర్నెట్ అనుసంధానాన్ని మధ్యవర్తిత్వ సంస్థ 24 గంటల్లోగా తొలగిస్తుంది. ఆన్‌లైన్‌లో వ్యక్తుల మర్మ అవయవాలను ప్రదర్శించడం, పూర్తిగా లేదా పాక్షికంగా నగ్నత్వాన్ని ప్రదర్శించడం, మార్ఫింగ్ ఫొటోలను ప్రదర్శించడం వంటి వాటికి పాల్పడినపుడు మధ్యవర్తిత్వ సంస్థ ఈ చర్య తీసుకుంటుంది ఇందుకు సంబంధించి ఎవరైనా వ్యక్తిగానీ, అతను లేదా ఆమె తరఫున మరొకరు గానీ ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు.
- **రెండు రకాల సామాజిక మాధ్యమ మధ్యవర్తిత్వ సంస్థలు:** సామాజిక మాధ్యమ మధ్యవర్తిత్వ సంస్థలను రెండు రకాలుగా కొత్త నిబంధనలను వర్గీకరించాయి. సామాజిక మాధ్యమ మధ్యవర్తిత్వ సంస్థలు, ప్రముఖ సామాజిక మాధ్యమ మధ్యవర్తిత్వ సంస్థలుగా వాటిని వర్గీకరించారు. సామాజిక మాధ్యమ వేదికపై వాటిని వినియోగించే వారి సంఖ్య ప్రాతిపదికగా ఈ విధంగా వర్గీకరించారు. రెండు రకాల సామాజిక మాధ్యమ మధ్యవర్తిత్వ సంస్థలకు ఉన్న వినియోగదారుల బలాన్ని గుర్తించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. తద్వారా ప్రముఖ సామాజిక మాధ్యమ మధ్యవర్తిత్వ సంస్థలు అదనంగా పాటించవలసిన జాగరూకతలను కూడా కొత్త నిబంధనలు సూచించాయి.

2. **ప్రముఖ సామాజిక మాధ్యమ మధ్యవర్తిత్వ సంస్థ పాటించవలసిన అదనపు జాగ్రత్తలు:**

- చట్టంలోని నిబంధనలను సక్రమంగా అనుసరించేలా చూసేందుకు చీఫ్ కంప్లయిన్స్ ఆఫీసర్‌ను నియమించడం. సదరు వ్యక్తి భారతదేశం నివాసి అయి ఉండాలి.
- పోలీసు యంత్రాంగం వంటి చట్టాల అమలు యంత్రాంగాలతో నిర్విరామంగా సమన్వయం నెరిపేందుకు నోడల్ కాంటాక్ట్ పర్సన్‌ను నియమించడం. సదరు వ్యక్తి భారతదేశ నివాసి అయి ఉండాలి.
- ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం పరిధిలో విధి నిర్వహణకోసం రెసిడెంట్ గ్రీవెన్స్ ఆఫీసర్‌ను నియమించడం. సదరు వ్యక్తి భారతదేశ నివాసి అయి ఉండాలి.
- అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యల వివరాలను, ప్రముఖ సామాజిక మాధ్యమ మధ్యవర్తిత్వ సంస్థ తొలగించిన అంశాలపై నెలవారీగా ఒక నివేదికను ప్రచురించాలి.
- దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి, భద్రతకు, విదేశాలతో మైత్రీ సంబంధాలకు, శాంతి భద్రతలకు భంగం కలిగించారన్న నేరానికి సంబంధించి అంశాలను నివారించేందుకు, గుర్తించేందుకు, దానిపై దర్యాప్తు చేసేందుకు, శిక్ష విధించేందుకు వీలుగా, తొట్టతొలుత సదరు సమాచారం ఎక్కడ ఆవిర్భవించిందన్న విషయాన్ని పసిగట్టేందుకు ప్రముఖ సామాజిక మాధ్యమ మధ్యవర్తిత్వ సంస్థలు తగిన సేవలందిస్తాయి. మానభంగం, అసభ్య అంశాల ప్రచురణ, చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు వంటి అంశాల విషయంలో కూడా మధ్యవర్తిత్వ సంస్థలు సేవలందిస్తాయి. ఈ నేరాలకు ఐదేళ్ల తక్కువ కాకుండా జైలుశిక్ష ఉంటుంది.





Downloaded at : www.ourstudycircle.in

Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఇందుకు సంబంధించిన తన సందేశాల్లోని అంశాలనుగానీ, సమాచారం తొలుత ఎక్కడ ఆవిర్భవించిందన్న అంశాన్ని గానీ మధ్యవర్తిత్వ సంస్థలు ఎక్కడా వెల్లడి చేయాల్సిన అవసరం లేదు,

- **యూజర్ వెరిఫికేషన్‌కు స్వచ్ఛంద యంత్రాగం:** వినియోగదారులు తమ సామాజిక మీడియా ఖాతాలను స్వచ్ఛందంగా సరిచూసుకునేందుకు తగిన యంత్రాంగాన్ని అందుబాటులో ఉంచేందుకు కొత్త నిబంధనలు దోహదపడతాయి.

**3. సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అమలు జరపవలసిన డిజిటల్ మీడియా, ఒ.టి.టి. వేదికల నైతిక సూత్రాల నియమావళి.:**

- డిజిటల్ మీడియా, ఒ.టి.టి. వేదికల ద్వారా ప్రచురితమయ్యే అంశాలకు సంబంధించి దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఆందోళన నెలకొంది. ఇందుకు సంబంధించి నియంత్రణకోసం తగిన సంస్థాగత యంత్రాగం ఉండి తీరాలని పౌర సమాజం, సినీ ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు, నాయకులు, వాణిజ్య సంస్థలు, సంఘాలు అభిప్రాయపడుతూ వచ్చాయి. తగిన చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టుతోపాటుగా వివిధ హైకోర్టులు కూడా ప్రభుత్వానికి సూచించాయి.
- ఈ అంశం మొత్తం డిజిటల్ వేదికలకు సంబంధించినది కాబట్టి, డిజిటల్ మీడియా, ఒ.టి.టి.కి సంబందించిన అంశాలపై నిబంధనల అమలును సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పర్యవేక్షించాలని ఏకాభిప్రాయంతో ఒక నిర్ణయం తీసుకున్నారు. అయితే, పూర్తి యంత్రాంగం మాత్రం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం నిబంధనల మేరకు పనిచేయాలని నిర్ణయించారు.



- **సంప్రదింపులు:** ఇందుకు సంబంధించి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ గత ఏడాదిన్నరగా ఢిల్లీ, ముంబై, చెన్నై నగరాల్లో సంప్రదింపులు జరిపింది. తాము ప్రసారం చేసే అంశాల విషయంలో 'స్వయం నియంత్రణ యంత్రాంగాన్ని' అమలు చేయాలని ఒ.టి.టి. వేదికల నిర్వాహక సంస్థలకు ఈ సంప్రదింపుల సందర్భంగా సూచించారు. ఇందుకు సంబంధించి సింగపూర్, ఆస్ట్రేలియా, యూరోపియన్ యూనియన్‌లలో అమలు చేస్తున్న వ్యవస్థల నమూనాలను ప్రభుత్వం అధ్యయనం చేసింది. అధ్యయనంలో అందిన సమాచారం ఆధారంగా కొత్త నిబంధనలను ప్రభుత్వం రూపొందించింది.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని 87వ సెక్షన్ కింద ఈ నూతన నిబంధనలకు రూపకల్పన చేశారు. 3వ భాగం నిబంధనలను అమలు చేసేందుకు వీలుగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు అధికారాలు దఖలుపడ్డాయి. 3వ భాగం నిబంధనలు ఈ కింది విధంగా ఉన్నాయి.

- **ఆన్‌లైన్‌లో ప్రసారమయ్యే వార్తలకు, ఒ.టి.టి., డిజిటల్ మీడియా వేదికలకు నైతిక సూత్రాల నియమావళి:** ఒ.టి.టి. వేదికలు, డిజిటల్ మీడియా పాటించవలసిన నియంత్రణలను, ఆన్‌లైన్‌లో ప్రసారమయ్యే వార్తలకు అనుసరించవలసిన నైతిక సూత్రాలను ఈ నియమావళి నిర్దేశిస్తుంది.
- **అంశాలపై స్వీయ వర్గీకరణ:** ఆన్‌లైన్ ద్వారా ప్రసారం చేసే ఒ.టి.టి. వేదికలు తాము ప్రసారం చేసే అంశాలను వీక్షకుల వయస్సు ప్రాతిపదికగా ఐదు కేటగిరీలుగా వర్గీకరించుకోవాల్సి ఉంటుంది. యు (యూనివర్సల్), యు/ఎ 7 ప్లస్, యు/ఎ 13 ప్లస్, యు/ఎ 16 ప్లస్, ఎ (పెద్దలకు మాత్రమే) అంటూ... సొంతంగా 5 రకాలుగా వర్గీకరించుకోవలసి ఉంటుంది. యు/ఎ 13 ప్లస్ కేటగిరీ, అంతకు మించిన వయస్సుల కేటగిరీ అంశాల విషయంలో పేరంటల్ లాక్ పద్ధతిని పాటించవలసి ఉంటుంది. ఏ కేటగిరీ అంశాలకు కూడా తగిన నియంత్రణలు పాటించవలసి ఉంటుంది. ఈ వర్గీకరణను ఒ.టి.టి. ప్రచురణకర్తలు ముందస్తుగా ప్రస్ఫుటంగా ప్రదర్శించవలసి ఉంటుంది.
- డిజిటల్ మీడియా వేదికపై వార్తలను ప్రచురించేవారు, ప్రసారం చేసేవారు,.. ప్రెస్ కౌన్సిల్ ఇండియా నిర్దేశిత పాత్రికేయ నియమావళిని, కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ చట్టం పరిధిలో కార్యక్రమ నియమావళిని పాటించవలసి ఉంటుంది.
- విభిన్నమైన స్థాయిల్లో స్వయం నియంత్రణతో ఫిర్యాదుల పరిష్కారానికి కొత్త మార్గదర్శక సూత్రాల ప్రకారం మూడు స్థాయిల యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు.

❖ స్థాయి–I: ప్రచురణ కర్తల స్వయం నియంత్రణ, వివాదాల పరిష్కారానికి ఒక అధికారిని ప్రచురణ కర్త నియమించుకోవాలి. భారతదేశానికి మాత్రమే చెందిన ఆ అధికారి తనకు అందిన ఫిర్యాదులు, వివాదాల పరిష్కారానికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. తనకు అందిన ఫిర్యాదుపై 15 రోజుల్లోగా నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది.

❖ స్థాయి–II: ప్రచురణ కర్తలకు చెందిన స్వయం నియంత్రణ సంస్థల ద్వారా స్వీయ నియంత్రణ ఉండాలి. స్వీయ నియంత్రణ సంస్థలు, ఒకటి గానీ, అంతకంటే ఎక్కువ సంఖ్యలో గానీ ఉండవచ్చు. పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తి, లేదా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యక్తిగానీ సారథ్యం వహించాలి. సంస్థలో గరిష్టంగా ఆరుగురికి మించి సభ్యులు ఉండరాదు. అది సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖలో నమోదై ఉండాలి. ప్రచురణ కర్తలు ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా వ్యవహరిస్తున్నారా, లేదా అన్న అంశాన్ని ఈ సంస్థ పర్యవేక్షించాలి. ప్రచురణ కర్త 15 రోజుల వ్యవధిలో పరిష్కరించలేని ఫిర్యాదులను ఈ సంస్థ పరిష్కరించాల్సి ఉంటుంది.

❖ స్థాయి–III: పొరపాటును సరిదిద్దుకునే వ్యవస్థ...ఇందుకు సంబంధించిన యంత్రాంగాన్ని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ రూపొందిస్తుంది. ప్రవర్తనా నియమావళి, కార్యకలాపాలతో సహా స్వీయ నియంత్రణ సంస్థల సూత్రావళిని ఈ యంత్రాంగం ప్రచురిస్తుంది. ఫిర్యాదులపై విచారణ ప్రక్రియ కోసం వివిధ శాఖల మధ్య అంతర్గతంగా ఒక కమిటీని ఇది ఏర్పాటు చేస్తుంది.



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# 'వర్జిన్ గెలాక్టిక్' అంతరిక్ష యాత్ర విజయవంతం

అమెరికాకు చెందిన ప్రముఖ అంతరిక్ష సంస్థ 'వర్జిన్ గెలాక్టిక్' 2021 జులై 11న పంపించిన మానవసహిత వ్యోమనౌక 'వీఎస్‌ఎస్ యూనిటీ-22' ప్రయోగం విజయవంతమైంది. తొలిసారిగా అంతరిక్షంలోకి మనుషులను తీసుకెళ్లిన వాణిజ్య ప్రయోగంగా యూనిటీ-22 నిలిచింది. అందులో ప్రయాణించిన ఆరుగురు వ్యోమగాముల్లో వర్జిన్ గెలాక్టిక్ సంస్థ వ్యవస్థాపకుడు రిచర్డ్ బ్రాన్సన్‌తో పాటు 34 ఏళ్ల తెలుగు అమ్మాయి బండ్ల శిరీష కూడా ఉన్నారు. అంతరిక్ష పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు గానూ వర్జిన్ గెలాక్టిక్ ఈ ప్రయోగం చేపట్టింది.



- అమెరికాలోని న్యూమెక్సికో రాష్ట్రంలో ఉన్న జొర్నడా డెల్ మ్యూర్టో ఎడారిలో వర్జిన్ గెలాక్టిక్ ప్రత్యేకంగా నిర్మించిన అంతరిక్ష ప్రయోగ కేంద్రం 'స్పేస్‌పోర్ట్ అమెరికా' నుంచి వీఎస్ఎన్ యూనిటీ-22 వ్యోమనౌకను ప్రయోగించారు. ఇది ప్రపంచంలోనే తొలి వాణిజ్య అంతరిక్ష ప్రయోగ కేంద్రం.
- 'వీఎస్‌ఎస్ యూనిటీ-22'వ్యోమనౌకలో వర్జిన్ అట్లాంటిక్ ఎయిర్‌వేస్, వర్జిన్ గెలాక్టిక్ స్పేస్ టూరిజం కంపెనీ వ్యవస్థాపకుడు రిచర్డ్ బ్రాన్సన్, భారతీయ సంతతికి చెందిన బండ్ల శిరీష, ముఖ్య పైలట్ డేవ్ మెక్‌కే, పైలట్ మైఖేల్ మాసుకీ, ముఖ్య ఆపరేషన్స్ ఇంజినీరు కాలిన్ బెనెట్, వర్జిన్ గెలాక్టిక్ ముఖ్య వ్యోమగామి శిక్షకురాలు బెత్ మోసెస్ పాలుపంచుకున్నారు.
- సాధారణంగా వ్యోమనౌకలు రాకెట్ సాయంతో అంతరిక్షంలోకి దూసుకెళతాయి. వర్జిన్ గెలాక్టిక్ మాత్రం భిన్న విధానాన్ని అవలంబించింది. వీఎంఎస్ ఈవ్ (రిచర్డ్ బ్రాన్సన్ తల్లి పేరు) అనే ప్రత్యేక విమానం ద్వారా వీఎస్‌ఎస్ యూనిటీ-22ను ప్రయోగించింది. రెండు బాడీలు, సువిశాల రెక్కలతో కూడిన ఈ విమాన మధ్య రెక్కల భాగానికి వ్యోమనౌకను అనుసంధానించారు.
- వ్యోమనౌక వీఎస్‌ఎస్ యూనిటీ-22 టేకాఫ్ అయిన 40 నిమిషాల తర్వాత, 13 కిలోమీటర్లు ప్రయాణించాక ఫ్యూజ్‌లేజ్ ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి 'వీఎస్‌ఎస్ యూనిటీ-22' విడిపోయింది. ఈ దశలో యూనిటీ-22లోని రాకెట్ ఇంజిన్ ప్రజ్వరిల్లింది. ఫలితంగా వ్యోమనౌక వేగం గంటకు 4వేల కిలోమీటర్లకు పెరిగింది. అది మరింత ఎత్తుకు దూసుకెళ్లింది. బ్రాన్సన్‌తోపాటు మరో ఐదుగురు ప్రయాణిస్తున్న ఈ సబ్ ఆర్బిటాల్ నేల నుంచి దాదాపు 88 కిలోమీటర్ల ఎత్తులోని 'సబ్ ఆర్బిటల్' ఎత్తుకు చేరుకుంది. (అమెరికా అంతరిక్ష సంస్థ-నాసా ప్రమాణాల ప్రకారం 80 కిలోమీటర్ల ఎత్తు దాటితే అంతరిక్షంలోకి వెళ్లినట్లే) ఆ సమయంలో 4-5 నిమిషాల పాటు వ్యోమగాములు భారరహితస్థితికి లోనయ్యారు. నీల వర్ణంలో ఉన్న భూమి పుటాకార వంపును కిటికీల గుండా వీక్షించారు.
- అనంతరం యూనిటీ-22 తిరుగుప్రయాణం మొదలుపెట్టింది. దట్టమైన భూవాతావరణంలోకి తిరిగి ప్రవేశించింది. ప్రయాణమార్గానికి అనుగుణంగా వ్యోమనౌక తన రెక్కల ఆకృతిని సర్దుబాటు చేసుకుంది. గ్లైడర్ల సాయంతో స్పేస్ షటిల్‌గా మారిన వ్యోమనౌక సురక్షితంగా భూమిని చేరుకున్నది. రన్‌వేపై సురక్షితంగా ల్యాండయ్యింది. 90 నిమిషాల పాటు జరుగాల్సిన రోదసియానం 65 నిమిషాల్లో పూర్తయింది.
- వర్జిన్ గెలాక్టిక్ సంస్థ వ్యవస్థాపకుడు రిచర్డ్ బ్రాన్సన్ సొంత స్పేస్‌షిప్‌లో రోదసి యాత్ర చేసిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అలాగే 70 ఏళ్ల వయసులో అంతరిక్షంలోకి వెళ్లిన రెండో వ్యోమగామిగా రిచర్డ్ బ్రాన్సన్ గుర్తింపు పొందారు. 1998లో అమెరికా వ్యోమగామి జాన్ గ్లెన్.. 77 ఏళ్ల వయసులో అంతరిక్షంలోకి వెళ్లారు. రోదసిలో ప్రయాణించిన తొలి ప్రైవేటు అంతరిక్ష సంస్థ అధిపతిగా రిచర్డ్ బ్రాన్సన్ చరిత్ర సృష్టించారు.

### సబ్ ఆర్బిటల్ యాత్ర అంటే

భూమి నుంచి బయలుదేరాక వాతావరణ పొరలు దాటి వెళితే అంతరిక్షం మొదలవుతుంది. అయితే అంతరిక్ష సరిహద్దు రేఖ ఎక్కడ మొదలవుతుందన్న దానిపై స్పష్టమైన నిర్వచనమేమీ లేదు. ఇంచుమించుగా 80-90 కిలోమీటర్ల ఎత్తులో అది ఉండొచ్చు. ఆ ఊహాజనిత రేఖను కొద్దిసేపు దాటడాన్ని 'సబ్ ఆర్బిటల్ యాత్ర'గా పేర్కొంటారు. అయితే ఆ ప్రదేశానికి చేరాక అక్కడే కొనసాగేందుకు అవసరమైనంత వేగాన్ని సదరు వ్యోమనౌకలు సాధించలేవు.



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

# భారత్ నుంచి అంతరిక్షంలోకి వెళ్లిన నాలుగో వ్యోమగామిగా శిరీష



తాజాగా 'వీఎస్ఎస్ యూనిటీ-22' అంతరిక్ష యాత్ర విజయవంతమవడంతో.. రాకేష్ శర్మ, కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ తర్వాత రోదసియానం చేసిన నాలుగో భారత సంతతి వ్యక్తిగా, మూడో భారత సంతతి మహిళగా బండ్ల శిరీష రికార్డు సృష్టించారు. భారత సంతతికి చెందిన కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ గతంలో అంతరిక్ష యాత్ర చేసిన సంగతి తెలిసిందే. కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ కంటే ముందే (1984లో) భారత పౌరుడు రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లొచ్చిన సంగతి తెలిసిందే. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ ఇప్పటిదాకా అంతరిక్షంలోకి వెళ్లిన ఏకైక భారతీయుడిగా రికార్డుకెక్కారు.

### బండ్ల శిరీష నేపథ్యం

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో శిరీష జన్మించారు. నాలుగేళ్ల వయసులోనే తల్లిదండ్రులతో పాటు అమెరికాకు వలస వెళ్లారు. హ్యూస్టన్‌లో స్థిరపడ్డారు. శిరీష పర్డ్యూ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఏరోనాటికల్-ఆస్ట్రోనాటికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ సాధించారు. జార్జ్ వాషింగ్టన్ వర్సిటీ నుంచి ఎంబీఏ పూర్తి చేశారు. శిరీష తొలుత నాసాలో వ్యోమగామి కావాలనుకున్నారు. కానీ అందుకు అవసరమైన స్థాయిలో కంటిచూపు ఆమెకు లేదని తేలింది. దీంతో తొలుత తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే పర్డ్యూ విశ్వవిద్యాలయంలో ఉన్నప్పుడే ఓ ప్రొఫెసర్ ఆమెకు.. కమర్షియల్ స్పేస్ ఫ్లైట్‌ల రంగంలో అవకాశాల గురించి చెప్పారు. అది శిరీషను బాగా ఆకర్షించింది. ఆ రంగానికి చెందిన వర్జిన్ గెలాక్టిక్‌లో చేరారు. ప్రస్తుతం వర్జిన్ గెలాక్టిక్‌లో ప్రభుత్వ వ్యవహారాలు, పరిశోధన కార్యకలాపాల విభాగానికి ఉపాధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు. 2021 జులై 11న ఆమె 'వీఎస్ఎస్ యూనిటీ-22'లో దూసుకెళ్లి.. తన అంతరిక్ష విహార కలను సాకారం చేసుకున్నారు.

ఒక వ్యోమనౌక గంటకు 28వేల కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటే అది భూ వాతావరణంలోకి తిరిగి జారిపోవడానికి బదులు భూమి చుట్టూ తిరుగుతుంటుంది. భూ కక్ష్య (ఆర్బిట్)లో ఉండాలంటే ఇది తప్పనిసరి. భూమి చుట్టూ ఉపగ్రహాలన్నీ ఇదే పద్ధతిలో తిరుగుతుంటాయి. ఒక వ్యోమనౌక. అంతరిక్షంలో ఉండిపోవడానికి అవసరమైన సమాంతర వేగాన్ని సాధించకపోతే అది భూమికి తిరిగొచ్చేస్తుంది. వర్జిన్ గెలాక్టిక్‌కు చెందిన 'వీఎస్ఎస్ యూనిటీ' కూడా ఇలాంటిదే. ఇది సబ్ ఆర్బిటల్ ప్రయాణమార్గాన్ని అనుసరించింది.



### సబ్ ఆర్బిటల్ యాత్రలకు పెరుగుతున్న డిమాండ్

యూనిటీ, న్యూ షెపర్డ్ తదితర వ్యోమనౌకలకు భూ కక్ష్యలోకి వెళ్లే సామర్థ్యం లేదు. అయినా వీటి యాత్రలకు ప్రాధాన్యం ఉంది. ఒక ప్రైవేటు వ్యోమనౌకలో అంతరిక్ష గుమ్మం వరకూ వెళ్లి రావడం మానవాళి చరిత్రలో కీలక మైలు రాయే. కొద్ది నిమిషాల పాటు భారరహిత స్థితిని ఆస్వాదించాలనుకునే అనేకమందికి ఇవి అవకాశాన్ని కల్పిస్తాయి. వచ్చే ఏడాది నుంచి రోదసి పర్యాటక యాత్రలకు శ్రీకారం చుట్టాలని వర్జిన్ గెలాక్టిక్ కంపెనీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఔత్సాహికుల నుంచి తగిన రుసుము వసూలు చేసి, రోదసిలోకి తీసుకెళ్లి, క్షేమంగా వెనక్కి తీసుకొస్తారు. ఇందులో భాగంగా 'వీఎస్ఎస్ యూనిటీ-22'లో యాత్ర చేపట్టారు. రోదసి యాత్ర కోసం ఇప్పటికే 600 మందికిపైగా ఔత్సాహికులు వర్జిన్ గెలాక్టిక్ కంపెనీ వద్ద రిజర్వేషన్లు చేసుకోవడం గమనార్హం. ఒక్కొక్కరు 2,50,000 డాలర్ల (రూ.1.86 కోట్లు) చొప్పున చెల్లించారు. వీటిని కొనుగోలు చేసినవారిలో లేడీ గాగా, లియోనార్డో డికాప్రియో, టామ్ హాంక్స్, బ్రాడ్ పిట్, ఏంజెలీనా జోలీ, జస్టిన్ బీబర్, కేటీ పెర్రీ వంటి సెలబ్రిటీలు ఉన్నారు. మొత్తం 60 దేశాలకు చెందినవారు ఈ టికెట్లను బుక్ చేసుకున్నారు. మరో రెండు యాత్రలు నిర్వహించాక.. వచ్చే ఏడాది నుంచే వాణిజ్య యాత్రలు ప్రారంభించాలని వర్జిన్ భావిస్తోంది. ఏటా 400 యాత్రలు నిర్వహించాలన్నది సంస్థ లక్ష్యం.

### అంతరిక్ష యాత్రలు చేపట్టనున్న ఇతర కంపెనీలు

**బ్లూ ఆరిజిన్ :** ఈ సంస్థ తమ న్యూ షెపర్డ్ పునర్వినియోగ రాకెట్ ద్వారా ఇప్పటికే పలు ప్రయోగాలు నిర్వహించింది. 2021 జులై 20న జెఫ్ బెజోస్, మరో ఐదుగురు సిబ్బంది, శాస్త్రవేత్తలు ఈ రాకెట్ ద్వారా కాసేపు అంతరిక్షంలో చక్కర్లు కొట్టి రానున్నారు. త్వరలోనే పూర్తిస్థాయి వాణిజ్య యాత్రలను ప్రారంభిస్తామని బ్లూ ఆరిజిన్ ప్రకటించింది.

**స్పేస్ ఎక్స్ :** ఈ సంస్థ తమ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా 'ది క్రూ డ్రాగన్' స్పేస్ షటిల్‌ను ఇప్పటికే విజయవంతంగా నిర్వహిస్తోంది. ప్రస్తుతం నాసా శాస్త్రవేత్తలను, పరికరాలను ఐఎస్ఎస్‌కు తీసుకెళ్లడానికి, తిరిగి తీసుకురావడానికి వినియోగిస్తున్నారు. 2021 సెప్టెంబర్‌లో 'ఇన్‌స్పిరేషన్4' పేరిట తొలి వాణిజ్య యాత్ర చేపట్టనున్నారు. ఇదే సంస్థ భవిష్యత్తులో విస్తృతంగా అంతరిక్ష యాత్రలు చేపట్టేందుకు 'స్టార్ షిప్' స్పేస్ ఫ్లైట్‌ను అభివృద్ధి చేస్తోంది. ఈ రాకెట్ ద్వారా 2023లో చంద్రుడిపైకి యాత్ర చేపడతామని ప్రకటించింది. జపాన్‌కు చెందిన యుసకు మెజవా అనే వ్యాపారవేత్త అందులో ఇప్పటికే సీటు బుక్ చేసుకున్నారు.

**ఆక్సిమ్ స్పేస్ :** స్పేస్ ఎక్స్, నాసా సంస్థలతో కలిసి ఆక్సిమ్ స్పేస్ సంస్థ అంతరిక్ష యాత్రలకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 2022 జనవరిలో నలుగురు ఎనిమిది రోజుల స్పేస్ టూర్‌కు వెళ్లనున్నారు. దీనికి ఒక్కొక్కరు 5.5 కోట్ల డాలర్లు (సుమారు రూ.400 కోట్లు) చెల్లిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. స్పేస్ ఎక్స్ సంస్థకు చెందిన రాకెట్, స్పేస్ షటిల్‌ను ఈ యాత్రలకు వినియోగించనున్నారు.




Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

# 'అగ్ని ప్రైమ్' క్షిపణి పరీక్ష విజయవంతం

అణ్వాయుధ సామర్థ్యం కలిగిన కొత్త తరం క్షిపణి 'అగ్ని ప్రైమ్' (అగ్ని-పి)ను భారత రక్షణ పరిశోధన సంస్థ(డీఆర్‌డీవో) విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని బాలాసోర్‌లోని అబ్దుల్ కలాం దీవిలో మొబైల్ లాంఛర్ నుంచి జూన్ 28న ఈ ప్రయోగాన్ని డీఆర్‌డీవో నిర్వహించింది.



### అగ్ని-ప్రైమ్ విశేషాలు

- అగ్ని 1 క్షిపణిని మరింతగా అభివృద్ధి చేసి... సరికొత్త అగ్ని-ప్రైమ్‌ను భారత రక్షణ పరిశోధన సంస్థ(డీఆర్‌డీవో) రూపొందించింది.
- తొలి తరం అగ్ని పరిధి 1,000 కిలోమీటర్ల లోపు కాగా.. అగ్ని-ప్రైమ్ సుమారు 2 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు.
- దాదాపు వెయ్యి కిలోల అణ్వస్త్రాలను సులువుగా మోసుకెళ్లగలదు.
- భూమిపై నుంచి భూమిపైకి ప్రయోగించే వీలున్న అగ్ని-ప్రైమ్ బాలిస్టిక్ క్షిపణిలో అధునాతన పరిజ్ఞానాలను ఉపయోగించారు.
- రెండు దశల అగ్ని-ప్రైమ్‌లో పూర్తిస్థాయిలో ఘన ఇంధనాన్ని ఉపయోగిస్తారు.
- రెండు దశల్లోనూ మిశ్రధాతువులతో తయారైన రాకెట్ మోటార్లను ఉపయోగిస్తున్నారు.
- క్షిపణిని లక్ష్యం వైపునకు తీసుకెళ్లే గైడెన్స్ వ్యవస్థలో ప్రత్యేకమైన ఎలక్ట్రో మెకానికల్ ఆక్చుయేటర్స్ వినియోగించారు.
- కచ్చితత్వాన్ని సాధించేందుకు అత్యాధునిక రింగ్ లేజర్ జైరోస్కోపులు ఉంటాయి
- ఎలక్ట్రో మెకానికల్ ఆక్చుయేటర్స్ కారణంగా క్షిపణుల్లో లీకేజీల్లాంటివి ఉండవు.
- నావిగేషన్ వ్యవస్థను ఆధునీకరించడం ద్వారా లక్ష్యాన్ని ఢీకొట్టే అవకాశాలు పెరుగుతాయి.
- గతంలో మాదిరిగా వేర్వేరు వైమానిక వ్యవస్థల స్థానంలో పవర్ పీసీ ప్లాట్‌ఫార్మ్‌పై ఒకే ఒక్క వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా క్షిపణిని మరింత శక్తిమంతంగా మార్చడం సాధ్యమైంది.
- మిశ్రమ లోహాలను వాడటం వల్ల.. అగ్ని-1తో పోలిస్తే అగ్ని-ప్రైమ్ క్షిపణి బరువు బాగా తగ్గింది.
- ఉక్కుతో చేసిన మోటార్ల స్థానంలో మిశ్రధాతువులను వాడటం ద్వారా సైజు, బరువు తగ్గడం, మరింత ఎక్కువ దూరం ప్రయాణించడం సాధ్యమైంది.
- క్షిపణి వెడల్పు బాగా తగ్గడం వల్ల దాన్ని ప్రత్యేక గొట్టం (క్యానిస్టర్)లో భద్రపరచడానికి వీలు కలిగింది. ఫలితంగా ఈ క్షిపణి రవాణా, ప్రయోగం చాలా తేలికవుతుంది.

### 'అగ్ని' క్షిపణులు తయారీ కార్యక్రమం

భారతదేశం తనకంటూ సొంతంగా క్షిపణులు ఉండాలని 1980లలోనే భావించి ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. మాజీ రాష్ట్రపతి, ఏపీజే అబ్దుల్ కలామ్ నేతృత్వంలో 'అగ్ని'క్షిపణులు తయారీ కార్యక్రమం ప్రారంభమైంది.

### అగ్ని-1

స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన అణ్వాయుధ సామర్థ్యం కలిగిన మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణి. భూ ఉపరితలం నుంచి ఉపరితలంలోని లక్ష్యాలను ఛేదించే ఈ క్షిపణి పరిధి 700 కిలోమీటర్లు. ఇది సాంప్రదాయ మరియు అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్తుంది. టన్ను కన్నా ఎక్కువ పేలోడ్‌ను ఇది మోసుకెళ్లగలదు.

### అగ్ని-2

మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి. 2000 కిలోమీటర్లకు పైగా లక్ష్యాలను ఛేదిస్తుంది. రెండు దశల ఘన ఇంధనంతో నడుస్తుంది. ఇది ఫైర్ అండ్ ఫర్‌గెట్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. 20 మీటర్ల పొడవు, 2.3 మీటర్ల వెడల్పు ఉంటుంది. ప్రయోగించే సమయంలో దీని బరువు 16 వేల కిలోలు. వెయ్యి కిలోల అణ్వస్త్ర క్షిపణిని మోసుకెళ్లగలదు.

### అగ్ని-3

మూడు వేల నుంచి ఐదు వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించేందుకు అభివృద్ధి చేసిన క్షిపణి ఇది. దాదాపు 16.7 మీటర్ల పొడవు, 1.85 మీటర్ల వెడల్పు ఉంటుంది. ప్రయోగించే సమయంలో బరువు 48,000 కిలోలు. రెండు వేల కిలోల బరువున్న అణ్వాస్త్రాన్ని మోసుకెళ్లగలదు. కొన్నింటిలో ఒకే రాకెట్ ద్వారా వేర్వేరు లక్ష్యాలను ఢీకొట్టగల మల్టిపుల్ టార్గెటబుల్ రీ ఎంట్రీ వెహికల్స్ టెక్నాలజీని అమర్చుకోవచ్చు. 2011 నుంచి సైన్యానికి అందుబాటులో ఉంది.

### అగ్ని-4

2011 నుంచి అందుబాటులో ఉన్న అగ్ని-4 పరిధి 3,500-4,000 కిలోమీటర్లు. ఇరవై నుంచి 45 కిలో టన్నుల పేలుడు సామర్థ్యమున్న ఫిషన్ అణ్వాయుధాన్ని, 200- 300 కిలో టన్నుల సామర్థ్యం ఉన్న ఫ్యూజన్ బాంబును మోసుకెళ్లగలదు. ఇరవై మీటర్ల పొడవుండే రెండు దశల ఘన ఇంధనపు క్షిపణి ప్రయోగ సమయంలో 17,000 కిలోల బరువు ఉంటుంది.

### అగ్ని-5


అగ్ని-5 క్షిపణి 5 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా పది మీటర్ల తేడాతో ఢీకొట్టగలదు. దీని పరిధి అనధికారికంగా 8 వేల కిలోమీటర్ల పైమాటే అని అంచనా. వేర్వేరు లక్ష్యాలను ఛేదించేందుకు ఎంఆర్‌ఐవీ టెక్నాలజీని కూడా ఏర్పాటు చేసుకోవచ్చు దీంట్లో. అవసరాన్ని బట్టి రెండు నుంచి పది వేర్వేరు లక్ష్యాలను ఢీకొట్టేందుకు ఏర్పాట్లు చేసుకోవచ్చు. దాదాపు 1,500 కిలోల బరువున్న పేలుడు పదార్థాలను మోసుకెళ్లగలదు.



Downloaded From : www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# కృష్ణా, గోదావరి బోర్డుల పరిధి ఖరారు

కృష్ణా, గోదావరి జలాల వినియోగంలో తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలకు ముగింపుపలికేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విభజన చట్టం ప్రకారం ఏర్పాటైన కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల పరిధి, నిర్వహణ నియమావళిని ఖరారు చేస్తూ 2021 జులై 15న కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ 2021 అక్టోబర్ 14 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొంది. నోటిఫికేషన్ విడుదలతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని కృష్ణా, గోదావరి బేసిన్‌లోని ఉమ్మడి ప్రాజెక్టులు, వాటి నిర్వహణ, విద్యుదుత్పత్తి కేంద్రాలు, సిబ్బంది అంతా 2021 అక్టోబర్ 14 నుంచి కృష్ణా, గోదావరి బోర్డుల పరిధిలోకి వెళ్లనున్నాయి. రెండు రాష్ట్రాల్లోనూ కృష్ణా బేసిన్‌లోని 36 ప్రాజెక్టులు, గోదావరి బేసిన్‌లో 71 ప్రాజెక్టులను బోర్డుల పరిధిలోకి వస్తాయి. ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌సహా చిన్న, మధ్యతరహా, భారీ ప్రాజెక్టులు, వాటికి అనుబంధంగా ఉన్న విద్యుదుత్పత్తి కేంద్రాలు, సరఫరా వ్యవస్థ(ట్రాన్స్‌మిషన్ లైన్స్), ఆయకట్టుకు నీటి విడుదల చేసే ప్రాంతాలు, ఎత్తిపోతల పథకాల నిర్వహణ బాధ్యతలను బోర్డులే నిర్వహిస్తాయి. ప్రాజెక్టుల నీటి నిర్వహణతో పాటు భద్రతను కేంద్ర ప్రభుత్వ బలగాలు పర్యవేక్షించనున్నాయి. బేసిన్ పరిధిలోని ప్రాజెక్టుల నిర్వహణపై రెండు రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించే అధికారం బోర్డులకు ఉంటుంది.

### బోర్డుల విధి విధానాలు ..

- కృష్ణా, గోదావరి నదీ వివాదాల ట్రిబ్యునళ్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన నీటిని రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయడం.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలతో కుదుర్చుకున్న ఒప్పందాలను అనుసరించి నీటిని పంపిణీ చేయడం. ప్రాజెక్టుల్లో ఉత్పత్తయ్యే విద్యుత్‌ను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయడం.
- కృష్ణా, గోదావరిపై రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా చేపట్టే ప్రాజెక్టుల డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక)ను పరిశీలించి కేంద్ర జలసంఘం సాంకేతిక సలహా మండలికి బోర్డు పంపుతుంది. బోర్డుల పరిశీలనకు పంపని డీపీఆర్‌లను సీడబ్ల్యూసీ టీఏసీ పరిగణనలోకి తీసుకోదు. ఏదైనా ఒక ప్రాజెక్టును బోర్డులకు ప్రతిపాదించినప్పుడు పరిధిపై వివాదం తలెత్తితే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుంది. దీనిపై నిర్ణయాధికారం కేంద్రానిదే.

### కేంద్ర ప్రభుత్వం గెజిట్‌లో ముఖ్యాంశాలు

- కృష్ణా, గోదావరి బేసిన్లను మొత్తంగా కేంద్ర ప్రభుత్వం తన ప్రత్యక్ష అధికార పరిధిలోకి తీసుకొచ్చింది. ఇరు రాష్ట్రాల్లోని 107 ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) , గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ)ల పరిధిలోకి కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్నది. కేఆర్ఎంబీ పరిధిలో 36 ప్రాజెక్టులు, జీఆర్ఎంబీ పరిధిలో 71 ప్రాజెక్టులున్నాయి. వీటిలో 79 జలవనరులు తెలంగాణ ప్రాంతానికి చెందినవే. ఏపీలోని కేవలం 15 ప్రాజెక్టులు మాత్రమే బోర్డుల పరిధిలోకి వెళ్లనున్నాయి. మరో 13 ఉమ్మడి ప్రాజెక్టులు కూడా బోర్డులకు అప్పగించనున్నది. ఈ గెజిట్ ప్రకారం కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ అధికార పరిధి 14 అక్టోబర్ 2021 నుంచి ప్రారంభమవుతుంది.
- ఆయా ప్రాజెక్టుల పరిధిలో మంజూరైన (శాంక్షన్) సిబ్బంది, ఉద్యోగులందరూ.. ఇకపై ఆయా బోర్డుల పరిధిలోకి వస్తారు. బోర్డుల పాలనలోనే బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది.
- ప్రాజెక్టులే కాదు.. షెడ్లు, యంత్రాలు, పరికరాలు, సామగ్రిని నిల్వచేసే స్టోర్స్ కూడా బోర్డుల పరిధిలోకే వస్తాయి. కార్యాలయాలు, వాటి భవనాలు, ఫర్నిచర్, వాహనాలు, రికార్డులు, డాక్యుమెంట్లు కూడా బోర్డుల పరిధిలోకి వస్తాయి.
- పునర్విభజన చట్టం ప్రకారం కృష్ణా, గోదావరి బోర్డుల నిర్వహణ వ్యయాన్ని రెండు రాష్ట్రాలూ భరించాలి. బోర్డులు సమర్థంగా పని చేసేందుకు 60 రోజుల్లోగా ఒక్కో బోర్డు ఖాతాలో సీడ్ మనీ కింద ఒకేసారి రూ.200 కోట్ల చొప్పున జమ చేయాలి. కృష్ణా / గోదావరి బోర్డు ఛైర్మన్ ఆమోదంతో నిర్వహణ ఖర్చుల్ని విడుదల చేయాలని కోరిన 15 రోజుల్లోగా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ చెల్లించడంలో విఫలమైతే బోర్డుల నిర్వహణలో ఎదురయ్యే పరిణామాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి ఉంటుంది.
- బోర్డుల ఆదేశాల మేరకే.. జల విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా, పంపిణీ తదితర అంశాలను రాష్ట్రాలు చేపట్టాల్సి ఉంటుంది. బోర్డుల



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

అజమాయిషీలో సీఐఎస్ఎఫ్ ఈ ప్రాజెక్టులు, బ్యారేజీల వద్ద భద్రతను చూసుకుంటాయి.

- రెండు రాష్ట్రాల నుంచి బోర్డు ఛైర్మన్‌గా గానీ, సభ్య కార్యదర్శిగా కానీ, సభ్యుడిగా కానీ, చీఫ్ ఇంజనీర్‌గా కానీ ప్రతినిధులు ఉండకూడదు.
- కేఆర్ఎంబీ పరిధిపై, ఇతరత్రా సమస్యలు వచ్చినప్పుడు కేంద్రం తీసుకొనే నిర్ణయమే అంతిమం. అంటే జలాలపై కేంద్రానికే పూర్తి అజమాయిషీ ఉంటుంది.

### గెజిట్ మూడు షెడ్యూళ్లలోని ముఖ్యాంశాలు

- **షెడ్యూల్-1 :** ఈ జాబితాలో ఉన్న బ్యారేజ్‌లు, డ్యాములు, రిజర్వాయర్లు, రెగ్యులేటింగ్ స్ట్రక్చర్ వంటి హెడ్ వర్క్స్, వాటి పరిధిలోని కాలువల వ్యవస్థ, ట్రాన్స్‌మిషన్ లైన్లు పూర్తిగా కృష్ణాబోర్డు ఆధీనంలోకి వెళ్తాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో పూర్తయిన, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు కేఆర్ఎంబీ ఆధీనంలోకి వెళ్తాయి. వాటి నిర్వహణ బాధ్యత కేఆర్ఎంబీదే. షెడ్యూల్-1లో మొత్తం 36 ప్రాజెక్టులు ఉన్నాయి.
- **షెడ్యూల్-2 :** ఈ జాబితాలోని 12 ప్రాజెక్టుల హెడ్‌వర్క్స్, కాలువల వ్యవస్థ, ట్రాన్స్‌మిషన్ లైన్లు కేఆర్ఎంబీ పరిధిలోకి వస్తాయి. వాటి నిర్వహణను (అడ్మినిస్ట్రేషన్, ఆపరేషన్, మెయింటెనెన్స్, రెగ్యులేషన్) కేఆర్ఎంబీ చూసుకుంటుంది.
- **షెడ్యూల్-3 :** ఈ జాబితాలో ఉన్న 35 ప్రాజెక్టులు కేఆర్ఎంబీ పరిధిలోకి వస్తాయి. అయితే వాటి నిర్వహణ బాధ్యతలు మాత్రం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలే చూసుకోవాల్సి ఉంటుంది. అదికూడా కేఆర్ఎంబీ సూచనల మేరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాల్సి ఉంటుంది.

### కృష్ణా, గోదావరి బోర్డుల ఆధీనంలోకి కీలక ప్రాజెక్టులు

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) పరిధిలోకి వెళ్లనున్న మొత్తం ప్రాజెక్టులు - 107

- తెలంగాణ పరిధిలోనివి - 79
- ఏపీ పరిధిలోనివి -15
- ఉమ్మడి ప్రాజెక్టులు -13

**కేఆర్ఎంబీ 36 ప్రాజెక్టులు**

- తెలంగాణ పరిధిలోనివి - 21
- ఏపీ పరిధిలోనివి -07
- ఉమ్మడి ప్రాజెక్టులు- 08

**జీఆర్ఎంబీ 71 ప్రాజెక్టులు**

- తెలంగాణ పరిధిలోనివి- 58
- ఏపీ పరిధిలోనివి- 08
- ఉమ్మడి ప్రాజెక్టులు- 05

### కేఆర్ఎంబీ పరిధిలోని 36 ప్రాజెక్టులు

| ప్రాజెక్టు పేరు | రాష్ట్ర పరిధి |
|---|---|
| 1. శ్రీశైలం ప్రాజెక్టు | ఆంధ్రప్రదేశ్, తెలంగాణ |
| 2. డిండి ప్రాజెక్టు | తెలంగాణ |
| 3. సిద్దాపురం ఎల్ఐఎస్ | ఆంధ్రప్రదేశ్ |
| 4. నాగార్జున సాగర్ ప్రాజెక్టు | ఆంధ్రప్రదేశ్, తెలంగాణ |
| 5. నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ |
| 6 జూటపల్లి ప్రాజెక్టు | తెలంగాణ |
| 7. తుంగభద్ర ప్రాజెక్టు | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక |
| 8. భైరవానితిప్ప ప్రాజెక్టు | ఆంధ్రప్రదేశ్ |
| 9. రాజోలి బండ డైవర్షన్ స్కీం | ఆంధ్రప్రదేశ్ |
| 10. గురు రాఘవేంద్ర ఎల్ఐఎస్ | ఆంధ్రప్రదేశ్ |
| 11. కేసీ కెనాల్ ప్రాజెక్ట్ | ఆంధ్రప్రదేశ్ |
| 12. గాజులదిన్నె | ఆంధ్రప్రదేశ్ |
| 13. కోటిపల్లివాగు | తెలంగాణ |
| 14. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు | తెలంగాణ |
| 15. కోయిల్ సాగర్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 16. ఓకచెట్టువాగు | తెలంగాణ |
| 17. మూసీ ప్రాజెక్టు | తెలంగాణ |
| 18. కేఎల్ రావు పులిచింతల ప్రాజెక్టు | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ |
| 19. మున్నేరు ప్రాజెక్టు | ఆంధ్రప్రదేశ్, తెలంగాణ |
| 20. పాకాల చెరువు | తెలంగాణ |
| 21. వైరా చెరువు | తెలంగాణ |
| 22 లంకసాగర్ | తెలంగాణ |
| 23. కృష్ణా బేసిన్‌కు గోదావరి నీళ్ల మళ్లింపు | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ |
| 24. గోదావరి (పోలవరం)-కృష్ణ(విజయవాడ) లింక్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ |
| 25. వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు (మిషన్ భగీరథ) | తెలంగాణ |
| 26. కృష్ణా డెల్టా | ఆంధ్రప్రదేశ్ |
| 27. ఉట్నూర్-మారెపల్లి రిజర్వాయర్ | తెలంగాణ |
| 28. ఆసిఫ్‌నెహార్ కెనాల్స్ | తెలంగాణ |
| 29. వీపనగండ్ల రిజర్వాయర్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 30. హిమాయత్ సాగర్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 31. ఉస్మాన్ సాగర్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 32. శామీర్‌పేట చెరువు | తెలంగాణ |
| 33. సరళ సాగర్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 34. సంగం బండ ప్రాజెక్టు | తెలంగాణ |
| 35. లక్నాపూర్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 36. సింగోటం చెరువు | తెలంగాణ |

### జీఆర్ఎంబీ పరిధిలోని 71 ప్రాజెక్టులు

| ప్రాజెక్టు పేరు | రాష్ట్ర పరిధి |
|---|---|
| 1. పెద్దవాగు రిజర్వాయర్ స్కీం | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ |
| 2. సూరంపాలెం రిజర్వాయర్ స్కీం | ఆంధ్రప్రదేశ్ |
| 3. ముసురుమిల్లి రిజర్వాయర్ | ఆంధ్రప్రదేశ్ |
| 4. పోలవరం, అనుబంధ ప్రాజెక్టులు | ఆంధ్రప్రదేశ్ |
| 5. ఆర్థర్ కాటన్ బ్యారేజ్ | ఆంధ్రప్రదేశ్ |
| 6. ఎల్ఐఎస్ తొర్రిగెడ్డ | ఆంధ్రప్రదేశ్ |
| 7. ఎల్ఐఎస్ చింతలపూడి | ఆంధ్రప్రదేశ్ |
| 8. ఎల్ఐఎస్ చగల్నాడు | ఆంధ్రప్రదేశ్ |
| 9. ఎల్ఐఎస్ వెంకటనాగారాం | ఆంధ్రప్రదేశ్ |
| 10. ఘన్‌పూర్ అనికట్ | తెలంగాణ |
| 11. నిజాం సాగర్ ప్రాజెక్టు | తెలంగాణ |



Downloaded at : www.ourstudycircle.in

Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

| | |
|---|---|
| 12. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు స్టేజ్-1 | తెలంగాణ |
| 13. పోచంపాడు, మిడ్ మానేరు డ్యాం | తెలంగాణ |
| 14. కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు | తెలంగాణ |
| 15. కిన్నెరసాని ప్రాజెక్టు | తెలంగాణ |
| 16. పోచారం ప్రాజెక్టు | తెలంగాణ |
| 17. నల్లవాగు ప్రాజెక్టు | తెలంగాణ |
| 18. కౌలాస్ నాలా ప్రాజెక్టు | తెలంగాణ |
| 19. స్వర్ణ ప్రాజెక్టు | తెలంగాణ |
| 20. ఖానాపూర్ (సదర్‌మాట్) చానెల్స్ | తెలంగాణ |
| 21. రామడుగు ప్రాజెక్టు | తెలంగాణ |
| 22. సుద్దవాగు ఇరిగేషన్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 23. ఎగువ మానేరు ప్రాజెక్టు | తెలంగాణ |
| 24. శనిగరం ప్రాజెక్టు | తెలంగాణ |
| 25. చలివాగు ప్రాజెక్టు | తెలంగాణ |
| 26. రామప్ప చెరువు | తెలంగాణ |
| 27. బొగ్గుల వాగు ప్రాజెక్టు | తెలంగాణ |
| 28. సాత్నాలా ప్రాజెక్టు | తెలంగాణ |
| 29. వట్టివాగు స్టేజ్-1, 2 | తెలంగాణ |
| 30. చెలమెల వాగు ప్రాజెక్టు | తెలంగాణ |
| 31. లక్నవరం చెరువు | తెలంగాణ |
| 32. తాలిపేరు ప్రాజెక్టు | తెలంగాణ |
| 33. మల్లూర్‌వాగు స్కీం | తెలంగాణ |
| 34. ముక్కమామిడి ప్రాజెక్టు | తెలంగాణ |
| 35. కంతాలపల్లి బ్యారేజ్ | తెలంగాణ |
| 36. గొల్లవాగు రిజర్వాయర్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 37. ర్యాలీవాగు ప్రాజెక్టు | తెలంగాణ |
| 38. భూపతిపాలెం రిజర్వాయర్ | తెలంగాణ |
| 39. మత్తడి వాగు రిజర్వాయర్ | తెలంగాణ |
| 40. ఎర్రవాగు ప్రాజెక్టు | తెలంగాణ |
| 41. పెద్దవాగు ప్రాజెక్టు | తెలంగాణ |
| 42. నీల్వాయి రిజర్వాయర్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 43. పెద్దవాగు డైవర్షన్ స్కీం | తెలంగాణ |
| 44. కాళేశ్వరం ప్రాజెక్టు | తెలంగాణ |
| 45. కాళేశ్వరం అదనపు 1 టీఎంసీ/డే | తెలంగాణ |
| 46. జే చొక్కారావు ఎల్ఐఎస్ | తెలంగాణ |
| 47. తుపాకులగూడెం బ్యారేజ్ | తెలంగాణ |
| 48. గుండ్ల వాగు ప్రాజెక్టు | తెలంగాణ |
| 49. మోదికుంట వాగు ప్రాజెక్టు | తెలంగాణ |
| 50. పాలెంవాగు ఇరిగేషన్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 51. సింగూర్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 52. ధర్మసాగర్ చెరువు | తెలంగాణ |
| 53. స్తంభంపల్లె చెరువు | తెలంగాణ |
| 54. ముచ్చెర్ల నాగారం చెరువు | తెలంగాణ |
| 55. కొరికిశాల మత్ | తెలంగాణ |
| 56. రోళ్లవాగు రిజర్వాయర్ | తెలంగాణ |
| 57. బోలిచెరువు | తెలంగాణ |
| 58. చౌటపల్లి హనుమంతరెడ్డి ఎల్ఐఎస్ | తెలంగాణ |
| 59. కందకుర్తి ఎల్ఐఎస్ | తెలంగాణ |
| 60. హెడ్ రెగ్యులేటర్ ఆఫ్ ఆర్టీసీ ఎంహెచ్ | తెలంగాణ |
| 61. లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు కాంప్లెక్స్ ఎంహెచ్ | తెలంగాణ |
| 62. బాబాసాగర్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 63. ప్రాణహిత ప్రాజెక్టు | తెలంగాణ |
| 64. గూడెం ఎల్ఐఎస్ | తెలంగాణ |
| 65. బోథ్ ప్రాజెక్టు | తెలంగాణ |
| 66. అలీసాగర్ ఎల్ఐఎస్ | తెలంగాణ |
| 67. గుత్ప ఎల్ఐఎస్ | తెలంగాణ |
| 68. ముక్తేశ్వర్ ఎల్ఐఎస్ | తెలంగాణ |
| 69. సీతారామ ఎల్ఐఎస్ | తెలంగాణ |
| 70. ముచ్‌కుంద హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ | ఒడిశా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ |
| 71. సీలేరు పవర్ కాంప్లెక్స్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ |

### కొత్త ప్రాజెక్టులకు ఆరు నెలలే గడువు

కృష్ణా, గోదావరి జలాలను వినియోగించుకుంటూ తెలంగాణ, ఏపీ చేపట్టిన కొత్త ప్రాజెక్టులకు ఆరు నెలల్లోగా అనుమతులు తీసుకోవాలని బోర్డుల పరిధిపై వెలువరించిన గెజిట్‌లో కేంద్రం స్పష్టం చేసింది. గెజిట్ నోటిఫికేషన్‌లో ప్రస్తావించినంత మాత్రాన అనుమతి లేని ప్రాజెక్టులను ఆమోదించినట్లు కాదని పేర్కొంది. ఆరు నెలల్లోగా అనుమతి తీసుకోవడంలో విఫలమైతే ఆ ప్రాజెక్టులను పక్కన పెట్టాల్సి ఉంటుందని.. అవి పూర్తయినా కూడా నీటిని వినియోగించుకోవడానికి వీల్లేదని హెచ్చరించింది.

### గెజిట్‌లో పేర్కొన్న మేరకు అనుమతి లేకుండా చేపట్టిన ప్రాజెక్టుల జాబితా

**కృష్ణా నదిపై తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులు**

- శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్బీసీ)
- ఎస్ఎల్‌బీసీ సామర్థ్యం మరో పది టీఎంసీలు పెంపు
- కల్వకుర్తి ఎత్తిపోతల
- కల్వకుర్తి ఎత్తిపోతల సామర్థ్యం అదనంగా 15 టీఎంసీలు పెంపు
- పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్
- డిండి ఎత్తిపోతల
- ఎలిమినేటి మాధవరెడ్డి లిఫ్టు
- భక్త రామదాస ఎత్తిపోతల
- తుమ్మిళ్ల ఎత్తిపోతల
- నెట్టెంపాడు ఎత్తిపోతల
- నెట్టెంపాడు సామర్థ్యం అదనంగా 3.4 టీఎంసీలు పెంపు
- దేవాదుల లిఫ్టు ద్వారా గోదావరి జలాలు కృష్ణా బేసిన్‌కు మళ్లించే ప్రాజెక్టు (వీటిలో కల్వకుర్తి, నెట్టెంపాడు ఎత్తిపోతలను విభజన చట్టం 11వ షెడ్యూల్‌లో కేంద్రం అధికారికంగా గుర్తించింది)

**కృష్ణానదిపై ఏపీ చేపట్టిన ప్రాజెక్టులు:**

- తెలుగు గంగ
- వెలిగొండ
- హంద్రీ-నీవా



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

- గాలేరు-నగరి
- ముచ్చుమర్రి ఎత్తిపోతల
- సిద్ధాపురం ఎత్తిపోతల
- గురు రాఘవేంద్ర

(ఇందులో మొదటి నాలుగింటిని విభజన చట్టం 11వ షెడ్యూల్‌లో కేంద్రం అధికారికంగా గుర్తించింది)

- **ఉమ్మడిగా చేపట్టిన ప్రాజెక్టు :** మున్నేరు పునర్ నిర్మాణం

**గోదావరిపై తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులు :**

- కంతనపల్లి బ్యారేజీ
- కాళేశ్వరంలో అదనపు టీఎంసీ పనులు
- రామప్ప- పాకాల మళ్లింపు
- తుపాకులగూడెం బ్యారేజీ
- మోదికుంటవాగు ప్రాజెక్టు
- చౌటపల్లి హన్మంతరెడ్డి ఎత్తిపోతల
- కందుకుర్తి ఎత్తిపోతల
- బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత
- గూడెం ఎత్తిపోతల
- ముక్తేశ్వర్ ఎత్తిపోతల
- సీతారామ ఎత్తిపోతల
- రాజీవ్ దుమ్ముగూడెం
- పట్టిసీమ ఎత్తిపోతల
- పురుషోత్తపట్నం ఎత్తిపోతల
- చింతలపూడి ఎత్తిపోతల
- వెంకటనగరం ఎత్తిపోతల

# వంశధార నదీ జలాల వినియోగంపై ట్రైబ్యునల్ తీర్పు

వంశధార నదీ జలాల వినియోగంపై ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదానికి ముగింపు పలుకుతూ వంశధార జల వివాదాల ట్రైబ్యునల్(వీడబ్ల్యూడీటీ) తుది తీర్పును 2021 జూన్ 21న వెలువరించింది.

**తుది తీర్పులోని ప్రధానాంశాలు**

- సెప్టెంబరు 30, 1962న ఆంధ్రప్రదేశ్, ఒడిశా ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు.. వంశధారలో 75 శాతం నీటి లభ్యత ఆధారంగా 115 టీఎంసీలు అందుబాటులో ఉంటాయని అంచనా. ట్రిబ్యునల్ వాటిని చెరి సగం అంటే 57.5 టీఎంసీల చొప్పున పంపిణీ చేసింది.
- శ్రీకాకుళం జిల్లాలో నేరడి వద్ద వంశధారపై బ్యారేజీ నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. ఈ బ్యారేజీ నుంచి నీటిని ఇరు రాష్ట్రాలు వాడుకోవాలని సూచించింది. బ్యారేజీ కుడి వైపు స్లూయిజ్‌ల ద్వారా రోజుకు ఎనిమిది వేల క్యూసెక్కుల చొప్పున తరలించడానికి ఏపీకి అనుమతి ఇచ్చింది. తీర్పు అమలు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన ఆర్నెళ్లలోగా బ్యారేజీ ఎడమ వైపు నుంచి నీటిని వాడుకోవడానికి వీలుగా ఏపీకి ప్రతిపాదనలు పంపాలని ఒడిశాకు సూచించింది.
- నేరడి బ్యారేజీ నిర్మాణానికయ్యే వ్యయాన్ని ఆయకట్టు ఆధారంగా దామాషా పద్ధతిలో ఏపీ, ఒడిశాలు భరించాలని పేర్కొంది.
- నేరడి బ్యారేజీలో ముంపునకు గురయ్యే 106 ఎకరాల భూమిని సేకరించి ఏపీ ప్రభుత్వానికి అప్పగించాలని ఒడిశాను ఆదేశించింది. ఇందుకు పరిహారాన్ని ఒడిశాకు చెల్లించాలని ఏపీ ప్రభుత్వానికి సూచించింది.
- కాట్రగడ్డ సైడ్ వియర్ హెడ్ రెగ్యులేటర్‌ను జూన్ 1 నుంచి ఎనిమిది టీఎంసీలు తరలించే వరకు లేదా నవంబర్ 30 వరకు తెరిచి ఉంచాలని పేర్కొంది.
- నేరడి బ్యారేజీ పూర్తయ్యాక కాట్రగడ్డ సైడ్‌వియర్‌ను పూర్తిగా తొలగించాలని షరతు విధించింది.
- ఈ తీర్పు అమలును పర్యవేక్షించడానికి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) సీఈ అధ్యక్షతన, ఇరు రాష్ట్రాల అధికారులు సభ్యులుగా అంతర్రాష్ట్ర పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించింది.

**వంశధార జలాల వివాదం నేపథ్యం**

వంశధార నది ఒడిశా రాష్ట్రంలో, నియమగిరి పర్వత సానువులలో పుట్టింది. మొత్తం 230 కిలోమీటర్లు పొడవున ప్రవహిస్తుంది. ఇందులో 150 కిలోమీటర్లు ఒడిశాలో ఉంది. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా వద్ద కళింగపట్నం అనే చోట బంగాళాఖాతంలో కలుస్తుంది. వంశధార దాదాపుగా 11,500 చదరపు కిలోమీటర్లు మేర ఆవరించి, శ్రీకాకుళం జిల్లా యొక్క ప్రధాన నీటి వనరులలో ఒకటిగా ఉంది. 2006 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంశధార ప్రాజెక్టు ఫేజ్-2, స్టేజ్--2పై అభ్యంతరం తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. 2007 ఏప్రిల్ 30న అంతర్రాష్ట్ర జల వివాదాల చట్టం-1956 ప్రకారం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసి.. వంశధార వివాదాన్ని పరిష్కరించాలని సుప్రీంకోర్టులో ఒడిశా ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 2009 ఫిబ్రవరి 6న ఈ వివాదంపై విచారించిన సుప్రీంకోర్టు.. ఆర్నెల్లలోగా ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసి, వివాదాన్ని పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2010 ఏప్రిల్ 24న వంశధార జల వివాదాల ట్రైబ్యునల్(వీడబ్ల్యూడీటీ)ను ఏర్పాటు చేసింది. కాట్రగడ్డ సైడ్‌వియర్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుమతి ఇస్తూ కేంద్ర ప్రభుత్వానికి 2013 డిసెంబర్ 17న వంశధార ట్రిబ్యునల్ మధ్యంతర నివేదిక అందజేసింది. 2014 సెప్టెంబర్ 15న వంశధార ట్రిబ్యునల్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టులో ఒడిశా ప్రభుత్వం సవాల్ చేసింది. కాట్రగడ్డ సైడ్‌వియర్ నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ కొనసాగించవచ్చన్న సుప్రీంకోర్టు తెలిపింది. వంశధార జలాల వివాదాన్ని ఏడున్నరేళ్లపాటు విచారించిన ట్రిబ్యునల్ 2017 సెప్టెంబర్ 13న ఇరు రాష్ట్రాలకు సమన్యాయం చేస్తూ తుది తీర్పు ఇచ్చింది. అదే ఏడాది డిసెంబర్ 12న వంశధార ట్రిబ్యునల్ తుది తీర్పుపై ఒడిశా ప్రభుత్వం అభ్యంతరాలు తెలిపింది. ట్రైబ్యునల్ ఆదేశాల్లోని తొమ్మిది అంశాలపై స్పష్టత కోరుతూ ఒడిశా ప్రభుత్వం, పర్యవేక్షక కమిటీపై స్పష్టత కోరుతూ కేంద్ర ప్రభుత్వం ట్రైబ్యునల్‌లో పిటిషన్లు దాఖలు చేశాయి. వీడబ్ల్యూడీటీ ఛైర్మన్ జస్టిస్ ముకుందకమ్ శర్మ నేతృత్వంలోని ధర్మాసనం ఒడిశా, కేంద్ర ప్రభుత్వ పిటిషన్లపై 2021 జూన్ 21న తీర్పునిచ్చింది.



Downloaded at : www.ourstudycircle.in


Downloaded From : www.ourstudycircle.in

# ఏడవ అంతర్జాతీయ యోగా దినోత్సవం-2021



ఏడవ అంతర్జాతీయ యోగా దినోత్సవ (ఇంటర్నేషనల్ యోగా డే) వేడుకలు 2021 జూన్ 21న ఘనంగా జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఎటువంటి యోగా ఆచరించడం ద్వారా అంతర్జాతీయ యోగా డేను నిర్వహించారు.

- 'యోగాతో సంపూర్ణ ఆరోగ్యం(Yoga For Wellness)' అనే ఇతివృత్తం (థీమ్)తో 2021 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు.
- ఏడవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ జూన్ 21న అంతర్జాతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కరోనాపై పోరుకు కావాల్సిన బలాన్నివ్వడంలో యోగా ఎంతో సాయం చేసిందని, ఈ కష్టకాలంలో యోగా ఒక ఆశాకిరణంలా కనిపించిందని నరేంద్ర మోడీ ప్రశంసించారు. 'యోగిక్ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్'తో శ్వాస వ్యవస్థ బలోపేతమవుతుందని నిపుణులు నొక్కి చెప్పడాన్ని గుర్తు చేశారు. యోగాను ఆరోగ్య ప్రమాణంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యోగా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లామని తెలిపారు. యోగాను ప్రతిఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.




- ఏడవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) సహకారంతో రూపొందించిన 'ఎం-యోగా (mYoga)' మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ భాషల్లో యోగా శిక్షణ వీడియోలు ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి. భారతదేశం, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో)లు సంయుక్తంగా 'ఎం-యోగా' యాప్‌ను తేనున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. 'ఒకే ప్రపంచం..ఒకే ఆరోగ్యం(వన్ వరల్డ్, వన్ హెల్త్)' ప్రయత్నాలకు ఈ యాప్ ప్రోత్సాహమిస్తుందని వెల్లడించారు. వివిధ రకాల ఆసనాలను నేర్చుకోవడానికి, సాధన చేయడానికి 10 నుంచి 45 నిమిషాల నిడివితో ఉన్న ఆడియో, వీడియో క్లిప్‌లను ఈ యాప్ అందిస్తోంది. ప్రస్తుతం ఎం-యోగా యాప్ ఇంగ్లిష్, హిందీ, ఫ్రెంచ్ భాషల్లో అందుబాటులో ఉంది. రానున్న నెలల్లో ఐరాస గుర్తించిన భాషల్లో దీన్ని తీసుకురానున్నారు.
- ప్రతి యేటా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇండియా పోస్టల్ స్టాంపులు జారీ చేసేది. కానీ ఈ సంస్థ చరిత్రలో తొలిసారి స్పెషల్ క్యాన్సిలేషన్‌ను ఆవిష్కరించింది. ఇందుకు ఏడవ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేదికగా నిలిచింది. ఏడవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సంస్మరణార్థం ప్రత్యేక క్యాన్సిలేషన్ ఆవిష్కరించారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా 810 హెడ్ పోస్టాఫీసుల్లో ఒక పిక్టోరియల్ డిజైన్‌తో ప్రత్యేక క్యాన్సిలేషన్ జారీ చేశారు. అన్ని డెలివరీ, నాన్ డెలివరీ హెడ్ పోస్టాఫీసులన్నీ జూన్ 21వ తేదీన బుక్ చేసుకున్న అన్ని మెయిల్ సర్వీసులపై ఈ స్పెషల్ క్యాన్సిలేషన్ స్టాంప్‌ను అతికించారు. హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగా-2021 అని రాసి ఉన్న గ్రాఫికల్ డిజైన్‌తోపాటు ప్రత్యేక పిక్చరల్ క్యాన్సిలేషన్ స్టాంప్‌ను ఆవిష్కరించారు.

### అంతర్జాతీయ యోగ దినోత్సవం నేపథ్యం

- ప్రతి ఏటా జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 2014 డిసెంబర్11న ప్రకటించింది. 2014 సెప్టెంబరు 27న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీ అంతర్జాతీయ యోగా దినోత్సవంపై ప్రతిపాదన చేశారు. భారతదేశం నుంచి వచ్చిన ఈ ప్రతిపాదనకు ఐక్యరాజ్యసమితి సానుకూలంగా స్పందించింది. సభ్యదేశాల ప్రతినిధులతో విస్తృత స్థాయిలో సంప్రదింపులు సాగించి ఒక తీర్మానాన్ని రూపొందించింది. ఈ తీర్మానాన్ని 2014 డిసెంబరు 11న ఐరాస సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. 193 సభ్యదేశాలున్న సమితిలో రికార్డు స్థాయిలో 177 దేశాలు మద్దతు ప్రకటించాయి. 2014 డిసెంబర్ 11న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ఏటా జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించింది.
- యోగా దినోత్సవాన్ని జూన్ 21న జరుపుకోవడం వెనుక ఒక కారణం కూడా ఉన్నది. ఏడాదిలోనే అత్యంత ఎక్కువగా పగటికాలం ఉండే రోజుగా జూన్ 21కి పేరుంది. యోగా దినోత్సవాన్ని జూన్ 21న నిర్వహించడానికి గల కారణాల్లో ఇది కూడా ఒకటి. జూన్ 21న సుదీర్ఘమైన పగటి రోజు కావడంతో చాలా దేశాల్లో ఈ తేదీకి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వాస్తవానికి ఉత్తరార్ధగోళంలో జూన్ 21 అతి పొడవైన రోజు. భారతీయ సంప్రదాయం ప్రకారం, వేసవి కాలం తర్వాత సూర్యుడు దక్షిణ దిశగా తిరుగుతాడు. ఆధ్యాత్మిక విజయాలు సాధించడంలో సూర్యుడి దక్షిణాయకాలం ఎంతో మేలు చేస్తుందని అంటుంటారు. ఈ కారణంగా జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటారు.
- 2016లో భారతీయ యోగాకు యూనిసెఫ్ గుర్తింపు లభించింది.



Downloaded at : www.ourstudycircle.in

Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

# 2019 జనన, మరణాల గణాంకాలు విడుదల

2019 జనవరి 1 నుంచి డిసెంబరు 31 వరకూ దేశం మొత్తమ్మీద నమోదైన (రిజిస్టర్డ్) జనన, మరణాల లెక్కల ఆధారంగా 2019 డిసెంబరు 31 నాటికి దేశ జనాభా తాజా వివరాలను జనాభా లెక్కల శాఖ జూన్ 18న విడుదల చేసింది. తాజా లెక్కల ప్రకారం దేశ జనాభా 133.89 కోట్లకు చేరింది. నిమిషానికి సగటున 51 మంది శిశువులు పుడుతుంటే 16 మంది మరణిస్తున్నారు.

**ముఖ్యాంశాలు:**


- ఏడాది (2019) వ్యవధిలో దేశంలో 2.67 కోట్ల మంది శిశువులు జన్మించగా మరణాలు 83 లక్షలున్నాయి.
- దేశంలో నమోదైన జననాల్లో 81.2% ప్రసవాలు ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రుల్లోనే జరిగాయి.
- మొత్తం 83.01 లక్షల మరణాల్లో 34.5% మందికి మరణించే సమయంలో ఎలాంటి వైద్య సదుపాయం అందలేదు. ఇవన్నీ సహజ మరణాలుగా నమోదయ్యాయి. ఆసుపత్రుల్లో చేరి వైద్యం పొందుతూ సంభవించిన మరణాలు 32.1%. మిగతా మరణాలు ఇతర కారణాలతో సంభవించాయి.
- పుట్టిన వెంటనే కన్నుమూసిన శిశువులు 1,65,257 మంది కాగా వీరిలో 75.5% పట్టణాల్లో, 24.5% గ్రామాల్లో ఉన్నారు.

**దేశంలో 20 ఏళ్లలో 118 శాతం జనన, మరణాల పెరుగుదల**

దేశంలో జనన, మరణాల సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. 20 ఏళ్ల వ్యవధిలోనే 118 శాతం అదనంగా జననాలు పెరిగాయి. 1999లో దేశంలో 1.22 కోట్ల మంది పుడితే 2019లో అంత కన్నా మరో 118% అదనంగా పెరిగి 2.67 కోట్ల మంది పుట్టారు. ఇదే కాలవ్యవధిలో మరణాలు ఏకంగా 129% పెరిగి 36.23 లక్షల నుంచి 83 లక్షలకు చేరాయి.

**ఆంధ్రప్రదేశ్ జనాభా 5.23 కోట్లు**

- కేంద్ర జనాభా లెక్కల శాఖ తాజాగా విడుదల చేసిన జనన, మరణాల లెక్కల ప్రకారం 2019లో ఆంధ్రప్రదేశ్‌లో 7,54,939 మంది జన్మించగా, 4,01,472 మంది మరణించారు. మరణించేవారి కంటే జన్మించేవారి సంఖ్య 88% అధికంగా ఉంది. 2019 మధ్య నాటికి ఆంధ్రప్రదేశ్ జనాభా 5,23,15,000కి చేరింది.
- 2019 సంవత్సరం మొత్తమ్మీద 8,37,040 మంది జన్మిస్తారని అంచనావేస్తే.. 7,54,939 మందే పుట్టారు. ఇందులో అంచనాల కంటే 9.80% తరుగుదల కనిపించింది. 3,50,511 మంది మరణిస్తారనుకుంటే 4,01,472 మరణాలు సంభవించాయి. ఇందులో 14.53% పెరుగుదల నమోదైంది.



**ఏపీలో ప్రాంతాల వారీగా జనన , మరణాలు :**

- రాష్ట్రంలో జన్మించిన పిల్లల్లో 34% గ్రామాల్లో, 66% పట్టణాల్లో ఉన్నారు. మొత్తం మరణాల్లో 65% గ్రామీణ ప్రాంతాల్లో, 35% పట్టణప్రాంతాల్లో చోటుచేసుకున్నాయి. మొత్తం జననాల్లో 37% రాయలసీమ జిల్లాల్లో, 18% ఉత్తరాంధ్ర జిల్లాల్లో, 45% కోస్తా జిల్లాల్లో సంభవించాయి. మరణాల విషయానికి వచ్చేసరికి రాయలసీమలో తగ్గగా.. కోస్తా జిల్లాల్లో పెరిగాయి. 2019లో సంభవించిన మొత్తం మరణాల్లో రాయలసీమ జిల్లాల్లో 28%, ఉత్తరాంధ్ర జిల్లాల్లో 19%, కోస్తా జిల్లాల్లో 53% చొప్పున ఉన్నాయి. జననాలతో పోలిస్తే మరణాలు కోస్తా జిల్లాల్లో 8% అధికంగా ఉన్నాయి.

**మరణాల తీరు :**

- జననాలు అధికంగా ఉన్న కర్నూలు జిల్లాలోనే అత్యధిక శిశుమరణాలు (1,350) నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానంలో విశాఖపట్నం (1,033), తూర్పుగోదావరి (975) జిల్లాలు నిలిచాయి. అతి తక్కువ శిశుమరణాలు (39) కడప జిల్లాలో నమోదయ్యాయి.
- రాష్ట్రంలో మరణించేవారిలో 36% మంది 70 ఏళ్లు దాటినవారే ఉంటున్నారు. 2019లో ఈ వయస్సువారు 1,42,980 మంది కన్నుమూశారు. ఆ తర్వాతి స్థానంలో 55-64 ఏళ్లవారు, 45-54 ఏళ్లవారు, 65-69 ఏళ్లవారు ఉంటున్నారు. 1-4 ఏళ్ల వయస్సులో అతి తక్కువ మరణాలు ఉంటున్నాయి.

**జనన మరణాల నమోదు :**

- రాష్ట్రంలో సంభవించిన జననాల్లో 90.2%, మరణాల్లో 100% అధికారికంగా నమోదయ్యాయి.
- భారత్‌లో సగటున 92.7% జననాలు రికార్డులలో నమోదవుతుండగా, ఆంధ్రప్రదేశ్ అంతకంటే తక్కువ స్థాయిలో ఉంది.
- రాష్ట్రం విడిపోయిన తర్వాత అతి తక్కువ నిష్పత్తిలో జననాలు నమోదైంది ఈసారే. 2014లో 98.3%, 2015లో 99.1% 2016లో 96.5%, 2017లో 97.6%, 2018లో 91.4% మేర నమోదయ్యాయి. తెలంగాణలో జననాలు 100% నమోదవుతున్నాయి.
- మరణాలు 100% నమోదవుతున్న 19 రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. రాష్ట్రం విడిపోయిన తొలి నాలుగేళ్లలో 82.7%, 85.6%, 89.5% 95% నమోదుకాగా, 2018, 2019ల్లో 100% నమోదయ్యాయి.

**లింగనిష్పత్తిలో ఏపీ వెనుకబాటు :**

- జనన సమయాల్లో లింగనిష్పత్తి ఆంధ్రప్రదేశ్‌లో 935గా ఉంది. అంటే.. ప్రతి వెయ్యి మంది బాలురకు 935 మంది బాలికలే జన్మిస్తున్నారన్న మాట. ఈ విషయంలో రాష్ట్రం దేశంలో 16వ స్థానంలో నిలిచింది.



Downloaded From : www.ourstudycircle.in

దేశంలో అరుణాచల్‌ప్రదేశ్ (1024), నాగాలాండ్ (1001)ల్లో మాత్రమే లింగనిష్పత్తి అత్యధికంగా ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో మిజోరం (975), అండమాన్ (965) కేరళ, ఉత్తరాఖండ్ (960), తెలంగాణ (953) ఉన్నాయి.



**తెలంగాణ జనాభా 3.72 కోట్లు**

- 2019లో తెలంగాణలో 4,30,652 మంది బాలలు, 4,10,616 మంది బాలికలు జన్మించారు. మొత్తం జననాల్లో బాలుర వాటా 51.19% కాగా, బాలికల వాటా 48.80% మేర ఉంది.
- తెలంగాణ జనాభా 2019 మధ్య నాటికి 3,72,83,000కి చేరింది. ఇక్కడ జననాల రేటు 16.9, మరణాల రేటు 6.5 మేర ఉంది. జననాల నమోదు 100% జరుగుతున్నా, మరణాల నమోదు 97.2%కి పరిమితమైంది.

**తెలంగాణలో 4.15 శాతం పెరిగిన లింగనిష్పత్తి :**

- తెలంగాణలో లింగనిష్పత్తి గత మూడేళ్లలో క్రమంగా మెరుగవుతూ వస్తోంది. కేంద్ర జనగణన విభాగం తాజాగా విడుదల చేసిన 2019 జనన మరణ లెక్కల ప్రకారం తెలంగాణలో లింగనిష్పత్తి గత మూడేళ్లలో 4.15% మేర పెరిగింది. జన్మసమయంలో లింగనిష్పత్తి (సెక్స్‌రేషియో ఎట్ బర్త్) తెలంగాణలో 2017లో 915 (1000 మంది బాలురకు 915 మంది బాలికలు) ఉండగా, 2018 నాటికి 924, 2019 కల్లా 953కి చేరింది. పెద్దరాష్ట్రాల్లో గత మూడేళ్లలో నిలకడగా లింగనిష్పత్తి పెరుగుతూ పోతున్న 4 రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. అత్యధిక లింగనిష్పత్తి రాష్ట్రాల జాబితాలో తెలంగాణ 7వ స్థానంలో ఉంది.
- తెలంగాణలో సంభవించిన జననాల్లో 92 శాతం, మరణాల్లో 100 శాతం నమోదయ్యాయి.
- 2019లో తెలంగాణలో 6,30,083 జననాలు నమోదవుతాయని అంచనావేస్తే అవి 8,41,268 (33.51% అధికం)కి చేరాయి.
- మరణాలు 2,34,883 మేర సంభవిస్తాయని అంచనావేస్తే 2,28,294 (-2.80%)కి తగ్గాయి.
- రాష్ట్రంలో అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 3,13,554 మంది జన్మించగా, అత్యల్పంగా వరంగల్ గ్రామీణ జిల్లాలో 4465 జననాలు నమోదయ్యాయి.
- రాష్ట్రంలో ఏడాదిలో జరిగిన మరణాల్లో అత్యధిక వాటా 28.76 (65,676) హైదరాబాద్‌దే ఉంది. అత్యల్ప మరణాలు 0.60 (1,377) జనగామ జిల్లాలో చోటుచేసుకున్నాయి.

**గ్రామీణ ప్రాంతాల్లోనే బాలికల జననాలెక్కువ :**

- గ్రామీణ ప్రాంతాల్లో భాలికల జననాలు ఎక్కువగా, నగర ప్రాంతాల్లో తక్కువగా ఉన్నాయి. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలోని నగర ప్రాంతాలన్నింటిలో బాలికల జననాలు పరిమితంగా ఉన్నాయి. రాష్ట్రం మొత్తమ్మీద 33 జిల్లాలకు గాను కేవలం ఐదింటిలో మాత్రమే బాలురకన్నా బాలికలు ఎక్కువగా ఉండి లింగ నిష్పత్తిలో ఆదర్శంగా ఉన్నాయి. అవి జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మెదక్, నిజామాబాద్, వికారాబాద్ అని జనగణన శాఖ తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. తెలంగాణలో 2019 సంవత్సరంలో 4,30,652 మంది అబ్బాయిలు పుట్టగా, 4,10,616 మంది అమ్మాయిలు జన్మించారు. అంటే 4.7 శాతం మంది బాలికలు తక్కువగా ఉన్నారు.
- గ్రేటర్ హైదరాబాద్‌లో కలిసిపోయి ఉన్న రంగారెడ్డి జిల్లాలో లింగ నిష్పత్తి నగర ప్రాంతంలో తక్కువగా ఉంది. అంటే బాలుర కంటే బాలికల సంఖ్య తక్కువ. అధికారిక లెక్కలు.. 1,965 మంది బాలురకు 1,631 మంది మాత్రమే బాలికలు ఉన్నట్లు పేర్కొన్నాయి. ఇదే రంగారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో 2,978 బాలురకు 3,066 మంది బాలికలున్నారు.
- గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కలసి ఉన్న మరో జిల్లా మేడ్చల్-మల్కాజిగిరిలో సైతం పల్లె ప్రాంతాల్లో 5,533 మంది బాలురకు 5,672 మంది అమ్మాయిలు ఉంటే మల్కాజిగిరి, కుషాయిగూడ తదితర నగర ప్రాంతాల్లో 26,669 మంది బాలురకు 25,878 మంది బాలికలు ఉన్నారు.
- వరంగల్ అర్బన్ జిల్లాలోని నగర ప్రాంతంలో బాలికలు బాలురకన్నా 10.3 శాతం తక్కువున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని రంగారెడ్డి నగర ప్రాంతాల్లో ఏకంగా ఇది దాదాపు 17 శాతంగా ఉంది. రాష్ట్రంలో మరెక్కడా ఈ స్థాయిలో లేదు. వరంగల్ అర్బన్ జిల్లాలో గ్రామీణంలో 9,493 మంది బాలురకు 9,769 మంది బాలికలు ఉన్నారు. ఇదే జిల్లాలోని నగర ప్రాంతంలో 15,377 బాలురకు 13,804 మంది మాత్రమే బాలికలు ఉన్నారు.
- నిజామాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలో 11,671 మంది బాలురకు ఏకంగా 13.6 శాతం అధికంగా 13,269 మంది అమ్మాయిలు పుట్టారు. ఇదే జిల్లాలోని నగర ప్రాంతాల్లో 14,774 మంది అబ్బాయిలకు 14,175 మంది బాలికలే ఉన్నారు.

**తెలంగాణలో 65 దాటాక అధిక మరణాలు :**

ప్రజలు ఏ వయసులో ఎంత మంది మరణిస్తున్నారనే వివరాలను ప్రతి పదేళ్ల కాలవ్యవధి ఆధారంగా లెక్కించారు.

- తెలంగాణలో మొత్తం మరణాలు 2.28 లక్షలుంటే అందులో 61 శాతం మంది 65 ఏళ్ల వయసు తరవాతే కన్నుమూశారు. వయసు వారీగా పరిశీలిస్తే తెలంగాణలో 65 నుంచి 69 ఏళ్ల మధ్య అత్యధికంగా 91,161 మంది అసువులు బాశారు. ఈ విషయంలో తమిళనాడుకన్నా తెలంగాణలో జీవనకాలం మెరుగ్గా ఉంది. తమిళనాడు మరణాల్లో 19 శాతం మంది 55 నుంచి 64 ఏళ్ల మధ్య, మరో 11 శాతం మంది 65 నుంచి 69 మధ్య వయసులో ఉన్నాయి. కానీ తెలంగాణలో 55 నుంచి 64 ఏళ్ల మధ్య మరణాలు 17 శాతం, 65 నుంచి 69 మధ్య 40 శాతం ఉన్నాయి. ఏపీలో 70 దాటాకా కన్నుమూస్తున్నారు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

# 2019 ఎన్నికలపై అట్లాస్ విడుదల

2019 లోక్‌సభ సాధారణ ఎన్నికల విశేషాలతో రూపొందించిన అట్లాస్‌ను కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 16న విడుదల చేసింది.

**అట్లాస్‌లో పొందుపరిచిన ముఖ్యాంశాలు :**

- మొత్తం 543 నియోజకవర్గాల్లో 8,054 మంది పోటీ చేయగా, అందులో 726 మంది మాత్రమే మహిళా అభ్యర్థులు. 78 మంది మహిళా అభ్యర్థులు ఎంపీలుగా ఎన్నికయ్యారు.
- అత్యధికంగా 185మంది అభ్యర్థులు పోటీపడిన నియోజకవర్గం నిజామాబాద్. అత్యల్పంగా ముగ్గురు మాత్రమే పోటీ చేసిన నియోజకవర్గం తుర(మేఘాలయ).
- వయస్సు పరంగా చూస్తే 18-29 ఏళ్ల మధ్య 25.37 శాతం ఓటర్లు ఉన్నారు. ఈ విభాగంలో అత్యధికంగా మిజోరాంలో 39.77 శాతం, అత్యల్పంగా కేరళలో 20.16 శాతం, తెలంగాణలో 26.08% ఉన్నారు.
- 30-59 మధ్య వయస్సు వారు దేశవ్యాప్త ఓటర్లలో 59.77% ఉన్నారు. రాష్ట్రాల పరంగా చూస్తే ఏపీలో అత్యధికంగా ఈ కేటగిరీలో 62.14% కాగా, తెలంగాణలో 61.37% మంది ఉన్నారు.
- 60-79 ఏళ్ల మధ్య వారు మొత్తం ఓటర్లలో 13.15 శాతం ఉన్నారు. 80 ఏళ్లు పైబడిన వారు మొత్తం ఓటర్లలో 1.71 శాతం ఉన్నారు.
- అత్యధిక ఓటర్లు కలిగిన టాప్-5 నియోజకవర్గాల్లో మొదటిస్థానంలో మల్కాజిగిరి ఉండగా, ఐదో స్థానంలో చేవెళ్ల నిలిచింది. ఈ రెండు నియోజకవర్గాల్లోనే సుమారు 56 లక్షల ఓటర్లు ఉన్నారు.
- అత్యల్పంగా పోలైన ఓట్ల శాతం నమోదైన 10 నియోజకవర్గాల్లో తెలంగాణలోని సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాలు ఉన్నాయి.
- లింగ నిష్పత్తి క్రమంగా మెరుగుపడుతోంది. అత్యధికంగా పుదుచ్చేరిలో ప్రతి వెయ్యి మంది పురుష ఓటర్లకు 1,118 మంది మహిళా ఓటర్లు ఉండగా, ఏపీలో 1,018మంది, తెలంగాణలో 990 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

**అట్లాస్‌లో తెలుగు రాష్ట్రాల విశేషాలు**

- అత్యధిక నోటా ఓట్లు (47,977) నమోదైన లోక్‌సభ నియోజకవర్గంగా ఆంధ్రప్రదేశ్‌లోని అరకు రెండో స్థానాన్ని దక్కించుకొంది.
- దేశంలో అత్యల్ప ఖర్చు (రూ.14.12 లక్షలు)ను ప్రకటించిన అభ్యర్థిగా అరకు ఎంపీ గొడ్డేటి మాధవి రెండో స్థానంలో నిలిచారు.
- 2019 సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్‌లో దేశంలోనే అత్యధిక మంది (185 మంది) అభ్యర్థులు పోటీపడ్డారు. ఇక్కడ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నరెడ్ల రాజారెడ్డి కేవలం 84 ఓట్లు సాధించారు. దేశంలోనే అత్యల్పంగా ఓట్లు పొందిన అభ్యర్థిగా రికార్డులకెక్కారు.
- 31,50,313 మంది ఓటర్లతో తెలంగాణలోని మల్కాజిగిరి దేశంలోనే అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గంగా నిలిచింది. 16,38,054 మంది పురుషులు, 15,11,910 మంది మహిళా ఓటర్లతో అత్యధిక పురుష, మహిళా ఓటర్లు ఉన్న నియోజకవర్గంగానూ ఖ్యాతిగాంచింది.
- తెలుగు రాష్ట్రాల్లో సర్వీసు ఓటర్లు అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 13,690 మంది ఉన్నారు. ఈ విభాగంలో దేశంలో దీనిది 15వ స్థానం.
- థర్డ్ జెండర్ ఓటర్లలో ఆంధ్రప్రదేశ్ (3,957) 4వ, తెలంగాణ (1,504) 8వ స్థానంలో నిలిచాయి.
- దివ్యాంగ ఓటర్లు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ (5,21,029) 4వ స్థానంలో, తెలంగాణ (5,13,762) 5వ స్థానంలో నిలిచాయి.
- 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో 266 మంది, తెలంగాణలో 404 మంది డిపాజిట్లు కోల్పోయారు.
- అత్యధిక ఓట్లు పోలైన నియోజకవర్గాల్లో బాపట్ల (86.47%) 6వ స్థానంలో, ఒంగోలు (86.35%) 7వ స్థానంలో, నర్సరావుపేట (86.25%) 8వ స్థానంలో నిలిచాయి. 2014 ఎన్నికల్లోనూ ఈ మూడు నియోజకవర్గాలు అవే స్థానాల్లో ఉండటం విశేషం. అత్యల్ప ఓటింగ్ నమోదైన నియోజకవర్గాల్లో హైదరాబాద్ (44.84%) 4, సికింద్రాబాద్ (46.50%) 6వ స్థానాల్లో నిలిచాయి.
- అత్యధిక నోటా (47,977) ఓట్లు పోలైన నియోజకవర్గాల్లో అనకాపల్లి (34,897) 12, విజయనగరం (29,501) 21, తిరుపతి (25,781) 28, శ్రీకాకుళం (25,545) 29వ స్థానాల్లో ఉన్నాయి.
- అతి తక్కువ ఆధిక్యతతో గెలిచిన ఎంపీల్లో గుంటూరు (0.31%), విశాఖపట్నం (0.36%), భువనగిరి (0.43%), శ్రీకాకుళం (0.57%), జహీరాబాద్ (0.6%), విజయవాడ (0.68%), మల్కాజ్‌గిరి (0.7%) ఉన్నారు.
- దేశవ్యాప్తంగా మహిళా ఓటర్ల పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో నిలిచింది. 2014 పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే 2019 నాటికి రాష్ట్రంలో మహిళా ఓటర్లు భారీగా పెరిగారు. 2014లో ప్రతి వెయ్యిమంది పురుష ఓటర్లకు రాష్ట్రంలో 987 మంది మహిళా ఓటర్లు ఉండగా 2019 ఎన్నికల నాటికి అది 31 పాయింట్ల వృద్ధితో 1,018కి చేరింది. అంటే ఇప్పుడు ప్రతి 1,000 మంది పురుష ఓటర్లకు 1,018 మంది మహిళా ఓటర్లున్నారు.
- జాతీయ సగటుతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 92 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. అలాగే, 2014లో దేశవ్యాప్తంగా మహిళా ఓటర్ల నిష్పత్తి ప్రతి వెయ్యిమంది పురుషులకు 908గా ఉండగా అది 2019 నాటికి 18 పాయింట్లు పెరిగి 926కి చేరింది. దేశవ్యాప్తంగా మహిళా ఓటర్ల సంఖ్య 43,85,37,911గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 3,94,05,967 మంది ఓటర్లు ఉండగా అందులో 50.45 శాతం వాటాతో 1,98,80,957 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.
- మొత్తం ఓటర్లలో సగానికిపైగా మహిళా ఓట్లు కలిగిన రాష్ట్రాలు కేవలం నాలుగే ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఆ నివేదికలో పేర్కొంది. అందులో అత్యధికంగా 51.4 శాతం మహిళా ఓట్లతో కేరళ మొదటి స్థానంలో ఉండగా, 51.06 శాతంతో గోవా, 50.45 శాతంతో ఆంధ్రప్రదేశ్, 50.25 శాతంతో అరుణాచల్‌ప్రదేశ్ ఉన్నాయి.



Downloaded From : www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# అంతర్జాతీయం



## అఫ్ఘనిస్థాన్‌ను వీడుతున్న విదేశీ బలగాలు



అఫ్ఘనిస్థాన్ నుంచి విదేశీ బలగాలు వెనక్కి వెళ్లిపోతున్నాయి. ఇప్పటికే మెజారిటీ బలగాలు ఆ దేశాన్ని వీడాయి. అఫ్ఘనిస్థాన్‌లో తమ మిషన్‌లు ముగిశాయని, సైనికులంతా స్వదేశాలకు చేరుకున్నారని జర్మనీ, ఇటలీ జూన్ 30న ప్రకటించాయి. పోలండ్ కూడా పూర్తిస్థాయిలో తమ సైనికులను వెనక్కి రప్పించుకుంది. దీంతో గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనంత స్వల్ప స్థాయికి అఫ్ఘనిస్థాన్‌లో విదేశీ బలగాల సంఖ్య తగ్గినట్లయింది. 9/11 దాడుల అనంతరం అల్-ఖైదాను సమూలంగా అంతం చేయడమే లక్ష్యంగా అమెరికా నేతృత్వంలో నాటో బలగాలు అఫ్ఘనిస్థాన్‌లో మోహరించాయి. ఒకానొక సమయంలో ఆ దేశంలో నాటో సైనికుల సంఖ్య 1.5 లక్షలు దాటింది. అయితే కొంతకాలంగా అమెరికా సహా నాటో సభ్య దేశాలన్నీ తమ బలగాలను అక్కడి నుంచి ఉపసంహరించుకుంటున్నాయి. ప్రస్తుతం అఫ్ఘనిస్థాన్‌లో అమెరికాయేతర విదేశీ సైనికుల సంఖ్య 4,800 మాత్రమే ఉంటుందని అంచనా. 2021 సెప్టెంబరు 11లోగా అఫ్ఘనిస్థాన్ నుంచి తమ సైనికులందర్నీ వెనక్కి రప్పిస్తామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా ఇప్పటికే ప్రకటించారు. అఫ్ఘనిస్థాన్‌లో అమెరికా, నాటో దళాలు వెనక్కి వెళ్లి పోతుండటంతో అఫ్ఘానిస్థాన్‌పై తాలిబన్లు వేగంగా పట్టు సాధిస్తున్నారు. ఇప్పటికే అఫ్ఘనిస్థాన్ భూభాగంలో 85% తమ నియంత్రణలోకి వచ్చిందని వారు జులై 9న ప్రకటించారు. సరిహద్దు పట్టణమైన ఇస్లాం కలాను తాజాగా ఆక్రమించినట్లు తెలిపారు. దీంతో ఇరాన్ సరిహద్దు నుంచి చైనా సరిహద్దు వరకు మొత్తం తమ అధీనంలోకి వచ్చినట్లయిందన్నారు. అఫ్ఘనిస్థాన్‌పై పూర్తి పట్టు సాధించినప్పటికీ. రష్యాకుగానీ, పొరుగు దేశాలకుగానీ ఎలాంటి హాని తలపెట్టబోమని తాలిబన్లు స్పష్టం చేశారు. తాలిబన్ ప్రతినిధుల బృందం జులై 9న మాస్కోకు వెళ్లి ఈ మేరకు ఓ ప్రకటన చేసింది. అఫ్ఘనిస్థాన్‌లోని 398 జిల్లాల్లో 250 జిల్లాలు తమ నియంత్రణలో ఉన్నాయని మాస్కోలోని తాలిబాన్ ప్రతినిధులు వెల్లడించారు.

## క్యూబాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల తిరుగుబాటు



దశాబ్దాలుగా కమ్యూనిస్టుల పాలనలో ఉన్న క్యూబాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు. రోడ్డెక్కిన వేల మంది ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన గళం విప్పుతున్నారు. నియంతృత్వ పోకడల ప్రభుత్వం వెంటనే గద్దెదిగాలని, అధ్యక్షుడు మిగ్యుయెల్ దియాజ్-కనెల్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ తిరుగుబాటు వెనుక కుట్ర కోణం ఉందని క్యూబా ప్రభుత్వం ఆరోపిస్తోంది. కరేబియన్ ద్వీప దేశం క్యూబాలో ఈ స్థాయి ప్రభుత్వ వ్యతిరేకత కనిపించడం ఇదే తొలిసారి. ఆర్థిక సంక్షోభం వల్లే జనాల్లో ఆగ్రహం నెలకొందని విశ్లేషకులు భావిస్తున్నారు. కరెంట్ కోతలు, ఆహార కొరత, కరోనా మందులు-వ్యాక్సిన్‌ల కొరత.. వీటికి తోడు అమెరికా ఆంక్షల పర్వం కూడా క్యూబా ప్రజల్లో సొంత ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను పెంచుతున్నాయి. అధ్యక్షుడు మిగ్యుయెల్ దియాజ్-కనెల్ రాజీనామాకు డిమాండ్ చేసేలా చేశాయి. 'మా స్వేచ్ఛ మాక్కావాలి' అంటూ వేల మంది క్యూబా రాజధాని హవానాకు చేరి ప్రదర్శనలు చేపడుతున్నారు. పోలీసులు వాళ్లను అదుపు చేసే సమయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో కర్రలతో ఎదురు దాడులకు పాల్పడడమే కాకుండా.. ప్రజా ఆస్తులను సైతం ధ్వంసం చేస్తున్నారు.

## కరోనా బాధిత దేశాలకు ఐఎంఎఫ్ సాయం

కరోనా మహమ్మారితో పోరాడుతూ ఆర్థిక పరిస్థితి దిగజారిన దేశాలకు అండగా నిలవాలని అంతర్జాతీయ ద్రవ్యనిధి(ఐఎంఎఫ్) సంస్థ నిర్ణయించింది. ఇందుకోసం 650 బిలియన్ డాలర్లు(రూ. 48.44 వేల కోట్లు) ఖర్చు చేసేందుకు ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదం తెలిపింది. ఐఎంఎఫ్ చరిత్రలో ఇదే అతిపెద్ద ఆర్థిక సాయం కానుందని సంస్థ ఎండీ క్రిస్టలినా జార్జివా జులై 9న తెలిపారు. పేద దేశాల్లో కరోనా వ్యాక్సినేషన్‌కు ఈ సాయం ఉపయోగపడుతుంది.

## దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు జాకబ్ జుమాకు 15 నెలల జైలు శిక్ష



కోర్టు ధిక్కరణకు పాల్పడిన దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు జాకబ్ జుమాకు ఆ దేశ సుప్రీంకోర్టు జూన్ 29న 15 నెలల జైలు శిక్ష విధించింది. అవినీతి కేసుల్లో విచారణ కమిషన్ ఎదుట హాజరు కావాలన్న కోర్టు ఆదేశాలను ధిక్కరించడంతో ఈ శిక్ష పడింది. జాకబ్ జుమా జైలుకు వెళ్లడంతో ఆయన మద్దతుదారులు రెచ్చిపోయి వివిధ ప్రాంతాల్లో ఘర్షణలు, అల్లర్లు సృష్టించారు. జులై 14 నాటికి ఘర్షణల్లో 72 మంది మరణించారు. అల్లర్లను అదుపు చేయడానికి సైన్యాన్ని రంగంలోకి దించారు. 2009 నుంచి 2018 వరకు వరుసగా రెండుసార్లు అధ్యక్షుడిగా పనిచేసిన జాకబ్ 50 బిలియన్ ర్యాండ్స్ (సుమారు రూ. 26 వేల కోట్లు) పైగా అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. పదవి నుంచి దిగిపోయాక అతనిపై విచారణ కమిషన్ ఏర్పాటైంది. జుమాపై వచ్చిన ఆరోపణలు



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

విచారిస్తున్న ప్యానెల్ జుమా, గుప్తా బ్రదర్స్‌గా పేరు గాంచిన అతుల్ గుప్తా, అజయ్ గుప్తా, రాజేశ్ గుప్తాలతో కలిసి భారీ అవినీతికి పాల్పడినట్లు వెల్లడించింది. గుప్తా సోదరులకు, జుమాకు మంచి సంబంధాలుండేవని.. ఒకానొక దశలో జుమా ప్రభుత్వ పాలసీలను ఈ సోదరులే నిర్ణయించేవారని ప్యానెల్ తెలిపింది. దక్షిణాఫ్రికాలో 'గుప్తా బ్రదర్స్'గా పేరొందిన ప్రవాస భారతీయ వ్యాపారులు అజయ్, అతుల్, రాజేశ్‌లతో.. జాకబ్ జుమాకు సాన్నిహిత్యం ఉంది. అధ్యక్షుడి కంటే ముందు ఈ వ్యాపారులే కేబినెట్ మంత్రులెవరో నిర్ణయించడం అప్పట్లో వివాదాస్పదమైంది. జాకబ్ తన పదవిని దుర్వినియోగం చేసి గుప్తా బ్రదర్స్‌కు ఆయాచిత లబ్ధి చేకూర్చారన్నదే ప్రధాన అభియోగం.

## స్వీడన్ ప్రధాని స్టీఫెన్ లోఫ్‌వెన్ రాజీనామా



స్వీడన్ ప్రధాని స్టీఫెన్ లోఫ్‌వెన్ తన పదవికి రాజీనామా చేశారు. స్టీఫెన్‌కు వ్యతిరేకంగా ఇటీవల ఆ దేశ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దాంతో ఆయన తన పదవికి రాజీనామా చేయడానికి వారం రోజుల సమయం ఇచ్చారు. జూన్ 28వ తేదీ నాటికి వారం రోజుల గడువు పూర్తి కావడంతో స్టీఫెన్ తన పదవికి రాజీనామా సమర్పించారు. దాంతో అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవడంలో విఫలమై పదవిని పోగొట్టుకున్న తొలి స్వీడన్ ప్రధానిగా నిలిచారు. కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్లకు అద్దె నియంత్రణలను తగ్గించే ప్రణాళిక విషయంలో ప్రభుత్వానికి, దానికి మద్దతు ఇస్తున్న లెఫ్ట్ పార్టీకి మధ్య విభేదాలు పొడసూపాయి. దీంతో అది ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. దీన్ని అవకాశంగా మలుచుకున్న నేషనలిస్ట్ స్వీడన్ డెమొక్రాట్‌లు పార్లమెంటులో ప్రధానిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. మొత్తం 349 సీట్లు ఉన్న స్వీడన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా 181 మంది చట్టసభ్యులు ఓటేశారు. దాంతో ప్రధాని స్టీఫెన్ సభ విశ్వాసాన్ని కోల్పోయారు.

## టిబెట్‌లో చైనా తొలి ఎలక్ట్రిఫైడ్ బుల్లెట్ రైలు ప్రారంభం

అరుణాచల్‌ప్రదేశ్‌కు అత్యంత సమీపంలో ఉన్న టిబెట్ సరిహద్దు ప్రాంతానికి తొలి ఎలక్ట్రిఫైడ్ బుల్లెట్ రైలును చైనా జూన్ 25న ప్రారంభించింది. టిబెట్ రాజధాని లాసా, నింగ్‌చి నగరాల మధ్య ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది. నింగ్‌చి నగరం భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్‌కు అత్యంత సమీపాన ఉన్నది. 435.5 కిలోమీటర్ల ఈ రైలు మార్గం నిర్మాణ పనులను 2014లోనే చైనా మొదలు పెట్టింది. టిబెట్‌లో పూర్తిస్థాయిలో విద్యుదీకరించిన మొదటి రైల్వే లైన్ ఇదే. అలాగే ఆ ప్రాంతంలో చైనా ప్రారంభించిన రెండో రైల్వే లైన్ ఇది. ఈ రైలు మార్గంతో సిచువాన్ ప్రావిన్స్ రాజధాని చెంగ్డూ నుంచి లాసా మధ్య ప్రయాణ సమయం 48 గంటల నుంచి 13 గంటలకు తగ్గనుందని చైనా అధికారిక మీడియా తెలిపింది. అభివృద్ధి పనుల ముసుగులో సరిహద్దుల్లోకి తమ బలగాలను వేగంగా తరలించేందుకే చైనా ఈ రైలు మార్గాన్ని నెలకొల్పిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

## హైతీ అధ్యక్షుడు జోవెనెల్ మోయిస్ హత్య



కరేబియన్ దీవుల సముదాయంలోని హైతీ దేశ అధ్యక్షుడు జొవెనెల్ మోయిస్ హత్యకు గురయ్యారు. జులై 6న రాజధాని పోర్ట్ ఆఫ్ ప్రిన్స్‌లోని అధ్యక్షుడు జొవెనెల్ మోయిస్ ఇంట్లోకి చొరబడ్డ కొందరు దుండగులు ఆయనను కాల్చి చంపారు. హైతీ అధ్యక్షుడు జోవెనెల్ మోయిస్‌ను దారుణంగా హత్య చేసిన ఘటనలో.. ఆ దేశ పోలీసులు ఓ విదేశీ ముఠాను పట్టుకున్నారు. కొలంబియా మిలిటరీకి చెందిన మాజీ సైనికులు ఆ ముఠాలో ఉన్నట్లు పోలీసులు తేల్చారు. అయితే అధ్యక్షుడిని హత్య చేసిన విదేశీ ముఠాలో 26 మంది కొలంబియన్లు, ఇద్దరు అమెరికన్లు ఉన్నట్లు తేల్చారు. ప్రస్తుతం 17 మందిని అరెస్టు చేయగా.. 8 మంది పరారీలో ఉన్నారు.

- వ్యాపారవేత్త అయిన జొవెనెల్ మోయిస్ 2015లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేశారు. ఎన్నికల నిర్వహణ సమయంలోనే వివాదాలు ఏర్పడ్డాయి. తొలి దశ ఎన్నికల్లో మోయిస్ అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. 2016లో జరిగిన రెండో రౌండు ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించారు. దీనిపైనా నిరసనలు వెల్లువెత్తాయి. చివరకు కోర్టు ఉత్తర్వుల ఆధారంగా ఆయన 2017 ఫిబ్రవరిలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. అప్పట్నుంచి ఆయన తన అధికారాన్ని పెంచుకునే ప్రయత్నాలే చేశారు. కోర్టులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లు, ఆడిటర్లు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కేవలం అధ్యక్షుడికే జవాబుదారీలా ఉండేలా నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో ఎన్నికలు నిర్వహించడంలో ఆయన విఫలమయ్యారు. దీంతో అధ్యక్షుడిపై

## ఇరాన్ నూతన అధ్యక్షుడిగా సయ్యద్ ఇబ్రహీం రైసీ



ఇరాన్ అధ్యక్షుడిగా అతి సంప్రదాయవాది సయ్యద్ ఇబ్రహీం రైసీ ఎన్నికయ్యారు. జూన్ 18న జరిగిన ఈ ఎన్నికల ఫలితాలు జూన్ 19న వెల్లడయ్యాయి. ఈ ఎన్నికల్లో ఇబ్రహీం రైసీ ఘన విజయం సాధించారు. 62 శాతం ఓట్లను రైసీ దక్కించుకున్నట్లు ఇరాన్ అంతర్గత వ్యవహారాల శాఖ ప్రకటించింది. దేశ చరిత్రలో అతి తక్కువగా పోలింగ్ నమోదయింది. ఎన్నికలను బహిష్కరించాలన్న పిలుపులతోపాటు చాలా మంది ఓటింగ్‌కు దూరంగా ఉండటంతో 5.9 కోట్ల ఓటర్లలో 2.89 కోట్ల మందే ఓటేశారు. పోలైన ఓట్లలో రైసీకి 1.79 కోట్ల ఓట్లు పడ్డాయి. రైసీతో పోటీపడిన మాజీ రెవల్యూషనరీ గార్డ్ కమాండర్ మొసెన్ రెజాయీకి 34 లక్షల ఓట్లు, అబ్దుల్‌నాజర్ హెమ్మతీకి 24 లక్షల ఓట్లు దక్కాయి. మరో అభ్యర్థికి 10 లక్షల ఓట్లు పడ్డాయి. దేశ సర్వోన్నత నేత ఆయతొల్లా అలీ ఖొమేనీ ఆధ్వర్యంలోని కమిటీ పర్యవేక్షణలో ఈ ఎన్నికలు జరిగాయి. బలమైన ప్రత్యర్థులను అనర్హులుగా ప్రకటించడంతో చివరకు మిగిలిన ముగ్గురు ఓ మోస్తరు పోటీ ఇచ్చారు. 2021 ఆగస్టులో ప్రస్తుత అధ్యక్షుడు హసన్ రౌహానీ నుంచి ఇబ్రహీం రైసీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇరాన్‌లో అత్యంత శక్తివంతమైన నేత అయిన ఆయతొల్లా అలీ ఖొమేనీకి రైసీ అత్యంత ఆప్తుడు. రైసీ ఇంత వరకు దేశ న్యాయవ్యవస్థ అధిపతి (చీఫ్ జస్టిస్)గా పనిచేశారు. ఆయన మహమ్మద్ ప్రవక్త ప్రత్యక్ష వారసత్వం గల కుటుంబానికి చెందిన వ్యక్తి. ఇందుకు గుర్తుగా ఆయన నల్లని తలపాగా ధరిస్తుంటారు. రైసీ గతంలోనూ అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడినా ప్రస్తుత అధ్యక్షుడు హసన్ రౌహానీ చేతిలో ఓటమి పాలయ్యారు. తాజా ఎన్నికల్లో గెల్చిన రైసీ ఆగస్టులో అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టనున్నారు.


Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## చైనా కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది వేడుకలు

చైనా కమ్యూనిస్టు పార్టీ (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా -సీపీసీ) శతాబ్ది (వందేళ్ల) ఉత్సవాలను జులై 1న చైనా రాజధాని బీజింగ్‌లోని ప్రతిష్ఠాత్మక తియాన్మెన్ స్క్వేర్ వద్ద నిర్వహించారు. సీపీసీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చరిత్రాత్మక తియాన్మెన్ స్క్వేర్‌లో 70 వేల మందితో భారీ సభ నిర్వహించారు. కార్యక్రమంలో చైనా మాజీ అధ్యక్షుడు హు జింటావో, మాజీ ప్రధాని వెన్ జియాబావో, సీపీసీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా .. దేశాధ్యక్షుడు, సీపీసీ ప్రధాన కార్యదర్శి, చైనా మిలిటరీ అధినేతగా మూడు పదవుల్లోనూ ఉన్న గ్జి జిన్‌పింగ్ తియాన్మెన్ గేట్ బాల్కనీ నుంచి ప్రసంగించారు. అమెరికాకు హెచ్చరికలతో పాటు తైవాన్‌పైనా, అంతర్గత అసమ్మతి శక్తులపైనా, కమ్యూనిస్టు పార్టీ ఆవశ్యతపైనా, ఆర్థిక వ్యవస్థపైనా దిశానిర్దేశం చేశారు. ఎవరైనా చైనాను వేధించాలనుకుంటే తలపగులడం ఖాయమని జిన్‌పింగ్ పరోక్షంగా అమెరికాను హెచ్చరించారు. తైవాన్ విలీనానికి కట్టుబడి ఉన్నామంటూ దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకుంటామన్నారు.



- చెన్ దక్సియు, లి దజావో, మావో జెడాంగ్, హీ షుహెంగ్ సహా మరి కొందరు కలిసి 1921 జులై 1న కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాను స్థాపించారు. 1949లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ఏర్పడినప్పటి నుంచి సీపీసీ అధికారంలో కొనసాగుతోంది. పార్టీలో మావో తరువాత ఆ స్థాయి శక్తి మంత మైన నేతగా జిన్‌పింగ్ ఎదిగారు.
- ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద ఆర్థిక శక్తిగా చైనా ఎదగడంలో చైనా పాలక కమ్యూనిస్ట్ పార్టీ(సీసీపీ) ప్రాముఖ్యత ఎంతో ఉంది. తొలుత షాంఘైలో చట్టవిరుద్ధమైన మార్క్సిస్ట్ ఉద్యమంగా ప్రారంభమైన ఈ పార్టీ అసమ్మతివాదుల ప్రక్షాళన, కఠిన నిఘా వంటి చర్యలతో ఆ తర్వాత అత్యంత శక్తివంతమైన వ్యవస్థగా ఎదిగింది. చైనా కమ్యూనిస్ట్ పార్టీ 95.1 మిలియన్ల మంది కార్యకర్తలతో ప్రపంచంలో రెండవ అతి పెద్ద పార్టీగా నిలిచింది.

తీవ్ర వ్యతిరేకత నెలకొంది. విపక్ష నేతలు ఆయన గద్దె దిగాలని కొంత కాలంగా డిమాండ్ చేసారు. వీటన్నింటి నేపథ్యంలో మోయిస్ హత్య జరగడంతో ఆ దేశం మరింత సంక్షోభంలో కూరుకుపోయినట్లయింది.

### మలేరియా రహిత దేశంగా చైనా



చైనాను మలేరియా రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) జూన్ 29న ప్రకటించింది. మలేరియా వ్యాధిని నిర్మూలించేందుకు చైనాకు 70 ఏండ్లు పట్టింది. 1940లలో 30 మిలియన్ల మలేరియా కేసులు నమోదు అయ్యేవి. కానీ గత నాలుగు సంవత్సరాల నుంచి చైనాలో మలేరియా కేసులు నమోదు కాలేదు. చైనా తీసుకున్న చర్యల వల్ల కేసులు క్రమంగా తగ్గుముఖం పట్టి చివరకు ఆ వ్యాధిని నిర్మూలించింది. మలేరియా రహిత దేశాల జాబితాలో చైనా 40వ దేశంగా నిలిచింది. మూడు సంవత్సరాలు వరుసగా మలేరియా కేసులు నమోదు కాకపోతే.. ఆ దేశం డబ్ల్యూహెచ్‌వోకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ తర్వాత డబ్ల్యూహెచ్‌వో పరిశోధన చేసి.. ఆ దేశాన్ని మలేరియా రహిత దేశంగా ప్రకటిస్తోంది.

### మయన్మార్ సైనిక చర్యలకు వ్యతిరేకంగా ఐరాసలో తీర్మానం



మయన్మార్‌లో రాజకీయ సంక్షోభానికి తెరదించి, ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని సైనికాధికారులను కోరుతూ సర్వప్రతినిధి సభలో ఐక్యరాజ్య సమితి జూన్ 19న తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. మయన్మార్‌లో ఆ దేశ సైన్యం తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో అక్కడ జరిగిన ఘర్షణల్లో ఇప్పటికి వందలాది మంది చనిపోయారు. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి (ఐరాస)లో మయన్మార్ సైనిక చర్యలకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. ఆ దేశానికి ఆయుధాలను సరఫరా చేయవద్దు అంటూ తీర్మానించారు. భారత్‌తో పాటు మయన్మార్‌కు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, చైనా, లావోస్, నేపాల్, థాయ్‌లాండ్, రష్యా సైతం ఓటింగ్‌కు దూరంగా ఉండడం గమనార్హం. ఒక్క బెలారస్ మాత్రమే తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేయగా.. 119 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. మయన్మార్‌లో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కాదని, 2021 ఫిబ్రవరి 1న మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు జరిగింది. అప్పటి నుంచి మయన్మార్‌లో 600 మంది చనిపోయారు. 6,000 మందికి పైగా సైన్యం, భద్రతా దళాలు అరెస్టు చేశాయి. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం, దాదాపు 5,000 మంది ఇప్పటికీ సైన్యం అదుపులో ఉన్నారు. భారతదేశంతో పాటు ఇతర పొరుగు దేశాలలో ఇప్పటివరకు పది వేల మంది శరణార్థులు ఆశ్రయం పొందుతున్నారు.

### హాంకాంగ్‌లో తొలిసారిగా మీడియాపై జాతీయ భద్రతా చట్టం ప్రయోగం

హాంకాంగ్‌లో ప్రజాస్వామ్య గళాలను అణచివేయడమే లక్ష్యంగా చైనా తీసుకొచ్చిన జాతీయ భద్రతా చట్టాన్ని తొలిసారిగా మీడియాపై ప్రయోగించారు. హాంకాంగ్ ప్రజాస్వామ్య డిమాండ్‌కు మద్దతుగా నిలిచిన 'ఆపిల్ డైలీ' అనే పత్రిక వ్యవస్థాపకుడు జిమ్మీ లాయ్‌తో పాటు, సంపాదకులు, ఉన్నత ఉద్యోగులను జూన్ 17న అరెస్టు చేసి ఆస్తులను స్తంభింపజేసారు. దీంతో 'ఆపిల్ డైలీ' ప్రింట్, ఆన్‌లైన్ ఎడిషన్లను మూసివేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ పత్రికలో ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమ వార్తలను ప్రచురిస్తుంటారు. హాంకాంగ్‌కు చైనా చెర నుంచి విముక్తి లభించాలని, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కావాలని ఆపిల్ డైలీ గట్టిగా నినదిస్తోంది. చైనా, హాంకాంగ్‌పై ఇతర దేశాలు ఆంక్షలు విధించేలా కుట్ర పన్నడమే ధ్యేయంగా 30కి పైగా ఆర్టికల్స్‌ను ఈ పత్రిక ప్రచురించినట్లు ఆధారాలున్నాయని పోలీసులు వెల్లడించారు.

### దక్షిణాఫ్రికాలో బహుభర్తృత్వంపై ప్రతిపాదనలు

బహుభర్తృత్వంపై వెల్లువెత్తిన ప్రతిపాదనలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం స్వీకరించింది. దేశంలోని మహిళలు అనేక మంది పురుషులను పెళ్లాడేందుకు చట్టబద్ధమైన అనుమతులు ఇవ్వడాన్ని పరిశీలిస్తూ సమగ్ర ప్రతిపాదనలతో ఓ ఫైలును డాక్యుమెంట్‌ను సిద్ధం చేసింది. ఈ మేరకు ప్రజల అభిప్రాయాలను స్వీక



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

రించేందుకు హోంమంత్రిత్వశాఖ గ్రీన్ పేపర్‌ను జారీ చేసింది. మహిళలకు ఒకరి కంటే ఎక్కువ భర్తలను అనుమతించాలన్న దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేసిన ప్రతిపాదన దేశంలో విస్తృత చర్చకు దారితీసింది. దక్షిణాఫ్రికాలో మహిళలు, పురుషులకు సమాన హక్కుల కోసం పోరాడుతున్న సామాజికవేత్తలు దీనిపై పోరాడుతున్నారు. ప్రపంచంలో అత్యంత ఉదారమైన రాజ్యాంగవ్యవస్థల్లో దక్షిణాఫ్రికా ఒకటి. ఇప్పటికే అక్కడ స్వలింగ వివాహాలు, బహుభార్యత్వం అమల్లో ఉన్నాయి. బహుభర్తృత్వ ప్రతిపాదనలను అక్కడి మతసంస్థల ప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

### ఎఫ్ఏటీఎఫ్ 'గ్రే లిస్ట్'లో మరోసారి పాకిస్తాన్

ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) సమావేశాలు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జూన్ 21 నుంచి 25 వరకు జరిగాయి. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) మరోసారి పాకిస్తాన్‌ను గ్రే లిస్ట్‌లో పెట్టింది. దీంతో అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) సహా అంతర్జాతీయ సంస్థల నుంచి ఆర్థిక సహాయాన్ని, పెట్టుబడులను పొందడానికి పాకిస్తాన్‌కు అవకాశాలు ఉండవు. ఈ జాబితా నుంచి బయటపడటం కోసం ఆ దేశం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అంతర్జాతీయంగా ఉగ్రవాద సంస్థలకు అందుతున్న నిధులపై ఎఫ్ఏటీఎఫ్ నిఘా పెడుతుంది. ఈ సంస్థ ప్రకటించే గ్రే లిస్ట్‌లో పాకిస్థాన్ మూడేళ్ళ నుంచి ఉంది. ఎఫ్ఏటీఎఫ్ చర్యల ప్రణాళికను అమలు చేయడం, అదే సమయంలో, ఉగ్రవాదులకు రక్షణ కల్పించడం పాకిస్తాన్‌కు ఇబ్బందికరంగా మారింది.

### క్రిమియా జలాల్లోకి ప్రవేశించిన బ్రిటన్ నౌక

బ్రిటన్ రాయల్ నేవీకి చెందిన డెస్ట్రాయర్ హెచ్ఎంఎస్ డిఫెండర్ ఇటీవల ఉక్రెయిన్‌లోని ఒడిశా పోర్టుకు వెళ్లింది. అక్కడి నుంచి జార్జియాకు వెళ్లే క్రమంలో 24న క్రిమియా జలాల్లోకి ప్రవేశించింది. దీనిని గుర్తించిన రష్యా నౌకలు హెచ్చరికలు జారీచేస్తూ కాల్పులు జరిపాయి. అంతేకాదు సు-24 యుద్ధ విమానాలతో ఓఎఫ్ఏబీ-250 రకం బాంబులను నౌక సమీపంలో వేశాయి. ప్రచ్ఛన్న యుద్ధం తర్వాత నాటో కూటమిలోని ఒక సభ్యదేశ నౌకను అడ్డుకోవడానికి కాల్పులు జరపడం ఇదే తొలిసారి అని రష్యా పేర్కొంది. ఇప్పటికే రష్యా.. బ్రిటన్ యుద్ధ నౌక తమ జలాల్లోకి వచ్చిందని, మాస్కోలోని బ్రిటన్ అంబాసిడర్ కార్యాలయానికి సమన్లు కూడా జారీ చేసింది. కానీ రష్యా వాదనతో బ్రిటన్ విభేదిస్తోంది. తాము ఉక్రెయిన్ జలాల్లోంచే ఇన్నోసెంట్ ప్యాసేజ్ నిర్వహించామని బ్రిటన్ రక్షణ మంత్రి పేర్కొన్నారు. తమ యుద్ధనౌక మార్గంలో రష్యా బాంబులేసిందని బ్రిటన్ ఆరోపిస్తోంది. అయితే క్రిమియా సముద్ర జలాలు ఉక్రెయిన్‌కు చెందినవిగా బ్రిటన్ సహా పలు దేశాలు వాదిస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా నల్ల సముద్రం వద్ద రష్యా, టర్కీ, ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా మధ్య ఆధిపత్య పోరు జరుగుతోంది. ఉక్రెయిన్ నుంచి క్రిమియాను రష్యా స్వాధీనం చేసుకోవడంతో 2014 నుంచి విభేదాలు తీవ్రమయ్యాయి.

## ఐదోసారి నేపాల్ ప్రధానిగా షేర్ బహదూర్ దేవ్‌బా



నేపాల్ పార్లమెంటులో ప్రతినిధుల సభను పునరుద్ధరించిన సుప్రీంకోర్టు.. ప్రధానిగా నేపాలీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవ్‌బాను నియమించాలంటూ జులై 12న తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో నేపాల్ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేవ్‌బాను ఆ దేశ అధ్యక్షురాలు బిద్యా దేవి భండారి ప్రధానిగా నియమించింది. దేవ్‌బా జులై 13న ప్రమాణస్వీకారం చేశారు. దేవుబా 30 రోజుల్లో పార్లమెంటులో బలాన్ని నిరూపించుకోవాల్సి ఉంది. అంతక ముందు ప్రధానిగా ఉన్న నేపాల్ ఆపద్ధర్మ ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి జులై 12న రాజీనామా చేశారు. దేవ్‌బా గతంలో నాలుగుసార్లు నేపాల్ ప్రధానిగా పనిచేశారు. 1995-97, 2001-02, 2004-05, 2017-18 మధ్య ఆయన ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. తాజా తీర్పుతో అయిదోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

**నేపథ్యం :** నేపాల్ కమ్యూనిస్టు పార్టీలో వర్గ పోరాటం అధికమవడంతో ప్రధాని కేపీ శర్మ ఓలీ గత ఏడాది(2020) డిసెంబరు 20న ప్రతినిధుల సభను రద్దు చేశారు. 2021 ఏప్రిల్ 30, మే 10 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయని కూడా ప్రకటించారు. దీనిపై పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో 2021 ఫిబ్రవరి 23న సభను పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఎవరూ ముందుకు రాకపోవడంతో మళ్లీ ఓలినే ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే పార్టీలో పరిస్థితులు సద్దుమణగకపోవడంతో అయిదు నెలల వ్యవధి లోనే మే 22న రెండోసారి సభను రద్దు చేశారు. 2021 నవంబరు 12, 19 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయని కూడా తేదీలు ఖరారు చేశారు. అయితే దిగువ సభను రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ ప్రతిపక్ష నేపాలీ కాంగ్రెస్‌తో పాటు మొత్తం 30 పిటిషన్లు దాఖలయ్యాయి. సభను పునరుద్ధరించడంతో పాటు, మెజార్టీ ఉన్నందున ప్రధానిగా తనకు అవకాశం కల్పించాలని దేవ్‌బా కూడా దావా వేశారు. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2021 జులై 12న చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. రద్దయిన పార్లమెంటు దిగువసభను పునరుద్ధరించింది. నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత షేర్ బహదూర్ దేవ్‌బాను జులై 13వ తేదీ లోపు ప్రధానిగా నియమించాలని దేశాధ్యక్షురాలు బిద్యా దేవి భండారీకి కోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 76(5) ఆర్టికల్ ప్రకారం దేవ్‌బాకు ప్రధాని పగ్గాలను అప్పగించాలని సుప్రీంకోర్టు సూచించింది ప్రధాని కేపీ శర్మ ఓలీ సిఫారసుతో పార్లమెంటును రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని చీఫ్ జస్టిస్ చోలేంద్ర షంషేర్ రాణా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పునిచ్చింది. జులై 18న పార్లమెంటును సమావేశపరచాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. దిగువ సభను పునరుద్ధరించడం గత అయిదు నెలల్లో ఇది రెండోసారి. నేపాల్‌లో 2021 నవంబరు 12, 19 తేదీల్లో జరగాల్సిన పార్లమెంటరీ ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇటీవల రద్దయిన ప్రతినిధుల సభను సుప్రీంకోర్టు పునరుద్ధరించిన నేపథ్యంలో వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. సుప్రీంకోర్టు ఉద్దేశపూర్వకంగానే విపక్షాలకు అనుకూలంగా జులై 12 నాటి తీర్పును వెలువరించిందని నేపాల్ మాజీ ప్రధాని కె.పి.శర్మ ఓలి ఆరోపించారు. బహుళ పార్టీ పార్లమెంటరీ వ్యవస్థ ఉన్న తమ దేశంలో ఈ తీర్పు ప్రభావం దీర్ఘకాలం పాటు ఉంటుందని పేర్కొన్నారు.


Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# భారత్-ప్రపంచం

## కాందహార్ నుంచి దౌత్యవేత్తలను ఉపసంహరించుకున్న భారత్

అఫ్గానిస్థాన్‌లోని కాందహార్ నుంచి దౌత్యవేత్తలను భారత్ ఉపసంహరించుకుంది. ఆ నగరం చుట్టుపక్కల ప్రాంతాలన్నీ క్రమంగా తాలిబన్ల అధీనంలోకి వెళ్తుండటమే ఇందుకు కారణం. వాయుసేనకు చెందిన ప్రత్యేక విమానాన్ని జులై 10న కాందహార్‌కు పంపి. అక్కడి మన కాన్సులేట్‌లో పనిచేస్తున్న దాదాపు 50 మంది దౌత్యవేత్తలు, అధికారులు, భద్రతా



సిబ్బందిని వెనక్కి తీసుకొచ్చినట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ తెలిపారు. ఇది తాత్కాలిక ఉపసంహరణేనని, కాన్సులేట్ జనరల్‌ను మూసివేయలేదని స్పష్టం చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకునే వరకు అక్కడి స్థానిక సిబ్బందితో కార్యాలయం పనిచేస్తుందని పేర్కొన్నారు.

## రఫేల్ యుద్ధవిమానాల ఒప్పందంపై ఫ్రాన్స్‌లో న్యాయ విచారణ



రూ. 59 వేల కోట్లతో 36 యుద్ధ విమానాల కొనుగోలుకు భారత ప్రభుత్వం ఫ్రాన్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో అవినీతి చోటు చేసుకుందన్న ఆరోపణలపై ఫ్రాన్స్‌లో తాజాగా న్యాయ విచారణ మొదలైనట్లు ఆ దేశానికి చెందిన ప్రముఖ మీడియా సంస్థ 'మీడియా పార్ట్' వెల్లడించింది. న్యాయ విచారణకు ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ న్యాయమూర్తిని నియమించినట్లు ఆ వెబ్‌సైట్ పేర్కొంది. విచారణకు ఒక స్వతంత్ర న్యాయమూర్తి నేతృత్వం వహిస్తున్నారు. 2016లో కుదిరిన ఈ ఒప్పందంపై 2021 జూన్ 14వ తేదీనే ఫ్రాన్స్ అధికారికంగా దర్యాప్తు ప్రారంభించిందని తెలిపింది. రఫేల్ ఒప్పందం కుదిరినప్పుడు ఫ్రాన్స్ అధ్యక్షుడిగా ఉన్న ఫ్రాన్స్‌వా హొలాండ్, నాడు ఆర్థిక మంత్రిగా ఉన్న నేటి అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, నాడు రక్షణ మంత్రిగా ఉన్న నేటి విదేశాంగ మంత్రి లీ డ్రియాన్‌ల చర్యలపై ఉత్పన్నమైన సందేహాలను ఈ విచారణలో పరిశీలించనున్నట్లు మీడియా పార్ట్ వివరించింది. 2019లోనే ఈ అంశంపై ఫిర్యాదు దాఖలైనప్పటికీ నాటి 'నేషనల్ ఫైనాన్షియల్ ప్రాసిక్యూటర్ ఆఫీస్ (పీఎన్ఎఫ్)' అధిపతి దీన్ని మరుగుపరిచారని తెలిపింది.

## భారత్-అమెరికా నౌకాదళ సంయుక్త విన్యాసాలు



భారత్ - అమెరికా నావికాదళ సంయుక్త విన్యాసాలు జూన్ 23,24 తేదీల్లో హిందూ మహా సముద్రంలో జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ విన్యాసాల్లో పి-81, మిగ్ 29కే ఎయిర్‌క్రాఫ్ట్‌లతో పాటు ఇండియన్ నేవీ షిప్స్ కొచి, టెగ్‌లు పాల్గొన్నాయి. అమెరికా షిప్స్, ఎయిర్ క్రాఫ్ట్‌లతో కలిసి నేవీ అధికారులు అడ్వాన్స్‌డ్ ఎయిర్ డిఫెన్స్, క్రాస్ డెక్ హెలికాప్టర్ ఆపరేషన్స్, యాంటీ సబ్‌మెరైన్ ప్రదర్శనలు చేశారు. మారిటైమ్ ఆపరేషన్స్‌లో భాగంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు, నావికా సామర్థ్యం, రక్షణ రంగాల్లో భాగస్వామ్యం వంటి అంశాల బలోపేతానికి ఈ విన్యాసాలు నిర్వహించారు.

## భారత్-భూటాన్ మధ్య అవగాహన ఒప్పందం

భారత్, భూటాన్ దేశాలు పర్యావరణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. జూన్ 19న దీనికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేశాయి. భారత్, భూటాన్ దేశాల మధ్య భాగస్వామ్య మద్దతును మరింత పెంచడానికి, వాయు కాలుష్యం నివారణ, వ్యర్థ పదార్థాల నిర్వహణ, రసాయన నిర్వహణ, వాతావరణ మార్పు మొదలైన రంగాలలో ఉత్తమ పద్ధతులను ఇచ్చిపుచ్చుకోవడానికి ఈ అవగాహన ఒప్పందం ఒక వేదికగా నిలవనున్నది.

## కోవిడ్-19 టీకా కొనుగోలు ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపేసిన బ్రెజిల్



దేశీయ కోవిడ్-19 టీకా కోవాగ్జిన్ ఉత్పత్తిదారులైన భారత్ బయోటెక్‌తో 2 కోట్ల టీకా డోసుల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందాన్ని జూన్ 30న బ్రెజిల్ ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపేసింది. బ్రెజిల్‌కు 2 కోట్ల డోసుల టీకా సరఫరా చేసే నిమిత్తం ఆ దేశానికి చెందిన ప్రెసిసా మెడికమెంతోస్ అనే సంస్థతో కొంతకాలం క్రితం భారత్ బయోటెక్ ఒప్పందం కుదుర్చుకుంది. దీని విలువ 32.4 కోట్ల డాలర్లు. ఈ ఒప్పందంలో అవకతవకలు జరిగినట్లు పెద్దఎత్తున ఆరోపణలు రావటంతో బ్రెజిల్ ప్రభుత్వం తాత్కాలికంగా దీనిని రద్దుచేసింది. దీనిపై విచారణ కొనసాగుతోంది.

## భారత్‌కు అమెరికా రూ.304 కోట్ల కొవిడ్ సాయం

భారత్‌కు మరోసారి అమెరికా కొవిడ్ సాయాన్ని ప్రకటించింది. కొవిడ్‌ను మరింత సమర్థంగా ఎదుర్కొనేందుకు, భవిష్యత్తు ఆరోగ్య అత్యయిక పరిస్థితుల్ని తట్టుకొనేలా వ్యవస్థల్ని బలోపేతం చేసుకొనేందుకు రూ.304 కోట్ల విలువైన సాయం ఇస్తున్నట్లు చెప్పింది. కొవిడ్-19 పరీక్షలు, వైద్య పరికరాలు, మహమ్మారి సంబంధిత మానసిక ఆరోగ్య సమస్యలు, సకాలంలో వైద్య సేవలందించే పరిజ్ఞానం, మారుమూల ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవడం తదితర అంశాల్లో తమ సాయం ఉపకరిస్తున్నట్లు యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యూఎస్ఎయిడ్) తెలిపింది. తాజా సాయాన్ని కలుపుకొంటే ఇప్పటివరకు భారత్‌కు మొత్తం రూ.1,485 కోట్లకు పైగా చేయూత అందించినట్లు పేర్కొంది.


Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




## రూ.4,077 కోట్లతో 'డీప్ ఓషన్ మిషన్'కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం



సముద్ర వనరుల సుస్థిర వినియోగానికి వీలుగా రానున్న ఐదేళ్లలో రూ. 4,077 కోట్లు వెచ్చించేందుకు కేంద్ర భూశాస్త్ర మంత్రిత్వ శాఖ చేసిన ప్రతిపాదన అయిన 'డీప్ ఓషన్ మిషన్'కు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. జూన్ 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తొలి దశ కింద మొదటి మూడేళ్ల (2021–24)లో రూ. 2,823.4 కోట్లు ఖర్చు చేస్తారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని భూవిజ్ఞాన మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుంది. 7,517 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం, 1,382 ద్వీపాలున్న భారతదేశం సముద్ర గర్భంలోని వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్న ఉద్దేశంతో 'డీప్ ఓషన్ మిషన్'కు శ్రీకారం చుట్టింది. డీప్ సీ మైనింగ్‌లో భాగంగా సముద్రంలో 6 వేల మీటర్ల అడుగున ఖనిజాల అన్వేషణకు వీలుగా శాస్త్రీయ సెన్సార్లు, పరికరాల సహితంగా ముగ్గురు మనుషులను తీసుకెళ్లగలిగే ఒక సబ్‌మెర్సిబుల్‌ను అభివృద్ధి చేస్తారు. ఇప్పటివరకు కొన్ని దేశాలకు మాత్రమే ఇలాంటి సామర్థ్యం ఉంది. డీప్ ఓషన్ మిషన్ ప్రధానంగా ఆరు భాగాలుగా ఉంటుంది.

1. **డీప్ సీ మైనింగ్ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి :** సముద్ర గర్భంలో 6 వేల మీటర్ల లోతులో అన్వేషణ చేపట్టడానికి అనువుగా ముగ్గురు మనుషులు ప్రయాణించేందుకు వీలైన జలాంతర్గామి (సబ్‌మెర్సిబుల్)ని సైంటిఫిక్ సెన్సర్లు, టూల్స్‌తో అభివృద్ధి చేస్తారు. అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, చైనా తర్వాత భారతదేశానికి మాత్రమే ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉంది. మధ్య హిందూ మహాసముద్రంలో 6 కిలోమీటర్ల లోతు నుంచి పాలీ మెటాలిక్ మైనింగ్ నోడ్యుల్స్‌ను వెలికి తీయడానికి సమీకృత మైనింగ్ వ్యవస్థను అభివృద్ధి చేస్తారు. ఇక్కడ జరిగే అధ్యయనాలు సమీప భవిష్యత్తులో వాణిజ్య అవసరాల కోసం ఖనిజ తవ్వకాలు చేపట్టేందుకు బాటలు వేస్తాయి. సముద్ర గర్భం నుంచి ఖనిజాలు, ఇంధన వనరులను వెలికి పట్టుకోవడం బ్లూ ఎకానమీకి దోహదం చేస్తుంది.
2. **సముద్ర వాతావరణ మార్పులపై అధ్యయనం :** సముద్ర వాతావరణంలో వచ్చే మార్పులను అర్థం చేసుకోవడానికి సముచితమైన విధానాలను అభివృద్ధి చేస్తారు. తద్వారా తాజా పరిస్థితులతో పాటు రాబోయే దశాబ్దాల్లో వచ్చే మార్పులనూ అంచనా వేసి అందుకు అనువైన చర్యలు తీసుకుంటారు. ఇది కోస్తా తీరంలో పర్యాటకాభివృద్ధికి, తద్వారా ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుంది.
3. **జీవ వైవిధ్య రక్షణకు వినూత్న చర్యలు :** సముద్రగర్భంలో ఉన్న జీవజాలంపై అధ్యయనం చేస్తారు. అక్కడ ఉండే జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తూనే సముద్ర గర్భంలోని వనరులను వెలికితీయడంపై దృష్టి సారిస్తారు.
4. **డీప్ ఓషన్ సర్వే :** హిందూ మహాసముద్రంలో ఉన్న మధ్య సాగర కనుమల్లో (మిడ్ ఓషనిక్ రిడ్జెస్) నిక్షిప్తమై ఉన్న విలువైన, అరుదైన ఖనిజాలను గుర్తించడం దీని ప్రధాన ఉద్దేశం.
5. **ఇంధనాలు, తాగునీటి సేకరణ :** సముద్ర వనరుల నుంచి ఇంధనం ఉత్పత్తితో పాటు నిర్లవణీకరణ ప్లాంట్లు నెలకొల్పి సముద్ర నీటిని తాగునీటిగా మార్చడంపై దృష్టి సారిస్తారు.
6. **ప్రత్యేక మెరైన్ కేంద్రాలు :** సముద్ర జీవులపై అధ్యయనం కోసం ఆధునిక మెరైన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ఇక్కడ చేసే పరిశోధనలు పారిశ్రామిక అవసరాలకు ఉపయోగపడేలా చేయూతనందిస్తాయి.

## 500 అమృత్ పట్టణాల్లో ఇంటింటికి రక్షిత మంచినీరు

हर घर जल
जल जीवन मिशन

దేశవ్యాప్తంగా 500 అమృత్ పట్టణాల్లో వంద శాతం సురక్షిత నీరు అందించడం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టనున్న జల్‌జీవన్ మిషన్–అమృత్ 2.0 ముసాయిదా మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం జులై 6న విడుదల చేసింది. 2021–22 నుంచి 2025–26వ ఆర్థిక సంవత్సరం వరకూ రూ. 2.77లక్షల కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 76,750 కోట్లను అందించనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2021-22) నుంచి ఐదేళ్లపాటు ఈ నిధులను అందజేస్తుంది. లక్షలోపు జనాభా ఉండే పట్టణాలకు కేంద్ర నిధుల వాటా 50 శాతంగా, లక్ష నుంచి పది లక్షల జనాభాగల పట్టణాలకు మూడోవంతు నిధులను, పదిలక్షల కంటే ఎక్కువ జనాభా ఉండే నగరాలకు 25 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందని ముసాయిదా పేర్కొంది. ముసాయిదా మార్గదర్శకాలపై అభిప్రాయాలను తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను కోరింది.

## నిపుణ్ భారత్-2021 కార్యక్రమం ప్రారంభం



దేశంలో సమగ్ర విద్య, అక్షరాస్యత ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన 'నిపుణ్ భారత్-2021 కార్యక్రమం' ప్రారంభమైంది. జాతీయ విద్యావిధానం-2020 అమలులో భాగంగా సిద్ధం చేసిన ఈ కార్యక్రమాన్ని కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్ నిశాంక్ జూలై 5న ప్రారంభించారు. నిపుణ్ భారత్ కార్యక్రమాన్ని రాష్ట్రాల్లోని పాఠశాల విద్యా శాఖలు ఐదు దశల్లో అమలు చేయనున్నాయి. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఈ


Downloaded From : www.ourstudycircle.in

కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. 2026-27 సంవత్సరం నాటికి, ప్రతి బిడ్డ 3వ తరగతి పూర్తిచేసి చదవడం, రాయడంతో పాటు అంకగణితంలో కావలసిన అభ్యాస సామర్థ్యాన్ని సాధించే లక్ష్యంగా దీన్ని చేపట్టారు.

### ఎన్‌బీసీఎఫ్‌డీసీ 'స్మైల్' కార్యక్రమం



కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తి కరోనా కారణంగా చనిపోతే , ఆ కుటుంబ సభ్యులు వీధిన పడకుండా చేయూత ఇచ్చేందుకు జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ (ఎన్‌బీసీఎఫ్‌డీసీ)... 'స్మైల్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ, ఆ కుటుంబానికి ఆర్థికపరమైన అంశాల్లో ఆసరా ఇచ్చే లక్ష్యంతో స్మైల్‌ను ముందుకు తీసుకొచ్చింది. కోవిడ్-19తో కుటుంబ పెద్ద మరణిస్తే... ఆ కుటుంబానికి స్వయం ఉపాధి యూనిట్ ఏర్పాటుకు స్మైల్ కార్యక్రమం ద్వారా ఎన్‌బీసీఎఫ్‌డీసీ ప్రోత్సాహకం అందిస్తుంది. ఈ స్వయం ఉపాధి యూనిట్‌పై గరిష్ఠంగా రూ. 5 లక్షలు సమకూరిస్తే.. అందులో రూ. 4 లక్షలు రాయితీ కింద ఎన్‌బీసీఎఫ్‌డీసీ లబ్ధిదారుకు అందిస్తుంది. మిగతా రూ.లక్షను బ్యాంకు నుంచి రుణం రూపంలో మంజూరు చేస్తుంది. కరోనాతో మరణించిన కుటుంబ పెద్ద వయసు 60 సంవత్సరాలలోపు ఉండాలని ఎన్‌బీసీఎఫ్‌డీసీ తెలిపింది.

### 16 రాష్ట్రాల్లో పీపీపీ పద్ధతిలో ఓఎఫ్‌సీ




భారత్ నెట్ ద్వారా 16 రాష్ట్రాల్లోని 3.61 లక్షల గ్రామాలకు రూ. 29,430 కోట్లతో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానం (పీపీపీ) లో ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ (ఓఎఫ్‌సీ) బ్రాడ్‌బ్యాండ్ కల్పించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 'వ్యయ సర్దుబాటు నిధి' (వయబిలిటీ గ్యాప్ ఫండ్-వీజీఎఫ్) కింద రూ. 19,041 కోట్లు సమకూరుస్తారు. 16 రాష్ట్రాల్లోని 3,60,000 గ్రామాలను కవర్ చేయడానికి మొత్తం రూ. 29,430 కోట్లు ఖర్చవుతుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జూన్ 30న జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కోవిడ్-19 ప్రభావిత రంగాలకు ప్రకటించిన రూ. 6.28 లక్షల కోట్ల ఉద్దీపన ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఇందులో రూ. 3.03 లక్షల కోట్లతో విద్యుత్తు సంస్కరణల ప్రతిపాదనలు ఉన్నాయి.

**కేంద్ర కేబినెట్ ఇతర కీలక నిర్ణయాలు :**

- ఉద్యోగ కల్పనకు వీలుగా కొత్త నియామకాలకు యజమాని, ఉద్యోగుల చందాను కేంద్రం భరిస్తూ ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)కు చెల్లించడానికి వీలుగా ఆత్మనిర్భర్ భారత్ రోజ్‌గార్ యోజనను మార్చి 2022 వరకు పొడిగింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది.
- ఆరోగ్య రంగంలో నేపాల్, మయన్మార్‌లతో సంయుక్త పరిశోధన చేపట్టే ఒప్పందాలకు, పాలన సంస్కరణలపై గాంబియాతో కుదిరిన ఒప్పందానికి ఆమోదం తెలిపింది.

### వ్యవసాయ మార్కెట్లకు రుణసాయం



ఆత్మనిర్భర్ భారత్ కింద సాగు రంగానికి ప్రకటించిన రూ. లక్ష కోట్ల ప్యాకేజీని వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో మౌలిక వసతులు పెంచడం కోసం విభిన్న సంఘాలు ఉపయోగించుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి(అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏపీఎంసీ)లు కూడా రుణ సాయం పొందే వీలు కల్పిస్తూ తెచ్చిన పలు ప్రతిపాదనలకు మంత్రిమండలి సమావేశంలో ఆమోదం తెలిపారు. మార్కెట్ల సామర్థ్య పెంపునకు, రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు. ఏపీఎంసీలు, రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలు, జాతీయ, రాష్ట్ర సహకార సమాఖ్యలు, రైతులు, ఉత్పత్తిదారుల సంస్థల

## మౌలిక వైద్య సదుపాయాల పెంపు కోసం 23వేల కోట్లతో కరోనా ప్యాకేజీ



కోవిడ్ మూడో ఉధృతిని అడ్డుకొనేందుకు వీలుగా దేశంలో వైద్య రంగంలో మౌలిక వసతుల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 23,123 కోట్ల ప్యాకేజీ (కోవిడ్ అత్యవసర స్పందన ప్యాకేజీ-2)ని ప్రకటించింది. ఇది వరకు ప్రకటించిన రూ. 15 వేల కోట్ల ప్యాకేజీకి ఇది అదనం. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జులై 8న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈమేరకు కీలక నిర్ణయాలు తీసుకొన్నారు. కరోనా థర్డ్ వేవ్ చిన్నపిల్లలపై ప్రభావం చూపిస్తుందన్న అంచనాల దృష్ట్యా కరోనా ప్యాకేజీని ప్రకటించారు. వైద్య రంగంలో మౌలిక వసతులకు సంబంధించిన ఈ ఆర్థిక ప్యాకేజీని 2022 మార్చి నెల వరకు అమలు చేస్తారు. దేశవ్యాప్తంగా కోవిడ్ ప్రత్యేక ఆసుపత్రులు, హెల్త్ సెంటర్ల ఏర్పాటు కోసం కేంద్రం గతంలో రూ. 15 వేల కోట్లను విడుదల చేయగా .. తాజా ప్యాకేజీని రెండో విడతగా ప్రకటించింది. ఈ నిధుల్లో కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ. 15 వేల కోట్లు, రాష్ట్రాలు రూ. 8,123 కోట్లు సమకూరుస్తాయి. దేశవ్యాప్తంగా 736 జిల్లాల్లో కేంద్రం, రాష్ట్రాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాయి. ప్రైమరీ, జిల్లా స్థాయిల్లో వైద్య వసతుల కల్పన కోసం ఈ నిధులను వినియోగిస్తారు. ఇందులో భాగంగా, 2.4 లక్షల సాధారణ బెడ్స్‌ను, 20 వేల ఐసీయూ బెడ్స్‌ను కొత్తగా ఏర్పాటు చేస్తారు. ఈ మొత్తం బెడ్స్‌లో 20 శాతం పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు. జిల్లా స్థాయిలో మెడికల్ ఆక్సిజన్‌ను నిల్వ చేసేందుకు స్టోరేజ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. కరోనా నియంత్రణ, కోవిడ్‌ను సాధ్యమైనంత త్వరగా గుర్తించడం, సరైన చికిత్స అందించడం లక్ష్యంగా ఈ ప్రణాళిక రూపొందించారు. కోవిడ్ నుంచి పిల్లలను రక్షించడం, సంబంధిత మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవడంపై ఇందులో ప్రత్యేక దృష్టి పెట్టారు. అన్ని జిల్లాల్లో పీడియాట్రిక్ యూనిట్స్‌ను, ప్రతీ రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో పిల్లల కోసం పీడియాట్రిక్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తారు.




Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## ఎరువుల రాయితీల నిర్ధారణ

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఫాస్ఫేటిక్, పొటాసిక్ (పీ అండ్ కే) రకం ఎరువులకు పోషకాధారిత రాయితీ రేట్లను జూన్ 16న నిర్ధారించింది. 2021-22 కాలానికి ఈ కొత్త ధరలు వర్తిస్తాయి. తాజా నిర్ణయం ప్రకారం.. కిలో నైట్రోజన్ (ఎన్) ఎరువుకు రూ.18.789, ఫాస్ఫరస్(పి)కు రూ.45.323, పొటాష్(కె)కు రూ.10.116, కిలో సల్ఫర్ (ఎస్) ఎరువుకి రూ.2.374 చొప్పున రాయితీగా అందిస్తారు.




**డీఏపీపై సబ్సిడీ పెంపునకు ఆమోదం :** డీఏపీ (డై అమ్మోనియం ఫాస్ఫేట్) ఎరువుపై సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం రూ.700 పెంచింది. 50 కేజీల డీఏపీ బస్తాపై సబ్సిడీ ప్రస్తుతం రూ.500 ఉండగా తాజా పెంపుతో అది రూ.1,200కు పెరిగింది. డీఏపీ బస్తాకు రూ.700 చొప్పున సబ్సిడీని పెంచుతూ 2021 మే నెలలో ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన అత్యున్నత సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని జూన్ 16న కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశంలో రైతులు యూరియా తర్వాత డీఏపీ (డై-అమ్మోనియం ఫాస్ఫేట్)ని అధికంగా వినియోగిస్తారు.

**కేబినెట్ కీలక నిర్ణయాలు**

- దేశంలో తయారైన దుస్తుల ఎగుమతులపై ప్రస్తుతం అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు, ఇతర సుంకాలపై రాయితీలను 2024 మార్చి 31 వరకు కొనసాగించాలని నిర్ణయించారు. భారతీయ దుస్తుల ఎగుమతులను ప్రపంచవ్యాప్తం చేయడంతో పాటు, అంకురాలు/ ఇతర పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు.
- కేంద్ర ప్రాయోజిత పథకంగా 'నేషనల్ ఆయుష్ మిషన్' 2026 మార్చి 31 వరకు కొనసాగనుంది. ఇందుకోసం రూ.4,607.30 కోట్లు కేటాయిస్తారు
- ప్రత్యేక పశు సంవర్ధక ప్యాకేజీ కోసం కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లలో రూ.9,800 కోట్లు సమకూరుస్తుంది. తద్వారా రూ.54,618 కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా. 2021-22 నుంచి అయిదేళ్లపాటు ఈ ప్యాకేజీ కొనసాగుతుంది.
- ప్రభుత్వానికి కావాల్సిన సరకుల దిగుమతి కోసం భారతీయ నౌకాయాన కంపెనీల్ని ప్రోత్సహించడానికి రాయితీల కింద ఐదేళ్లలో రూ.1,624 కోట్లు కేటాయిస్తారు.
- కేంద్ర జాబితాలోని ఓబీసీల వర్గీకరణ కోసం జస్టిస్ జి.రోహిణి ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ కాల పరిమితిని మరో ఆరు నెలలు పొడిగించారు. జులై 31తో ముగియనున్న కమిటీ కాల పరిమితిని 2022 జనవరి 31 వరకు పొడిగించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సమాఖ్యలు కూడా వీటిని వాడుకోవచ్చు. ఒక యూనిట్‌కు రూ. 2 కోట్ల వరకు రుణం లభిస్తుంది. దీనిపై ప్రభుత్వ గ్యారంటీ ఉంటుంది. 3 శాతం వడ్డీ రాయితీ ఉంటుంది. ప్రభుత్వ ఏజెన్సీలైతే వేర్వేరు ప్రాంతాల్లో ఎన్ని యూనిట్లయినా ఏర్పాటు చేసుకోవచ్చు. ప్రయివేటు సంస్థలైతే గరిష్ఠంగా 25 యూనిట్లకు మాత్రమే ఈ పథకం ద్వారా రుణ సౌకర్యం పొందవచ్చు. ఏపీఎంసీలు తమ మార్కెట్ యార్డ్ పరిధిలో కోల్డ్ స్టోరేజ్, సార్టింగ్, గ్రేడింగ్ తదితర విభిన్న రకాల మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రతి ప్రాజెక్టుకు రూ. 2 కోట్ల రుణం వరకు వడ్డీ రాయితీ పొందవచ్చు.

### ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన నవంబరు వరకు పొడిగింపు



జాతీయ ఆహార భద్రతాచట్టం పరిధిలోని 81.35 కోట్ల మంది పేదలకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున అదనంగా ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ చేసేలా ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) ను మరో ఐదు నెలల పాటు వర్తింపజేసే ప్రతిపాదనకు కేంద్ర మంత్రిమండలి జూన్ 23న ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని కోవిడ్-19 లాక్‌డౌన్ నేపథ్యంలో తొలుత 2020 మార్చిలో ప్రధాని ప్రకటించారు. ఇప్పటివరకు మూడు విడతలుగా ఈ పథకం అమలైంది. నాలుగో విడతలో భాగంగా జాతీయ ఆహార భద్రత చట్టం పరిధిలోని 81.35 కోట్ల మందికి మరో 5 నెలల పాటు అంటే 2021 జులై మొదలుకొని 2021 నవంబరు వరకు ప్రతి ఒక్క వ్యక్తికి 5 కిలోల వంతున ఉచితంగా అదనపు ఆహారధాన్యాలను పంపిణీ చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఈ పూర్తి మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తోంది. ఈ పథకం ఖర్చు మొత్తం రూ.67,266.44 కోట్లకు చేరనుంది.

### గర్భిణులకూ కొవిడ్ వ్యాక్సిన్



దేశంలో గర్భిణులు కొవిడ్ టీకా తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం జులై 2న ఆమోదముద్ర వేసింది. గర్భం దాల్చిన మహిళలు ఏ సమయంలోనైనా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏ టీకానైనా తీసుకోవచ్చని స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి ఇమ్యునైజేషన్‌పై ఏర్పాటైన జాతీయ సాంకేతిక సలహా బృందం (ఎన్‌టగీ) చేసిన సిఫార్సులను అంగీకరించినట్లు కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ విషయాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసినట్లు వెల్లడించింది.

### కరోనా యోధులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభం



దేశవ్యాప్తంగా దాదాపు లక్షకు పైగా కరోనా యోధుల (ఫ్రంట్‌లైన్ వారియర్స్) కు నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఉద్దేశించిన స్వల్పకాలిక కోర్సును ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 18న ప్రారంభించారు. భవిష్యత్‌లో కరోనాతో రానున్న సవాళ్లను ఎదుర్కొనే సంసిద్ధతను పెంచుకునే దిశగా ఈ కోర్సు రూపొందింది. ఫ్రంట్‌లైన్ వారియర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్వల్పకాలిక కోర్సుల్లో హోం కేర్ సపోర్ట్, బేసిక్ కేర్ సపోర్ట్, అడ్వాన్స్‌డ్ కేర్ సపోర్ట్, ఎమర్జెన్సీ కేర్ సపోర్ట్, శాంపిల్ కలెక్షన్ సపోర్ట్, మెడికల్ ఎక్విప్‌మెంట్ సపోర్ట్.. అనే 6 కీలక విధుల్లోని



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

వారియర్లకు ఉపయోగపడేలా దీనిని రూపొందించారు. దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల్లోని 111 సెంటర్లలో ఈ కోర్సును ప్రారంభించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 3.0లో భాగంగా రూ. 276 కోట్లతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు.

### సైబర్ మోసాలపై ఫిర్యాదుకు హెల్ప్‌లైన్ నంబర్ 155260



సైబర్ మోసాలను ఆపి నేరగాళ్ల అకౌంట్లను స్తంభింపజేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక వ్యవస్థను రూపొందించింది. మోసాన్ని గుర్తించి (మీ అకౌంట్ల నుంచి డబ్బు పోయినట్లు గుర్తించగానే) వెంటనే ఫిర్యాదు చేసేందుకు కేంద్ర హోంశాఖ హెల్ప్‌లైన్ నంబర్ 155260 అమల్లోకి తెచ్చింది. ఏప్రిల్‌లో నంబర్‌ను ప్రారంభించినప్పటికీ ప్రస్తుతం మరికొన్ని రాష్ట్రాలకు దీనిని విస్తరించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సహా అన్ని ప్రధాన బ్యాంకులు, పేమెంట్ బ్యాంకులు, వ్యాలెట్లు, ఆన్‌లైన్ వాణిజ్య సంస్థ సహకారంతో 155260 హెల్ప్‌లైన్‌ను హోంశాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ (ఐ4సి) నిర్వహిస్తోంది. ఈ మేరకు సిటిజెన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్, మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. ఏడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో (ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్) హెల్ప్‌లైన్ అమల్లో ఉంది. డబ్బును ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేసిన తర్వాత త్వరగా ఫిర్యాదు చేస్తే వెనక్కి రప్పించడానికి ఆస్కారం ఉంటుంది.

### కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్‌లో రైల్‌సైడ్ వేర్‌హౌస్ కంపెనీ విలీనం

మినీరత్న హోదా కలిగిన కేంద్ర రైల్‌సైడ్ వేర్‌హౌస్ కంపెనీ లిమిటెడ్(సెంట్రల్ రైల్‌సైడ్ వేర్‌హౌస్ కంపెనీ లిమిటెడ్ -సీఆర్‌డబ్ల్యూసీ)ను దాని మాతృసంస్థ అయిన సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ)లో విలీనం చేయడానికి కేంద్ర కేబినెట్ జూన్ 23న ఆమోదం తెలిపింది.

### కేంద్రంలో కొత్తగా సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు

దేశంలోని సహకార వ్యవస్థను బలోపేతం చేసేందుకు సహకార మంత్రిత్వ శాఖను నూతనంగా ఏర్పాటు చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. సహకార్ సే సమృద్ధి భావనను బలోపేతం చేసేందుకు సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ శాఖకు ప్రత్యేక లీగల్, పాలసీ విధానాలను రూపొందిస్తారు. నిజమైన ప్రజా ఉద్యమంగా సహకారోద్యమాన్ని తీర్చిదిద్దడమే దీని లక్ష్యం. సహకార సంఘాలు సులభంగా వ్యాపారాలు నిర్వహించుకునే వీలు కల్పించడం, మల్టీ స్టేట్ కో ఆపరేటివ్స్‌ను ఏర్పాటు చేయడంపై కొత్త శాఖ దృష్టి సారిస్తుంది.

### ఆరేళ్లు పూర్తిచేసుకున్న డిజిటల్ ఇండియా కార్యక్రమం

డిజిటల్ ఇండియా కార్యక్రమం ఆరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా జూలై 1న డిజిటల్ ఇండియా లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. భారత దేశంలో డేటా, శ్రామిక శక్తి లభ్యతలో పెరుగుదల సమ్మేళనానికి.. టెక్నాలజీ రంగంలో ఇప్పటికే నిరూపితమైన శక్తి సామర్థ్యాలు తోడై మరిన్ని అవకాశాలు అందనున్నాయని ప్రధాని పేర్కొన్నారు. ఈ దశాబ్దం భారత సాంకేతిక దశాబ్దం(టెకేడ్)గా మారుతుందని అభివర్ణించారు. జూలై 1, 2015న ప్రారంభించిన డిజిటల్ ఇండియా కార్యక్రమం కనీస ప్రభుత్వం, గరిష్ట పాలన అనే భావనపై నిర్మితమైందని, 'అందరికీ అవకాశాలు, అందరికీ సౌకర్యం, అందరి భాగస్వామ్యం' లక్ష్యంగా రూపొందిందని ప్రధాన మంత్రి వివరించారు. ఇది ప్రభుత్వ వ్యవస్థల్లోకి ప్రజలకు ప్రవేశం కల్పించిందని, సేవల్లో పారదర్శకతకు దారి తీసిందన్నారు. 'డిజిటల్ ఇండియా' కార్యక్రమం అవినీతిపై నేరుగా దాడి చేసిందన్నారు. డిజిటల్ ఇండియా నినాదం - 'పవర్ టు ఎంపవర్'.

### కేంద్ర ఆర్థిక శాఖలో ప్రభుత్వరంగ సంస్థల విభాగం విలీనం

ప్రభుత్వరంగ సంస్థలను ఆర్థికంగా పటిష్ఠం చేసి.. త్వరితంగా ప్రైవేటీకరణ చేసేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వరంగ సంస్థల విభాగం (డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్/డీపీఈ)ను కేంద్ర ఆర్థిక శాఖలో విలీనం చేసింది. కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోని ఉప విభాగంగా 'డీపీఈ (లోక్ ఉద్యమ్ విభాగ్)'ను చేర్చినట్లు జూలై 7న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వరంగ సంస్థలపై ఆర్థిక శాఖకు పూర్తి నియంత్రణకు మార్గం ఏర్పడింది. ఈ నిర్ణయంతో ఆర్థిక శాఖ కింద ప్రస్తుతం ఆరు విభాగాలు ఉన్నట్లు అవుతుంది. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖ కింద ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ, వ్యయాలు, పెట్టుబడులు, ప్రజా ఆస్తుల నిర్వహణ, ఆర్థిక సేవల విభాగాలున్నాయి.

### ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ విభజన

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డును కేంద్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని ఏడు ప్రభుత్వరంగ సంస్థలుగా విభజించింది. కేబినెట్ దీనికి జూన్ 16న ఆమోదం తెలిపింది. జవాబుదారీతనం, పోటీతత్వం, పనితీరును మెరుగుపర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దేశంలోని 41 ఆయుధ కర్మాగారాలు, సైనిక ఉత్పత్తుల సంస్థలు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ కింద ఉన్నాయి.

### నూతన విద్యుత్ పంపిణీ పథకానికి రూ. 3.03 లక్షల కోట్లు



విద్యుత్తు సరఫరా వ్యవస్థ బలోపేతానికి సంస్కరణల ఆధారంగా, ఫలితాల ప్రాతిపదికన డిస్కమ్‌లకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు రూ. 3.03 లక్షల కోట్ల విలువైన పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. సంస్కరణ ఆధారిత, ఫలితాల ప్రాతిపదికన పునరుద్ధరించిన విద్యుత్ పంపిణీ పథకాన్ని ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రకటించారు. మౌలిక సదుపాయాల కల్పన, వ్యవస్థ ఆధునీకరణ, సామర్థ్యం పెంపు, ప్రక్రియ మెరుగుదల కోసం డిస్కమ్‌లకు ఆర్థిక సహాయం అందిస్తుంది. ఒక్కో రాష్ట్ర పరిస్థితిని బట్టి వేర్వేరుగా రూపొందించిన కార్యచరణకు అనుగుణంగా ఆర్థిక సహాయం అందుతుంది. 25 కోట్ల ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు అమర్చడం, వ్యవసాయానికి పగటి పూట కూడా విద్యుత్తు అందేలా రూ. 20 వేల కోట్లతో సౌర విద్యుత్తు పంపిణీకి వీలుగా 10 వేల ఫీడర్లను ఏర్పాటు చేయడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

# పాలిటీ & గవర్నెన్స్

## కరోనా మృతుల కుటుంబాలకు పరిహారంపై సుప్రీంకోర్టు తీర్పు



కరోనాతో మరణించిన వారి కుటుంబాలకు జాతీయ విపత్తు నిర్వహణ చట్టం ప్రకారం రూ.4 లక్షల చొప్పున పరిహారం చెల్లించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలంటూ ఇద్దరు న్యాయవాదులు రీపక్ కన్సల్, గౌరవ్ కుమార్ బన్సల్‌లు దాఖలు చేసిన రెండు వేరు వేరు పిటిషన్లపై జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎంఆర్ షాలతో కూడిన సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ జరిపింది. జూన్ 30న తీర్పు వెలువరించింది. కరోనా మహమ్మారి కారణంగా మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వారికి కనీస ప్రమాణాలు గల ఆర్థిక సహాయం అందించాలని పేర్కొంది. దీనిపై ఆరు వారాల్లోగా మార్గదర్శకాలు జారీ చేయాలని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ-ఎన్‌డీఎంఏ)ను జూన్ 30న ఆదేశించింది. కరోనా వల్ల మృతి చెందితే మరణ ధ్రువీకరణ పత్రాల్లో ఈ విషయం స్పష్టంగా పేర్కొనాలని సూచించింది. పరిహారం ఇవ్వాలని చట్టంలో నిర్దిష్టంగా ఉన్నందున దాన్ని అమలు చేసి తీరాలని తేల్చి చెప్పింది. కరోనా నివారణకు ఇతర రూపాల్లో సాయం చేస్తున్నామని, అందువల్ల నగదు కూడా ఇవ్వాలనడం సరికాదన్న కేంద్ర ప్రభుత్వ వాదనలను తిరస్కరించింది. నగదు రూపంలో పరిహారం ఇస్తే ఇతర కార్యక్రమాలకు నిధులు ఉండవన్న దాన్నీ అంగీకరించలేదు. తాత్కాలిక సాయం (ఎక్స్‌గ్రేషియా) కింద ఎంత ఇవ్వాలన్న దానిపై తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని, కేంద్ర ప్రభుత్వమే కనీస ప్రమాణాలు గల మొత్తాన్ని నిర్ధారించాలని న్యాయమూర్తులు జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం సూచించింది. వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. పరిహారం చెల్లించడంతో పాటు, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో దేశవ్యాప్తంగా ఏకీకృత విధానం రూపొందించాలని ఇద్దరు న్యాయవాదులు రీపక్ కన్సల్, గౌరవ్ కుమార్ బన్సల్‌లు తాము దాఖలు చేసిన పిటిషన్లలో కోరారు.

### ఐటీ యాక్ట్ సెక్షన్ 66ఏ కేసుల ఎత్తివేత





ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000లోని సెక్షన్ 66ఏ కింద ఎలాంటి కేసులు నమోదు చేయకూడదని కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ సెక్షన్‌ను 2015లోనే కొట్టేసినప్పటికీ దీని కింద కేసులు నమోదు చేయడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ ఆదేశాలు ఇచ్చింది. ఇక మీదట రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఏ పోలీస్ స్టేషన్‌లోనూ దీని కింద కేసులు నమోదు చేయకూడదని పేర్కొంటూ, ఈ సెక్షన్ కింద నమోదు చేసిన కేసులను తక్షణం ఉపసంహరించాలని ఆదేశించింది. కంప్యూటర్లు, ఇతర కమ్యూనికేషన్ పరికరాలు, సామాజిక మాధ్యమాల నుంచి అభ్యంతరకర సందేశాలు పంపితే శిక్షించడానికి ఈ సెక్షన్ వీలు కల్పిస్తూ వచ్చింది. ఈ సందేశాన్ని చూసిన వెంటనే బాధ్యుల్ని పోలీసులు అరెస్టు చేయవచ్చు. మూడేళ్ల పాటు జైలు శిక్ష విధించే అవకాశం కూడా ఉంది. అయితే ఈ సెక్షన్ చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఇది ఉనికి కోల్పోయినట్లయింది.

### 2019-20లో అత్యధికంగా విరాళాలు అందుకున్న బీజేపీ

ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా వివిధ రాజకీయ పార్టీలకు 2019-20లో వచ్చిన విరాళాల వివరాలను అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) జూన్ 23న వెల్లడించింది. ఏడీఆర్ వెల్లడించిన వివరాల ప్రకారం మొత్తం ఏడు ఎలక్టోరల్ ట్రస్ట్‌ల నుంచి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి అత్యధికంగా రూ. 276.45 కోట్లు విరాళంగా వచ్చాయి. ఇది మొత్తం విరాళాల్లో 76.17 శాతం. బీజేపీ తరువాతి స్థానంలో ఉన్న కాంగ్రెస్‌కు 15.98 శాతం (రూ. 58 కోట్లు) విరాళాలు మాత్రమే వచ్చాయి. విరాళాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రతీ సంవత్సరం నివేదిక రూపంలో తమకు అందించాలని ఎన్నికల సంఘం ఎలక్టోరల్ ట్రస్ట్‌లను ఆదేశించిన విషయం తెలిసిందే. ఆప్, శివసేన, సమాజ్‌వాదీ పార్టీ, యువ జనజాగృతి పార్టీ, జననాయక పార్టీ, జేడీయూ, జేఎంఎం, ఎల్జేపీ, శిరోమణి అకాలీదళ్, జేకేఎన్సీ, ఐఎన్ఎల్‌డీ, ఆర్ఎల్‌డీ పార్టీలు కలిసి రూ. 25.46 కోట్లు అందుకున్నాయి. అత్యధికంగా విరాళాలు ఇచ్చిన సంస్థల్లో జేఎస్‌డబ్ల్యూ, అపోలో టైర్స్, ఇండియాబుల్స్, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, డీఎల్ఎఫ్ గ్రూప్ తొలి ఐదుస్థానాల్లో ఉన్నాయి.

### జూలై 31లోపు అన్ని రాష్ట్రాల్లో 'ఒకే దేశం- ఒకే రేషన్ కార్డు' అమలు



వలస కార్మికులకు ప్రయోజనం చేకూర్చే 'ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు' పథకాన్ని 2021 జూలై 31కల్లా దేశవ్యాప్తంగా అమలు కావాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. వలస కార్మికుల డాటా బేస్ నిమిత్తం జాతీయ స్థాయిలో వర్కర్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశించింది. వలస కార్మికుల సమస్యలు, కష్టాలపై సుమోటో కేసును విచారించిన జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ వినీత్ శరణ్, జస్టిస్ ఎంఆర్ షా ల ధర్మాసనం జూన్ 29న ఈ మేరకు 80 పేజీల తీర్పు వెలువరించింది. కరోనా కొనసాగినంత కాలం వలస కార్మికులు అధికంగా ఉన్నచోట్ల రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక వంటశాలలు (కమ్యూనిటీ కిచెన్స్) నిర్వహించి ఆహారం అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం ఒక కేంద్రీకృత పోర్టల్‌ను ఏర్పాటు చేసి అందులో దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటితరంగ కార్మికులు, వలస కూలీల వివరాల నమోదు ప్రక్రియను 2021 జూలై 31లోపు మొదలుపెట్టాలని ఆదేశించింది. ప్రతి వారికీ ఆహారంతో పాటు కనీస అవసరాలను పొందే హక్కుతో పాటు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు ఉందని ధర్మాసనం పేర్కొంది.




Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# పర్యావరణ & జీవవైవిధ్యం

## హిందూ మహా సముద్ర జలాలపై ఇన్నోవేటివ్ సిటీ నిర్మాణం



భూతాపం వల్ల సముద్ర మట్టాలు పెరుగడంతో హిందూ మహా సముద్రంలో చిన్న ద్వీప దేశం మాల్దీవులలోని తీరప్రాంతం క్రమంగా సముద్రంలోకి కుంగిపోతున్నది. ఇది ఇలాగే కొనసాగితే, ఇంకొన్ని రోజుల్లో ద్వీపమే కనుమరుగయ్యే ప్రమాదమున్నదని గమనించిన అక్కడి అధికారులు సముద్రంపై తేలియాడే ఓ నగరాన్ని నిర్మించాలని జూన్ నెలలో నిర్ణయించారు. ఆ ప్రాజెక్టుకు 'ఇన్నోవేటివ్ ఫ్లోటింగ్ ఐలాండ్ సిటీ' అని పేరు పెట్టారు. భూమి లోపలికి సముద్రపు నీరు చొచ్చుకొచ్చి మడుగులుగా (లాగూన్స్) ఏర్పడిన ప్రదేశం మీద ఈ నగరాన్ని నిర్మించనున్నారు. నెదర్లాండ్స్‌కు చెందిన 'డచ్ డాక్లాండ్స్' అనే సంస్థ ఈ ఫ్లోటింగ్ సిటీ డిజైన్‌ను ప్రతిపాదించింది. 200 హెక్టార్ల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ సిటీ పనుల్ని వచ్చే ఏడాది ప్రారంభించనున్నారు. ఐదేండ్లలో ఈ పనులు పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. వెనీస్ నగరంలోని ఇండ్ల మాదిరిగా అలలపై తేలియాడేలా ఈ నగరాన్ని నిర్మిస్తున్నారు. షడ్భుజాకారంలో ఒకదాని కొకటి అనుసంధానిస్తూ ఇక్కడి ఇండ్లను నిర్మిస్తుండటంతో కెరటాలు ఉప్పెనలా విరుచుకుపడే ప్రమాదం ఉండదు. ప్రపంచంలో నిర్మిస్తున్న తొలి ఫ్లోటింగ్ సిటీ ఇదే. ఈ నగరంలో ఇండ్లు, కార్యాలయాలు, దవాఖానలు, స్కూళ్లు, వాణిజ్య సముదాయాలతో పాటు వినోదం కోసం థియేటర్లు, పార్కులు ఉంటాయి. ఇక్కడి పర్యావరణం కలుషితం కాకూడదన్న ఉద్దేశంతో ఈ నగరంలోకి కార్లను నిషేధించనున్నారు. సైకిళ్ల, శబ్దంచేయని ఎలక్ట్రిక్ స్కూటర్లను మాత్రమే అనుమతించనున్నారు. ఈ నగరంలోని ఒక్కో ఇంటిని 2,50,000 డాలర్లకు (రూ.1.85 కోట్లు) విక్రయించనున్నారు. మాల్దీవుల్లో 80% ప్రాంతం సముద్రమట్టానికి కేవలం ఒక మీటరు ఎత్తులోనే ఉన్నది. సముద్ర మట్టం కొంచెం పెరిగినా ముందుగా ప్రభావితమయ్యేది ఈ దీవులే.

## పర్యావరణ సున్నిత మండలంగా శ్రీవెంకటేశ్వర వన్యప్రాణి సంరక్షణ కేంద్రం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు, వైఎస్సార్ కడప జిల్లాల్లో విస్తరించిన శ్రీవెంకటేశ్వరవన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని పర్యావరణ సున్నిత మండలం (ఎకో సెన్సిటివ్ జోన్) గా ప్రకటిస్తూ కేంద్ర పర్యావరణ, అటవీశాఖ జూన్ 19న నోటిఫికేషన్ జారీ చేసింది. తూర్పు కనుమల్లోని రక్షిత అటవీ ప్రాంతంలో భాగంగా ఉన్న ఈ కేంద్రంలో అరుదైన వృక్ష జంతు జాతులున్నట్లు పేర్కొంది. రెండు జిల్లాల్లో 525.97 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఈ కేంద్రం విస్తరించింది. దీనిలో మొత్తం 448 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని పర్యావరణ సున్నిత మండలంగా ప్రకటించారు. దీని పరిధిలోనే శ్రీవెంకటేశ్వర జాతీయ పార్కు ఉంది. ఈ నోటిఫికేషన్‌లో పేర్కొన్న సరిహద్దులను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలు, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి ఎకో సెన్సిటివ్ జోన్ మాస్టర్ ప్లాన్ రూపొందించాల్సి ఉంటుంది. పర్యావరణం, అటవీ, వన్యప్రాణి, వ్యవసాయం, రెవిన్యూ, పట్టణాభివృద్ధి, పర్యాటకం, గ్రామీణాభివృద్ధి, సాగునీరు, వరద నియంత్రణ, మున్సిపల్, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి, రహదారులు, భవనాలశాఖలను సంప్రదించి జోనల్ మాస్టర్‌ప్లాన్ రూపొందించాలి. ఈ జోనల్ ప్రాంతంలోని అటవీ, ఉద్యానవన, వ్యవసాయ ప్రాంతాలు, పార్కులు, వినోద అవసరాలకు కేటాయించిన స్థలాలను ఇతర అవసరాలకు మళ్లించడం, వాణిజ్య, గృహనిర్మాణ, పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించడం చేయకూడదు. సహజ జల వనరులను గుర్తించి వాటి సంరక్షణ, పునరుజ్జీవనం కోసం జోనల్ మాస్టర్‌ప్లాన్ తయారు చేయాలి. ఈ ప్రాంతాలకు సమీపంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకూడదు. ఇక్కడ వాణిజ్య అవసరాలకు గనుల తవ్వకం, స్టోన్ క్వారీయింగ్, క్రషింగ్ యూనిట్లు, నీరు, గాలి, భూమి, శబ్దకాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలు ఏర్పాటు చేయకూడదు. పెద్ద జల విద్యుత్తు కేంద్రాల ఏర్పాటు, ప్రమాదకరమైన వస్తువుల ఉత్పత్తి, వినియోగాన్ని ఇక్కడ నిషేధించింది. శుద్ధి చేయని నీటిని ఇక్కడి సహజ సిద్ధమైన జలవనరుల్లోకి వదలకూడదు. కొత్తగా కలప కోత మిల్లులు, ఇటుకల ఫ్యాక్టరీలు కూడా ఏర్పాటు చేయకూడదు. ఈ నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనల అమలును పర్యవేక్షించడానికి సంబంధిత జిల్లా కలెక్టర్ నేతృత్వంలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది.

## 'మనుషులు-జంతుజాలం సహజీవనం' పేరుతో నివేదిక విడుదల

'మనుషులు-జంతుజాలం సహజీవనం' పేరిట వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్), ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం(యూఎన్ఈపీ) సంయుక్తంగా రూపొందించిన నివేదిక జులై 9న విడుదలైంది. భూగోళంపై జీవజాలం రక్షిత ప్రాంతం కేవలం 9.67 శాతమే ఉందని నివేదిక తెలియజేసింది. నివేదిక ప్రకారం ..ఆధునిక యుగంలో మనుషులు-జీవజాలం మధ్య సంఘర్షణ నానాటికీ పెరుగుతోంది. ఇది జంతువుల పాలిట పెనుముప్పుగా మారుతోంది. భారత్‌లో 35 శాతం టైగర్ రేంజ్‌లు, ఆఫ్రికాలో 40 శాతం లయన్ రేంజ్‌లు, ఆఫ్రికా, ఆసియాలో 70 శాతం ఎలిఫెంట్ రేంజ్‌లు రక్షిత ప్రాంతాలకు వెలుపల ఉన్నాయి. సముద్ర జీవులైన తాబేళ్లు, తిమింగలాలు ప్రతిఏటా వేలాది కిలోమీటర్లు ప్రయాణిస్తుంటాయని, ఈ క్రమంలో వాటికి మనుషులతో ఘర్షణ తలెత్తుతోంది. ఆత్మరక్షణతో పాటు ఇతర అవసరాల కోసం మానవులు జంతువులను యథేచ్ఛగా వధిస్తున్నారు. భారత్‌లో 2014-2019 మధ్య 500కు పైగా ఏనుగులను అంతం చేశారని, అదే సమయంలో ఏనుగుల దాడుల్లో 2,361 మంది ప్రాణాలు కోల్పోయారని నివేదిక తెలిపింది.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




## ఆహారశుద్ధి పారిశ్రామిక విధానానికి మంత్రిమండలి ఆమోదం



రాష్ట్రంలో రూ. 25,000 కోట్ల పెట్టుబడుల సాధన, 70 వేల మందికి ప్రత్యక్షంగా 3 లక్షల మందికి పరోక్షంగా ఉపాధిని కల్పించేందుకు ఉద్దేశించిన ఆహారశుద్ధి పారిశ్రామిక విధానాని (స్టేట్ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ)కి జులై 14న రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. నీటి లభ్యత పెరగడంతో వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్థక, పాడి, మత్స్య రంగాలలో రైతులు, ఇతర వర్గాలకు లబ్ధి, నిరుద్యోగులకు, మహిళలకు ఉపాధి లక్ష్యంతో రాష్ట్రంలో పెద్దఎత్తున ఆహారశుద్ధి పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సూచించింది. రాష్ట్రవ్యాప్తంగా మొదటిదశలో కనీసం 10 ప్రత్యేక మండళ్ల ఏర్పాటుకు అనుమతించింది. 2024-25 సంవత్సరం నాటికి రాష్ట్రవ్యాప్తంగా 10,000 ఎకరాల్లో వీటిని స్థాపించేందుకు కార్యాచరణ చేపట్టాలని నిర్దేశించింది. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే ఔత్సాహికులకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలంది.

### రాష్ట్రవ్యాప్తంగా ఏడోవిడత హరితహారం ప్రారంభం

ఏడోవిడత హరితహారం, మూడో విడత పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా జులై 1న రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట్ కలాన్ అర్బన్ ఫారెస్ట్ పార్క్‌ను అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పార్క్‌లో మొక్కలు నాటి ఏడో విడత హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

### తెలంగాణలో తొలి జియోథర్మల్ ప్లాంటు కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు

తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామ పరిధిలో రాష్ట్రంలోనే తొలి జియోథర్మల్ ప్లాంట్ ఏర్పాటు కానుంది. ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.. 20 కిలోవాట్ల సామర్థ్యంతో ఈ ప్లాంటును ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం కేంద్ర బొగ్గు శాఖ రూ. 1.72 కోట్లు మంజూరు చేసింది. వేడినీటి ఆవిరి యంత్రం ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయటమే జియోథర్మల్. ఇందుకు ఆర్గానిక్ రాంకైన్ సైకిల్ (ఓఆర్‌సీ) అనే సాంకేతిక ద్వారా పర్యావరణ సమస్యలు తలెత్తకుండా విద్యుదుత్పత్తి చేసేందుకు సింగరేణి చర్యలు చేపట్టింది. పగిడేరు గ్రామ ప్రాంతంలో కొన్నేళ్లుగా భూమి నుంచి వేడినీరు ఉబికి వస్తోంది. సింగరేణి ఎక్స్‌ప్లోరేషన్ విభాగం బొగ్గు నిక్షేపాలను అన్వేషిస్తుండగా ఈ విషయం బయటపడింది. మోటార్ల సాయం లేకుండా ఏళ్ల తరబడి వేడినీరు వందల అడుగుల నుంచి వస్తుండటంతో నీటి ఆవిరి ద్వారా ఇక్కడ విద్యుత్ ఉత్పత్తి చేయెచ్చని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి ఇంధనం అవసరం లేకుండా కాలుష్యరహితంగా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్లాంటు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భూగర్భంలోని వేడి నీటి ఆవిరి (హాట్ స్ప్రింగ్స్)తో విద్యుత్ తయారు చేయనుండటం రాష్ట్రంలో ఇదే తొలిసారి. 480 మీటర్ల లోతులో దాదాపు 51 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉన్న ఈ వేడి నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంటును సింగరేణి సంస్థ.. శ్రీరామ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇండస్ట్రియల్ సంస్థతో 2019లో ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలో ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఉత్పత్తి చేసిన విద్యుత్‌లో కొంత భాగాన్ని పరిసర గ్రామాల్లోని పంట భూముల కోసం ఇచ్చేందుకు సింగరేణి అంగీకరించింది.

### యునెస్కో వారసత్వ హోదా పోటీలో రామప్ప ఆలయం



యునెస్కో వరల్డ్ హెరిటేజ్‌కు రామప్పతో పాటు డోలవీర ఆలయం నామినేట్ అయినట్లు కేంద్ర పురావస్తు శాఖ ఇటీవల ప్రకటించింది. తొలిసారి రామప్ప ఆలయ చిత్రాలు యునెస్కో అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించినట్లు స్పష్టమవుతోంది. 2020, 21 సంవత్సరాలకు ప్రపంచ వ్యాప్తంగా 41 వారసత్వ కట్టడాలు, సహజ వింతలు.. రెండు కలగలిసినవి ఉండగా 2020 సంవత్సరానికి 24 నామినేషన్లు యునెస్కో పరిశీలనలో ఉన్నాయి. వాటిలో భారతదేశం నుంచి రామప్ప ఆలయం మాత్రమే ఉంది. కాకతీయులు నిర్మించిన అద్భుతమైన ఈ గుడికి సంబంధించిన పదకొండు ఫొటోలను యునెస్కో తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. కోవెలకు సంబంధించిన పూర్తి వివరాలు, నామినేట్ కావడానికి గల కారణాలనూ వివరించింది. ఇక 2021 నామినేషన్లలో మన దేశం నుంచి డోలవీర ఆలయం ఉంది.

### ఆదిమజాతి గిరిజనులకు 'గిరిపోషణ' పథకం



రాష్ట్రంలోని ఆదిమజాతి గిరిజనుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు చిరుధాన్యాలతో కూడిన 'గిరిపోషణ' పథకాన్ని అమలు చేయనున్నట్లు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ జులై 5న తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికే అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని శిశు సంక్షేమశాఖతో కలిసి ఏజెన్సీ గ్రామాల్లోని ఆదిమ జాతి గిరిజనుల్లోని పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కౌమారదశ బాలికలకు ఇక్రిశాట్ రూపొందించిన చిరుధాన్య ఆహారాన్ని అందిస్తామన్నారు. గిరిజన సంక్షేమశాఖ రూ. 3.5 కోట్లు, మహిళా శిశు సంక్షేమశాఖ రూ. 4.5 కోట్ల ఖర్చుతో ఈ పథకాన్ని అమలు చేయనున్నామని వెల్లడించారు.



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## తెలంగాణలో రూ.2,100 కోట్లతో ట్రైటాన్ ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ



అమెరికాకు చెందిన ట్రైటాన్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ రూ.2,100 కోట్లతో జహీరాబాద్ జాతీయ పెట్టుబడులు, తయారీ మండలి (నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్-నిమ్జ్) లో దీనిని స్థాపించనుంది. తొలి ఐదు సంవత్సరాల్లో 50 వేలకు పైగా సెడాన్లు, లగ్జరీ కార్లు, ఇతర ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేయనుంది. దీనిపై జూన్ 24న పరిశ్రమల శాఖ మంత్రి కే తారక రామారావు సమక్షంలో ట్రైటాన్ సంస్థ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంపై పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, ట్రైటాన్ భారత విభాగాధిపతి మహ్మద్ మన్సూర్ సంతకాలు చేశారు.

## ఆక్వా రైతుల కోసం 'మత్స్యసేతు' యాప్





ఆన్‌లైన్ కోర్సుల యాప్ ద్వారా ఆక్వా రైతులకు నూతన మంచినీటి ఆక్వా కల్చర్ సాంకేతికత వ్యాప్తి చేయడమే లక్ష్యంగా 'మత్స్యసేతు' వర్చువల్ లెర్నింగ్ మొబైల్ యాప్ అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌ఎఫ్‌డీబీ) ఆర్థిక సాయంతో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వా కల్చర్ (ఐసీఏఆర్- సీఐఎఫ్ఏ)లు ఈ యాప్‌ను రూపొందించాయి. ఈ యాప్‌ను కేంద్ర మత్స్య శాఖ ఇటీవల ప్రారంభించింది. ఈ యాప్‌లో చేపల పెంపకం, సంస్కృతి, సాంకేతికలపై రైతులకు స్వీయ-అభ్యాస మాడ్యూళ్లు ఉంటాయి. రైతుల సందేహాలకు నిపుణులు సలహాలిస్తారు.

## పోలీసులపై ఫిర్యాదులకు కంప్లైంట్స్ అథారిటీ ఏర్పాటు



విధినిర్వహణలో అలసత్వం, ఏకపక్షంగా వ్యవహరించడం, వేధించడం, బాధితులను పట్టించుకోకపోవడం వంటి పోలీస్ మిస్ కండక్ట్‌లపై రాష్ట్ర పోలీసుశాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఈ మేరకు పోలీసుల పై వచ్చే ఫిర్యాదులను స్వీకరించేందుకు పోలీస్ కంప్లైంట్ అథారిటీలను ఏర్పాటు చేసింది. ఫిర్యాదులపై అథారిటీలు విచారణ జరిపి తదనుగుణంగా చర్యలు చేపట్టేందుకుగాను డీజీపీకి సిఫారసు చేస్తాయి. పోలీసు సంస్కరణలపై సుప్రీంకోర్టు ఇదివరకు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పోలీస్ కంప్లైంట్ అథారిటీలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. పోలీసులపై ఫిర్యాదులకు ప్రత్యేకంగా పోలీస్ కంప్లైంట్స్ అథారిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర స్థాయితో పాటు హైదరాబాద్, వరంగల్ రీజియన్ల స్థాయిలో అథారిటీలను ఏర్పాటు చేశారు. రాష్ట్రస్థాయి అథారిటీకి చైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ విలాస్ వి.అఫ్జల్‌పుర్కర్ నియమితులయ్యారు. సభ్యునిగా విశ్రాంత ఐపీఎస్ వి.నవీన్‌చంద్, సభ్య కార్యదర్శిగా అదనపు డైరెక్టర్ జనరల్ (శాంతిభద్రతలు)ను నియమించారు.

## డిస్కవరీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై 'లిఫ్టింగ్ ఏ రివర్' పేరుతో కథనం ప్రసారం



తెలంగాణలో అత్యంత భారీ స్థాయిలో చేపట్టిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై ప్రముఖ డాక్యుమెంటరీ ఫిలిం డైరెక్టర్ రాజేంద్ర శ్రీవాత్సవ రూపొందించిన 'లిఫ్టింగ్ ఏ రివర్' జూన్ 25న అంతర్జాతీయ ఛానల్ డిస్కవరీలో, డిస్కవరీం యాప్‌లో ప్రసారమైంది. ఢిల్లీకి చెందిన పల్స్ మీడియా ప్రొడక్షన్ నేతృత్వంలో తెలంగాణకే చెందిన డైరెక్టర్ రాజేంద్ర శ్రీవాత్సవ నేతృత్వంలో ఈ డాక్యుమెంటరీని రూపొందించింది. కాళేశ్వరం ప్రాజెక్టు మొదలు ఇప్పటి వరకు జరిగిన పనులను చూపుతూనే, ప్రాజెక్టును పూర్తి చేసే క్రమంలో ఎదురైన అనుభవాలను ఈ డాక్యుమెంటరీలో చూపించారు. ఇంగ్లీష్ సహా ఆరు భారతీయ భాషల్లో దీన్ని ప్రసారం చేశారు.

## వరంగల్ జిల్లాల పేర్ల మార్పుపై గెజిట్ నోటిఫికేషన్ జారీ

వరంగల్ నగర (అర్బన్), గ్రామీణ (రూరల్) జిల్లాల పేర్లను హన్మకొండ, వరంగల్ జిల్లాలుగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జులై 12న ప్రాథమిక ఉత్తర్వులు (గెజిట్ నోటిఫికేషన్) జారీ చేసింది. రెవెన్యూ డివిజన్లు, కొన్ని మండలాల పరిధి మార్పులు జరిగాయి. వరంగల్ అర్బన్ జిల్లా పేరును హన్మకొండగా, వరంగల్ రూరల్ జిల్లా పేరును వరంగల్‌గా మార్పు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ నోటిఫికేషన్ ఇచ్చారు. హన్మకొండ, పరకాల రెవెన్యూ డివిజన్లతో ఉండే హన్మకొండ జిల్లాలో 12 మండలాలు (హన్మకొండ, కాజీపేట, ఐనవోలు, హసన్‌పర్తి, వేలేరు, ధర్మసాగర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, పరకాల, నడికుడ, దామెర) ఉంటాయి. వరంగల్, నర్సంపేట రెవెన్యూ డివిజన్లతో ఉండే వరంగల్ జిల్లాలో 15 మండలాలు (వరంగల్, ఖిలా వరంగల్, గీసుకొండ, ఆత్మకూర్, శాయంపేట, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, సంగెం, నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపూర్, నెక్కొండ) ఉంటాయని సీఎస్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర భద్రత కమిషన్ ఏర్పాటు

తెలంగాణ రాష్ట్ర భద్రత కమిషన్ ఏర్పాటైంది. కమిషన్ ఎక్స్‌అఫిషియో (అధికార పదవిరీత్యా) చైర్‌పర్సన్‌గా హోంమంత్రి నియమితులయ్యారు. సభ్యులుగా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సభ్యుడు ఎన్.ఆనందరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎక్స్‌అఫిషియో కార్యదర్శిగా డీజీపీ, ప్యానల్ సభ్యులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొ.తిరుపతిరావు, జర్నలిస్ట్ కె.శ్రీనివాసరెడ్డిలను నియమించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటైన ఈ కమిషన్ విధివిధానాల్ని త్వరలో ప్రకటించనున్నారు. రాష్ట్రంలో ప్రజాభద్రత చర్యల్ని ఈ కమిషన్ పర్యవేక్షించనుంది. పోలీస్ శాఖలో అవసరమైన సంస్కరణలను సిఫారసు చేయడంతో పాటు వ్యవస్థలోని లోపాల్ని గుర్తించి సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటుంది.

## 'లైఫ్ ఆన్ ల్యాండ్' సూచీలో నాలుగో స్థానంలో తెలంగాణ



భారత సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు(ఎస్‌డీజీ) సంబంధించిన నీతి ఆయోగ్ 2020 సంవత్సరానికిగాను విడుదల చేసిన నివేదికలో తెలంగాణ లైఫ్ ఆన్ ల్యాండ్ విభాగంలో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ విభాగంలో అరుణాచల్‌ప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. రాష్ట్రం మొత్తం వైశాల్యంలో అడవులు ఎంతమేర విస్తరించి ఉన్నాయన్న దానిపై ఈ ర్యాంకును కేటాయిస్తారు. జాతీయ సగటు 24.56 శాతం ఉంది. సామాజిక, ఆర్థిక, పర్యావరణ అంశాల ఆధారంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పురోగతిని లెక్కిస్తున్నారు. మొత్తం 17 లక్ష్యాలకు ర్యాంకులిస్తారు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

### నిరుద్యోగుల కోసం 'డీట్' యాప్




వివిధ రంగాలకు చెందిన అన్నిరకాల సంస్థల్లో ఉద్యోగ ఖాళీల సమాచారాన్ని నిరుద్యోగులకు చేరవేసేందుకు 'డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ'(డీట్) యాప్, పోర్టల్‌ను తెలంగాణ ప్రభుత్వం రూపొందించింది. ఉద్యోగాల అన్వేషణలో ఉన్నవారు తమ అర్హతలు, నైపుణ్యం, అనుభవం తదితరాలను 'డీట్'లో నమోదు చేసుకుంటే వారికి ఉద్యోగ ఖాళీల సమాచారం అందుతుంది. అలాగే ఉద్యోగార్థుల అర్హత వివరాలను కూడా డీట్‌లో నమోదైన ఉద్యోగ కల్పన సంస్థలకు చేరవేస్తుంది. డీట్ వేదిక ద్వారా షేర్ చేసే ఉద్యోగాల సమాచారంలో వాస్తవికతను నిర్ధారించేందుకు అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన కన్జూమర్ క్రెడిట్ రిపోర్టింగ్ ఏజెన్సీ 'ఈక్విఫాక్స్'తో తెలంగాణ ఐటీ శాఖ భాగస్వామ్యం కుదుర్చుకుంది.

### విత్తన బంతులకు గిన్నిస్‌బుక్‌లో స్థానం




స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన విత్తన బంతులు గిన్నిస్ బుక్‌లో చోటు దక్కించుకొన్నాయి. మహబూబ్ నగర్ జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యుల ద్వారా తయారు చేసిన విత్తన బంతులు గతేడాది(2020) వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కాయి. ఈసారి రెండు వారాల్లో రెండు కోట్ల ఎనిమిది లక్షల బంతులను తయారు చేయడం ఒక రికార్డు అయితే.. నాలుగు గంటల్లో 73,918 విత్తన బంతులతో అక్షర రూపం ఇవ్వడం మరో రికార్డుగా గిన్నిస్‌బుక్‌లో స్థానం లభించింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పురపాలిక కమ్యూనిటీ భవనంలో జులై 12న ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంఘాలు తయారు చేసిన విత్తన బంతులతో 'టూ క్రోర్ సీడ్ బాల్స్ ప్రిపేర్డ్ అండ్ ప్లాంటెడ్ బై ఎస్‌హెచ్‌జీ ఉమెన్స్ ట్రాన్స్‌ఫామ్ మహబూబ్‌నగర్ ఇన్ టు హెటిరో గ్రీన్ బెల్ట్' పదాలుగా పేర్చారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్‌బుక్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ లైవ్‌లో స్వయంగా చూశారు. త్వరలోనే జిల్లాకు గిన్నిస్‌బుక్ రికార్డు ధ్రువపత్రాన్ని పంపుతామని గిన్నిస్ బుక్ ప్రతినిధి రిషినాథ్ తెలిపారు.

### దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో సైబర్ ల్యాబ్ ఏర్పాటు



మహిళలు, చిన్నారులపై నేరాల నియంత్రణ, నేర పరిశోధన కోసం తెలంగాణ పోలీసులు దేశంలోనే తొలిసారి ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని రాష్ట్ర మహిళా భద్రతా విభాగ కార్యాలయంలోని మూడో అంతస్తులో ఈ ల్యాబ్ ఏర్పాటు కానుంది. రాష్ట్రంలోని మహిళలు, చిన్నారులకు మరింత భద్రత కల్పించేందుకు ఆర్అండ్‌డీ సెంటర్‌లా ఈ ల్యాబ్ పనిచేస్తుందని మహిళా భద్రతా విభాగ డీఐజీ సుమతి తెలిపారు. దేశంలో డిజిటల్ నేరాల దర్యాప్తునకు బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బీపీఆర్‌ఎండీ)తో కలిసి పనిచేసే సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ సైబర్ ఇంటిలిజెన్స్ అండ్ డిజిటల్ ఫోరెన్సిక్ (సీఆర్‌సీఐడీఎఫ్) సహకారంతో ఈ ల్యాబ్ పనిచేయనున్నది. ఇందుకోసం సీఆర్‌సీఐడీఎఫ్‌తో తెలంగాణ మహిళా భద్రతా విభాగం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. సైబర్ నేరాల పరిశోధనకు సంబంధించిన అత్యాధునిక టూల్స్, ఇతర సాంకేతిక అంశాలపై ఈ సంస్థ సహకారం అందించనున్నది. ఇందుకోసం ఒక ఎస్సైని, ఆరుగురు కానిస్టేబుల్స్‌ను ప్రత్యేకంగా నియమించారు. వీరితోపాటు ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేటర్, సైబర్ క్రైం ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్, కంటెంట్ రైటర్ లాంటి నిపుణులను నియమించనున్నారు.

### ఇండ్ల అమ్మకాలు, కొత్త ప్రాజెక్టుల వృద్ధిలో హైదరాబాద్‌కు అగ్రస్థానం



దేశంలో రియల్ ఎస్టేట్ రంగం పరిస్థితిపై ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ 'జనవరి–జూన్ 2021' పేరుతో జులై 15న నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం 2020తో పోల్చితే 2021 మొదటి ఆరునెలల్లో నివాసగృహాల అమ్మకాలు, కొత్త ప్రాజెక్టుల వృద్ధిలో హైదరాబాద్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. అదే సమయంలో ధరలు స్థిరంగా ఉన్నాయని వెల్లడించింది. 2020తో పోల్చితే ఈ ఏడాది హైదరాబాద్‌లో అమ్మకాలు 150 శాతం పెరిగాయని తెలిపింది. కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరుగడంతో అదేస్థాయిలో కొత్త ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని తెలిపింది. హెచ్1లో కొత్త లాంచింగ్స్ 278 శాతం పెరిగాయని, ఇది దేశంలోనే అత్యధికమని పేర్కొన్నది. హైదరాబాద్‌లో నివాస గృహాల ధరలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయి. గతేడాది తొలి ఆరు నెలలతో పోల్చితే కేవలం ఒక్క శాతం మాత్రమే పెరిగాయి. కొత్త ప్రాజెక్టులు పెరుగడంతో అమ్ముడుపోని యూనిట్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యిందని నివేదిక తెలిపింది. దీంతోపాటు రెండో త్రైమాసికంలో కరోనా సెకండ్‌వేవ్ విజృంభించడం, లాక్‌డౌన్‌తో అమ్మకాలు కాస్త తగ్గడం కూడా మరో కారణమని వెల్లడించింది.

### హైదరాబాద్-విశాఖపట్నం మార్గానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి

హైదరాబాద్–విశాఖపట్నం మధ్య మరో రహదారి మార్గానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి లభించింది. ఖమ్మం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని దేవరాపల్లి వరకు నాలుగు వరుసల మార్గానికి జాతీయ రహదారి హోదా కల్పిస్తూ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ ఉత్తర్వులిచ్చింది. ఆ రహదారికి 765 డీజీ నంబరును కేటాయించింది. సుమారు 158 కిలోమీటర్ల నిడివిగల ఈ మార్గాన్ని పూర్తిచేస్తే తెలుగు రాష్ట్రాల మధ్య అనుసంధానత పెరుగుతుంది. తెలంగాణ నుంచి కృష్ణపట్నం, విశాఖపట్నం పోర్టులకు సరకు రవాణాకూ ఈ మార్గం ఉపకరిస్తుంది. హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు ఇప్పటికే జాతీయ రహదారి అందుబాటులో ఉంది.

### సంక్షిప్త సమాచారం

- రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నియోజకవర్గ అభివృద్ధి నిధుల (సీడీఎఫ్)ను రూ. 3 కోట్ల నుంచి రూ. 5 కోట్లకు పెంచుతూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.
- రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, మహిళా డిగ్రీ కళాశాలలను ఇక నుంచి మహాత్మా జ్యోతి బాపులే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, మహిళా డిగ్రీ కళాశాలలుగా పిలవాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- పిల్లల దుస్తుల తయారీలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సంస్థ అయిన 'కిటెక్స్ గార్మెంట్స్' వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ (కేఎంటీపీ)లో తొలి విడతగా రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది.
- హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్, హెటిరో గ్రూప్ ఆఫ్ ఫార్మా కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిన్ బ్యాంకు (చర్మ నిధి) ప్రారంభమైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏర్పాటైన మొట్టమొదటి స్కిన్ బ్యాంక్ ఇదే.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad




## నూతన మార్గదర్శకాలతో 'వైఎస్సార్ బీమా పథకం' ప్రారంభం



రేషన్ కార్డు(బియ్యం కార్డు) ఉండీ కుటుంబం ఆధార పడ్డ వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగితే ఆదుకునేందుకు ఉద్దేశించిన 'వైఎస్సార్ బీమా' పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించారు. 2021-22 సంవత్సరానికి గాను రూ.750 కోట్ల ప్రీమియం మొత్తాన్ని జూలై 1న ఆయన తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్‌లో బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు బీమా కల్పించేందుకే వైఎస్సార్ బీమా పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. బీమా పథకం నుంచి కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నా, బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థల నుంచి ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం భారం భరిస్తూ ఏకంగా 1.32 కోట్ల కుటుంబాలకు వైఎస్సార్ బీమా పథకాన్ని వర్తింప చేస్తోందని స్పష్టం చేశారు. నూతన మార్గదర్శకాలతో రూపొందించిన వైఎస్ఆర్ బీమా కార్యక్రమం వల్ల 2021-22 సంవత్సరానికి గాను రూ.750 కోట్ల వ్యయంతో ఉచిత బీమా రక్షణ కల్పిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా పూర్తి ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారందరికీ వర్తించే ఈ పథకం కింద కుటుంబ పోషకులు సహజ మరణం పొందినా, ప్రమాదవశాత్తు చనిపోయినా పరిహారం అందేలా వైఎస్సార్ బీమా పథకానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. 18-50 ఏళ్ల లోపు వారు సహజ మరణం పొందితే ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా లక్ష రూపాయలు చెల్లిస్తుంది. 18-70 ఏళ్ల వయసువారు ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత అంగవైకల్యం పొందినా ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా రూ.5 లక్షలు పరిహారం చెల్లిస్తారు. అర్హత ఉన్న వారి తరఫున ప్రభుత్వమే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తుంది. 2021 జూన్ 28న బీమా పాలసీకి సంబంధించిన కొత్త మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంలో సెర్ప్ విభాగం నోడల్ ఏజెన్సీగా ఉండగా తాజాగా గ్రామ/వార్డు సచివాలయ విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా నిర్ణయించారు. బీమా పథకాన్ని గతంలో ఎల్ఐసీతో కలిసి కేంద్ర ప్రభుత్వం అమలు చేసేది. కేంద్ర ప్రభుత్వం 2020 ఏప్రిల్ 1 నుంచి ఈ పథకం నుంచి తప్పుకుంది. దీంతో బీమా పథకం పూర్తి ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ మేరకు రూ.750 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ పథకం ద్వారా 1.32 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. వైఎస్సార్ బీమా పథకం తొలుత 2020 అక్టోబర్ 2న ప్రారంభమైంది.

### 'వైఎస్ఆర్ చేయూత' పథకం రెండో ఏడాది ఆర్థిక సాయం విడుదల



రాష్ట్రంలో ఉన్న 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ఉద్దేశించిన 'వైఎస్సార్ చేయూత' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది అమలు చేసింది. జూన్ 22న తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి 23.44 లక్షల మంది వైఎస్ఆర్ చేయూత పథకం లబ్ధిదారుల ఖాతాల్లో రూ.4,395 కోట్లు జమ చేశారు. 45-60 ఏళ్ల మధ్య వయసున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలకు చేయూత పథకం ద్వారా ప్రభుత్వం ఏటా రూ.18,750 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుంది. నాలుగేళ్లలో మొత్తం రూ.75 వేలు ఇస్తుంది. రూ.75,000 ఆర్థిక సాయం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది(2020) వైఎస్సార్ చేయూత పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. నాలుగేళ్లలో ఈ పథకం ద్వారా మహిళలకు దాదాపు రూ.19,000 కోట్లు అందజేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. వైఎస్సార్ చేయూత పథకాన్ని తొలుత 2020 ఆగస్టు 12న ప్రారంభించారు.

### పట్టణాల్లో బీపీఓ ఉద్యోగాల సృష్టిలో ఏపీకి అగ్రస్థానం



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ద ఇండియా బిజినెస్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ ప్రమోషన్ స్కీమ్' కింద కొత్త ఉద్యోగాలను సృష్టించడంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఈ పథకం కింద దేశంలోని రెండో, మూడో శ్రేణి పట్టణాల్లో పలు ఐటీ, బీపీవో కంపెనీలను విస్తరించారని, ఈ పథకం కిందే ఆంధ్రప్రదేశ్ 12,234 కొత్త ఉద్యోగాలను ఇవ్వగలిగిందని సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ) జూన్ 19న వెల్లడించింది. 9401 ఉద్యోగాలతో తమిళనాడు రెండో స్థానంలో నిలిచింది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ కింద స్వయం ప్రతిపత్తి సంస్థగా బాధ్యతలను నిర్వర్తిస్తున్న ఎస్‌టీపీఐ ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

### ఆంధ్రప్రదేశ్‌లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) విద్యా సంస్థలతో పాటు ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు విద్యావకాశాల్లో 10 శాతం



Downloaded From : www.ourstudycircle.in


https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

రిజర్వేషన్లు కల్పిస్తూ 2019 జులై 27న రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దానికి కొనసాగింపుగా ఉద్యోగావకాశాల్లోనూ 10% రిజర్వేషన్లు కల్పిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై విధి విధానాలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2021 జులై 14న ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ కేటగిరీలలోకి రాని వర్గాలలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఈ రిజర్వేషన్లకు అర్హులు. కుటుంబ వార్షిక ఆదాయం గరిష్ఠంగా రూ.8 లక్షల లోపు ఉండాలి. ఈడబ్ల్యూఎస్ కేటగిరీ కింద కల్పించే పది శాతం రిజర్వేషన్లలో మూడో వంతు ఆ వర్గాలకు చెందిన మహిళలకు కేటాయిస్తారు.

## పొదుపులో ఏపీ మహిళలకు అగ్రస్థానం

దేశవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల పనితీరుపై నాబార్డు నివేదిక రూపొందించింది. దీని ప్రకారం పొదుపులో ఆంధ్రప్రదేశ్‌లోని స్వయం సహాయక సంఘాలు 2019-20లో దక్షిణాది రాష్ట్రాల్లో మొదటిస్థానంలో నిలవగా... 2020-21లో ఏకంగా దేశంలో కెల్లా అగ్రస్థానం సాధించాయి. స్వయం సహాయక సంఘాల పొదుపు పెరగడమే కాదు వారి అప్పులు కూడా తగ్గాయని నాబార్డు నివేదిక పేర్కొంది. 2019-20తో పోల్చితే 2020-21లో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘాల పొదుపు ఏకంగా రూ.4,153.37 కోట్లు పెరిగింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పొదుపులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘాల పొదుపు 29.17 శాతం ఉంది. ఇక ఇదే సమయంలో అప్పులు రూ.5,940.97 కోట్ల మేర తగ్గాయి. 2019-20లో రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల క్రెడిట్ లింకేజీ 61.9 శాతం ఉండగా.. 2020-21లో 69.12 శాతానికి పెరిగినట్లు నాబార్డు నివేదిక స్పష్టం చేసింది.

## రాష్ట్రానికి తొలిసారి 350 మెగావాట్ల కుసుమ్ ప్రాజెక్టులు



వ్యవసాయానికి విద్యుత్ సరఫరా కోసం పీఎం కుసుమ్ పథకం కింద 350 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మొదటిసారి మంజూరు చేసింది. దీని ద్వారా 50 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సౌర విద్యుత్ పరిధిలోకి తేవాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ పథకం కింద గరిష్ఠంగా 10 మెగావాట్ల ప్రాజెక్టుల వరకు మాత్రమే అనుమతిస్తుంది. ఒక్కో మెగావాట్‌కు రూ.3.4 కోట్ల చొప్పున ప్రాజెక్టు వ్యయంలో 30% రాయితీగా అందిస్తుంది. దీని ప్రకారం మెగావాట్‌కు రూ.1.05 కోట్ల రాయితీ వస్తుంది. రాష్ట్రంలో 350 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ సంస్థ

## ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ పాలసీలకు మంత్రివర్గం ఆమోదం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జూన్ 30న వెలగపూడిలోని సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం పలు నిర్ణయాలు తీసుకుంది. వ్యవసాయ రంగంలో పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన, పంటలకు మెరుగైన ధర కల్పించే విధంగా కొత్త ఫుడ్ ప్రాసెసింగ్ విధానానికి ఆమోదం తెలిపింది. ప్రకాశం, విజయనగరం జిల్లాల్లో యూనివర్సిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కొత్త ఫుడ్ ప్రాసెసింగ్ విధానంలో భాగంగా ప్రతి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో... అక్కడ విస్తారంగా పండే పంటలకు సంబంధించి ప్రభుత్వమే సొంతంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటుచేస్తుంది. అనకాపల్లిలో బెల్లం ప్రాసెసింగ్, బెల్లంపొడి తయారీ, శ్రీకాకుళం ప్రాంతంలో జీడిమామిడి, రాజమహేంద్రవరం ప్రాంతంలో అరటి, మచిలీపట్నం ప్రాంతంలో ఆక్వా, బాపట్ల పరిధిలో చిరుధాన్యాలు, కడప పరిధిలో అరటి, హిందూపురం ప్రాంతంలో వేరుసెనగ, కర్నూలు పరిధిలో టమాటా ఇలా ఆయా లోక్‌సభ స్థానాల పరిధిలో పండే పంటలను బట్టి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటవుతాయి.




2021-2024 ఐటీ విధానాన్ని మంత్రివర్గం ఆమోదించింది. మౌలిక సదుపాయాలను గణనీయంగా అభివృద్ధి చేస్తారు. 3 కాన్సెప్ట్ సిటీలు, గ్రామ పంచాయతీ స్థాయిలో డిజిటల్ లైబ్రరీలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. గ్రామాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తుంది. ఎక్కడ నుంచైనా పనిచేసే వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా రూపొందించిన ఈ విధానంలో నైపుణ్యాలను మెరుగుపరచడానికి అధిక ప్రాధాన్యతనిస్తారు. ఇందుకోసం విశాఖపట్నంలో హై ఎండ్ స్కిల్స్‌లో భాగంగా ఐటీ ఎమర్జింగ్ టెక్నాలజీస్ రీసెర్చ్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకూ ఆమోదం లభించింది.

**మంత్రివర్గం ఇతర కీలక నిర్ణయాలు :**

- రైతులు, కొనుగోలుదారులు, వ్యాపారుల అనుసంధానానికి 'ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్-ఈ-విక్రయ కార్పొరేషన్ లిమిటెడ్' పేరుతో రూపొందించిన ఈ-మార్కెటింగ్ ప్లాట్‌ఫాంకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రత్యేక వాహక సంస్థగా ఇది ఏర్పాటు కానుంది. రైతుల ఉత్పత్తులను అంతరాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వ్యాపారులతో ఈ-ప్లాట్‌ఫాం అనుసంధానిస్తుంది.
- రాష్ట్రంలో కొత్తగా రెండు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదించింది. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట వద్ద ఆంధ్రకేసరి మల్టీ డిసిప్లినరీ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తారు. మొదటి దశలో రూ.339 కోట్లు వెచ్చిస్తారు. విజయనగరంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ-కే) కాలేజీని జేఎన్‌టీయూ-విజయనగరం యూనివర్శిటీగా మారుస్తారు.
- పట్టణాలు, నగరాల్లో మధ్యతరగతి ప్రజలకు లాభాపేక్ష లేకుండా అభివృద్ధి చేసిన ఇళ్ల స్థలాల ఏర్పాటుకు ఉద్దేశించిన 'జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్స్' పథకాన్ని మంత్రివర్గం ఆమోదించింది. 150, 200, 240 చదరపు గజాల విస్తీర్ణంలో మూడు రకాలుగా ప్లాట్లు అందించే ఈ పథకానికి సంబంధించి విధివిధానాలను ఖరారు చేశారు. ఒక కుటుంబానికి ఒకటే ప్లాటు కేటాయిస్తారు.



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## దీక్ష కార్యక్రమం అమల్లో ఏపీకి అగ్రస్థానం

జాతీయ స్థాయిలో కేంద్రప్రభుత్వం విద్యాశాఖ ద్వారా అమలు చేస్తున్న డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ నాలెడ్జి షేరింగ్ (దీక్ష) కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో నిలిచింది. దీక్ష కార్యక్రమంలో భాగంగా దేశంలో డిజిటల్ విద్యను ప్రోత్సహించేందుకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) ద్వారా వివిధ కార్యక్రమాలను రూపొందించి దేశంలోని విద్యార్థులు, టీచర్లకు అందుబాటులో ఉంచింది. వీటిని అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని కేంద్ర విద్యాశాఖ తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో వెల్లడైంది. దీక్ష, పాఠశాల విద్యకు ఒక జాతీయ వేదిక. ఓపెన్ ఆర్కిటెక్చర్, ఓపెన్ యాక్సెస్, ఓపెన్ లైసెన్సింగ్, స్వయంప్రతిపత్తి వంటి అంశాలతో దీక్షను అభివృద్ధి చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల విద్యార్థులు, టీచర్లలో పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించే లక్ష్యంతో దీన్ని రూపొందించారు. 18కి పైగా భాషలతో పాఠ్యాంశాలు, నూతన బోధన విధానాలు ఇందులో ఉన్నాయి. ఎన్‌సీఈఆర్‌టీ, సీబీఎస్ఈతో పాటు అన్ని రాష్ట్రాల ఎస్‌సీఈఆర్‌టీల డిజిటల్ పాఠ్యాంశాలున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య పరిజ్ఞానాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకునేలా దీన్ని ఏర్పాటు చేశారు. దీక్షలో 1,61,135 పాఠ్యాంశాలు అందుబాటులో ఉన్నాయి. 10,810 మంది వీటిని పొందుపరిచారు. దీక్షలో 3,259 కోర్సులు ఉండగా 9,77,12,914 మంది చేరారు. ఇప్పటివరకు 1.50 కోట్ల సెషన్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు, టీచర్లు ఈ దీక్ష పాఠ్యాంశాలను అభ్యసించారు. దేశం మొత్తం మీద ఇప్పటివరకు 320,10,03,963 లెర్నింగ్ సెషన్లను వినియోగించుకున్నారు.

(ఏపీఈఆర్‌సీ) ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారితో డిస్కంలు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు(పీపీఏ) కుదుర్చుకుంటాయి. ఫీడర్ల వారీగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల డిమాండ్‌ను అధికారులు గుర్తించి.. అందుకనుగుణంగా ప్రాజెక్టులను ప్రతిపాదించనున్నారు. కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానంలో యూనిట్ ధరను నిర్ణయించి డిస్కంలు పీపీఏలు చేసుకుంటాయి.

### బీమా కవరేజీలో ఏపీకి అగ్రస్థానం



2020-21కి గానూ దేశవ్యాప్తంగా ఏ ఏ రాష్ట్రాల్లో ఎంతమంది బీమా కింద ఉచితంగా వైద్యం పొందుతున్నారో ఆ గణాంకాలను నీతి ఆయోగ్ విడుదల చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 74.60 శాతం మంది కవరేజీతో మొదటి స్థానంలో నిలిచినట్లు నీతి ఆయోగ్ వెల్లడించింది. రాష్ట్రానికి అంతకంటే ఎక్కువ మందే ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 2,436 రకాల చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చి, ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా ఉచితంగా చికిత్స చేసేలా.. ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించి అమలు చేస్తోంది. దారిద్ర్య రేఖకు దిగువనున్న వారిని ఇంత పెద్దఎత్తున ఉచిత ఇన్సూరెన్స్ పరిధిలోకి తీసుకువచ్చిన దాఖలాలు ఏ రాష్ట్రంలోనూ లేవని నీతి ఆయోగ్ స్పష్టం చేసింది.

### రాయలసీమ ఎత్తిపోతలకు పర్యావరణ అనుమతి వాయిదా

రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతుల మంజూరు అంశాన్ని కేంద్ర పర్యావరణశాఖ వాయిదా వేసింది. ఈ పథకంపై జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో కేంద్ర పర్యావరణశాఖ పరిధిలోని నిపుణుల మదింపు కమిటీ (ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ) ఆరు అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి అదనపు సమాచారం కోరింది. వాటిని పరిశీలించాకే నిర్ణయాన్ని ప్రకటిస్తామని వెల్లడించింది. కర్నూలు జిల్లాలోని గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు, శ్రీశైలం కుడిగట్టు కాలువ, తెలుగుగంగ ప్రాజెక్టుల్లో అంతర్భాగంగా ఉన్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి రోజుకు 3 టీఎంసీల నీరు ఎత్తి పోసేందుకు వీలుగా తలపెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతుల కోసం ఏపీ ప్రభుత్వం పెట్టుకున్న దరఖాస్తుపై ఈ కమిటీ చర్చించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పైన పేర్కొన్న మూడు ప్రాజెక్టుల్లో అంతర్భాగంగా చేరుస్తూ శ్రీశైలం కుడిగట్టు కాలువకు 1988 సెప్టెంబరు 19న కేంద్ర పర్యావరణ శాఖ ఇచ్చిన అనుమతులను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రాష్ట్ర విభజన తర్వాత కృష్ణానదిలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 512 టీఎంసీల నీటిలో 101 టీఎంసీలు ప్రస్తుతం రాయలసీమలోని పథకాలకు ఉపయోగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వివరించింది. ఈ నీటిని రోజుకు 3 టీఎంసీల చొప్పున తరలించడానికి రూ.3,825 కోట్లతో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించినట్లు పేర్కొంది.

### ఏపీలో తొలి వ్యాక్సిన్ తయారీ కేంద్రం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి వ్యాక్సినేషన్ తయారీ యూనిట్ త్వరలో అందుబాటులోకి రానుంది. అనంతపురం జిల్లా చిలమత్తూరు మండలం కోడూరు వద్ద ఇండస్ జీన్ ఎక్స్‌ప్రెషన్స్ లిమిటెడ్ రూ.720 కోట్లతో బయో టెక్నాలజీ యూనిట్‌ను నెలకొల్పుతోంది. మొత్తం 3 దశల్లో అభివృద్ధి చేయనున్న ఈ యూనిట్ తొలి దశ పనులు వేగంగా జరుగుతున్నాయి. తొలి దశలో రూ.220 కోట్లతో చేపట్టిన పనులు పూర్తి కావచ్చాయి. ఇక్కడ సిద్ధమవుతున్న బయో టెక్నాలజీ యూనిట్ ద్వారా క్యాన్సర్, ఆర్థరైటిస్, మధుమేహం వంటి వ్యాధులపై పరిశోధనలు చేసి వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తారు.

### డోన్, రాజాపులోవల్లో ఐటీడీఆర్‌ల ఏర్పాటు

రాష్ట్రంలో పూర్తిస్థాయిలో డ్రైవింగ్ శిక్షణ అందించేందుకు మరో రెండు 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రెయినింగ్ – రీసెర్చ్ (ఐటీడీఆర్)'లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కర్నూలు జిల్లా డోన్, విజయనగరం జిల్లా రాజాపులోవల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఐటీడీఆర్‌లను నెలకొల్పుతాయి. ఏదైనా కార్పొరేట్ సంస్థగానీ ఎన్‌జీవో భాగస్వామ్యంతో సొసైటీని ఏర్పాటు చేసి వాటిని లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తారు. డోన్, రాజాపులోవ ఐటీడీఆర్‌లను అశోక్ లేలాండ్ కంపెనీతో కలిసి సొసైటీ కింద ఏర్పాటు చేస్తున్నారు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

పీటికి.. ఒక్కోదానికి రూ. 18 కోట్లు చొప్పున కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.36 కోట్లు మంజూరు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఐటీడీఆర్‌కు 10 ఎకరాల భూమిని కేటాయిస్తుంది. ఈ రెండు ఐటీడీఆర్‌లలో ఒక్కోదాన్లో ఏడాదికి దాదాపు 10 వేలమందికి చొప్పున డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తారు. ప్రకాశం జిల్లా దర్శిలో ఏర్పాటుచేసిన ఐటీడీఆర్ మొదటి దశ పనులు పూర్తవడంతో కార్యకలాపాలు మొదలయ్యాయి. దర్శిలో ఐటీడీఆర్‌ను మారుతి సంస్థతో కలసి ఏర్పాటు చేసిన సొసైటీ కింద నెలకొల్పారు.

### రాష్ట్రానికి 1.79 లక్షల ఇళ్ల మంజూరు

గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణానికి గాను 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్' పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రానికి 1.79 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఈ ఇళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మిస్తారు. నిధుల మంజూరు 60:40 నిష్పత్తిలో ఉంటుంది. పట్టణ ప్రాంతాల తరహాలోనే గ్రామీణంలో కూడా గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు రాయితీగా ప్రకటించింది. కేంద్రం రూ.72 వేలు, ఉపాధి హామీ పథకం కింద రూ.30 వేలు, రాష్ట్రం రూ.78 వేలు అందిస్తుంది.

### కాకినాడ పోర్టులో ఎల్ఎన్‌జీ టెర్మినల్



తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడ డీప్ వాటర్ పోర్టులో లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) టెర్మినల్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ముంబైకి చెందిన హెచ్.ఎనర్జీ సంస్థకు అనుబంధ సంస్థ అయిన 'ఈస్ట్‌కోస్ట్ కన్సెషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈసీపీఎల్)' దీనిని నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. ఆ సంస్థ రెండు దశల్లో సుమారు రూ.5,400 కోట్ల పెట్టుబడి అంచనాతో భారీ ఎల్ఎన్‌జీ టెర్మినల్ ఏర్పాటు చేయనుంది. ఏటా 5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఈ ఎల్ఎన్‌జీ టెర్మినల్ ఏర్పాటు చేయనున్నారు. ఎల్ఎన్‌జీ టెర్మినల్ నిర్మాణానికి భారీ వ్యయం కానుండటంతో.. టెర్మినల్‌ను దీర్ఘకాలం కొనసాగించాల్సి ఉంటుంది. కాకినాడ డీప్ వాటర్ పోర్టు (కేఎస్‌పీఎల్)ను 50 ఏళ్లపాటు నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వంతో కేఎస్‌పీఎల్ ఒప్పందం కుదుర్చుకుంది. ఆ పైన పదేళ్లపాటు పొడిగించే అవకాశం ఉంది.

### కొత్తగా రెండు ఎంఎస్ఎంఈ క్లస్టర్ల ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో ఫర్నిచర్, నెల్లూరులో గార్మెంట్ క్లస్టర్ ఏర్పాటుకు ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ చేసిన ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తూ చిన్న పరిశ్రమలు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునే విధంగా ఈ క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. సుమారు రూ.14.98 కోట్లతో రాజమహేంద్రవరం వద్ద ఫర్నిచర్ క్లస్టర్, నెల్లూరు వద్ద రూ.8.23 కోట్లతో గార్మెంట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. క్లస్టర్ అభివృద్ధికి ముందుకొచ్చిన సంస్థ పేరుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంపెనీ 10% పెట్టుబడి పెడితే కేంద్రం 70%, రాష్ట్రం 20% నిధులను కేటాయిస్తుందన్నారు.

### కృష్ణా కరకట్ట రోడ్డు విస్తరణ పనులకు సీఎం జగన్ శంకుస్థాపన



ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది కుడి కరకట్ట రోడ్డు విస్తరణ పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జూన్ 30న గుంటూరు జిల్లా తాడేపల్లిలో కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం దగ్గర శంకుస్థాపన చేశారు. రూ.150 కోట్లతో తాడేపల్లిలోని కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం నుంచి రాయపూడి వరకు 15.525 కి.మీ. పొడవున రెండు వరుసల రహదారిగా కరకట్టను విస్తరించనున్నారు. అమరావతి స్మార్ట్ అండ్ సస్టెయినబుల్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ నిధులతో జల వనరులశాఖ ఆధ్వర్యంలో ఈ పనులు జరుగనున్నాయి. అమరావతి ఎన్-1, ఎన్-2, ఎన్-3 రహదారులతోపాటు సీడ్ యాక్సెస్ రోడ్డు, గొల్లపూడి - చినకాకాని -విజయవాడ బైపాస్ రోడ్లను కరకట్ట రోడ్డుకు అనుసంధానం చేస్తారు. దీనిద్వారా రాజధాని ప్రాంతానికి పూర్తిస్థాయి రహదారి సౌకర్యం కలుగుతుంది.

### రూ.10,350.21 కోట్ల పెట్టుబడులతో ఐదు భారీ ప్రాజెక్టులు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో రూ.10,350.21 కోట్ల పెట్టుబడులతో కీలకమైన ఐదు భారీ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జులై 15న ఉత్తర్వులు జారీ చేసింది. ఐదు ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 12,454 మందికి ఉపాధి లభించనుంది. నెల్లూరు జిల్లాలో జిందాల్ స్టీల్, నాయుడుపేట సెజ్‌లో గ్రీన్‌టెక్ విస్తరణ, గుంటూరు జిల్లా తాడేపల్లిలో క్యాపిటల్ బిజినెస్ పార్క్ నిర్మించే టెక్స్‌టైల్ పార్క్, చిత్తూరు జిల్లాలో అమ్మయప్పర్ గార్మెంట్స్ తయారీ యూనిట్, విశాఖపట్నంలో సెయింట్ గోబెయిన్ ప్రాజెక్టులకు అనుమతులు, ప్రత్యేక రాయితీలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

### సంక్షిప్త సమాచారం

- భారతీయ రైల్వేలో అత్యధిక సోలార్ ఉత్పాదక స్టేషన్‌గా విజయవాడ రైల్వే స్టేషన్ నిలిచింది. ఈ స్టేషన్ 130 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను కలిగి ఉంది.
- విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి కోడ్-ఈ హోదా లభించింది. దీంతో ఇకపై బోయింగ్ 737, 747 లాంటి భారీ స్థాయి విమానాల రాకకు వీలుంటుంది.
- తెలుగు అకాడమీ పేరును రాష్ట్ర ప్రభుత్వం తెలుగు- సంస్కృత అకాడమీగా మార్చింది. అకాడమీ పాలకమండలికి తెలుగుభాష, సైన్సు, సోషల్ సైన్సు, వృత్తి విద్య (ఇంజినీరింగ్/ వైద్య) సబ్జెక్టుల్లో ప్రత్యేక పరిజ్ఞానమున్న నలుగురు సభ్యులను నియమిస్తున్నట్లు ప్రకటించింది.
- దేశంలోనే తొలిసారిగా విద్యుత్ బిల్లులను వాట్సాప్ నుంచే చెల్లించే సాంకేతికతను ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ సీపీడీసీఎల్) అందుబాటులోకి తేనుంది. దీనికి వాట్సాప్ అఫీషియల్ బిజినెస్ అకౌంట్‌గా నామకరణం చేయనుంది.
- మహిళా పారిశ్రామిక వేత్తల్లో నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం ఏపీ మెడ్‌టెక్ జోన్, గ్లోబల్ ఉమెన్ అసోసియేషన్ ఆఫ్ సైన్స్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (గ్వాస్)లతో 'ఆస్‌బ్రిడ్జ్' పేరుతో చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ నూతన భాగస్వామ్యాన్ని ప్రకటించింది.



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# ఇతర రాష్ట్రాల సమాచారం

## ఉత్తరప్రదేశ్ జనాభా (నియంత్రణ, స్థిరీకరణ, సంక్షేమం) బిల్లు-2021' వివరాలు విడుదల




ఉత్తరప్రదేశ్ లా కమిషన్ రూపొందించిన 'ఉత్తరప్రదేశ్ జనాభా (నియంత్రణ, స్థిరీకరణ, సంక్షేమం) బిల్లు, 2021' వివరాలను ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జులై 11న విడుదల చేశారు. రాష్ట్రంలో జనాభా నియంత్రణకు రూపొందించిన నూతన విధాన వివరాలను వెల్లడించిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. 2026 నాటికి రాష్ట్రంలో జనన రేటును ప్రతి వెయ్యి జనాభాకు 2.1 శాతానికి తగ్గించాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం 2.7 శాతంగా ఉన్న జనన రేటును 2030 నాటికి 1.9 శాతానికి తగ్గించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జనాభాను నియంత్రించడమే లక్ష్యంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ బిల్లు తీసుకొచ్చింది. గరిష్ఠంగా 'ఇద్దరు పిల్లల' నిబంధనను పాటిస్తూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసుకున్న వారికి ఉద్యోగం, సంక్షేమ పథకాల్లో ప్రోత్సాహకాలు అందించనున్నారు. ప్రతిపాదిత బిల్లు అమల్లోకి వస్తే.. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలుండదు. ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు. ఒకవేళ ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగుల్లైతే ఉద్యోగుల్లో ప్రమోషన్లు ఇవ్వరు. ప్రభుత్వ సబ్సిడీ పథకాలు అందవు. కుటుంబంలో ఎంతమంది ఉన్నా.. రేషన్ కార్డులో నలుగురు సభ్యులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. ఇద్దరు పిల్లల నిబంధన పక్కాగా ప్రచారం చేయడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా రాష్ట్ర జనాభా [illegible] ఏర్పాటు చేయనున్నది. పాఠశాల పాఠ్యాంశాల్లో జనాభా నియంత్రణపై ఒక సబ్జెక్టు ప్రవేశపెట్టనున్నారు. మరోవైపు ఇద్దరు పిల్లల నిబంధన పాటించేవారికి ప్రోత్సాహకాలు కూడా అందించనున్నారు. ఇద్దరు సంతానం పాటించే ప్రభుత్వ ఉద్యోగులకు సర్వీసు మొత్తంలో రెండు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వనున్నారు. ఇల్లు లేదా ప్లాట్ కొనాలనుకుంటే వారికి సబ్సిడీ అందించనున్నారు. ఒక బిడ్డే సంతానం ఉన్నవారికి మరిన్ని సదుపాయాలు లభించనున్నాయి. వీరికి సర్వీసులో నాలుగు అదనపు ఇంక్రిమెంట్లతో పాటు బిడ్డకి 20 ఏళ్ల వచ్చేంతవరకు ఆరోగ్య సేవలు, విద్య ఉచితంగా అందించనున్నారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నది. తాజా అంచనా ప్రకారం ఆ రాష్ట్ర జనాభా 24.1 కోట్లు.

### అస్సాం-మిజోరం సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

అస్సాం-మిజోరం రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం నెలకొంది. ఐలిచెర్రా తదితర ప్రాంతాల్లో (అస్సాం) ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. జులై 10,11 తేదీల్లో సరిహద్దు వెంబడి మిజోరం నుంచి వచ్చిన కొందరు పేలుళ్లకు పాల్పడినట్లు అస్సాం పోలీసులు తెలిపారు. కొద్ది రోజుల క్రితం మిజోరం రాష్ట్రానికి చెందిన ప్రజలు గుంపుగా అస్సాంలోని 6.5 కి.మీ.ల మేర బోరబడి అక్రమంగా భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. దీంతో వారిని ఖాళీ చేయించేందుకు అస్సాం పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఉద్రిక్తతలు నెలరేగాయి.

### రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ



ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో జపాన్ సహకారంతో నిర్మితమైన 'ఇంటర్నేషనల్ కోఆపరేషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్-రుద్రాక్ష'ను ప్రధాని నరేంద్ర మోడీ జులై 15న ప్రారంభించారు. దాదాపు 200 కోట్ల వ్యయంతో వారణాసిలోని పోష్ సిగర ప్రాంతంలో 2.87 హెక్టార్ల విస్తీర్ణంలో రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారు. రెండంతస్తుల భవనంలో 1,200 మంది కూర్చొనేందుకు వీలుగా తీర్చిదిద్దారు. భవన నిర్మాణంలో 108 రుద్రాక్షలను కూడా వినియోగించారు. అందుకే దీనికి రుద్రాక్ష అని పేరుపెట్టారు. మొత్తం నిర్మాణం శివలింగాకృతిలో ఉండేలా డిజైన్ చేశారు. అంతర్జాతీయ స్థాయి సమావేశాలు సైతం నిర్వహించుకొనేందుకు వీలుగా జపాన్ నిపుణులతో ఈ నిర్మాణం చేపట్టారు. ఈ సెంటర్‌లో అన్ని రకాల అంతర్జాతీయ సమావేశాలు, సంగీత కచేరీలు, ప్రదర్శనలు నిర్వహించనున్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తూనే అందుకు కావాల్సిన సదుపాయాల్ని అందించనున్నారు. రెండు అంతస్తుల కన్వెన్షన్ సెంటర్‌ను జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ (జైకా) సహకారంతో నిర్మించారు.

### జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్ విభజన



జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్ విభజన(డీలిమిటేషన్) చేపట్టనున్నట్లు భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ సుశీల్ చంద్ర జులై 9న స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లో (POK) ఉన్న 24 సీట్లు ఖాళీగా ఉంటాయని. వాటిని పునర్ విభజనలో కలపబోమన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జమ్మూలో 53,78,538 మంది, కశ్మీర్‌లో 68,88,475 మంది ఉన్నారు. కశ్మీర్‌లో 1981లో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేశారు. 14 ఏళ్ల తర్వాత ఆ కమిషన్ 1995లో నివేదిక సమర్పించింది. ప్రస్తుతం 1981 సెన్సస్ ప్రకారమే



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

అక్కడ నియోజకవర్గాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్ విభజన జరగలేదన్నారు. ఆ రాష్ట్రంలో ఉన్న భౌగోళిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోనున్నట్లు సీఈసీ తెలిపారు. అన్ని రంగాల నుంచి వస్తున్న డిమాండ్లు, ప్రతిపాదనలను దృష్టిలో ఉంచుకుని, ఓ ముసాయిదాను తయారు చేసి ప్రజల ముందు ఉంచుతామని సీఈసీ సుశీల్ చంద్ర తెలిపారు.

## హార్యానాలో వృక్షాలకు పింఛన్లు



మనుషులకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందజేయడంతో పాటు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్న వృక్షాలకు హర్యానా ప్రభుత్వం సరికొత్త పథకాన్ని ప్రకటించింది. రాష్ట్రంలో 75 ఏళ్లు, ఆపై వయసున్న వృక్షాలను గుర్తించి వాటికి పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. జీవితకాలమంతా మానవాళికి చేస్తున్న సేవలకు ప్రతిగా వాటికి గౌరవ భృతిని కల్పించాలని సంకల్పించింది. 'ప్రాణ వాయు దేవత పింఛను పథకం' పేరుతో 75 ఏళ్లు దాటిన ప్రతి వృక్షానికి ఏడాదికి రూ.2500 చొప్పున ఇవ్వనుంది. అంతేకాకుండా వాటికి 'వారసత్వ హోదా' కల్పించనుంది. పింఛను మొత్తాన్ని ప్రతియేటా పెంచుకుంటూ వెళ్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం హర్యానాలో 75 ఏళ్లు దాటిన వృక్షాలు 2500 వరకు ఉండవచ్చని ఆ రాష్ట్ర అటవీశాఖ అంచనా వేస్తుంది. ప్రైవేటు వ్యక్తుల స్థలంలో 75 ఏళ్లు పైబడిన వృక్షం ఉన్నట్లయితే...ఆ వ్యక్తిని యజమానిగా గుర్తించి ఏడాదికోసారి వృక్ష పింఛను అందిస్తుంది. పంచాయతీ/స్థానిక సంస్థల స్థలంలో ఉంటే సర్పంచి/ఛైర్మన్‌ను ఆ వృక్షాల సంరక్షకునిగా గుర్తిస్తారు. విద్యా సంస్థల ఆవరణలో ఉంటే ప్రిన్సిపల్, ఇతర సంస్థలైతే వాటి ప్రధాన అధికారికి పింఛను అందజేస్తారు. అటవీ ప్రాంతంలో ఉంటే అటవీ అధికారికి ఆ మొత్తాన్ని ఇస్తారు.

## అస్సాంలో ఇద్దరు సంతానం ఉన్న కుటుంబాలకే పథకాలు

రాష్ట్రంలో జనాభా పెరుగుదలకు కళ్లెం వేయడమే లక్ష్యంగా హిమంత బిశ్వ శర్మ సారథ్యంలోని అస్సాం రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకుంది. ఇద్దరు సంతానం ఉన్న కుటుంబాలకే రాష్ట్రంలో అమలయ్యే పలు పథకాల నుంచి లబ్ధిపొందే అవకాశం కల్పిస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత జూన్ 19న స్పష్టంచేశారు. ప్రస్తుతం అస్సాంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కొన్ని పథకాలకు మాత్రమే 'ఇద్దరు సంతానం' నియమాన్ని అమలుచేస్తామని, ఆ తర్వాత క్రమక్రమంగా అన్ని పథకాలకూ ఈ నియమాన్ని తప్పనిసరి చేస్తామని ఆయన ప్రకటించారు. కేంద్ర పథకాలకు ప్రస్తుతం ఈ నియమం వర్తించదు.

## ఆరు నెలల పాటు కల్లోల ప్రాంతంగా నాగాలాండ్

నాగాలాండ్‌ను కల్లోల ప్రాంతంగా పేర్కొంటూ రాష్ట్రంలో సాయుధ దళాల (ప్రత్యేక అధికారాలు) చట్టం అమలును మరో ఆరు నెలల పాటు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు జూన్ 30న ఉత్తర్వులు జారీ చేసింది. సాయుధ దళాల (ప్రత్యేక అధికారాలు) చట్టం కింద 2021 జూన్ 30 నుంచి డిసెంబరు 31 వరకు అక్కడ ఆంక్షలు అమల్లో ఉంటాయి.

## ఉత్తరాఖండ్ నూతన సీఎంగా పుష్కర్ సింగ్ ధామి



ఉత్తరాఖండ్ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ ఎమ్మెల్యే పుష్కర్ సింగ్ ధామీ జులై 4న బాధ్యతలు స్వీకరించారు. డెహ్రాడూన్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ బేబీ రాణి మౌర్య పుష్కర్ సింగ్ ధామీ చేత, 11 మంది మంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. పుష్కర్‌ను జులై 3న బీజేపీ శాసనసభా పక్ష నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేవలం నాలుగు నెలలపాటు సీఎం పదవిలో ఉన్న తీరథ్ సింగ్ రావత్ జులై 2న రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

- సరిహద్దు ప్రాంతమైన పిథోరాగఢ్‌లో 1975 సెప్టెంబర్ 16న పుష్కర్ సింగ్ ధామి జన్మించారు. మాజీ సైనికుడి కుమారుడైన ఆయన వృత్తిరీత్యా న్యాయవాది. 2002లో లక్నో విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తిచేశాక రాజకీయాల్లో అడుగుపెట్టారు.
- ఉత్తరాఖండ్‌లో గడిచిన నాలుగు నెలల్లో ముగ్గురు సీఎంలు మారారు. 2021 మార్చిలో అప్పటి ముఖ్యమంత్రి త్రివేంద్రసింగ్ రావత్ రాజీనామా అనంతరం ఆ పదవిని చేపట్టిన తీరథ్ సింగ్ రావత్ ఎక్కువ కాలం సీఎంగా కొనసాగలేకపోయారు. రాష్ట్ర బీజేపీలో అసమ్మతితో 2021 మార్చిలో అప్పటి సీఎం త్రివేంద్రసింగ్ రావత్ సీఎం పదవి నుంచి వైదొలిగారు. ఆయన స్థానంలో బీజేపీ అధిష్టానం ఎంపీ తీరథ్‌సింగ్ రావత్‌ను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. అయితే, అప్పటికీ ఆయన ఎమ్మెల్యే కాదు. ఉత్తరాఖండ్‌లోని పౌరీ గర్వాల్ లోక్‌సభ స్థానం నుంచి ఆయన ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన వారు ఆరు నెలలలోపు రాష్ట్ర అసెంబ్లీ లేదా శాసన మండలికి ఎన్నిక కావాల్సి ఉంటుంది. కాగా, ఉత్తరాఖండ్‌కు శాసన మండలి లేదు. ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు తీరథ్‌కు 2021 సెప్టెంబర్ 10 వరకు గడువు ఉన్నది. రాష్ట్రంలోని గంగోత్రి, హల్ద్వానీ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగాల్సి ఉన్నది. అయితే కరోనా పరిస్థితుల్లో ఈ ఏడాది నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు నిర్వహించడంపై ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున విమర్శలు ఎదుర్కొంది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్‌లో ఉప ఎన్నికలు జరిగే అవకాశాలు చాలా తక్కువ. దీంతో 2021 సెప్టెంబర్ 10లోగా సీఎం తీరథ్ సింగ్ రావత్ అసెంబ్లీకి ఎన్నిక కాకపోతే ఆ రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడుతుంది. మరోవైపు ఉత్తరాఖండ్‌లో 2022 ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో తీరథ్ సింగ్ రావత్ జులై 2న తన పదవికి రాజీనామా చేశారు. డెహ్రాడూన్‌లోని రాజ్‌భవన్‌కు వెళ్లిన రావత్ గవర్నర్ బేబీరాణి మౌర్యకు తన రాజీనామా లేఖ సమర్పించారు. రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభాన్ని నివారించడానికి ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. జులై 3న డెహ్రాడూన్‌లో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశం పుష్కర్ సింగ్ ధామీని తమ నూతన నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిగా పుష్కర్ సింగ్ ధామి 2021 జులై 4న ప్రమాణ స్వీకారం చేశారు.


Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# ఆర్థికాంశాలు

## జీవితకాల గరిష్ట స్థాయికి ఫారెక్స్ నిల్వలు



భారత్ విదేశీ మారక ద్రవ్య (ఫారెక్స్) నిల్వలు సరికొత్త జీవితకాల రికార్డు స్థాయికి చేరాయి. 2021 జులై 2వ తేదీతో ముగిసిన వారంలో అంతక్రితం వారంతో పోల్చితే 1.013 బిలియన్ డాలర్లు ఎగసి 610.012 బిలియన్ డాలర్లకు (దాదాపు రూ.45 లక్షల కోట్లు) చేరినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జులై 9న విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. 2020 జూన్ 5తో ముగిసిన వారంలో మొట్టమొదటిసారి భారత్ ఫారెక్స్ నిల్వలు అర ట్రిలియన్ స్థాయిని అధిగమించి 501.70 బిలియన్ డాలర్లకు చేరాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గణాంకాల ప్రకారం మొత్తం నిల్వల్లో డాలర్ల రూపంలో చూస్తే ప్రధానమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏ) విలువ తాజా సమీక్షా వారంలో 748 మిలియన్ డాలర్లు పెరిగి 566.988 బిలియన్ డాలర్లకు చేరింది. బంగారం నిల్వలు 76 మిలియన్ డాలర్లు ఎగసి 36.372 బిలియన్ డాలర్లకు చేరాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) వద్ద స్పెషల్ డ్రాయింగ్స్ రైట్స్ విలువ 49 మిలియన్ డాలర్లు పెరిగి 1.548 బిలియన్ డాలర్లకు చేరింది. ఐఎంఎఫ్ వద్ద రిజర్వ్ 139 మిలియన్ డాలర్లు పెరిగి 5.105 బిలియన్ డాలర్లకు చేరాయి.

### ఎంఎస్ఎంఈల పరిధిలోకి రిటైల్, టోకు వ్యాపారాలు



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈలు) పరిధిలోకి రిటైల్, టోకు వ్యాపారాలను చేరుస్తున్నట్లు జులై 2న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. దీని వల్ల ఆర్బీఐ మార్గదర్శకాలను అనుసరించి ప్రాధాన్య రంగ రుణ ప్రయోజనాలను రిటైల్, టోకు వర్తకులు పొందే వీలుంటుంది. ఆత్మనిర్భర్ పథకం కింద ప్రకటించిన వివిధ పథకాల్లో భాగంగా తక్షణ రుణాలను పొందవచ్చు కూడా. రూ.250 కోట్ల వరకు వ్యాపార టర్నోవరు ఉన్న చిన్న రిటైల్, టోకు వ్యాపారులకు ఈ నిర్ణయంతో తక్షణ ప్రయోజనాలు చేకూరుతాయని అధికారిక వర్గాలు భావిస్తున్నాయి. రిటైల్, టోకు రంగాల్లో వ్యవస్థీకృతంగా మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. వ్యాపారాల కోసం సులభంగా రుణాలు పొందే వీలుండటంతో, పూర్తి సంఘటిత రంగాలుగా ఇవి మారతాయని ఆ వర్గాలు పేర్కొన్నాయి

### 2020-21లో భారత్ కరెంట్ అకౌంట్ మిగులు 0.9 శాతం




2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత్ 0.9 శాతం (స్థూల దేశీయోత్పత్తి విలువలో) కరెంట్ అకౌంట్ మిగులును నమోదు చేసుకుంది. విలువలో ఇది 102.2 బిలియన్ డాలర్లు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూన్ 30న విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. ఇక 2019-20లో భారత్ 0.9 శాతం కరెంట్ అకౌంట్ లోటును నమోదు చేసుకుంది. విలువలో ఇది 157.5 బిలియన్ డాలర్లు. ఒక దేశంలోకి నిర్దిష్ట కాలంలో వచ్చీ-పోయే విదేశీ మారకద్రవ్య నిల్వల మధ్య నికర వ్యత్యాసాన్ని కరెంట్ అకౌంట్ ప్రతిబింబిస్తుంది. వచ్చిన దానికన్నా చెల్లింపులు అధికంగా ఉండే పరిస్థితి 'కరెంట్ అకౌంట్ లోటు'. చెల్లింపులకన్నా దేశంలోకి వచ్చిన మొత్తాలు అధికంగా ఉంటే అది కరెంట్ అకౌంట్ మిగులు. ఆర్బీఐ తాజా గణాంకాల ప్రకారం దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2020-21 ఆర్థిక సంవత్సరంలో 44 బిలియన్ డాలర్లు. 2019-20లో ఈ పరిమాణం 43 బిలియన్ డాలర్లే. నికర విదేశీ ఫోర్ట్‌ఫోలియో పెట్టుబడులు కూడా ఇదే కాలంలో 1.4 బిలియన్ డాలర్ల నుంచి 36.1 బిలియన్ డాలర్లకు పెరిగాయి. కరోనా మహమ్మారి ప్రేరిత సవాళ్ల నేపథ్యంలో భారత్ కార్పొరేట్ల విదేశీ వాణిజ్య రుణాలు మాత్రం 21.7 బిలియన్ డాలర్ల నుంచి 0.2 బిలియన్ డాలర్లకు తగ్గాయి.

### గ్లోబల్ కార్పొరేట్ టాక్స్ విధానానికి 130 దేశాల మద్దతు



గ్లోబల్ కార్పొరేట్ టాక్స్ కనీసం15 శాతం విధించాలన్న ప్రతిపాదనకు భారత్, చైనా, స్విట్జర్లాండ్‌తో సహా ప్రపంచంలోని 130 దేశాలు మద్దతు పలికాయి. జులై 2న జరిగిన ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) సమావేశంలో అమెరికా ఆర్థికమంత్రి జానెత్ అల్లెన్ ఈ ప్రకటన చేశారు. దీనివల్ల ప్రతిఏటా అదనపు 150 బిలియన్ల డాలర్ల పన్నులు ప్రపంచ దేశాలు పొందుతాయని అంచనా. ఇంటర్నేషనల్ టాక్స్ రూల్స్‌లో సంస్కరణలు తేవాలన్న ప్రణాళికలో 130 దేశాలు చేరాయని ఓఈసీడీ ప్రకటించింది. దీని ప్రకారం బహుళ జాతి సంస్థలు (ఎంఎన్సీ) బిజినెస్ చేసిన దేశాల్లో సరైన కార్పొరేట్ టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. ఓఈసీడీలో సభ్యత్వం గల 130 దేశాలు గ్లోబల్ జీడీపీలో 90 శాతానికి పై చిలుకు. గ్లోబల్ కార్పొరేట్ టాక్స్ విధానంపై జీ-20 దేశాల కూటమి రూపొందించిన ముసాయిదాకు ఓఈసీడీలోని 130 దేశాలు ఆమోదముద్ర తెలిపాయి. 2021 అక్టోబర్ నాటికి ఇంటర్నేషనల్ టాక్స్ రూల్ అమలులోకి వస్తుందని అంచనా. ఇంటర్నేషనల్ టాక్స్ సిస్టమ్‌లో స్థిరత్వం



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

తేవడమే దీని లక్ష్యాల్లో ఒకటి. గ్లోబల్ కార్పొరేట్ టాక్స్ విధానం రూపకల్పనలో రెండు అంశాలు ఉన్నాయి. ప్రపంచంలో ఏ దేశంలోనైనా బిజినెస్ చేయడానికి ఈ వ్యవస్థ సాధికారత కల్పిస్తుంది. మల్టీ నేషనల్ కంపెనీలపై సరైన పన్ను విధించేందుకు వెసులుబాటు కల్పిస్తుంది. ఆ కంపెనీ సొంత దేశం, ఆ కంపెనీ బిజినెస్ చేసే దేశం మధ్య పన్నులు వసూలు చేయడానికి కొన్ని హక్కులు కల్పిస్తాయి.

### హాల్ మార్కింగ్ అమల్లో తమిళనాడుకు అగ్రస్థానం

బంగారు ఆభరణాలు, కళాఖండాలకు తప్పని సరిగా హాల్ మార్కింగ్ అమలు జరుగుతున్న దేశంలోని మొత్తం 256 జిల్లాల్లో 24 జిల్లాలతో తమిళనాడు మొదటిస్థానంలో నిలిచింది. వరుసలో తరువాత గుజరాత్ (23 జిల్లాలు), మహారాష్ట్ర (22 జిల్లాలు) ఉన్నాయి. 28 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 256 జిల్లాలను హాల్ మార్కింగ్‌కు ఎంపిక జరిగింది. జూన్ 16 నుంచి తొలి దశ అమలు ప్రారంభమైంది. బంగారు స్వచ్ఛతకు సంబంధించి గోల్డ్ హాల్ మార్కింగ్ విధానం ఇప్పటి వరకూ స్వచ్ఛందంగా అమలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి వినియోగ మంత్రిత్వశాఖ ఈ మేరకు గణాంకాలు విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌ల్లో 19 జిల్లాల చొప్పున హాల్ మార్కింగ్ అమలవుతోంది. ఆంధ్రప్రదేశ్, పంజాబ్‌లలో పన్నెండు చొప్పున మొత్తం 24 జిల్లాల్లో ఈ విధానం అమలవుతోంది.

### 2020-21లో విదేశీ పెట్టుబడులు రూ.6,14,127 కోట్లు




గత ఆర్థిక సంవత్సరం(2020-21)లో దేశంలోకి మొత్తం రూ.6,14,127 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చినట్లు డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) విడుదల చేసిన గణాంకాల ద్వారా వెల్లడైంది. ఇందులో తెలంగాణకు రూ. 8,617.71 కోట్లు (1.40%) రాగా, ఆంధ్రప్రదేశ్‌కు రూ. 638.72 కోట్లు (0.10%) వచ్చాయి. డీపీఐఐటీ 2019 అక్టోబరు నుంచి ఎఫ్‌డీఐలను రాష్ట్రాలవారీగా విభజిస్తూ వస్తోంది. దీని ప్రకారం 2019 అక్టోబరు నుంచి 2020 మార్చి వరకు దేశం మొత్తానికి రూ. 1,71,558 కోట్ల ఎఫ్‌డీఐలు రాగా, 2020 ఏప్రిల్-2021 మార్చి మధ్య ఏడాది కాలంలో రూ. 4,42,568 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏపీకి 2019 అక్టోబరు నుంచి 2020 మార్చి వరకు రూ. 1,475.99 కోట్లు రాగా, గత ఏడాది కాలంలో రూ. 638.72 కోట్లు వచ్చాయి. తెలంగాణకు ఇదివరకు రూ. 4,865.19 కోట్లు రాగా, గత ఏడాది కాలంలో రూ. 8,617.71 కోట్ల విదేశీ పెట్టుబడులు దక్కాయి.

### ఉద్యోగాలకు ఆకర్షణీయ సంస్థల్లో గూగుల్‌కు అగ్రస్థానం



ఉద్యోగాలకు సంబంధించి అత్యంత ఆకర్షణీయమైన ఎంప్లాయర్ బ్రాండ్‌గా టెక్ దిగ్గజం గూగుల్ ఇండియా అగ్రస్థానం దక్కించుకుంది. అమెజాన్ ఇండియా, మైక్రోసాఫ్ట్ ఇండియా తర్వాత స్థానాల్లో నిల్చాయి. రాండ్‌స్టాడ్ ఎంప్లాయర్ బ్రాండ్ రీసెర్చ్ (ఆర్ఈబీఆర్) 2021 సర్వే నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. ఆకర్షణీయమైన జీతం, ఇతరత్రా ప్రయోజనాల ఆధారంగా టాప్-3లో ఈ మూడు సంస్థలు నిలబడ్డాయి. టాప్ 10 ఆకర్షణీయ ఎంప్లాయర్ బ్రాండ్స్ జాబితాలో ఇన్ఫోసిస్(4వ స్థానం), టాటా స్టీల్(5), డెల్(6), ఐబీఎం(7), టీసీఎస్(8), విప్రో(9), సోని(10) స్థానాల్లో ఉన్నాయి.

### రెండు ట్రిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిన రెండో కంపెనీగా మైక్రోసాఫ్ట్




ప్రముఖ దిగ్గజ ఐటీ కంపెనీ మైక్రోసాఫ్ట్ మార్కెట్ క్యాపిటల్ విలువ జూన్ 22న సుమారు రెండు ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ. 1,48,50,100 కోట్లు) కు చేరింది. దీంతో అమెరికాలో ఆపిల్ కంపెనీ తరువాత రెండు ట్రిలియన్ క్లబ్‌లోకి చేరిన రెండో కంపెనీగా మైక్రోసాఫ్ట్ నిలిచింది. క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్‌వేర్ విభాగాల్లో తన ఆధిపత్యాన్ని మరింత పెంచుకుంది. జూన్ 22న మైక్రోసాఫ్ట్ కంపెనీ షేర్లు 1.2 శాతానికి పెరిగాయి. మైక్రోసాఫ్ట్ కంపెనీ ప్రస్తుత షేర్ విలువ 266.34 డాలర్ల వద్ద స్థిరపడింది.

### పారిస్‌లో భారత ఆస్తులు స్వాధీనం చేసుకోనున్న కెయిర్న్ ఎనర్జీ

Cairn

వెనకటి తేదీ నుంచి విధించిన (రెట్రోస్పెక్టివ్) పన్ను వివాదంలో సెంట్రల్ పారిస్‌లో భారత ప్రభుత్వానికి చెందిన నివాస స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు అనుమతించాలంటూ కెయిర్న్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఫ్రెంచి కోర్టు జూన్ 11న ఆమోదించింది. కెయిర్న్ ఎనర్జీ 1994లోనే భారతదేశంలో చమురు, సహజవాయు రంగంలో పెట్టుబడులు పెట్టింది.

### భారత్‌కు 'బీబీబీ –' రేటింగ్





అంతర్జాతీయ రేటింగ్ సంస్థ ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ భారత్‌కు తక్కువ పెట్టుబడుల గ్రేడ్ 'బీబీబీ'– రేటింగ్‌ను కొనసాగించింది. భారత్‌కు 2021-22 ఆర్థిక సంవత్సరానికి 9.5%, 2022-23 ఆర్థిక సంవత్సరానికి 7.8% వృద్ధి రేటును ఎస్అండ్‌పీ అంచనా వేసింది. 2019-20 లో 2.87 లక్షల కోట్ల డాలర్లుగా ఉన్న స్థూలదేశీయోత్పత్తి (జీడీపీ) ఆ తర్వాతి సంవత్సరం 2.66 లక్షల కోట్ల డాలర్లకు తగ్గిందని, 2024-25లో ఇది 3.96 లక్షల కోట్ల డాలర్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. అయితే 2021-22 రెండో అర్ధభాగం నుంచి ఆర్థిక వ్యవస్థ వృద్ధి పుంజుకోవడం ప్రారంభం కావొచ్చనే అంచనాతో రేటింగ్ భవిష్యత్ అంచనాను స్థిరత్వం'గా పేర్కొంది. అయితే ఆర్థిక రంగంలోని బలహీనతలు, ప్రైవేట్ పెట్టుబడుల్లో స్తబ్దత లాంటి సమస్యలను సమర్థంగా ఎదుర్కొనకపోతే ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందులు ఎదురుకావచ్చని వివరించింది.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## స్విస్ బ్యాంకుల్లో మూడింతలు పెరిగిన భారతీయుల సంపద



భారత్ కేంద్రంగా పనిచేస్తున్న బ్రాంచీలు, ఇతర ఫైనాన్షియల్ సంస్థల ద్వారా భారతీయులు, భారత్ కంపెనీలు స్విస్ బ్యాంకుల్లో ఉంచిన నిధుల గణాంకాలను స్విట్జర్లాండ్ సెంట్రల్ బ్యాంక్ (ఎస్ఎన్‌బీ) జూన్ 17న విడుదల చేసింది. స్విస్ బ్యాంకుల్లో భారతీయులు, భారతీయ కంపెనీలు దాచుకున్న సంపద మరోసారి భారీగా పెరిగినట్లు ఆ దేశ జాతీయ బ్యాంకు ఎస్ఎన్‌బీ పేర్కొంది. 2019లో రూ.6,625 కోట్లుగా ఉన్న భారతీయుల సంపద 2020 నాటికి మూడు రెట్లు పెరిగి రూ.20,700 కోట్లకు (2.55 బిలియన్ల స్విస్ ఫ్రాంక్స్) చేరింది. బాండ్లు, ఇతర పథకాల్లో డిపాజిట్ చేసిన మొత్తం భారీగా పెరగడం దీనికి కారణం. స్విస్ బ్యాంకుల్లో కస్టమర్ల డిపాజిట్లు మాత్రం 2020లో పడిపోయాయి. 2020లో కస్టమర్ అకౌంట్ డిపాజిట్లు 503.9 మిలియన్ స్విస్ ఫ్రాంక్స్ (రూ.4,000 కోట్లు). 2019లో ఈ మొత్తం 550 మిలియన్ ఫ్రాంక్స్. గణాంకాల ప్రకారం 2020 చివరి నాటికి స్విట్జర్లాండ్‌లో 243 బ్యాంకులు పనిచేస్తున్నాయి. అన్ని స్విస్ బ్యాంకుల్లో కస్టమర్ల డిపాజిట్లు 2020లో దాదాపు 2 ట్రిలియన్ స్విస్ ఫ్రాంక్స్‌లకు చేరాయి. ఇందులో 600 బిలియన్ డాలర్లు ఫారన్ కస్టమర్ డిపాజిట్లు. 377 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్‌తో బ్రిటన్ ముందు నిలిచింది. ఇందుకు సంబంధించి 152 బిలియన్లలో అమెరికా రెండవ స్థానంలో నిలిచింది.

2006లో తన భారత విభాగాన్ని బీఎస్ఈలో లిస్ట్ చేసింది. ఈ క్రమంలో కార్యకలాపాల పునర్వ్యవస్థీకరణ ద్వారా కెయిర్న్ ఎనర్జీ లబ్ధి పొందిందని, దానికి సంబంధించి రూ. 10,247 కోట్ల మేర పన్ను పెనాల్టీ, వడ్డీ కట్టాలని కెయిర్న్‌కు ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది. గత డీల్స్‌కు కూడా వర్తించేలా సవరించిన పన్ను చట్టాలకు (రెట్రాస్పెక్టివ్ ట్యాక్స్) అనుగుణంగా వీటిని జారీ చేసింది. భారత విభాగంలో కెయిర్న్‌కు ఉన్న షేర్లను, దానికి రావాల్సిన డివిడెండ్లు మొదలైన వాటిని జప్తు చేసింది. దీన్ని కెయిర్న్ ఎనర్జీ పలు న్యాయస్థానాలతో పాటు అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్‌లో సవాలు చేయగా.. కంపెనీకి అనుకూలంగా ఉత్తర్వులు వచ్చాయి.

### ఎల్ఐసీలో వాటా విక్రయానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

బీమా రంగ ప్రభుత్వ దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ)లో వాటా విక్రయానికి (డిజిన్వెస్ట్‌మెంట్) రంగం సిద్ధమైంది. జులై 12న కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దీంతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఏర్పాటుకానున్న కమిటీ ఎంత వాటాను విక్రయించేదీ, షేరు విక్రయ ధరను నిర్ణయించనున్నట్లు ఈ సందర్భంగా అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ప్రభుత్వ పెట్టుబడులు, ఆస్తుల నిర్వహణ సంస్థ(దీపమ్) 2021 జనవరిలోనే ఎల్ఐసీ విలువ మదింపునకు మిల్లీమన్ అడ్వయిజర్స్‌ను నియమించింది. ఈ ఏడాది (2021-22) ముగిసేలోగా ప్రభుత్వం ఎల్ఐసీ ఐపీవోను చేపట్టగలదని అంచనా.

### పట్టణ సహకార బ్యాంకుల డైరెక్టర్లుగా ఎంపీ, ఎమ్మెల్యేలు అనర్హులు

పట్టణ సహకార బ్యాంకుల (అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు) మేనేజింగ్ డైరెక్టర్లు, బోర్డు డైరెక్టర్లకు కనీస విద్యార్హత, ఇతర ప్రమాణాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిర్దేశించింది. ఈ పోస్ట్‌లకు ఎంపీలు, ఎంఎల్ఏలు, మున్సిపల్ కార్పొరేషన్ల పాలకమండలి సభ్యులను అనర్హులుగా ప్రకటించింది. అలాగే, స్థానిక పాలక మండళ్ల సభ్యులు, వ్యాపారంలో ఉన్నవారు, ఏదైనా కంపెనీతో సంబంధం ఉన్నవారు కూడా అనర్హులుగా నిర్దేశించింది. ఈ మేరకు ప్రత్యేక మార్గదర్శకాలను జూన్ 25న విడుదల చేసింది. ఎండీ, డబ్ల్యూటీడీ పోస్ట్‌లకు కనీసం పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా ఫైనాన్స్‌లో అర్హత ఉండాలని నిబంధన విధించింది. చార్టర్డ్/కాస్ట్ అకౌంటెంట్, ఎంబీఏ (ఫైనాన్స్) లేదా బ్యాంకింగ్, కోఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా కలిగి ఉండాలని పేర్కొంది. 35-70 ఏళ్ల వయసు పరిమితిని ప్రవేశపెట్టింది. అంతేకాదు కనీసం ఎనిమిదేళ్ల పని అనుభవం కూడా ఉండాలని ప్రతిపాదించింది. కనీసం రూ.5,000 కోట్లు అంతకుమించిన ఆస్తులు కలిగిన అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు చీఫ్ రిస్క్ ఆఫీసర్ నియమించుకోవడం తప్పనిసరి చేస్తూ ఆర్‌బీఐ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

### మధ్యాహ్న భోజనం ఆహారంపై జీఎస్టీ మినహాయింపు



పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకంతో పాటు, అంగన్‌వాడీలు, ప్రీ-స్కూల్‌లకు సరఫరా అయ్యే ఆహారంపై జీఎస్టీ(వస్తుసేవల పన్ను)నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డ్(సీబీఐసీ) తెలిపింది. మే 28వ తేదీన జరిగిన 43వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలపై ఈ మేరకు జూన్ 17వ తేదీన స్పష్టతనిచ్చింది. మధ్యాహ్న భోజనం పథకం సహా విద్యాసంస్థల్లో చేపట్టే అన్ని కేటరింగ్ సర్వీసులపైనా జీఎస్టీని మినహాయిస్తున్నట్లు తెలిపింది.

### ఎల్ఐసీ ఛైర్మన్ పదవిని మార్చిన కేంద్ర ప్రభుత్వం

ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ)కు ఛైర్మన్ స్థానంలో సారథ్యం వహించేందుకు కేంద్ర ప్రభుత్వం.. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈఓ), మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ)ను నియమించనున్నది. ఇక నుంచి సంస్థలో ఛైర్మన్ పోస్టు ఉండదు. ఎల్ఐసీ ఐపీవోకు రానున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం తాజా మార్పును ప్రకటించింది. ఈ మేరకు ఎల్ఐసీ చట్టం 1956లో సవరణలు చేస్తూ ఆర్థిక శాఖ జులై 7న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

### డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఫర్ సిమెంట్ ఇండస్ట్రీ ఏర్పాటు

సిమెంట్ పరిశ్రమ పురోగతిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. దాల్మియా భారత్ గ్రూప్ సీఎండీ పునీత్ దాల్మియా నేతృత్వంలో 25 మంది సభ్యులతో ప్రత్యేకంగా ఒక మండలిని (డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఫర్ సిమెంట్ ఇండస్ట్రీ-డీసీసీఐ) ఏర్పాటు చేసింది. ఈ మండలి కాలపరిమితి రెండేళ్లని అంతర్గత వాణిజ్యం, పారిశ్రామిక అభివృద్ధి శాఖ (డీపీఐఐటీ) జులై 7న ఒక ప్రకటనలో పేర్కొంది. పరిశ్రమలో వ్యర్థాల నివారణ, గరిష్ట ఉత్పత్తి సాధన, నాణ్యత పెంపు, వ్యయాల తగ్గింపు, ఉత్పత్తి ప్రమాణాల మెరుగుదల వంటి కీలక అంశాలపై ఈ మండలి తగిన సిఫారసులు చేస్తుందని తెలిపింది.



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

# కమిటీలు-నివేదికలు

## ఎఫ్‌డీఐలు ఆకర్షించిన ప్రపంచదేశాల్లో ఐదవ స్థానంలో భారత్

ఐక్యరాజ్యసమితి‌కి చెందిన యూఎన్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (యూఎన్‌సీటీఏడీ) రూపొందించిన '2021 వరల్డ్ ఇన్వెస్ట్‌మెంట్' నివేదిక జూన్ 21న విడుదలైంది. దీని ప్రకారం భారతదేశం 2020లో 64 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 4.75 లక్షల కోట్లు) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) ఆకర్షించింది. తద్వారా అత్యధిక ఎఫ్‌డీఐలు ఆకర్షించిన ప్రపంచదేశాల్లో భారత్ ఐదవ స్థానంలో నిలిచింది. 2019లో భారత్‌కు వచ్చిన ఎఫ్‌డీఐలు 51 బిలియన్ డాలర్లుకాగా, అవి 2020లో 25 శాతం వృద్ధితో 64 బిలియన్ డాలర్లకు చేరినట్లు నివేదిక తెలిపింది. కోవిడ్-19 సెకండ్ వేవ్ దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపినప్పటికీ, ఫండమెంటల్స్ పటిష్టంగా ఉన్నాయని విశ్లేషించింది. ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ఈ పటిష్ట ప్రధాన అంశాలు మధ్యకాలికంగా దేశాన్ని "ఆశావాదం దృక్పథం"లో



ఉంచుతున్నట్లు పేర్కొంది. దేశ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ) పరిశ్రమ భారీ ఎఫ్‌డీఐలను ఆకర్షించినట్లు వివరించింది. కరోనా మహమ్మారి వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఎఫ్‌డీఐలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు నివేదిక వివరించింది. 2019తో పోల్చితే 2020లో ప్రపంచంలో ఎఫ్‌డీఐల విలువ 1.5 ట్రిలియన్ డాలర్ల నుంచి 1 ట్రిలియన్ డాలర్లకు పడిపోయినట్లు ఐరాస పేర్కొంది. మహమ్మారి వల్ల ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ సర్వీసెస్‌కు మంచి డిమాండ్ ఏర్పడినట్లు తెలిపింది. ఈ పరిశ్రమలో ఎఫ్‌డీఐలు 22% పెరిగి 81 బిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం. ఇక దక్షిణాసియాలో ఎఫ్‌డీఐలు 20% వృద్ధితో 71 బిలియన్ డాలర్లకు చేరినట్లు వివరించింది. దక్షిణాసియా నుంచి ఎఫ్‌డీఐలు 12 శాతం పడిపోయి 12 బిలియన్ డాలర్లకు పరిమితమయినట్లు తెలిపింది.

### ప్రపంచవ్యాప్తంగా నిమిషానికి 11 మంది ఆకలితో మృతి

కరోనా కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి ఏడుగురు చనిపోతుండగా, ఆకలిని భరించలేక 11 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పేదరిక నిర్మూలనపై కృషి చేస్తున్న అంతర్జాతీయ సంస్థ ఆక్స్‌ఫామ్ జులై 9న 'ది హంగర్ వైరస్ మల్టిప్లైస్'(ఆకలి వైరస్ వ్యాప్తి) పేరుతో విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పేదరికం, ఆకలి చావులపై ఆక్స్‌ఫామ్ సంస్థ ఈ నివేదిక రూపొందించింది.

**నివేదికలోని ముఖ్యాంశాలు :**



- ప్రపంచవ్యాప్తంగా 15.5 కోట్ల మంది ఆహార కొరత ఎదుర్కొంటున్నారు. గత ఏడాది(2020)తో పోలిస్తే వీరి సంఖ్య 2 కోట్లు పెరిగింది.
- ఆహార కొరతని ఎదుర్కొంటున్న వారిలో దాదాపుగా 66% మంది మిలటరీ సంక్షోభం నెలకొన్న దేశాల్లోనే ఉన్నారు.
- కరోనా కారణంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం, వాతావరణ మార్పులతో 5,20,000 మంది ఆకలితో భాదపడుతున్నారు.
- కోవిడ్-19 ప్రభావం, వాతావరణ మార్పులతో గత ఏడాది కాలంలోనే ఆహార ఉత్పత్తుల [illegible]0 శాతం వరకు పెరిగాయి.
- గత ఏడాది కాలంలో ప్రపంచ దేశాల్లో కరువు పరిస్థితులు ఆరు రెట్లు పెరిగి [illegible]యి. ఇది కూడా అనేక మంది ఆకలి పరిస్థితులకు ఓ కారణమవుతోందని నివే[illegible]లిపింది.
- కరో[illegible]లోనే ప్రపంచవ్యాప్తంగా రక్షణ రంగంపై చేసే ఖర్చు 5,100 కోట్ల డాలర్లు పెరిగింది. ఆహార కొరత, పేదరిక నిర్మూలనను ఆపేందుకు ఐక్యరాజ్యసమితి అంచనా వేసిన మొత్తం కంటే ఇది ఆరు రెట్లు ఎక్కువ కావడం గమనార్హం.
- అఫ్గానిస్థాన్, ఇథియోపియా, దక్షిణ సూడాన్, సిరియా, యెమెన్ తదితర దేశాల్లో ఆకలి చావులు ఎక్కువగా ఉంటున్నాయని నివేదిక తెలిపింది.
- లాక్‌డౌన్‌లు, ఇతరత్రా ఆంక్షల కారణాలవల్ల ఆర్థిక కార్యకలాపాలు స్తంభించి ఆదాయాలు పడిపోవడంతో భారత్‌లో దాదాపు 70% మంది ప్రజల రోజువారీ తిండి బాగా పడిపోయినట్లు ఈ నివేదిక పేర్కొంది. భారత్‌లో లక్షలాది మంది ప్రజలు తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. 2020లో సుమారు 19 కోట్లమందికి కావాల్సినంత పౌష్టికాహారం దొరకలేదు. అయిదేళ్లలోపు పిల్లల్లో దాదాపు 1/3 వంతు మంది నిర్దేశిత ప్రమాణాల కంటే తక్కువ ఎత్తు (స్టంటెడ్)లో ఉన్నారు. పప్పు దినుసుల్లాంటి అత్యవసర వస్తువుల వినియోగం 64% పడిపోయింది. కూరగాయల వినియోగం కూడా 73% తగ్గిపోయింది. మొత్తంగా 70% మంది రోజువారీ తీసుకొనే ఆహారం తగ్గిపోయింది.

### నీతి ఆయోగ్ 'దేశంలో లాభాపేక్షలేని ఆసుపత్రుల విధానం' నివేదిక




దేశంలో లాభాపేక్షలేని ఆసుపత్రి ఎలా ఉండాలో సూచించే నమూనాపై ఒక సమగ్రమైన అధ్యయన నివేదికను నీతి ఆయోగ్ జూన్ 29న విడుదల చేసింది. దేశంలో లాభా పేక్షలేని ఆసుపత్రుల విధానం (నాట్ ఫర్ ప్రాఫిట్ హాస్పిటల్ మోడల్ ఇన్ ఇండియా)' పేరుతో రూపొందించిన ఈ నివేదికలో లాభాపేక్ష లేని ఆసుపత్రులకు లభించే విరాళాలు, చౌక వడ్డీ రేట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణాల ప్రొవిజన్‌పై ఆదాయపన్ను మినహాయింపులు ఇవ్వవలసి ఉన్నట్లు నీతి ఆయోగ్ తాజాగా ప్రతిపాదించింది. లాభాపేక్షలేని ఆసుపత్రులను గుర్తించేందుకు వీలుగా దాతృత్వ కార్యక్రమాలకు గాను ప్రస్తుతం అమలు చేస్తున్న 50% ఆదాయపన్ను మినహాయింపును 100%కి పెంచాలని ప్రతిపాదించింది. దీంతో నిధుల ఆవశ్యకత ఉన్న సంబంధిత ఆసుపత్రులకు


Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

ఉద్యమ ంటిస్తుందని, అవసరమైన అనుమతులకు, ఇతర వనరుల సమకూర్చుకు హేలుస్తుందని వివరించింది. దీనితో తెలుగు రాష్ట్రాల్లోని అనువర్తనం అందుకున్నట్టు తేలిందని ప్రకటించింది. అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో శ్రీ సత్యసాయి జిల్లాకు స్టార్టప్ అనుమతి, హైదరాబాద్ లోని చర్లపల్లి అండ్ అవసరాల తెలంగాణ అనుమతి తెలంగాణ రాష్ట్రాల్లో రాష్ట్ర కేంద్రం ఉన్న ప్రాజెక్ట్, అందుకున్నట్టు సీఈ అయిన్, పీబో గ్రూ.

## దేశంలో నివాసయోగ్య నగరాల్లో బెంగళూరుకు అగ్రస్థానం



సుస్థిర, సహ్యభరిత జీవన సౌలభ్య సూచిక (ఈవోఎల్ఐ)లో భాగంగా విడుదల చేసిన నివాస యోగ్య నగరాల జాబితాలో కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు అగ్రస్థానంలో నిలిచింది. ఓఎల్ఐ జాబితా ప్రకారం బెంగళూరు తర్వాత స్థానాల్లో చెన్నై, సిమ్లా, భువనేశ్వర్, ముంబై నిలిచాయి. ఢిల్లీ 13వ స్థానంలో ఉంది. మొత్తం 111 నగరాల్లో ఈవోఎల్ఐ అధ్యయనం జరిపి ర్యాంకింగులను ప్రకటించింది. నాణ్యమైన జీవన ప్రమాణాల్లో 60.84 శాతం మార్కులతో చెన్నై తొలిస్థానం, 57.92 శాతం మార్కులతో భోపాల్ రెండో స్థానం, 55.67 శాతం మార్కులతో బెంగళూరు మూడో స్థానంలో నిలిచాయి. ఇక ఆర్థిక సామర్థ్యం అంశంలో బెంగళూరు అగ్రస్థానంలో నిలిచింది. 100కు 78.82 శాతం మార్కులు లభించాయి. బెంగళూరు తర్వాత ఢిల్లీకి రెండో స్థానం (50.73 శాతం) దక్కింది.

## 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీల వ్యయాన్ని వెల్లడించిన ఎలక్షన్ వాచ్, ఏడీఆర్

2019 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన 543 మంది ఎంపీలకుగాను 538 మంది అభ్యర్థులలో పొందుపరిచిన వ్యయాలను ఎలక్షన్ వాచ్/ఏడీఆర్ సంస్థ జూలై 2న ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ నిర్ణయించిన వ్యయం కన్నా తక్కువ ఖర్చు చేసిన ప్రా... రాష్ట్రాల్లో వైఎస్సార్సీపీ తొలి స్థానంలో నిలిచింది. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థి పెద్ద పెద్ద రాష్ట్రాల్లో రూ.70 లక్షలు, చిన్న రాష్ట్రాల్లో రూ.54 లక్షలుగా కమిషన్ నిర్ణయించింది. అత్యధికంగా ఖర్చు చేసినవారిలో కంటే ఎక్కువ ... జాబితాలో హస్నైన్ మసూది (అనంతనాగ్, జమ్మూ కశ్మీర్, జేకే నేషనల్ కాన్ఫరెన్స్) రూ.79,27,920తో తొలిస్థానంలో నిలవగా రూ.77,95,916తో గోరఖ్‌పూర్ బీజేపీ సభ్యుడు రవికిషన్ రెండో స్థానంలో ఉన్నట్లు సంస్థ తెలిపింది. ఎన్నికల వ్యయం వివరాలను వెల్లడించిన 538 మంది ఎంపీల సరాసరి ఖర్చు రూ.50.84 లక్షలని కమిషన్ పేర్కొంది. ఎంపీ అభ్యర్థి ఖర్చు విషయంలో పార్టీల వారీగా చూస్తే బీ...వ (18 మంది ఎంపీలు) రూ.59.26 లక్షల సరాసరి ఖర్చుతో తొలిస్థానంలో నిలిచింది. టీఆర్ఎస్ (9 మంది ఎంపీలు) రూ.57.85 లక్షల సరాసరి ఖర్చుతో ద్వితీయ స్థానంలో ఉంది.


## ప్రపంచంలోనే బలమైన హోటల్ బ్రాండ్‌గా 'తాజ్'

'హోటల్స్ 50, 2021' పేరుతో బ్రాండ్ ఫైనాన్స్ రూపొందించిన జాబితాలో తాజ్ మొదటి స్థానంలో నిలిచింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా కానీ 'తాజ్' హోటళ్లు బలంగా నిలబడినట్లు నివేదిక అభిప్రాయపడింది. టాటా గ్రూపునకు చెందిన ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్‌సీఎల్) కింద తాజ్ హోటళ్లు నడుస్తుండడం గమనార్హం. 2016లో తాజ్ బ్రాండ్ ప్రపంచవ్యాప్తంగా 38వ స్థానంలో ఉండగా.. ఆ తర్వాత తొలిసారి ఈ జాబితాలోకి ప్రవేశించడమే కాకుండా మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ అంశాల ఆధారంగా చూస్తే తాజ్ బ్రాండ్ విలువ 296 మిలియన్ డాలర్లతో (రూ.2,200 కోట్లు) ప్రపంచంలోనే బలమైన హోటళ్ల బ్రాండ్‌గా నిలిచింది. బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్‌లో 100కు గాను 89.3 స్కోర్‌ను సంపాదించుకుంది.

## దేశ జీడీపీలో కుటుంబాల రుణ భారం 37.3 శాతం

కరోనా ప్రేరిత సవాళ్ల నేపథ్యంలో 2020-21 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో కుటుంబాలపై రుణ భారాలు తీవ్రమయ్యాయని జూలై 5న విడుదలైన ఎస్‌బీఐ రిసెర్చ్ నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం 2019-20 ఆర్థిక సంవత్సరం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో కుటుంబాల రుణ భారం 32.5 శాతం అయితే, ఇది 2020-21 ఆర్థిక సంవత్సరంలో 37.3 శాతానికి పెరిగింది. బ్యాంకులు, క్రెడిట్ సొసైటీలు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల వంటి ఫైనాన్షియల్ సంస్థల నుంచి రిటైల్ సహా వ్యాపార రుణాలు ఈ కేటగిరీ కిందకు వస్తాయి. దేశ జీడీపీలో కుటుంబ రుణ భారాల నిష్పత్తి ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో మరింత పెరిగే అవకాశం ఉందని నివేదిక అంచనా వేస్తోంది. జీడీపీలో కుటుంబాల రుణ నిష్పత్తి 37 శాతం అంటే మిగిలిన పలు దేశాలకన్నా ఇది తక్కువేనని ఎస్‌బీఐ అధికారులు పేర్కొన్నారు. దక్షిణ కొరియా (103.8 శాతం), బ్రిటన్ (90 శాతం), అమెరికా (79.5 శాతం), జపాన్ (65.3 శాతం), చైనా (61.7 శాతం)లను ఈ సందర్భంగా ప్రస్తావించారు. మెక్సికోలో ఇది కనిష్ఠ స్థాయిలో 17.4 శాతం.

## గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ ఇండెక్స్-2020లో భారత్‌కు పదో స్థానం





ప్రపంచ సైబర్ భద్రత సూచీ(గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ ఇండెక్స్-జీసీఐ)-2020లో టాప్-10 దేశాల్లో భారత్ నిలిచింది. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ రూపొందించిన ఈ జాబితాలో భారత్ 10వ ర్యాంకును దక్కించుకుంది. ఆసియా పసిఫిక్ ప్రాంత పరంగా నాల్గవ ర్యాంక్ సాధించింది. మొత్తం 100 పాయింట్లకు గాను భారత్ 97.5 పాయింట్లు పొందింది. 2019లో 47వ స్థానానికి పరిమితమైన భారత్ 37 స్థానాలు మెరుగుపడి 10వ స్థానంలో నిలిచింది. యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్(ఐటీయూ), గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ ఎజెండా(జీసీఏ) జాబితాను రూపొందించింది. ఐటీయూ విడుదల చేసిన జాబితా ప్రకారం.. అమెరికా అగ్రస్థానంలో నిలవగా.. బ్రిటన్, సౌదీ అరేబియాలు సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. ఎస్టోనియా మూడో స్థానంలో నిలిచింది. న్యాయ, సాంకేతికత, సంస్థాగత చర్యలతో పాటు, సామర్థ్య అభివృద్ధి, సహకారం అనే మొత్తం అయిదు ప్రమాణాల పనితీరు ఆధారంగా జీసీఐ ఆ ర్యాంకులను ఇచ్చింది.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## 'వార్షిక ఆహార భద్రత, పౌష్టికాహారం' నివేదిక విడుదల




ఐక్యరాజ్యసమితి విభాగాలు ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ), అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి(ఐఎఫ్ఏడీ), యూనిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రపంచ ఆహార కార్యక్రమం (WFP) తదితర సంస్థలు సంయుక్తంగా రూపొందించిన 'వార్షిక ఆహార భద్రత, పౌష్టికాహారం' నివేదికను జులై 12న విడుదల చేశారు. కొవిడ్ మహమ్మారి వల్ల భూగోళం మీద ఆకలితో అలమటించేవారి సంఖ్య 18 శాతం పెరిగారని ఈ నివేదిక బయటపెట్టింది. ప్రపంచంలో 2030 నాటికి ఎక్కడా ఆకలి కేకలు ఉండకూడదనే లక్ష్యాన్ని ఇది నీరుగార్చేలా ఉందని తెలియజేసింది. మహమ్మారి పూర్తిస్థాయి ప్రభావాన్ని ఇప్పటికింకా పూర్తిగా అంచనా కట్టకపోయినప్పటికీ, 2019తో పోలిస్తే 2020లో 11.8 కోట్లమంది ఆకలితో అలమటించారనీ, ఇది 18 శాతం ఎక్కువ అని ఆ నివేదిక బట్టబయలు చేసింది. ఈ పెరుగుదల గత ఐదేళ్లకు కలిపి లెక్కించినా ఎక్కువే అని ఆ నివేదిక తెలియజేసింది. 2020లో దాదాపు ప్రతి ముగ్గురిలో ఒకరి (237 కోట్లమంది) కి చాలినంతగా ఆహారం అందుబాటులో లేకపోయిందని, కేవలం ఒక ఏడాదిలోనే ఆకలితో అలమటించే వారి సంఖ్య 32 కోట్లకు పెరిగిందని ఆ నివేదిక పేర్కొంది. ఆ నివేదిక ప్రకారం.. ప్రతి పది మందిలో ఒకరు పౌష్టికాహార లోపానికి గురయ్యారు. అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో ఎక్కువ మంది ఆర్థికంగా దిగజారిపోవడంతో ఆకలి కేకలు పెద్ద పెరిగాయి. దీనికితోడు ప్రకృతి విపత్తులు సంభవించిన దేశాల్లో తీవ్రమైన ప్రభావం పడింది. కొవిడ్-19 మహమ్మారి ప్రభావం సముద్రంలో పైకి కనిపించే మంచుపర్వతం అగ్రభాగంలా ఉంది అని నివేదిక చెప్పింది. అయితే కొవిడ్ వల్ల తలెత్తిన ఆహార సంక్షోభాన్ని అధిగమించేందుకు ఈ సంవత్సరం అరుదైన అవకాశం కనిపిస్తోంది. ఆహారభద్రత, పోషకాహారంపై జరిగే రెండు శిఖరాగ్ర సదస్సులు, వాతావరణ మార్పుపై ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో జరిగే సీఓపీ26వ సమావేశం మార్గం చూపించవచ్చని ఆశాభావం వ్యక్తం చేసింది.

### కరోనా సమయంలో శరణార్థులుగా 30 లక్షల మంది ప్రజలు

కరోనా మహమ్మారి కారణంగా గత ఏడాది(2020) ఎటూ తిరగలేని పరిస్థితులు నెలకొన్నప్పటికీ, 30 లక్షల మంది ఇళ్లు విడిచి వలస పోవాల్సిన దుస్థితి కలిగింది. యుద్ధాలు, వేధింపులు, హింస, మానవ హక్కుల ఉల్లంఘన వంటి సంఘటనలు చోటుచేసుకోవడంతో వారంతా శరణార్థులుగా మారారు. ఐక్యరాజ్యసమితి శరణార్థుల హైకమిషనర్ (యూఎన్‌హెచ్‌సీఆర్) రూపొందించిన నివేదికలో ఈ విషయం వెల్లడయింది. ఆఫ్రికా ఖండంలోని మొజాంబిక్, ఇథియోపియా, సహేల్ దేశాల్లో ఈ సమస్య అధికంగా కనిపించింది. యుద్ధాల కారణంగా సిరియా, అఫ్గానిస్థాన్‌ల నుంచి కూడా వలసలు పెరిగాయని నివేదిక వెల్లడించింది.

### 2020లో భారత్‌లోని కుబేరుల సంపద 12.83 లక్షల కోట్ల డాలర్లు



కొవిడ్ పరిణామాలకు తోడు రూపాయి విలువ క్షీణించడం వల్ల కుబేరుల సంపద విలువ 4.4 శాతం కరిగి 12.83 లక్షల కోట్ల డాలర్లకు పరిమితమైందని క్రెడిట్ సూయిజ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నివేదిక వెల్లడించింది. నివేదిక ప్రకారం భారత్‌లో డాలర్ రూపేణ మిలియనీర్ల సంఖ్య 2019లో 7,64,000 కాగా 2020లో 6,98,000కు పరిమితమైంది. వీరి మొత్తం సంపద విలువ 2019 కంటే 4.4 శాతం (594 బిలియన్ డాలర్లు) తగ్గి 12.833 లక్షల కోట్ల డాలర్ల (రూ.962 లక్షల కోట్లు) కు చేరింది. అంతర్జాతీయ కుబేరుల్లో భారత్ 1% మందికే ప్రాతినిధ్యం వహిస్తోంది. 2025 కల్లా భారత్‌లో మిలియనీర్ల సంఖ్య 81.8 శాతం పెరిగి 13 లక్షలకు చేరుకోవచ్చని అంచనా. గతేడాది (2020) ప్రపంచవ్యాప్తంగా కుబేరుల సంఖ్య 52 లక్షలు పెరిగి 5.61 కోట్లకు చేరింది. వీరి సంపద విలువ 28.7 లక్షల కోట్ల డాలర్లు పెరిగి 418.3 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. 2020లో సగటున భారత్‌లో ప్రతి యువకుడు/యువతి వద్ద 14,252 డాలర్ల సంపద ఉంది. ఇది 2000 నుంచి సగటున ఏటా 8.8% మేర పెరుగుతూ వచ్చింది. ప్రపంచ సగటు 4.8 శాతంతో పోలిస్తే ఇది ఎక్కువ. 50 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ నికర సంపద ఉన్న ధనవంతులు 4320 మంది వరకు దేశంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ గంటకు రూ.90 కోట్ల చొప్పున 2020లో మొత్తం రూ.2,77,700 కోట్లు సంపాదించడంతో మొత్తం ఆయన సంపద రూ.6,58,400 కోట్లకు చేరిందని హురున్ ఇండియా రిచ్ లిస్ట్ చెబుతోంది. అదానీ గ్రూప్ ఛైర్మన్ అదానీ సంపద మే మధ్య నాటికి 16.2 బిలియన్ డాలర్లు పెరిగి 67.6 బిలియన్ డాలర్లకు చేరిందని బ్లూమ్‌బర్గ్ అంటోంది.

### 2020లో 11 శాతం పెరిగిన భారత్ ఫైనాన్షియల్ వెల్త్

కరోనా ప్రేరిత సవాళ్లలో చిక్కుకున్నప్పటికీ, 2020 ఏడాదిలో భారత్ ఫైనాన్షియల్ వెల్త్ 11 శాతం పెరిగి 3.4 ట్రిలియన్ డాలర్లకు (దాదాపు రూ.250 లక్షల కోట్లు) చేరిందని గ్లోబల్ కన్సల్టెన్సీ సంస్థ- బీసీజీ నివేదిక ఈ విషయాన్ని తెలిపింది. మొత్తంగా 2025 నాటికి భారత్ ఫైనాన్షియల్ వెల్త్ 5.5 ట్రిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉంది. 2025 నాటికి 100 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.733 కోట్లు) సంపద పైబడిన వ్యక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. వీరి సంఖ్య వచ్చే ఐదేళ్లలో దాదాపు రెట్టింపై 1,400కు చేరవచ్చు. భారత్ అంతర్గతంగా ఎటువంటి సంబంధం లేకుండా అంతర్జాతీయంగా పొందిన భారతీయుల ఫైనాన్షియల్ వెల్త్ 2020లో 194 బిలియన్ డాలర్లు. మొత్తం ఫైనాన్షియల్ వెల్త్‌లో ఈ వాటా 5.7 శాతం. 2025లో ఈ రేటు 6.3 శాతంకి ఎగసే అవకాశం ఉంది. ఫైనాన్షియల్ వెల్త్ విషయంలో కేటాయింపులు చూస్తే, తొలి స్థానంలో కరెన్సీ నిల్వ ఉంది. డిపాజిట్లు తరువాతి స్థానంలో నిలిచాయి. ఈక్విటీలు, లైఫ్ ఇన్సూరెన్స్ మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. దేశంలో వయోజనుల స్థిర ఆస్తులు, అప్పులు పరిగణనలోకి తీసుకోకుండా లెక్కించే మొత్తం సంపదనే 'ఫైనాన్షియల్ వెల్త్'గా పరిగణిస్తారు. కరెన్సీ, డిపాజిట్లు, ఈక్విటీలు, జీవిత బీమా వంటివి ఈ విభాగం కిందకు వస్తాయి.



Downloaded at : www.ourstudycircle.in
Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# సైన్స్ & టెక్నాలజీ

## తొలి 5జీ సెల్యులార్ చిప్‌సెట్ 'కోలా'ను అభివృద్ధి చేసిన ఐఐటీ హైదరాబాద్




దేశంలోనే తొలిసారిగా 5జీ సెల్యులార్ చిప్‌సెట్ కోలా'ను ఐఐటీ హైదరాబాద్, వైసిగ్ అంకుర సంస్థలు అభివృద్ధి చేశాయి. 'స్వదేశీ 5జీ టెస్ట్‌బెడ్' ప్రాజెక్టులో భాగంగా దీనిని రూపొందించారు. కేంద్ర టెలీ కమ్యూనికేషన్ల శాఖ విభాగం ఇందుకు అవసరమైన నిధులు సమకూర్చుతోంది. 'కోలా' అనేది న్యారోబ్యాండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సిస్టమ్ ఆన్ చిప్. ఇదొక 5జీ మెషిన్ టైప్ టెలీ కమ్యూనికేషన్ టెక్నాలజీ. దీర్ఘశ్రేణిలో ఐవోటీ అప్లికేషన్లను ఉపయోగించడం, సంబంధిత పరికరాల బ్యాటరీ జీవితకాలాన్ని పదేళ్ల వరకు పెంచడానికి ఇది దోహదం చేస్తుంది. మెషిన్లను అంతర్జాలంతో అను సంధానించేలా చూడడం ఈ చిప్‌సెట్ ప్రత్యేకత. స్మార్ట్ మీటర్లు, ఒక మెషిన్ నుంచి మరో మెషిన్‌కు అనుసంధానం, లోకేషన్ ట్రాకింగ్, డిజిటల్ హెల్త్‌కేర్ రంగాల్లో ఇది కీలక పాత్ర పోషించనుంది.

## పినాకా రాకెట్‌ను విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ



ఒడిశా బాలాసోర్ తీరం చాందీపూర్‌లో ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) వద్ద దేశీయంగా అభివృద్ధి చేసిన పినాకా రాకెట్ అడ్వాన్స్‌డ్ రేంజ్ వెర్షన్‌ను డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) విజయవంతంగా పరీక్షించింది. మొత్తం 25 మెరుగైన పినాకా రాకెట్లను జూన్ 24,25 తేదీల్లో వేర్వేరు శ్రేణుల లక్ష్యాలకు వ్యతిరేకంగా వేగంగా పరీక్షించారు. మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్ (ఎంబీఆర్‌ఎల్) నుంచి 122 ఎంఎం కాలిబర్ రాకెట్లను ప్రయోగించారు. రాకెట్ వ్యవస్థను పుణేకు చెందిన ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఏఆర్‌డీఈ), హై ఎనర్జీ మెటీరియల్స్ రీసెర్చ్ లాబొరేటరీ (హెచ్‌ఈఎంఆర్‌ఎల్) సంయుక్తంగా..నాగ్‌పూర్‌లోని ఎకనామిక్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్ సహకారంతో అభివృద్ధి చేశాయి.

## ప్రపంచంలో కెల్లా అతిచిన్న మైక్రోస్కోప్




ప్రపంచంలోనే అతిచిన్న మైక్రోస్కోప్‌ను హైదరాబాద్ ఐఐటీ అభివృద్ధి చేసింది. మునోస్కోప్‌గా నామకరణం చేసిన ఈ ఆవిష్కరణ ఆటోమెటిక్‌గా పనిచేస్తుందని, దీన్ని ఎక్కడికైనా సులువుగా తరలించవచ్చని ఐఐటీ వర్గాలు తెలిపాయి. వైద్య, పశుసంవర్థకం, వ్యవసాయ రంగాల్లో చేపట్టే పరిశోధనలకు ఈ మైక్రోస్కోప్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నాయి. ఆఫ్-ది షెల్ఫ్ ఎలక్ట్రానిక్ చిప్‌లతో తయారు చేసిన ఈ పరికరం వ్యాధులను గుర్తించే పనిని విస్తృతం చేస్తుందని తెలిపాయి.

## దేశంలో తొలిసారిగా విశాఖపట్నంలో పర్యావరణ పరీక్ష కేంద్రం

దేశంలో తొలిసారిగా పర్యావరణ పరీక్ష కేంద్రాన్ని (ఎన్విరాన్‌మెంటల్ టెస్ట్ ఫెసిలిటీ సెంటర్) విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్నారు. జులై 2న విశాఖపట్నంలో పర్యావరణ పరీక్ష కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. టోర్పెడోలు, సముద్ర అంతర్భాగాల్లో దూసుకెళ్లే ఆయుధాల తయారీకి ఈ కేంద్రం ఉపయుక్తం. ఇందులో టోర్పెడో మొత్తాన్ని పరిశీలించడానికి అవసరమైన వైబ్రేషన్ పరీక్ష, థర్మల్, వాకింగ్ ఛాంబర్లు ఉంటాయి.

## ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో టెలిస్కోపు నిర్మాణం రెండు ఖండాల్లో ప్రారంభం



ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో టెలిస్కోపు నిర్మాణం రెండు ఖండాల్లో ప్రారంభమైంది. స్క్వేర్ కిలోమీటర్ అర్రే అబ్జర్వేటరీ (ఎస్‌కేఏవో) గా నామకరణం చేసిన ఈ టెలిస్కోపును దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాల్లో నిర్మిస్తున్నారు. 2029కల్లా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నది. దీని నిర్మాణానికి రూ. 17,680 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా. దీని నిర్మాణంలో భాగంగా దక్షిణాఫ్రికాలోని కరూ ఎడారిలో 197 డిష్‌లు, పశ్చిమ ఆస్ట్రేలియాలో 1,31,072 యాంటెన్నాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ డిష్‌లు ఒక్కోటి 50 అడుగుల దూరంలో చదరపు కిలోమీటర్ వైశాల్యంలో విస్తరించి ఉంటాయి. ఈ టెలిస్కోపు విశ్వంతరాళానికి సంబంధించి ఏటా 700 పెటాబైట్ల సమాచారాన్ని అందించనున్నది. ఈ టెలిస్కోపు సాయంతో శాస్త్రవేత్తలు జీవం పుట్టుక, గెలాక్సీల పుట్టుక, ఖగోళ అయస్కాంత క్షేత్రాలు, గురుత్వాకర్షణ తరంగాలు, హైడ్రోజన్ వాయువు తదితర అంశాలపై పరిశోధనలు, అధ్యయనాలు చేయనున్నారు.

## లాక్టోజ్ రహిత పాల కోసం ఆవును రూపొందించిన పరిశోధకులు



రష్యాకు చెందిన పరిశోధకులు బీటా-లాక్టోగ్లోబులిన్ (లాక్టోజ్) లేని పాలిచ్చే ఆవును సృష్టించారు. మాస్కోలోని స్కోల్కోవో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలోని ఎర్నెస్ట్ ఫెడరల్ లైవ్‌స్టాక్ సైన్స్ సెంటర్ పరిశోధకులు క్లోనింగ్ ద్వారా 2020లో ఓ ఆవుదూడను పుట్టించారు. దీనికోసం సోమాటిక్ సెల్ న్యూక్లియర్ ట్రాన్స్‌ఫర్(ఎస్‌సీఎన్‌టీ) విధానం ఉపయోగించారు. పాలు ఉత్పత్తి అయ్యే క్రమంలో బీటా-లాక్టోగ్లోబులిన్ కారకాలైన జన్యువులను తొలగించారు. దీనికోసం నోబెల్ ప్రైజ్ వచ్చిన CRISPR/Cas9 అనే టెక్నాలజీని ఉపయోగించారు. శాస్త్రవేత్తలు ఆవుదూడ జన్యువులను విడదీసి, హైపోఆలెర్జెనిక్ పాలను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో మానవులలో లాక్టోజ్ అలెర్జీకి కారణమయ్యే బీటా-లాక్టోగ్లోబులిన్‌ను తొలగించగలిగారు. జన్యుపరంగా మార్పులు చేసిన ప్రయోగ ఫలితాలను ఇటీవల డోక్లాడీ బయోకెమిస్ట్రీ అండ్ బయోఫిజిక్స్ జర్నల్‌లో ప్రచురించారు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad







Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# వార్తల్లో వ్యక్తులు

## మైక్రోసాఫ్ట్ నూతన ఛైర్మన్‌గా సత్య నాదెళ్ల



సాఫ్ట్‌వేర్ రంగంలో అంతర్జాతీయ దిగ్గజమైన మైక్రోసాఫ్ట్ ఛైర్మన్‌గా సత్య నాదెళ్లను నియమిస్తూ మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ముఖ్య కార్యనిర్వహణాధికారిగా (సీఈఓ) ఉన్న సత్య నాదెళ్ల కంపెనీ ఛైర్మన్‌గా కూడా వ్యవహరించనున్నారు. ప్రస్తుత ఛైర్మన్ జాన్ థాంప్సన్ స్థానంలో సత్య నాదెళ్ల త్వరలో బాధ్యతలు చేపడతారు. 2014లో స్టీవ్ బామర్ నుంచి మైక్రోసాఫ్ట్ సీఈఓగా సత్య నాదెళ్ల బాధ్యతలు స్వీకరించారు. తాజాగా బోర్డులోని స్వతంత్ర డైరెక్టర్లందరూ ఏకగ్రీవంగా ఆయనను ఛైర్మన్‌గా ఎంపిక చేసుకున్నట్లు మైక్రోసాఫ్ట్ 2021 జూన్ 17న వెల్లడించింది. మైక్రోసాఫ్ట్ ఛైర్మన్‌గా కంపెనీకి లక్ష్యాలను నిర్దేశించే బోర్డుకు సత్య నాదెళ్ల ఆధ్వర్యం వహిస్తారు. నూతన పదవిలో సత్య నాదెళ్ల కంపెనీ బోర్డు ముందు ఎజెండాను ఉంచడంతో పాటు సరైన వ్యూహాత్మక అవకాశాలను వెలుగులోకి తీసుకురావడం, కీలకమైన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాలను బోర్డు దృష్టికి తీసుకువస్తారని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ 2 లక్షల కోట్ల డాలర్లకు చేర్చడంలో సత్య నాదెళ్ల పాత్రను గుర్తించే, బోర్డు ఈ సమున్నత స్థానాన్ని అప్పగించింది.

- సత్యనారాయణ నాదెళ్ల 1967 ఆగస్టు 19న తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో జన్మించారు. మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తిచేసి ఎంఎస్ కోసం అమెరికా వెళ్లారు. యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్-మిల్వాకీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఎంఎస్ చేశారు. ఆ తర్వాత యూనివర్సిటీ ఆఫ్ చికాగో- బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ చదివారు. కంప్యూటర్లు, సాఫ్ట్‌వేర్, ఐటీ సేవలు విక్రయించే సంస్థ అయిన సన్ మైక్రోసిస్టమ్స్‌లో తొలుత సత్య నాదెళ్ల పనిచేశారు. అక్కడి నుంచి 1992లో మైక్రోసాఫ్ట్‌లో చేరిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి 2014లో మైక్రోసాఫ్ట్ సీఈఓగా నియమితులయ్యారు.

## ఆలిండియా రేడియో డైరెక్టర్ జనరల్‌గా వేణుధర్‌రెడ్డి



ఆలిండియా రేడియో (ఏఐఆర్) డైరెక్టర్ జనరల్‌గా తెలంగాణకు చెందిన నూకల వేణుధర్‌రెడ్డి జూన్ 30న ఢిల్లీలో బాధ్యతలు చేపట్టారు. ఆల్ ఇండియా ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ 1988 బ్యాచ్‌కు చెందిన ఈయన ప్రస్తుతం ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ హోదాలో ఉన్నారు. ఆయనకు డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహబూబాబాద్ జిల్లా ఎర్రెడ్ల ఈయన స్వస్థలం. వేణుధర్‌రెడ్డి 2022 ఆగస్టులో పదవీ విరమణ పొందే వరకు ఏఐఆర్ డైరెక్టర్ జనరల్ హోదాలో కొనసాగనున్నారు.

## ఐరాస సెక్రటరీ జనరల్‌గా రెండోసారి ఆంటోనియో గుటెరస్



ఐక్యరాజ్యసమితి(ఐరాస) ప్రధాన కార్యదర్శి (సెక్రటరీ జనరల్)గా ఆంటోనియో గుటెరస్ వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ జూన్ 18న ఆయనను ఎన్నుకుంది. ఐరాస జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు వోల్కాన్ బోజ్‌కిర్.. గుటెరస్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. రెండోసారి ఈ పదవిలో గుటెరస్ నియామకం 2022 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. 2026 డిసెంబర్ 31వ తేదీదాకా.. అంటే ఐదేళ్లపాటు పదవిలో కొనసాగుతారు. గుటెరస్‌ను రెండోసారి నియమించాలంటూ జూన్ 8న భద్రతా మండలి ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది. గుటెరస్ 2017 జనవరి 1న ఐరాస 9వ సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. 2021 డిసెంబర్ 31న పదవీ కాలం ముగియనుంది.

## దిశ డీఐజీగా రాజకుమారి



దిశ డీఐజీగా విజయనగరం ఎస్పీ బి.రాజకుమారిని నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా భద్రత కోసం ఏర్పరచిన దిశ వ్యవస్థకు మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం రూ. 4.50 కోట్లు మంజూరు చేసింది. కేసుల సత్వర విచారణకు దిశ ల్యాబ్‌లను బలోపేతం చేసేందుకు అవసరమైన 7 రకాల పరికరాల కొనుగోలుకు ఈ నిధులను వెచ్చిస్తారు.

## రాజ్యసభలో అధికారపక్ష నేతగా పీయూష్ గోయల్

కేంద్రమంత్రి, భాజపా సీనియర్ నేత పీయూష్ గోయల్ రాజ్యసభలో అధికార పక్షనేతగా ఎంపికయ్యారు. ఈ మేరకు జులై 19 నుంచి జరిగే వర్షాకాల సమావేశాల నుంచి రాజ్యసభలో బీజేపీ నేతగా ఆయన వ్యవహరించనున్నారు. అంతకు ముందు వరకు ఆ స్థానంలో ఉన్న థావర్‌చంద్ గహ్లోత్ ఇటీవల కర్ణాటక గవర్నర్‌గా నియమితులయ్యారు. ఫలితంగా రాజ్యసభా పక్షనేత బాధ్యతను భాజపా అధిష్ఠానం పీయూష్ గోయల్‌కు అప్పగించింది. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ఇటీవలే గోయల్‌కు.. పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పంపిణీ, జౌళి శాఖలను కేటాయించారు. ఆయన ఇప్పటికే కేంద్ర వాణిజ్య శాఖ బాధ్యతలను చూసుకుంటున్నారు. గోయల్.. రాజ్యసభకు రెండోసారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీగా కరణం మల్లీశ్వరి



ప్రముఖ వెయిట్‌లిఫ్టర్, ఒలింపిక్ పతక విజేత కరణం మల్లీశ్వరి ఢిల్లీ క్రీడా విశ్వ విద్యాలయ (ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ) వైస్ ఛాన్స్‌లర్(వీసీ)గా నియమితులయ్యారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పడిన తర్వాత తొలి వైస్ ఛాన్స్‌లర్ గా మల్లీశ్వరికే అవకాశం దక్కింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మల్లీశ్వరి సిడ్నీ (2000) ఒలింపిక్స్‌లో కాంస్యంతో చరిత్ర సృష్టించింది. వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్ తరఫున పతకం గెలిచిన తొలి ప్లేయర్‌గా అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.

## ఐసీఏబీఆర్ సభ్యుడిగా చంద్రశేఖరరావు



ప్రతిష్ఠాత్మక ఐసీఏబీఆర్ (ఇంటర్నేషనల్ కన్సార్టియం ఆన్ అప్లైడ్ బయోఎకానమీ రీసెర్చ్) కార్యనిర్వాహక బోర్డు సభ్యుడిగా ఆర్థిక వ్యవసాయ ఆర్థికవేత్త డాక్టర్ నూకల పాటి చంద్రశేఖరరావు ఎంపికయ్యారు. జూన్ 29 నుంచి జులై 2 వరకు జరిగిన ఇటలీలోని రావెల్లో కేంద్రంగా జరిగిన సదస్సులో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 1998లో ఏర్పాటైన ఈ సంఘం.. బయో ఎకానమీ, వ్యవసాయ బయో టెక్నాలజీ, గ్రామీణాభివృద్ధి, బయో ఆధారిత ఎకానమీ రీసెర్చ్ తదితర అంశాలపై దృష్టి పెడుతుంది. దీనికి సభ్యునిగా ఎంపికైన చంద్రశేఖరరావు స్వస్థలం ప్రకాశం జిల్లా మార్కాపురం.

## రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రైలు ప్రయాణం



దేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తన స్వస్థలం ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్ దెహాత్ జిల్లా పరౌంఖ్ గ్రామానికి వెళ్లడానికి రైలు ప్రయాణం చేశారు. కోవింద్ దంపతులు జూన్ 25న ఢిల్లీలోని సఫ్దర్‌గంజ్ రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో బయలుదేరి సాయంత్రానికి కాన్పూర్ చేరుకున్నారు. రాష్ట్రపతి హోదాలో కోవింద్ తన స్వస్థలానికి వెళ్లడం ఇదే తొలిసారి. 2006లో అప్పటి భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఢిల్లీ నుంచి డెహ్రాడూన్‌కు రైలులో ప్రయాణించారు. ఆ తర్వాత 15 ఏండ్లకు కోవింద్ రైలులో ప్రయాణించారు. దేశ చరిత్రలో భారత తొలి ప్రథమ పౌరుడు డా. బాబు రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఎక్కువ సార్లు రైలులో ప్రయాణించినట్లు రికార్డులు చెబుతున్నాయి.

## యూఎన్‌జీఏ 76వ సమావేశాలకు అధ్యక్షుడిగా అబ్దుల్లా షాహిద్



మాల్దీవుల విదేశీ వ్యవహారాల మంత్రి అబ్దుల్లా షాహిద్ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ (యూఎన్‌జీఏ) 76వ సమావేశాలకు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జూన్ 7న నిర్వహించిన ఎన్నికల్లో మొత్తం 191 ఓట్లకు గాను ఆయనకు 143 ఓట్లు వచ్చాయి. ఆయనతో పోటీపడిన అఫ్గానిస్థాన్ విదేశీ వ్యవహారాల మాజీ మంత్రి జల్మాయ్ రసోల్‌కు 48 ఓట్లు లభించాయి. 2021 సెప్టెంబర్‌లో నిర్వహించే సమావేశాలకు షాహిద్ అధ్యక్షత వహిస్తారు.

## భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా మావ్య సూడన్



జమ్ము డివిజన్‌లోని రాజౌరీ జిల్లా లంబేరీ గ్రామానికి చెందిన మావ్య సూడన్ చరిత్ర సృష్టించారు. భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా నియమితులయ్యారు. జమ్మూకశ్మీర్ నుంచి ఐఏఎఫ్ ఫైటర్ పైలట్‌గా నియమితులైన మొదటి మహిళ మావ్యనే. హైదరాబాద్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో జూన్ 19న జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో ఆమె నియామకం జరిగింది.

## ఎఫ్ఏఓ ఎస్టీఏసీ సభ్యుడిగా కేశవులు

ఐక్యరాజ్యసమితికి వ్యవసాయ శాస్త్ర, సాంకేతిక, విధానపరమైన అంశాలలో సలహాలు సూచనలు ఇచ్చే అనుబంధ విభాగం 'ప్రపంచ ఆహార సంస్థ' (ఎఫ్ఏఓ) ఏర్పాటు చేసిన అంతర్జాతీయ 'శాస్త్ర సాంకేతిక సలహా మండలి' (ఎస్టీఏసీ) సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కేశవులు నియమితులయ్యారు.

## ఏపీ శాసనమండలి ప్రొటెం ఛైర్మన్‌గా విఠపు బాలసుబ్రమణ్యం



ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రొటెం ఛైర్మన్‌గా పీడీఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం నియమితులయ్యారు. శాసనమండలి ఛైర్మన్‌గా ఇటీవల వరకూ కొనసాగిన ఎంఏ షరీఫ్ పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతం ఛైర్మన్ స్థానం ఖాళీగా ఉంది. కొత్త ఛైర్మన్‌ను ఎన్నుకునేంత వరకూ బాలసుబ్రమణ్యం ప్రొటెం ఛైర్మన్ హోదాలో ఆ పదవిలో కొనసాగుతారు. ఈ మేరకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ జూన్ 18న ఉత్తర్వులిచ్చారు. విఠపు బాలసుబ్రమణ్యం వరుసగా మూడు సార్లు శాసనమండలికి ఎన్నికయ్యారు.

## గత శతాబ్దకాలంలో ప్రపంచంలో అత్యధికంగా విరాళాలిచ్చిన వ్యక్తిగా జంషెడ్‌జీ టాటా



గత శతాబ్దకాలంలో ప్రపంచంలో అత్యధికంగా విరాళాలిచ్చిన వ్యక్తిగా భారత పారిశ్రామిక పితామహుడు, టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెడ్‌జీ నుసేర్వాన్‌జీ టాటా (జేఎన్ టాటా) అగ్రస్థానంలో నిలిచారు. గడిచిన వందేండ్లలో జంషెడ్‌జీ టాటా వివిధ సామాజిక కార్యక్రమాల కోసం దాదాపు రూ. 7,58,820 కోట్లు (102 బిలియన్ డాలర్లు) విరాళం ఇచ్చారని స్పష్టమైంది. జంషెడ్‌జీ ప్రధానంగా విద్య, వైద్య రంగాలకు అధిక విరాళాలు ఇచ్చారు. ఎడెల్‌గివ్ ఫౌండేషన్-హురున్ రీసెర్చ్ సంస్థలు సంయుక్తంగా రూపొందించి జూన్ 23న విడుదల చేసిన ప్రపంచంలో అగ్రగామి-50 మంది దాతల జాబితాలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. జంషెడ్‌జీ టాటా తర్వాత బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్, మిలిందా గేట్స్ 74.6 బిలియన్ డాలర్ల విరాళంతో రెండో స్థానంలో ఉన్నారు. భారతదేశం నుంచి జంషెడ్‌జీ టాటా తర్వాత టాప్-50లో చోటు దక్కించుకున్న విప్రో వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ 22 బిలియన్ డాలర్ల (1.62లక్షల కోట్లు) విరాళంతో 12వ స్థానంలో నిలిచారు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## స్పెల్లింగ్-బీ పోటీల విజేత జైలా అవంత్ గార్డె



అమెరికాలోని ఫ్లోరిడాలోని ఓర్లాండోలో జులై 8న జరిగిన ప్రతిష్ఠాత్మక స్క్రిప్స్ జాతీయ 'స్పెల్లింగ్- బీ' పోటీలో 2021 సంవత్సరానికి గాను 14 ఏళ్ల ఆఫ్రికన్ అమెరికన్ జైలా అవంత్-గార్డే విజేతగా నిలిచింది. ఇప్పటిదాకా 93 సార్లు జరిగిన ఈ స్పెల్లింగ్-బీ పోటీల చరిత్రలో ఒక ఆఫ్రికన్ అమెరికన్ ట్రోఫీ నెగ్గడం ఇదే తొలిసారి. ఈ పోటీల్లో భారతీయ అమెరికన్లు రెండు, మూడు స్థానాలను దక్కించుకున్నారు. ఫైనల్లో జైలా.. 'ముర్రయా(murraya)' అనే పదానికి స్పెల్లింగ్ సరిగ్గా చెప్పి విజేతగా నిలిచింది. 'ముర్రయా' ఆస్ట్రేలియా జాతికి చెందిన ఓ వృక్షం. ఫైనల్ రౌండ్‌లో అవంత్ గార్డె 12 ఏళ్ల భారతీయ సంతతి బాలిక చైత్ర తుమ్మల (శాన్ ఫ్రాన్సిస్కో)పై విజయం సాధించింది. ఈ పోటీల్లో తెలుగు మూలాలున్న చైత్ర తుమ్మల, భావన మదీని వరుసగా రెండు, మూడో స్థానాల్లో నిలిచారు. జులై 9న ఫ్లోరిడాలోని ఓర్లాండోలో జరిగిన ఫైనల్లో మొత్తం 11 మంది పోటీపడ్డారు. 'స్పెల్లింగ్-బీ' ఛాంపియన్‌గా నిలిచిన వారికి 50 వేల అమెరికన్ డాలర్లను బహుమతిగా ఇస్తారు. బాస్కెట్ బాల్ క్రీడాకారిణి అయిన జైలా పేరిట మూడు గిన్నిస్ బుక్ రికార్డులు కూడా ఉన్నాయి. ఏకకాలంలో ఒకటి కన్నా ఎక్కువ బంతులతో బాస్కెట్‌బాల్ ఆడి ఆమె రికార్డు సృష్టించారు.

### ఏపీ పోలీసు ఫిర్యాదుల అథారిటీ ఛైర్మన్‌గా జస్టిస్ కనగరాజ్




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు ఫిర్యాదుల అథారిటీ ఛైర్మన్‌గా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ వి.కనగరాజ్ నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. అదనపు ఎస్పీ, అంత కంటే పై స్థాయి పోలీసు అధికారులపై వచ్చే ఫిర్యాదుల్ని ఈ అథారిటీ విచారిస్తుంది. తీవ్రమైన దుష్ప్రవర్తన, పోలీసు కస్టడీలో మృతి, దాడి, అత్యాచారం వంటి ఘటనలు జరిగిన సందర్భంలో వాటికి సంబంధించిన ఫిర్యాదుల విచారణకు దీనిని ఏర్పాటు చేశారు.

### అప్రూవల్ రేటింగ్ అంశంలో అగ్రస్థానంలో నరేంద్ర మోడీ



గ్లోబల్ అప్రూవల్ రేటింగ్ అంశంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అగ్రస్థానంలో నిలిచారు. నరేంద్ర మోడీ తర్వాత రెండో స్థానంలో జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉన్నారు. గ్లోబల్ అప్రూవల్ రేటింగ్‌పై అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. సర్వే వివరాలు జూన్ 18న విడుదలయ్యాయి. భారత ప్రధాని నరేంద్ర మోడీని 66 శాతం మంది ప్రజలు ఆమోదిస్తున్నారని ప్రపంచ నాయకులపై సర్వేలు నిర్వహించే 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ తెలిపింది. 2019 ఆగస్టులో మోడీని 82 శాతం మంది ఆమోదించగా.. ఇప్పుడది సుమారు 20 పాయింట్లు తగ్గింది. అయినా సరే, ఇతర ప్రపంచ నాయకుల కంటే ప్రజామోదం ఉన్ననేతగా మోడీనే ముందున్నారు. అమెరికా డేటా ఇంటెలిజెన్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్'.. పలు దేశాలను పాలించే నేతలకున్న ప్రజామోదాన్ని ట్రాక్ చేస్తుంది. ఇంటెలిజెన్స్ విభాగాల ద్వారా ఈ రాజకీయపరమైన సమాచారాన్ని సేకరించి క్రోడీకరిస్తుంది.

### 'టాప్-50 ప్రభావశీల బ్రాండ్స్ అండ్ లీడర్స్ జాబితా'లో రామేశ్వరరావుకు అగ్రస్థానం



దేశీయ రియల్ ఎస్టేట్ రంగంలో 'టాప్-50 ప్రభావశీల బ్రాండ్స్ అండ్ లీడర్స్ జాబితా'ను అంతర్జాతీయ మీడియా సంస్థ 'ఏషియా వన్' జులై 2న విడుదల చేసింది. 2020-21కిగాను వచ్చిన ఈ జాబితాలో హైదరాబాద్‌కు చెందిన వారు ప్రముఖంగా ఉన్నారు. వీరిలో మై హోం' గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వరరావు రూ.7,300 కోట్ల సంపదతో మొదటి స్థానంలో నిలిచారు. రెండో స్థానంలో 'అపర్ణ కన్‌స్ట్రక్షన్స్' సీఎండీ ఎస్ఎస్ రెడ్డి ఉన్నారు. డీఎల్ఎఫ్ లిమిటెడ్‌కు చెందిన రాజీవ్ సింగ్ రూ.42,163 కోట్ల సంపదతో మొత్తం జాబితాలోనే అగ్రస్థానం దక్కించుకున్నారు.

### ఉగ్రవాదుల కాల్పుల్లో జశ్వంత్‌రెడ్డి వీరమరణం




జమ్ముకశ్మీర్‌లోని రాజౌరి జిల్లా సుందర్‌బాని సెక్టార్‌లో జులై 8న ఉగ్రవాదులు, సైన్యానికి మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో గుంటూరు జిల్లా బాపట్ల మండలం దరివాద కొత్తపాలెంకు చెందిన జవాన్ జశ్వంత్‌రెడ్డి అమరుడయ్యారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మొత్తం ఇద్దరు సైనికులు మృతి చెందగా వారిలో జశ్వంత్‌రెడ్డి ఒకరు. 2015లో ఆర్మీలో చేరిన జశ్వంత్ ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లో ఇన్‌ఫ్రాంటీ విభాగంలో జవాన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. జశ్వంత్ రెడ్డి కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించింది.

### ఐసీసీ సీఈవో మను సాహ్నీ రాజీనామా

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ సీఈవో మను సాహ్నీ తన పదవికి రాజీనామా చేశారు. గత నాలుగు నెలలుగా సస్పెన్షన్‌లో ఉన్న ఆయనపై అంతర్గత దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జులై 8న ఆయన తన రాజీనామా సమర్పించాడు. ఐసీసీ సీఈవో మను సాహ్నీ రాజీనామాను వెంటనే ఐసీసీ బోర్డు ఆమోదించింది. ఇక తాత్కాలిక సీఈవోగా జియోఫ్ అలార్డైస్‌ను కొనసాగించనుంది.

### బాలీవుడ్ నట దిగ్గజం దిలీప్‌కుమార్ మృతి



ప్రముఖ బాలీవుడ్ దిగ్గజ నటుడు దిలీప్‌కుమార్(98) ముంబయిలో జులై 7న మరణించారు. ఆయన సుమారు 65 సినిమాల్లో నటించారు. విలక్షణ నటనతో భారతీయ సినీ రంగంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న దిలీప్ కుమార్ అసలు పేరు మొహమ్మద్ యూసుఫ్‌ఖాన్. 1922 డిసెంబర్ 11న పాకిస్తాన్‌లో ఉన్న పెషావర్‌లో ఆయన జన్మించారు. 1944లో వచ్చిన 'జ్వార్ భాటా'తో సినీరంగ ప్రవేశం చేసిన ఆయన ఆజాద్, దాగ్, దేవదాస్, మొఘల్-ఎ-ఆజమ్ తదితర చిత్రాల్లో నటించారు.. విషాదాంత కథానాయకుడిగా దిలీప్‌కుమార్ రాణించారు. 1998లో వచ్చిన 'ఖిలా' ఆయన నటించిన చివరి చిత్రం. ఆయన పలు చిత్రాలను



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

నిర్మించడమే కాదు 'కళింగ' చిత్రానికి దర్శకత్వం కూడా వహించారు. ఐదు దశాబ్దాల సినీ ప్రయాణంలో దిలీప్‌కుమార్ ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్నారు.

### ఉత్తర్‌ప్రదేశ్‌లో జడ్పీ ఛైర్‌పర్సన్‌గా ఎంపికైన తొలి తెలుగు మహిళగా శ్రీకళారెడ్డి



తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరానికి చెందిన శ్రీకళారెడ్డి ఉత్తర్ ప్రదేశ్‌లోని జన్పూర్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ నుంచి ఎన్నికయ్యారు. మాజీ ఎమ్మెల్యే కీసర జితేందర్ రెడ్డి కుమార్తె ఈమె. గతంలో కోదాడ నియోజకవర్గ రాజకీయాల్లో పాల్గొన్న శ్రీకళారెడ్డికి ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందిన ధనుంజయ్‌తో వివాహమైంది. అనంతరం బీజేపీలో చేరారు. ఇటీవల అక్కడ జరిగిన పరిషత్ ఎన్నికల్లో పోటీచేసి జడ్పీటీసీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆ తరువాత జాన్పూర్ పరిషత్ ఛైర్‌పర్సన్‌గా ఆమెను ఎన్నుకున్నారు.

### అమెరికాలో ఓపీఎం అధినేతగా కిరణ్ అహూజా



దాదాపు 20 లక్షల మంది అమెరికా ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలను పర్యవేక్షించే 'ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ (ఓపీఎం)' విభాగానికి మహిళా అధినేతగా భారతీయ మూలాలున్న కిరణ్ అహూజా వ్యవహరించ నున్నారు. కిరణ్ అహూజాను ఓపీఎం హెడ్‌గా ఎంపికచేస్తూ అధ్యక్షుడు బైడెన్ గతంలోనే నామినేట్ చేశారు. అయితే, ఈ నామినేషన్‌పై సెనేట్‌లో జూన్ 22న ఓటింగ్ జరిగింది. ఓటింగ్‌లో 50-50 ఓట్లు పడ్డాయి. దీంతో ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ తన నిర్ణయాత్మక ఓటు హక్కును వినియోగించుకున్నారు. కిరణ్‌కు మద్దతుగా ఓటేశారు. దీంతో కిరణ్ పదవి ఖరారైంది.

### భారత్‌కు శరణార్థిగా వచ్చిన చిన్ రాష్ట్ర సీఎం సలాయ్ లియాన్



మయన్మార్‌లోని చిన్ రాష్ట్ర ముఖ్యమంత్రి సలాయ్ లియాన్ లూవాయి భారత్‌లోని మిజోరాంలో శరణార్థిగా రక్షణ పొందు తున్నట్లు అధికారులు ఇటీవల తెలిపారు. ఆయనతో పాటు మొత్తం 9,247 మంది మయన్మార్ పౌరులు మిజోరాంలో శరణార్థులుగా ఉన్నారని పేర్కొన్నారు. మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు జరగడంతో అక్కడ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సామాన్య ప్రజానీకంతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు సరిహద్దులు దాటి భారత దేశంలోకి వచ్చి మిజోరాంలో తలదాచుకుంటున్నారు.

### కెనడా సుప్రీంకోర్టు జడ్జిగా మొహ్మద్ జమాల్



కెనడా సుప్రీంకోర్టుకు భారత మూలాలున్న న్యాయమూర్తి జస్టిస్ మొహ్మద్ జమాల్‌ను కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో నామినేట్ చేశారు. కెనడా సుప్రీంకోర్టుకు నామినేట్ అయిన మొదటి శ్వేతేతర వ్యక్తి జమాల్ కావడం విశేషం. మొహ్మద్ జమాల్ నామినేషన్‌ను హౌస్ ఆఫ్ కామన్స్ జస్టిస్ కమిటీ ఆమోదించాల్సి ఉంది. మొహ్మద్ జమాల్ 2019 నుంచి ఒంటారియో కోర్ట్ ఆఫ్ అప్పీల్ జడ్జిగా వ్యవహరిస్తున్నారు.

### భారతీయ-అమెరికన్ వైద్యులకు కీలక పదవులు

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇద్దరు ప్రముఖ భారతీయ-అమెరికన్ వైద్యులను తన ప్రభుత్వ అధికార యంత్రాంగంలో కీలక స్థానాల్లో నియమించారు. వెస్ట్ వర్జీనియా మాజీ హెల్త్ కమిషనర్ డాక్టర్ రాహుల్ గుప్తాను 'ఆఫీస్ ఆఫ్ ద నేషనల్ డ్రగ్ కంట్రోల్ పాలసీ' తదుపరి డైరెక్టర్‌గా నామినేట్ చేశారు. ప్రఖ్యాత సర్జన్, రచయిత అతుల్ గవాండేను యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్‌లో 'బ్యూరో ఫర్ గ్లోబల్ హెల్త్' అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించారు.

## భారత దిగ్గజ అథ్లెట్ మిల్కా సింగ్ మృతి



దిగ్గజ పరుగుల వీరుడు, ఫ్లయింగ్ సిఖ్‌గా ప్రసిద్ధి చెందిన భారత దిగ్గజ అథ్లెట్ మిల్కా సింగ్ (91) కోవిడ్ అనంతర సమస్యల కారణంగా చండీగఢ్‌లో జూన్ 18న మరణించారు. అవిభాజ్య పంజాబ్‌లోని గోవింద్‌పుర ఆయన స్వస్థలం. మిల్కాసింగ్ తల్లిదండ్రుల్ని దేశవిభజన అనంతరం జరిగిన ఘర్షణల్లో పాకిస్తానీయులు చంపేశారు. 15 ఏళ్ల వయసులో అక్కడ్నుంచి పారిపోయి ఢిల్లీకి వచ్చాడు. శరణార్థి శిబిరాల్లో జీవితం గడిపాడు. మిల్కాసింగ్ 1952లో భారత సైన్యంలో చేరారు. ఆర్మీ నిర్వహించిన పరుగుల పోటీలో మిల్కాసింగ్ ఆరో స్థానంలో నిలిచారు. అనంతరం అథ్లెట్‌గా మారారు. మిల్కా సింగ్ ఆసియా అథ్లెటిక్స్‌లో నాలుగుసార్లు స్వర్ణం నెగ్గారు. 1956 నుంచి 1964 వరకు భారత్ తరఫున ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించిన మిల్కా సింగ్ కామన్వెల్త్ గేమ్స్ (1958-ఇంగ్లండ్)లో 400 మీ. పరుగులో స్వర్ణం నెగ్గిన తొలి భారత అథ్లెట్‌గా రికార్డులకెక్కాడు. అదే ఏడాది టోక్యో ఆసియా క్రీడల్లో 200 మీ., 400 మీ. పరుగులో స్వర్ణ పతకాలు సాధించాడు. కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం గెలిచిన తర్వాత.. తన విజయానికి గౌరవంగా దేశవ్యాప్త సెలవు ప్రకటించాలన్న మిల్కా సింగ్ విజ్ఞప్తిని అప్పటి ప్రధాని నెహ్రూ సంతోషంగా అంగీకరించారు. 1960 రోమ్ ఒలింపిక్స్‌లో 0.1 సెకను తేడాతో 400మీ. ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని కోల్పోయాడు. నాలుగో స్థానానికి పరిమిత మయ్యాడు. 1960లో పాకిస్తాన్‌లో జరిగిన ఇండో-పాక్ స్పోర్ట్స్ మీట్‌లో 200 మీటర్ల పరుగులో మిల్కా సింగ్ పాకిస్తాన్ దిగ్గజ అథ్లెట్ అబ్దుల్ ఖాలిక్‌ను ఓడించి స్వర్ణ పతకం సాధించాడు. దాంతో అప్పటి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ లాహోర్‌లో మిల్కాకు 'ఫ్లయింగ్ సిఖ్' బిరుదును ప్రదానం చేశారు. 1964 జకార్తా ఆసియా క్రీడల్లో మరో రెండు స్వర్ణాలు (400 మీ., 4400 రిలే) సాధించాడు. 1964 ఒలింపిక్స్ తర్వాత మిల్కా క్రీడలకు వీడ్కోలు పలికాడు. ఆయన తన పతకాలన్నింటిని దేశానికే దానం చేశాడు. తొలుత ఢిల్లీ నెహ్రూ స్టేడియంలో ప్రదర్శనకు ఉంచిన వాటిని.. తర్వాత పటియాలాలోని స్పోర్ట్స్ మ్యూజియానికి తరలించారు. 2001లో కేంద్రం ఆయనకు అర్జున అవార్డు ప్రకటించగా.. '40 ఏళ్లు ఆలస్యమైంద'ని పేర్కొంటూ ఆయన తిరస్కరించారు. కేంద్ర ప్రభుత్వం ఆయన్ను 1959లో పద్మశ్రీతో సత్కరించింది. మిల్కా సింగ్ తన కూతురు సోనియా సాన్వాకాతో కలిసి ఆత్మకథ 'ది రేస్ ఆఫ్ మై లైఫ్' రాసుకున్నాడు. దీని ఆధారంగానే 'భాగ్ మిల్కా భాగ్' అనే బాలీవుడ్ చిత్రాన్ని రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా రూపొందించాడు.



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

[illegible]



[illegible]



[illegible]



[illegible]



[illegible]

### యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ సృష్టికర్త మెకాఫీ మృతి



యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ 'మెకాఫీ' సృష్టికర్త జాన్ మెకాఫీ(76) స్పెయిన్‌లో బార్సిలోనా నగర సమీపంలోని జైలులో జూన్ 23న, అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. పన్నుల ఎగవేత కేసులో మెకాఫీను అమెరికాకు అప్పగించవచ్చని స్పెయిన్ జాతీయ కోర్టు తీర్పునిచ్చింది. ఈ కేసులో దోషిగా తేలితే మెకాఫీకి 30 ఏళ్లదాకా జైలు శిక్ష పడే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలోనే ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని అధికారులు చెప్పారు. [illegible] జాన్ మెకాఫీ క్రిప్టో కరెన్సీ ప్రమోటర్‌గానూ వ్యవహరించారు.

## సంక్షిప్త సమాచారం

- భారతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఛైర్మన్‌గా ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారి గిరిధర్ అరమనె నియమితులయ్యారు.
- మైసూరులోని భారతీయ భాషల కేంద్రం డైరెక్టర్‌గా శైలేంద్ర మోహన్ నియమితులయ్యారు. పుణేలోని దక్కన్ కాలేజీలో లింగ్విస్టిక్స్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఆయన మూడేళ్లు ఈ పదవిలో ఉంటారు.
- విశాఖ స్టీల్‌ప్లాంట్ నూతన ఛైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా మెకాన్ సీఎండీ అతుల్ భట్ ఎంపికయ్యారు.
- విజిలెన్స్ కమిషనర్ సురేశ్ ఎన్ పటేల్ తాత్కాలిక కేంద్ర విజిలెన్స్ కమిషనర్ (సీవీసీ)గా నియమితులయ్యారు.
- అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఛైర్మన్‌గా ప్రవాసాంధ్రుడు [illegible] ఎన్నికయ్యారు. ఈ సంఘానికి ఛైర్మన్‌గా ఎన్నికైన తొలి భారతీయుడిగా ఆయన నిలిచారు.
- అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ పదవీకాలాన్ని మరో ఏడాది పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం జూన్ 28న ఆదేశాలు జారీ చేసింది.
- నీతి ఆయోగ్ సీఈఓగా 1980 బ్యాచ్ కేరళ కేడర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అమితాబ్ కాంత్‌ను మరో ఏడాది కొనసాగిస్తూ కేంద్ర నియామకాల కేబినెట్ కమిటీ జూన్ 29న నిర్ణయం తీసుకుంది.
- సంస్కృత భాషలో వెలువడుతున్న ప్రపంచంలోనే ఏకైక దినపత్రికగా పేరున్న 'సుధర్మ' ఎడిటర్ కేవీ సంపత్‌కుమార్ (64) మైసూరులో జూన్ 30న మరణించారు.
- భారతీయ అమెరికన్, ఆరోగ్య విధాన నిపుణురాలు డాక్టర్ మీనా శేషమణికి అమెరికాలో కీలక పదవి లభించింది. జో బైడెన్ ప్రభుత్వం ఆమెను యూఎస్ సెంటర్ ఫర్ మెడికేర్ డైరెక్టర్‌గా నియమించింది.
- భారత సంతతి మహిళ షలీనా డీ కుమార్‌ను మిచిగాన్ తూర్పు ప్రాంత ఫెడరల్ కోర్టు చీఫ్ జడ్జిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నియమించారు.
- తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్‌గా మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మరోసారి నియమితులయ్యారు. ఆయన మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారు.
- అమెరికాలో సంచలనం సృష్టించిన నల్లజాతీయుడు జార్జి ఫ్లాయిడ్ హత్యకు కారణమైన పోలీసు అధికారి డెరెక్ చావిన్‌కు 270 నెలల (సుమారు 22½ సంవత్సరాలు) జైలు శిక్ష విధిస్తూ అమెరికా న్యాయస్థానం తీర్పు వెలువరించింది.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# అవార్డులు

## హిమాన్షుకు డయానా అవార్డు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మనవడు, ఐటీ శాఖ మంత్రి కె. తారక రామారావు(కేటీఆర్) కుమారుడు... హిమాన్షు రావుకు 2021 సంవత్సరానికిగాను ప్రతిష్ఠాత్మక డయానా అవార్డు దక్కింది. గజ్వేల్ నియోజక వర్గంలో గంగాపూర్, యూసుఫ్ ఖాన్ పల్లి గ్రామాల్లో స్వయం సమృద్ధి దిశగా పలు అంశాలపై 'శోమ' పేరుతో హిమాన్షు ఓ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ మేరకు చేపట్టిన పలు కార్యక్రమాలకు గాను హిమాన్షును ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఆహార ఉత్పత్తుల్లో కల్తీ అంశంపై గ్రామీణుల్లో అవగాహన కల్పించడంతో పాటు కల్తీ లేని ఉత్పత్తులను చేయడంలో వాళ్లు స్వాధికారత సాధించే దిశగా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. బ్రిటన్‌లోని 'ప్రిన్స్ ఆఫ్ వేల్స్' ఆధ్వర్యంలోని సంస్థ దివంగత వేల్స్ రాకుమారి డయానా పేరిట నెలకొల్పిన ఈ అవార్డుకు ప్రపంచవ్యాప్తంగా 9 నుండి 25 ఏళ్ల వయస్సు ఉన్న యువత చేసిన సోషల్ వర్క్‌ను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేస్తారు.

### జర్నలిస్ట్ సాయినాథ్‌కు జపాన్ ప్రఖ్యాత 'ఫుకుఓకా గ్రాండ్ ప్రైజ్-2021'



ఆసియా దేశాల సంస్కృతి, వారసత్వాన్ని పాశ్చాత్య దేశాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించే వారికిచ్చే ప్రఖ్యాత 'ఫుకుఓకా గ్రాండ్ ప్రైజ్ 2021' సంవత్సరానికి గాను భారత్‌కు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ పి.సాయినాథ్‌కు లభించింది. గ్రామీణ భారత సంస్కృతిని తన రచనలతో వెలుగులోకి తీసుకొచ్చిన సాయినాథ్ ఈ పురస్కారానికి అర్హుడని జపాన్‌కు చెందిన ఫుకుఓకా పురస్కార కమిటీ ఒక ప్రకటనలో వెల్లడించింది.

### కేరళ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి శైలజకు సీఈయూ ఓపెన్ సొసైటీ ప్రైజ్



కేరళ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి కేకే శైలజకు ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. కరోనా విపత్తు సమయంలో ఆమె చేసిన సేవలకు గాను సెంట్రల్ యూరోపియన్ యూనివర్సిటీ (సీఈయూ) ఓపెన్ సొసైటీ ప్రైజ్-2021కు శైలజ ఎంపికయ్యారు. సీఈయూ 30వ గ్రాడ్యుయేషన్ వేడుకల సందర్భంగా ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సీఈయూ అధ్యక్షుడు మైకేల్ ఇగ్నాటిఫ్ తెలిపారు.

### ఐఐసీటీకి సాంకేతికాభివృద్ధి మండలి జాతీయ పురస్కారం

హైదరాబాద్‌లోని కేంద్ర పరిశోధన సంస్థ సీఎస్ఐఆర్- ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) సాంకేతికాభివృద్ధి మండలి(టీడీబీ) జాతీయ పురస్కారాన్ని దక్కించుకుంటుంది. [illegible] పరిశ్రమలతో పాటు [illegible] రంగంలో ఉపయోగించే [illegible] [illegible] [illegible] అభివృద్ధి చేసినందుకు ఐఐసీటీ ఈ పురస్కారానికి ఎంపికైంది. దేశంలో మరే పరిశోధనాలయాల్లోనూ ఈ ఉత్పత్తుల తయారీ అందుబాటులో లేదు.

### అజహర్ మక్సూసికి ప్రతిష్ఠాత్మక యూకే కామన్వెల్త్ పాయింట్స్ ఆఫ్ లైట్ అవార్డు



హైదరాబాద్ నగరానికి చెందిన యువకుడు అజహర్ మక్సూసికి అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. తమ సేవల ద్వారా సమాజంలో మార్పు తెచ్చేవారికి బ్రిటన్ ప్రభుత్వం అందించే ప్రతిష్ఠాత్మక యూకే కామన్వెల్త్ పాయింట్స్ ఆఫ్ లైట్ అవార్డు అజహర్ మక్సూసికి లభించింది. సామాజిక కార్యకర్త అజహర్ 'సాని వెల్ఫేర్ ఫౌండేషన్' ద్వారా దేశంలోని ఐదు నగరాల్లో ప్రతిరోజూ దాదాపు 1500 మంది నిరుపేదల కడుపును నింపుతున్నారు. 'ఆకలికి మతం లేదు' అన్న నినాదంతో నిస్వార్థ సేవ చేస్తున్నారు.

### సుమితా మిత్రాకి ప్రతిష్ఠాత్మక యూరోపియన్ ఇన్వెంటర్ అవార్డు



వివిధ రంగాల్లో ఆవిష్కరణలు చేసి ఓ సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేసిన వారికి ఏటా అందించే ప్రతిష్ఠాత్మక పురస్కారమైన యూరోపియన్ ఇన్వెంటర్ అవార్డు భారత సంతతికి చెందిన రసాయన శాస్త్రవేత్త సుమితా మిత్రాకు దక్కింది. 'నాన్ యూరోపియన్ పేటెంట్ ఆఫీస్ కంట్రీస్' విభాగం కింద యూరోపియన్ పేటెంట్ ఆఫీస్ (ఈపీఓ) సుమితా మిత్రాకు ఈ అవార్డును అందజేసింది.
దంత వైద్యంలో భాగంగా నానో టెక్నాలజీ ఉపయోగించి డెంటల్ మెటీరియల్స్‌తో ఎంతో మంది దంత సమస్యలకు పరిష్కారం చూపగలిగింది.

### ప్రముఖ భారత ఆర్థికవేత్త కౌశిక్ బసుకు హంబోల్ట్ రీసెర్చ్ అవార్డు



భారత ఆర్థికవేత్త కౌశిక్ బసుకు హంబోల్ట్ రీసెర్చ్ అవార్డు లభించింది. ఈ అవార్డును జర్మనీలోని హంబోల్ట్ యూనివర్సిటీలో [illegible] ప్రదానం చేశారు. కోల్‌కతాకు చెందిన కౌశిక్ బసు 2012-16 నుండి ప్రపంచ బ్యాంకులో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు చీఫ్ ఎకనామిస్ట్‌గా పనిచేశారు. 2009 నుండి 2012 వరకు 3 సంవత్సరాలు భారత ప్రభుత్వానికి ప్రధాన ఆర్థిక సలహాదారుగా పనిచేశారు. అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం 100 మంది ప్రముఖులకు ఈ అవార్డును ఇస్తుంది.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# క్రీడాంశాలు

## వింబుల్డన్ టోర్నమెంట్ టైటిల్ విజేతలుగా ఆష్లే బార్టీ, నొవాక్ జకోవిచ్



ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్
టోర్నమెంట్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఆస్ట్రేలియా
టెన్నిస్ క్రీడాకారిణి ఆష్లే బార్టీ, పురుషుల సింగిల్స్
టైటిల్‌ను సెర్బియా ఆటగాడు నొవాక్ జకోవిచ్
గెలుచుకున్నారు.

- జూలై 10న లండన్‌లో జరిగిన మహిళల
సింగిల్స్ ఫైనల్లో ఆష్లే బార్టీ కరోలినా ప్లిస్కోవా(చెక్ రిపబ్లిక్)పై విజయం
సాధించింది. విజేతగా నిలిచిన బార్టీకి 17 లక్షల పౌండ్లు (రూ. 17 కోట్ల 61
లక్షలు), రన్నరప్ ప్లిస్కోవాకు 9 లక్షల పౌండ్లు (రూ. 9 కోట్ల 32 లక్షలు)
ప్రైజ్‌మనీగా లభించాయి. కెరీర్‌లో తొలి వింబుల్డన్ టైటిల్‌ను బార్టీ
కైవసం చేసుకుంది. గతంలో ఫ్రెంచ్ ఓపెన్ (2019) నెగ్గిన బార్టీకి ఇది
రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్.
- జూలై 11న జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో జకోవిచ్ ఇటలీకి
చెందిన బెరెటినిపై విజయం సాధించాడు. జకోవిచ్‌కు ఈ ఏడాది
ఇది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్. జకోవిచ్‌కు ఇది వరుసగా మూడో
వింబుల్డన్ టైటిల్. మొత్తం మీద కెరీర్‌లో అతడికిది ఆరో వింబుల్డన్.
పురుషుల సింగిల్స్‌లో అత్యధిక గ్రాండ్‌స్లామ్స్ నెగ్గిన రోజర్ ఫెదరర్,
(స్విట్జర్లాండ్) రఫేల్ నాదల్ (స్పెయిన్) (20)ను సమం చేశాడు.
- పురుషుల డబుల్స్ ట్రోఫీని క్రొయేషియా
ద్వయం నికోలా మెక్టిక్, మేట్ పావిక్ కైవసం
చేసుకుంది. జూలై 10న జరిగిన ఫైనల్‌లో
నికోలా మెక్టిక్, మేట్ పావిక్ ద్వయం మార్సెల్
గ్రానోల్లర్స్(స్పెయిన్)-హొరాసియో జెబలోస్
(అర్జెంటీనా) జోడీపై విజయం సాధించింది.
దీంతో వింబుల్డన్ టైటిల్ గెలిచిన మొదటి క్రొయేషియా డబుల్స్ జోడీగా
మెక్టిక్-పావిక్ జోడీ చరిత్ర సృష్టించింది.
- మహిళల డబుల్స్ ఫైనల్లో సువే(తైవాన్)-ఎలిస్ మెర్టన్స్(బెల్జియం)
జోడీ వెరోనికా కుదెర్మెటోవా-ఎలెనా వెస్నినా(రష్యా) ద్వయంపై విజయం
సాధించి వింబుల్డన్ 2021 మహిళల డబుల్స్ టైటిల్‌ని కైవసం
చేసుకుంది.
- భారత సంతతికి చెందిన అమెరికా కుర్రాడు సమీర్ బెనర్జీ వింబుల్డన్
బాలుర సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఫైనల్‌లో అతడు అమెరికాకు
చెందిన విక్టర్ లిలోవ్‌పై విజయం సాధించాడు.
- మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో దేశీరైక్రావ్‌సిక్ (అమెరికా)-నీల్ స్కూప్స్కి
(గ్రేట్ బ్రిటన్) జోడీ జోసాలిస్బరీ (గ్రేట్ బ్రిటన్) హ్యారియెట్ డార్ట్
యూనైటెడ్ కింగ్‌డమ్ ద్వయంపై విజయం సాధించింది.

## ఐసీసీ మొట్టమొదటి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ విజేత న్యూజిలాండ్



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్
(ఐసీసీ) తొలిసారిగా నిర్వహించిన
ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్
(వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్-
డబ్ల్యూటీసీ) లో న్యూజిలాండ్
విజేతగా నిలిచింది. జూన్ 23న
ఇంగ్లండ్‌లోని సౌథాంప్టన్‌లో
జరిగిన ఫైనల్లో కేన్ విలియమ్సన్ సారథ్యంలోని న్యూజిలాండ్ జట్టు 8 వికెట్ల
తేడాతో భారత జట్టును ఓడించి ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ టైటిల్‌ను
కైవసం చేసుకుంది. దీంతో టెస్టు క్రికెట్‌కు ఆదరణ పెంచాలన్న లక్ష్యంతో
అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తొలిసారి నిర్వహించిన డబ్ల్యూటీసీ
టైటిల్‌ను న్యూజిలాండ్ జట్టు అందుకుంది. మ్యాచ్‌లో 7 వికెట్లు తీసిన జేమీసన్
ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. విజేతగా నిలిచిన న్యూజిలాండ్‌కు 16
లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 11 కోట్ల 87 లక్షలు)తోపాటు గద (ట్రోఫీ)
లభించింది. రన్నరప్ భారత జట్టుకు 8 లక్షల డాలర్లు (రూ. 5 కోట్ల 93
లక్షలు) ప్రైజ్‌మనీ దక్కింది. ఈ పోటీల్లో భారత జట్టుకు విరాట్ కోహ్లీ
సారథ్యం వహించగా, న్యూజిలాండ్ జట్టుకు కేన్ విలియమ్సన్ కెప్టెన్‌గా
వ్యవహరించాడు. డబ్ల్యూటీసీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అశ్విన్
నిలిచాడు. 14 మ్యాచ్‌ల్లో అతను 71 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచ టెస్టు
ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక పరుగుల వీరుడిగా ఆస్ట్రేలియా ఆటగాడు లబుషేన్
నిలిచాడు. 13 మ్యాచ్‌ల్లో అతను 1675 పరుగులు చేశాడు. భారత్ తరపున
రహానె (1159) ఎక్కువ పరుగులు చేశాడు.

## కోపా అమెరికా 2021 ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ విజేత అర్జెంటీనా



ప్రతిష్ఠాత్మక కోపా అమెరికా ఫుట్‌బాల్
టోర్నీ టైటిల్‌ను అర్జెంటీనా కైవసం
చేసుకున్నది. బ్రెజిల్‌లోని రియోడిజెనీరో
లోని ప్రఖ్యాత మారకానా స్టేడియంలో
జరిగిన ఫైనల్లో లియోనెల్ మెస్సీ నేతృ
త్వంలోని అర్జెంటీనా ఫుట్‌బాల్ జట్టు
1-0 తేడాతో బ్రెజిల్‌ను ఓడించింది. దీంతో 28 ఏండ్ల తర్వాత కోపా
అమెరికా టోర్నీని అర్జెంటీనా కైవసం చేసుకున్నది. టైటిల్ నెగ్గిన అర్జెంటీనా జట్టు
రూ.48 కోట్లు ప్రైజ్‌మనీ సొంతం చేసుకుంది. ఈ ఏడాది కోపా అమెరికా
టోర్నీ బెస్ట్ ప్లేయర్స్ అవార్డు మెస్సీ, బ్రెజిల్ స్టార్ నేయ్‌మార్ ఇద్దరికీ దక్కింది.
ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు గోల్స్‌తో టోర్నీ టాప్‌స్కోరర్‌గా ఉన్న మెస్సీ.. మరో
ఐదు గోల్స్‌లోనూ కీలక పాత్ర పోషించాడు. అలాగే జూనియర్ ఐదు మ్యాచ్‌ల్లో



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

రెండు గోల్స్‌తో పాటు మూడు అసిస్ట్ సాధించాడు. అర్జెంటీనా చివరిసారిగా 1993లో కోపా అమెరికా కప్‌ను గెలుచుకున్నది. మొత్తంగా ఇప్పటివరకు ఆ జట్టు 15 సార్లు ఈ టైటిల్‌ను సొంతం చేసుకుంది. దీంతో కోపా అమెరికా టోర్నీలో అత్యధిక టైటిళ్లు గెలిచిన జట్టుగా ఉరుగ్వే సరసన నిలిచింది. ఆ జట్టు ఇప్పటివరకూ 15 సార్లు ఈ టోర్నీలో గెలుపొందింది.

### గ్రాండ్‌మాస్టర్ హోదా పొందిన పిన్న వయస్కుడిగా అభిమన్యు మిశ్రా రికార్డు



ప్రపంచ చెస్ చరిత్రలో గ్రాండ్‌మాస్టర్ (జీఎం) హోదా పొందిన అతి పిన్న వయస్కుడి(12 ఏండ్ల 4నెలలు)గా భారత సంతతికి చెందిన అమెరికా చిన్నారి అభిమన్యు మిశ్రా రికార్డు నెలకొల్పాడు. జూన్ 30న వెజెర్‌కెప్కో జీఎం టోర్నీలో భాగంగా తొమ్మిదో రౌండ్‌లో న్యూజెర్సీకి చెందిన అభిమన్యు మిశ్రా 55 ఎత్తుల్లో భారత గ్రాండ్ మాస్టర్ లియోన్ ల్యూక్ మెన్‌డోన్సాపై గెలుపొంది గ్రాండ్‌మాస్టర్ హోదాకు అవసరమైన మూడో జీఎం నార్మ్‌ను దక్కించుకున్నాడు. అభిమన్యు జీఎం హోదా 12 ఏళ్ల 4 నెలల 25 రోజుల వయస్సులో అందుకొని రష్యాకు చెందిన సెర్గీ కర్జాకిన్ (12 ఏళ్ల 7 నెలలు) పేరిట 2002 నుంచి ఉన్న ఈ రికార్డును అధిగమించాడు.

### ఒకే టోర్నీలో మూడు స్వర్ణాలు గెలిచిన తొలి భారతీయ ఆర్చర్‌గా దీపికకుమారి



ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జూన్ 27న ముగిసిన ప్రపంచకప్ స్టేజ్-3 టోర్నమెంట్‌లో భారత మహిళా ఆర్చర్ దీపిక కుమారి ఏకంగా మూడు స్వర్ణ పతకాలు కైవసం చేసుకొని సంచలనం సృష్టించింది. మహిళల రికర్వ్ టీమ్ విభాగంలో, మిక్స్‌డ్ విభాగంలో, వ్యక్తిగత విభాగంలో స్వర్ణాలు నెగ్గి ఒకే ప్రపంచకప్‌లో మూడు స్వర్ణ పతకాలు గెలిచిన తొలి భారతీయ ఆర్చర్‌గా దీపిక కుమారి రికార్డు నెలకొల్పింది. ముందుగా తన భాగస్వాములు అంకిత భకత్, కోమలిక బరిలతో కలిసి మహిళల రికర్వ్ టీమ్ విభాగంలో స్వర్ణ పతకం దక్కించుకున్న దీపిక మిక్స్‌డ్ విభాగంలో తన భర్త అతాను దాస్‌తో కలిసి విజేతగా నిలిచింది. అనంతరం వ్యక్తిగత రికర్వ్ విభాగంలోనూ దీపిక స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. జూన్ 28న ప్రపంచ ఆర్చరీ సంఘం ప్రకటించిన ప్రపంచ ర్యాంకింగ్స్‌లో దీపిక రికర్వ్ వ్యక్తిగత విభాగంలో నంబర్‌వన్ ర్యాంక్‌ను అధిరోహించింది. ఈ టోర్నీకి ముందు మూడో ర్యాంక్‌లో ఉన్న దీపిక తాజా ప్రదర్శనతో రెండు స్థానాలు పురోగతి సాధించి 263.7 పాయింట్లతో 'టాప్' ర్యాంక్‌ను అందుకుంది. ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో దీపిక సాధించిన మొత్తం పతకాల సంఖ్య 35. ఇందులో 11 స్వర్ణాలు, 16 రజతాలు, 8 కాంస్యాలు ఉన్నాయి. 2012లోనే ఆమె నంబర్‌వన్‌గా అవతరించింది.

- జూన్ 26న ప్రపంచకప్ స్టేజ్-3 టోర్నమెంట్‌లో పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో భారత ఆర్చర్ అభిషేక్ వర్మ స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. క్రిస్ షాఫ్ (అమెరికా)తో జూన్ 26న జరిగిన ఫైనల్‌లో అభిషేక్ వర్మ 'షూట్ ఆఫ్'లో బంగారు పతకాన్ని దక్కించుకున్నాడు.

### అన్ని ఫార్మాట్లలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా మిథాలి రాజ్ రికార్డు



అంతర్జాతీయ మహిళా క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా టీమ్‌ఇండియా మహిళా జట్టు కెప్టెన్ మిథాలిరాజ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. జూలై 3న ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో ఆమె 75 నాటౌట్ పరుగులు చేసి అన్ని ఫార్మాట్లలో కలిపి 10,337 పరుగులు సాధించింది. దాంతో ఇంతకుముందు అత్యధిక పరుగులు చేసిన ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ చార్లెట్ ఎడ్వర్డ్స్ 10,273ను మిథాలి రాజ్ అధిగమించింది. కాగా జూలై 6న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రకటించిన మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ మిథాలీ రాజ్‌కి అగ్రస్థానం దక్కింది. గత ర్యాంకింగ్స్‌లో మిథాలీ ఐదో స్థానంలో ఉంది. తాజాగా ఆమె నాలుగు స్థానాలు ఎగబాకి 762 రేటింగ్ పాయింట్లతో 'టాప్' ర్యాంక్‌కు చేరుకుంది. వన్డే కెరీర్‌లో ఆమె నంబర్ వన్ ర్యాంక్‌లో నిలువడం ఇది ఎనిమిదోసారి.

### జావెలిన్ త్రోలో దేవేంద్ర జఝారియా ప్రపంచ రికార్డు



భారత పారాలింపియన్ దేవేంద్ర జఝారియా జావెలిన్ త్రో (ఎఫ్-46)లో ప్రపంచ రికార్డు ప్రదర్శనతో టోక్యో పారాలింపిక్స్ బెర్తు సొంతం చేసుకున్నాడు. జాతీయ ట్రయల్స్‌లో జావెలిన్‌ను 65.71 మీటర్ల దూరం విసిరిన రాజస్థాన్ ఆటగాడు దేవేంద్ర.. తన పేరిటే ఉన్న ప్రపంచ రికార్డు (63.97 మీటర్లు)ను అధిగమించాడు. జఝారియా పారాలింపిక్స్‌లో రెండు స్వర్ణాలు (2004, 2016) గెలిచాడు. మరోవైపు ఆసియా పారా క్రీడల పసిడి పతక విజేతలు అమిత్ కుమార్ సరోహ (డిస్కస్ త్రో, ఎఫ్-51), సందీప్ చౌదరి (జావెలిన్ త్రో, ఎఫ్-44) పారాలింపిక్స్ బెర్తు సాధించారు. ఆగస్టు 24న టోక్యో పారాలింపిక్స్ ఆరంభం కాబోతున్నాయి.

### యూరో 2020 ఫుట్‌బాల్ కప్ విజేత ఇటలీ




యూరో కప్ -2020ను ఇటలీ కైవసం చేసుకుంది. జులై 12న లండన్‌లోని విఖ్యాత వెంబ్లే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఇటలీ జట్టు పెనాల్టీ షూటౌట్‌లో 3-2 తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించింది. విజేతగా నిలిచిన ఇటలీ జట్టుకు కోటి యూరోలు (రూ. 88 కోట్ల 46 లక్షలు), రన్నరప్ ఇంగ్లండ్ జట్టుకు 70 లక్షల యూరోలు (రూ. 61 కోట్ల 91 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి. ఇటలీకిది రెండో యూరో కప్ టైటిల్. 1968లో ఆ జట్టు తొలిసారి గెలిచింది. ఈసారి యూరో కప్‌లో నమోదైన సెల్ఫ్ గోల్స్ - 11. ఓ టోర్నీలో నమోదైన అత్యధిక సెల్ఫ్ గోల్స్ ఇవే.

**అవార్డులు :**

- గోల్డెన్ బూట్ (టోర్నీ టాప్ స్కోరర్) - క్రిస్టియానో రొనాల్డో(4 మ్యాచ్‌ల్లో 5 గోల్స్)
- గోల్డెన్ బాల్ (ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ) - గియాన్‌లుగి డొనరుమా (ఇటలీ గోల్‌కీపర్)
- యంగ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ - పెడ్రి (స్పెయిన్ మిడ్‌ఫీల్డర్)
- స్టార్ ఆఫ్ ది ఫైనల్ - లియోనార్డో బొనుచి (ఇటలీ మిడ్‌ఫీల్డర్)


Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకు పొందిన ఏకైక భారత ఒలింపియన్‌గా అమిత్ పంగాల్



బాక్సింగ్ క్రీడలో భారత బాక్సర్ అమిత్ పంగాల్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ (ఐఓసి)కి చెందిన బాక్సింగ్ టాస్క్ ఫోర్స్ విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో పురుషుల 52 కిలోల ఫ్లై వెయిట్ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇదే హోదాలో టోక్యో ఒలింపిక్స్‌లో బరిలో దిగనున్నాడు. ఈ క్రమంలో అమిత్ మరో ఘనతను సొంతం చేసుకున్నాడు. ప్రపంచ నంబర్ వన్ ర్యాంకు పొందిన ఏకైక భారత ఒలింపియన్‌గా రికార్డు నెలకొల్పాడు. 2021 మే నెలలో జరిగిన ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన షాఖోబిదిన్ జోయిరోవ్ చేతిలో 2-3 తేడాతో ఓటమిపాలైనప్పటికీ అమిత్ ఈ ఘనతను సొంతం చేసుకోవడం విశేషం.

### పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో కార్‌స్టెన్ ప్రపంచ రికార్డు



పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో కార్‌స్టెన్ వార్‌హోమ్ (నార్వే) నూతన ప్రపంచ రికార్డును నమోదు చేశాడు. నార్వే రాజధాని ఓస్లోలో జరిగిన డైమండ్ లీగ్ మీట్‌లో భాగంగా జూలై 1న జరిగిన పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో కార్‌స్టెన్ పోటీని అందరికంటే ముందుగా 46.70 సెకన్లలో పూర్తి చేశాడు. దీంతో 1992 బార్సిలోనా ఒలింపిక్స్‌లో అమెరికా అథ్లెట్ కెవిన్ యంగ్ పేరిట ఉన్న 46.78 సెకన్ల రికార్డును వార్‌హోమ్ అధిగమించాడు.

### భారత ఒలింపిక్ గీతం విడుదల

టోక్యో ఒలింపిక్స్‌లో పోటీపడుతున్న భారత అథ్లెట్ల బృందం కోసం అధికారిక గీతం 'చీర్4ఇండియా'ను క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ జులై 14న విడుదల చేశారు. టోక్యో క్రీడల సందర్భంగా భారత అథ్లెట్లకు మద్దతుగా నిలవాలని దేశ ప్రజలను ఆయన కోరారు. 'చీర్4ఇండియా: హిందుస్తానీ వే' అన్న పేరు గల ఈ గీతాన్ని ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరచగా.. యువ గాయని అనన్య బిర్లా ఆలపించారు.

### ఆస్ట్రియా గ్రాండ్‌ప్రి విజేతగా మాక్స్ వెర్‌స్టాపెన్



ఆస్ట్రియా గ్రాండ్‌ప్రి రేసులో రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ విజేతగా నిలిచాడు. ఆస్ట్రియాలోని స్పీల్‌బర్గ్‌లో జూలై 4న జరిగిన ఈ రేసులో వెర్‌స్టాపెన్ 'పోల్ పొజిషన్' తో రేసును ఆరంభించి నిర్ణీత 71 ల్యాప్‌లను అందరికంటే వేగంగా గంటా 23 నిమిషాల 54.543 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచాడు.

### ఒలింపిక్స్‌కు అర్హత పొందిన భారత తొలి స్విమ్మర్‌గా సాజన్ ప్రకాశ్



భారత్ నుంచి తొలిసారి ఇద్దరు స్విమ్మర్లు టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. 200 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో సాజన్ ప్రకాశ్ బెర్తు సంపాదించగా.. శ్రీహరి నటరాజ్ 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో ఒలింపిక్స్‌కు అర్హత పొందాడు. అర్హత 'ఎ' ప్రమాణం అందుకుని ఒలింపిక్స్‌కు అర్హత పొందిన భారత తొలి స్విమ్మర్‌గా సాజన్ ప్రకాశ్ రికార్డు సృష్టించాడు. ఇటలీ రాజధాని రోమ్‌లో జరుగుతున్న సెట్టి కోలీ ట్రోఫీ ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీలో కేరళకు చెందిన సాజన్ ప్రకాశ్ 200 మీటర్ల బటర్‌ఫ్లై ఈవెంట్‌లో ఈ ఘనత సాధించాడు. తద్వారా ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత పొందాడు. జూన్ 26న జరిగిన 200 మీటర్ల బటర్‌ఫ్లై హీట్‌లో సాజన్ 1ని:56.38 సెకన్లలో గమ్యానికి చేరి అగ్రస్థానాన్ని పొందాడు. ఈ క్రమంలో టోక్యో ఒలింపిక్స్ 'ఎ' అర్హత ప్రమాణం 1ని:56.48 సెకన్లను అధిగమించి ఒలింపిక్ బెర్త్ సంపాదించాడు. ఒలింపిక్స్‌లో ప్రకాశ్ పోటీపడటం ఇది వరుసగా రెండోసారి. 2016 రియో ఒలింపిక్స్‌లో సాజన్ 200 మీటర్ల బటర్‌ఫ్లై ఈవెంట్‌లో ఓవరాల్‌గా 28వ స్థానంలో నిలిచాడు. ఇటలీలోని రోమ్‌లో జరిగిన సెట్టె కోలీ ట్రోఫీలో 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ టైమ్ ట్రయల్‌లో శ్రీహరి ఎ- అర్హత ప్రమాణాన్ని అందుకున్నట్లు ఫినా జూన్ 30న గుర్తించింది.

### టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన తొలి భారత మహిళా స్విమ్మర్‌గా మానా పటేల్



భారత మహిళా స్విమ్మర్ మానా పటేల్ ప్రతిష్ఠాత్మక టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. 'యూనివర్సాలిటీ కోటా' కింద ఆమె ఈ ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుందని భారత స్విమ్మింగ్ సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) జులై 2న ధ్రువీకరించింది. దీంతో ఈ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన తొలి భారత స్విమ్మర్‌గా ఆమె నిలిచింది. అహ్మదాబాద్‌కు చెందిన మానా పటేల్ 100మీ. బ్యాక్‌స్ట్రోక్‌లో ఆ క్రీడల్లో పోటీపడనుంది.

### టోక్యో ఒలింపిక్స్‌కు ద్యుతిచంద్ అర్హత



భారత స్ప్రింటర్ ద్యుతిచంద్ టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ప్రపంచ ర్యాంకింగ్ ఆధారంగా 100 మీటర్లు, 200 మీటర్ల పరుగులలో ఒలింపిక్ బెర్తులు సొంతం చేసుకుంది. ప్రపంచ ర్యాంకింగ్ కోటాలో 100మీ. పరుగులో 22 స్థానాలు, 200 మీ పరుగులో 15 బెర్తులు అందుబాటులో ఉన్నాయి. 100 మీ.లలో 44వ, 200 మీ.లలో 51వ ర్యాంకుల్లో ఉన్న ద్యుతికి సునాయాసంగా ఒలింపిక్ బెర్తులు దక్కాయి.

### ఒలింపిక్స్‌కు ఎంపికైన తొలి ట్రాన్స్‌జెండర్‌గా లారెల్ హబ్బర్డ్



టోక్యోలో జరిగే ఒలింపిక్స్ క్రీడలకు ట్రాన్స్‌జెండర్‌ను ఎంపిక చేశారు. న్యూజిలాండ్‌కు చెందిన లారెల్ హబ్బర్డ్.. ఒలింపిక్స్‌లో పోటీ చేయనున్న తొలి ట్రాన్స్‌జెండర్ కానున్నారు. ఆ దేశ మహిళల వెయిట్ లిఫ్టింగ్ జట్టు కోసం ఆమెను ఎంపిక చేశారు. మహిళల 87 కిలోల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో లారెల్ పోటీ చేయనున్నారు. ట్రాన్స్‌జెండర్‌గా మారకముందు 2013 వరకు హబ్బర్డ్ పురుషుల ఈవెంట్స్‌లో పోటీపడ్డారు. 2015లో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ తన రూల్స్‌ను మార్చింది. ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లు మహిళల కేటగిరీలో పోటీ చేయవచ్చు అని పేర్కొన్నది. టెస్టోస్టిరాన్ హార్మోన్లు తక్కువగా ఉన్నవారు ఆ క్యాటగిరీలో పోటీ చేసే వీలు ఉంటుంది. దీంతో 43 ఏళ్ల లారెల్ తొలిసారి ట్రాన్స్‌జెండర్ కోటాలో ఒలింపిక్స్‌కు ఎంపికైన అథ్లెట్‌గా నిలిచారు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

## టోక్యో ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో పతాకధారులుగా మేరీకోమ్, మన్‌ప్రీత్





టోక్యో ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలో త్రివర్ణ పతాకాన్ని చేతబూని భారత బృందాన్ని నడిపించే అవకాశం దిగ్గజ బాక్సర్ మేరీకోమ్, జాతీయ పురుషుల హాకీ జట్టు సారథి మన్‌ప్రీత్ సింగ్‌లకు దక్కింది. భారత ఒలింపిక్ కమిటీ (ఐఓఏ) జులై 5న వీళ్లిద్దరినీ పతాకధారులుగా ప్రకటించింది. రెజ్లర్ బజ్‌రంగ్ పునియా ముగింపు వేడుకల్లో పతాకధారిగా వ్యవహరిస్తాడు. గత ఒలింపిక్స్ వరకు ఆరంభ వేడుకల్లో ఒక అథ్లెట్‌కే ఈ అవకాశం దక్కింది. అయితే ఈసారి నుంచి పురుషుల్లో ఒకరు, మహిళల్లో ఒకరు పతాకధారిగా ఉండేలా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిబంధనలు మార్చింది. అభినవ్ బింద్రా.. రియో (2016)లో పతాకధారిగా, 2012లో పతకధారిగా రెజ్లర్ సుశీల్‌కుమార్ వ్యవహరించిన విషయం తెలిసిందే.

### టోక్యో ఒలింపిక్స్‌లో భారతబృందానికి స్పాన్సర్‌గా 'ఎంపీఎల్ స్పోర్ట్స్ ఫౌండేషన్'

టోక్యో ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత బృందానికి ప్రధాన స్పాన్సర్‌గా మొబైల్ గేమింగ్ సంస్థ 'ఎంపీఎల్ స్పోర్ట్స్ ఫౌండేషన్' వ్యవహరిస్తుంది. ఈ మేరకు ఎంపీఎల్‌తో దాదాపు ఏడాదిన్నర కాలానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షుడు నరీందర్ బాత్రా జూన్ 17న తెలిపారు. 2022 డిసెంబర్ 31 వరకు ఉండే ఈ ఒప్పందంలో భాగంగా 2022 ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలకు కూడా ఎంపీఎల్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరిస్తుంది. ఒప్పందం ప్రకారం అథ్లెట్లకు స్పోర్ట్స్ కిట్‌ను పంపిణీ చేసే ఆ సంస్థ ఐఓఏకు రూ. 8 కోట్లు చెల్లిస్తుంది.

### టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన అదితి అశోక్



భారత మహిళా గోల్ఫర్ అదితి అశోక్ టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. 'టోక్యో' గేమ్స్‌కు అర్హత పొందిన 60 మంది మహిళా క్రీడాకారిణుల జాబితాను జూన్ 29న అంతర్జాతీయ గోల్ఫ్ సమాఖ్య (ఐజీఎఫ్) విడుదల చేసింది. ఈ జాబితాలో అదితి 45వ స్థానంలో ఉంది. కర్ణాటకకు చెందిన 23 ఏళ్ల అదితికిది వరుసగా రెండో ఒలింపిక్స్. 2016 రియో ఒలింపిక్స్‌లో ఆమె 41వ స్థానంలో నిలిచింది. పురుషుల విభాగంలో భారత్ నుంచి అనిర్బన్ లాహిరి, ఉదయన్ మానె టోక్యో ఒలింపిక్స్ బరిలో ఉన్నారు.

### ఒలింపిక్స్‌లో జూడో క్రీడాంశంలో బరిలోకి దిగనున్న ఏకైక భారత క్రీడాకారిణిగా సుశీలా



భారత జూడో క్రీడాకారిణి సుశీలా దేవి టోక్యో ఒలింపిక్స్ బెర్త్ సంపాదించింది. మణిపూర్‌కు చెందిన సుశీలా దేవి మహిళల 48 కేజీల విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఆసియా కోటాలో 10 బెర్త్‌లు ఉండగా... సుశీలా 989 పాయింట్లతో ఏడో స్థానంలో నిలువడంతో ఒలింపిక్ బెర్త్ ఖరారైంది. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ నుంచి జూడో క్రీడాంశంలో బరిలోకి దిగనున్న ఏకైక క్రీడాకారిణి సుశీలానే కావడం విశేషం.

### జాతీయ ఆన్‌లైన్ అండర్-14 చెస్ ఛాంపియన్‌షిప్ విజేత ప్రణీత్

జాతీయ ఆన్‌లైన్ అండర్-14 చెస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణకు చెందిన ప్రణీత్ ఉప్పల విజేతగా నిలిచాడు. ర్యాపిడ్ చెస్ టైటిల్‌ను అతను కైవసం చేసుకున్నాడు. ఫిడే ఆన్‌లైన్ యూత్, క్యాడెట్ ప్రపంచకప్‌కు సెలక్షన్ ట్రయల్స్‌లో భాగంగా నిర్వహించిన ఈ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 11 రౌండ్లు ముగిసే సరికి అతను 10 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. 2021 మార్చిలో జరిగిన ఆసియా దేశాల కప్ అండర్-14 ఆన్‌లైన్ చెస్ ఛాంపియన్‌షిప్‌లోనూ అతను స్వర్ణ పతకం సొంతం చేసుకున్నాడు.

## సంక్షిప్త సమాచారం

- ఫ్రాన్స్‌లోని లీ కాస్టెలెట్‌లో జూన్ 20న జరిగిన ఫ్రెంచ్ గ్రాండ్‌ప్రి టైటిల్‌ను మాక్స్ వెర్‌స్టాపెన్ కైవసం చేసుకున్నాడు.
- పోర్చుగల్ సాకర్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో ప్రపంచవ్యాప్తంగా ఇన్‌స్టాగ్రామ్‌లో 30 కోట్ల మంది ఫాలోవర్లను కలిగిన తొలి వ్యక్తిగా అరుదైన ఘనతను అందుకున్నాడు. ఈ జాబితాలో రొనాల్డో తర్వాత డబ్ల్యూడబ్ల్యూఈ రెజ్లర్ 'ద రాక్' డ్వేన్ జాన్సన్ (24 కోట్లు), అరియానా గ్రాండె, కైలీ జెన్నర్, సెలీనా గోమెజ్ ఉన్నారు.
- క్రొయేషియాలోని ఒసిజెక్‌లో జూన్ 28న జరిగిన ప్రపంచకప్ షూటింగ్ టోర్నమెంట్‌లో మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో రాహీ సర్నోబత్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.
- టోక్యో క్రీడల్లో పురుషుల ఆర్టిస్టిక్స్ జిమ్నాస్టిక్స్‌లో భారతదేశానికి చెందిన దీపక్ కాబ్రా జడ్జిగా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. తద్వారా ఒలింపిక్స్ జిమ్నాస్టిక్స్‌లో జడ్జిగా వ్యవహరించనున్న తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించనున్నాడు.
- భారత గ్రాండ్‌మాస్టర్ నిహాల్ సరీన్ సెర్బియా ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. జులై 8న బెల్‌గ్రేడ్‌లో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో రష్యా గ్రాండ్‌మాస్టర్ వ్లాదిమిర్ ఫెడోసీవ్‌తో జరిగిన చివరి రౌండ్‌ను 'డ్రా' చేసుకోవడం ద్వారా 7.5 పాయింట్లతో నిహాల్ విజేతగా నిలిచాడు.
- క్రొయేషియా గ్రాండ్ చెస్ టూర్ టోర్నమెంట్‌లో ప్రపంచ మాజీ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ రన్నరప్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో మాక్సిమి లాగ్రెవ్ (ఫ్రాన్స్-23 పాయింట్లు) ఛాంపియన్‌గా నిలిచాడు.
- 2026 ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్‌లో ప్రపంచ ఛాంపియన్‌షిప్ జరగనుండడం ఇది రెండోసారి మాత్రమే. 2009లో హైదరాబాద్ వేదికగా తొలిసారి ఈ టోర్నీని నిర్వహించారు.
- జాతీయ పాఠశాలల అండర్-13 ఓపెన్ చెస్ టోర్నీలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన బాలుడు చిద్విలాస్ సాయి 8.5 పాయింట్లు సాధించి విజేతగా నిలిచాడు. చిద్విలాస్ వచ్చే నెలలో జరిగే ఆసియా స్థాయి పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఆగస్టులో జరిగే ప్రపంచ స్థాయి అండర్-16 ఛాంపియన్‌షిప్‌నకు అర్హత సాధించాడు.



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# వార్తల్లో ప్రదేశాలు

## భారత వైమానిక దళ స్థావరంపై తొలిసారి డ్రోన్లతో ఉగ్రవాదుల దాడి




జమ్మూ శివార్లలోని సత్వారీ ప్రాంతంలో ఉన్న విమానాశ్రయంలోని భారత వైమానిక దళ (ఐఏఎఫ్) స్థావరంపై జూన్ 27న రెండు డ్రోన్లు పేలుడు పదార్థాల (ఐఈడీ)ను జారవిడిచాయి. ఆరు నిమిషాల వ్యవధిలో రెండు తక్కువ తీవ్రత గల బాంబులను డ్రోన్లు వదిలాయి. మొదటి బాంబు దాడిలో ఐఏఎఫ్ స్టేషన్ పైకప్పు ధ్వంసం కాగా, రెండో బాంబు నేలపై పడి పేలింది. ఇద్దరు వాయుసేన సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. యుద్ధ విమానాలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. ఇది ఉగ్రదాడేనని జమ్ముకశ్మీర్ డీజీపీ దిల్‌బాగ్ సింగ్ ప్రకటించారు. వాయుసేన అధికారులు, పోలీసులతో పాటు... ఇతర జాతీయ విచారణ సంస్థలు సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నాయని తెలిపారు. ఈ జంట పేలుళ్లు.. వైమానిక స్థావరంలోని హ్యాంగర్ సమీపంలో జరిగింది. ఈ హ్యాంగర్లలోనే యుద్ధవిమానాలు, హెలికాప్టర్లు ఉంటాయి.

## ప్రపంచంలోనే అత్యంత లోతైన స్విమ్మింగ్ పూల్ ప్రారంభం



దుబాయ్ ప్రభుత్వం 'డీప్ డైవ్ దుబాయ్' పేరుతో ప్రపంచంలోనే అత్యంత లోతైన స్విమ్మింగ్ పూల్‌ను నిర్మించింది. నాద్ అల్ షెబా ప్రాంతంలో నిర్మితమైన ఈ స్విమ్మింగ్ పూల్‌ను దుబాయ్ యువరాజు హమ్‌దాన్ బిన్ మొహమ్మద్ జులై 7న ప్రారంభించారు. ఈ డీప్ డైవ్ దుబాయ్ స్విమ్మింగ్ పూల్ లోతు 60 మీటర్లు (197 అడుగులు). దీనిని ప్రపంచంలోనే అత్యంత లోతైన స్విమ్మింగ్ పూల్‌గా గిన్నిస్ బుక్ గుర్తించింది. ఈ పూల్‌ను ముఖ్యంగా డైవింగ్‌లో శిక్షణ తీసుకునే వారికోసం, నీటి లోతట్టు ప్రాంతాల్లో డైవింగ్ చేసే ఆసక్తి కలిగిన వాళ్ల కోసం ఏర్పాటు చేశారు. ఈ 60 మీటర్ల లోతైన పూల్‌లో 1.4 కోట్ల లీటర్ల నీటిని నింపవచ్చు. ఈ పూల్ లోపల ఓ నగరం కూడా ఉంది. ఓ పూర్తిస్థాయి అపార్ట్‌మెంట్, గ్యారేజ్, ఆర్కేడ్ కూడా ఇందులో ఉన్నాయి.

## యవత్మాల్ జిల్లాలో ఆరు కోట్ల ఏళ్ల నాటి లావా రాతి స్తంభాలు



దాదాపు 6 కోట్ల ఏళ్ల క్రితం భారీ లావా ప్రవాహంతో ఏర్పడిన రాతి స్తంభాలు మహారాష్ట్రలోని యవత్మాల్ జిల్లాలో తాజాగా వెలుగుచూశాయి. మహారాష్ట్రలోని యవత్మాల్ జిల్లా వాని-పాంధరకవ్డా ప్రాంతంలో రోడ్డు నిర్మాణం సమయంలో ఇవి బయల్పడ్డాయి. అగ్నిపర్వతాలు పేలినప్పుడు ఉబికొచ్చే లావా ప్రవాహం.. మార్గమధ్యంలో ఎక్కడైనా నదిలోకి జారినప్పుడు ఒక్కసారిగా చల్లబడుతుంది. పరిమాణం కుదించుకుపోయి షడ్భుజాకార ఘన పదార్థంగా నిలిచిపోతుంది. అదే క్రమంగా రాతి స్తంభాలుగా మారిపోతుంది. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో 7 కోట్ల ఏళ్ల క్రితం సముద్రం ఉండేది. భౌగోళిక మార్పులతో అది మాయమై పశ్చిమ కనుమలు ఉద్భవించాయి. ఆ 6 కోట్ల ఏళ్ల క్రితం యవత్మాల్ ప్రాంతం దట్టమైన అడవులతో ఉండేది. ఆ కాలంలో (క్రెటేషియన్) మరోసారి విపరీతమైన భౌగోళిక మార్పులు సంభవించాయి. పశ్చిమ కనుమల పగుళ్ల నుంచి పొంగిన లావా విదర్భ నుంచి గుజరాత్ వరకు ప్రవహించింది. దీంతో నాటి అడవులు, జీవజాలం అంతా బూడిదైంది.

## కేరళలో 15 జికా వైరస్ కేసుల నమోదు

కేరళ రాష్ట్రం తిరువనంతపురం జిల్లాలో 15 జికా వైరస్ కేసులు బయటపడ్డాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ ప్రకటించింది. జికా వ్యాధి జికా వైరస్ వల్ల వస్తుంది. 1947లో ఉగాండాలోని జికా అడవిలో ఉండే కోతుల్లో కొత్త వైరస్‌ను కనుగొన్నారు. ఆ అడవి పేరుతోనే జికా వైరస్‌గా పేరుపెట్టారు. ఈ వ్యాధి ఎడిస్ ఈజిప్టి, ఎడిస్ అల్బోపిక్టస్ రకం దోమల ద్వారా వ్యాపిస్తుందని గుర్తించారు. 2007లో, 2013లోనూ పలు దేశాల్లో కొన్ని కేసులు బయటపడ్డాయి. తర్వాత వైరస్ మ్యుటేట్ అయి కొత్త వేరియంట్లు వచ్చాయి. 2015-16లో జికా మహమ్మారిగా మారింది. దక్షిణ అమెరికా, ఉత్తర అమెరికా, ఆఫ్రికా ఖండాల్లోని దేశాల్లో ప్రతాపం చూపింది. గర్భిణులకు సంబంధించి మిగతా చాలా రకాల వైరస్‌లతో పోలిస్తే జికా వైరస్ అత్యంత ప్రమాదకరమైనది. ఇది గర్భంలోని శిశువులకు కూడా వ్యాపించి మైక్రోసెఫలీ (మెదడు సరిగా ఎదగదు. తల పైభాగం కుచించుకు పోతుంది), ఇతర సమస్యలకు కారణం అవుతుంది. గర్భిణులు, పిల్లలను కనేందుకు సిద్ధంగా ఉన్న మహిళలు, రెండేళ్లలోపు పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే హెచ్చరించింది.

## చైనా భారీ జల విద్యుత్తు కేంద్రంలో 2 యూనిట్లు ప్రారంభం



ప్రపంచంలోకెల్లా అతిపెద్ద డ్యాం త్రీగోర్జెస్ కన్నా పెద్దదైన మరో భారీ ఆనకట్టను, దానిపై పెద్ద జలవిద్యుత్ కేంద్రాన్ని చైనా నిర్మిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత పెద్ద వాటిలో రెండోదిగా పేర్కొనే బైహెతాన్ జలవిద్యుత్ కేంద్రాన్ని(హైడ్రో పవర్ స్టేషన్) చైనా జూన్ 28న పాక్షికంగా ఆరంభించింది. జులై ఒకటో తేదీన చైనా కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో ఈ రెండు యూనిట్లను ప్రారంభించారు. చైనా నైరుతిలో ఉన్న సిచువాన్, యునాన్ రాష్ట్రాల సరిహద్దుల్లో జిన్షా నదిపై ఉన్న బైహెతాన్ హైడ్రో పవర్ స్టేషన్‌ను మొత్తం16 యూనిట్లతో నిర్మించతలపెట్టింది అక్కడి ప్రభుత్వం. ప్రతి యేటా 16 మిలియన్ కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగల సామర్థ్యంతో వీటి నిర్మాణాన్ని చేపట్టారు. మొత్తం 16 యూనిట్లకుగాను మిగిలిన 14 యూనిట్లను 2022 జులై కల్లా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



# సదస్సులు - సమావేశాలు

## 'టాయ్ కాథోన్-2021' సదస్సు



'టాయ్ కాథోన్-2021' సదస్సు తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సీఎంఆర్‌సెట్ కళాశాలలో జూన్ 22 నుంచి 24వ తేదీ వరకు జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జూన్ 24న జరిగిన చర్చా గోష్ఠిలో పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ సదస్సులో వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. దేశంలో బొమ్మల తయారీ పరిశ్రమను ప్రోత్సహిస్తూ ఈ రంగంలో భారత్ వాటాను పెంచాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. దేశం కోట్లాది రూపాయల విలువైన 80 శాతం బొమ్మలను దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చడం ముఖ్యమన్నారు. ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో సుమారు వంద బిలియన్ డాలర్ల వాటా కాగా భారత్ వాటా 1.5 బిలియన్ డాలర్లు మాత్రమే ఉందన్నారు. టాయ్ కాథోన్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వచ్చిన 17 వేల ఆవిష్కరణలకు గాను 1,567 ఎంపిక చేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి చెందిన 9వ తరగతి విద్యార్థులు వేదిక, స్నేహ, యశ్ అగర్వాల్‌లు తాము రూపొందించిన చక్రవ్యూహ్ గేమ్ గురించి ప్రధాని నరేంద్ర మోడీకి వివరించారు. మహాభారతం స్ఫూర్తితో చక్రవ్యూహ్ బోర్డు గేమ్‌ను రూపొందించారు. టాయ్ కాథోన్‌ను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, మహిళా, శిశు అభివృద్ధి, ఎంఎస్ఎంఈ, డీపీఐఐటీ, వస్త్ర మంత్రిత్వ శాఖ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖతో పాటు ఏఐసీటీఈలు సంయుక్తంగా నిర్వహించాయి. భారతీయ సంస్కృతి, విలువలను పరిచయం చేసే గేమ్స్, వినూత్నమైన ఆట వస్తువుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 'టాయ్ కాథోన్- 2021' పేరుతో జనవరి 5న కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిపుణులు, స్టార్టప్‌లు కలిసి తమ ఆలోచనలను పంచుకోవడం ద్వారా వినూత్నమైన ఆట బొమ్మలు, గేమ్స్ రూపకల్పనకు వీలు కల్పించే కార్యక్రమమే టాయ్ కాథోన్.


### ఎస్‌సీఓ విదేశాంగ మంత్రుల సమావేశం

షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్‌సీఓ) దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జులై 14-15 తేదీల్లో తజికిస్తాన్ రాజధాని దుషాంబేలో జరిగింది. రష్యా, పాకిస్తాన్, చైనా దేశాల విదేశాంగ మంత్రులతో కలిసి భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎనిమిది సభ్య దేశాలు ఉన్న ఎస్‌సీఓ కీలక సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై శంకర్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా ఎదుర్కోవడం, ఉగ్ర సంస్థలకు ఆర్థిక సహకారాన్ని ఆపేయడం ఎస్‌సీఓ తప్పని సరిగా చేయాలన్నారు. ఎస్‌సీఓలో భారత్, చైనా, పాకిస్తాన్, రష్యా, కజకిస్తాన్, కిర్గిజిస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ సభ్యదేశాలుగా ఉన్నాయి.

### 'కొవిన్ యాప్'పై అంతర్జాతీయ సదస్సు

భారత టీకా కార్యక్రమంలో సాంకేతికంగా కీలక పాత్ర పోషిస్తున్న కొవిన్ యాప్‌పై జులై 5న అంతర్జాతీయ సదస్సు(కోవిన్ గ్లోబల్ కాంక్లేవ్) జరిగింది. ఈ కార్యక్రమంలో అఫ్గానిస్థాన్, భూటాన్, గయానా, జాంబియా సహా 142 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ ఈ సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. భారత్‌లో కోవిడ్ వ్యాక్సినేషన్‌కు టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌గా ఉన్న 'కొవిన్' వెబ్‌సైట్/యాప్‌ను ఇక అన్ని దేశాలకు అందుబాటులో ఉండేలా ఓపెన్ సోర్సింగ్ చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ వెల్లడించారు. భారత వ్యాక్సినేషన్‌లో కీలక పాత్ర పోషిస్తున్న 'కొవిన్' అప్లికేషన్‌పై దాదాపు 76 దేశాలు ఆసక్తి చూపిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఆసక్తి గల దేశాలందరికీ ఈ డిజిటల్ సాంకేతికతను ఉచితంగా అందించాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికే అధికారులను ఆదేశించారు. కొవిన్ అప్లికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం జనవరి 16న ప్రారంభించింది. తొలి 4 నెలల్లోనే 20 కోట్ల మంది దీనిలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. జులై 1కి ఈ సంఖ్య 35.4 కోట్ల మందికి చేరుకుంది. కొవిన్ యాప్‌లో మరిన్ని మార్పులు చేయనున్నారు. అంతర్జాతీయ ప్రయాణాలు చేసే వ్యక్తుల సౌలభ్యం కోసం వ్యాక్సినేషన్ ధ్రువ పత్రాలకు పాస్‌పోర్ట్ నంబర్లను జోడించనున్నారు. వ్యాక్సినేషన్ ధ్రువపత్రాల్లో వ్యక్తిగత వివరాలను సవరించుకునే అవకాశాన్నీ కల్పించారు.

### ఐదో వివాటెక్ సదస్సు-2021



ఐదో వివాటెక్ సదస్సు జూన్ 16 నుంచి 19వ తేదీ వరకు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో పాటు ఈయూలోని వివిధ దేశాలకు చెందిన మంత్రులు, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోడీ జూన్ 16న వర్చువల్‌గా ప్రసంగించారు. కోవిడ్ మహమ్మారి నుంచి దేశం క్రమంగా బయటపడుతున్న వేళ.. నష్టపోయిన రంగాలను అవసరమైన మరమ్మతులతో తిరిగి సంసిద్ధం చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. కోవిడ్ కారణంగా ఏడాదిగా అనేక రంగాలు ప్రభావితమైనట్లు తెలిపారు. నిరాశపడకుండా భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే రీతిలో రిపేర్ (పునరుద్ధరిద్దాం), ప్రిపేర్ (సంసిద్ధమవుదాం) అనే రెండు అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. 'వివాటెక్' యూరోప్‌లో జరిగే అతిపెద్దదైన డిజిటల్, స్టార్టప్ కార్యక్రమాల్లో ఒకటి. 2016 నుంచి ప్రతి ఏటా కార్యక్రమాలను పారిస్‌లో జరుపుతున్నారు. కార్యక్రమాన్ని ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ మీడియా గ్రూప్ లెస్ ఇకోస్ ప్రముఖ అడ్వటైజింగ్, మార్కెటింగ్ రంగంలోని ప్రముఖ సంస్థ అయిన పబ్లిసిస్ గ్రూప్‌తో కలిసి నిర్వహించింది.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

# దినోత్సవాలు

## మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం (జూన్ 26)




ప్రపంచవ్యాప్తంగా మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని జూన్ 26న నిర్వహించారు. 2021 ఏడాది దినోత్సవం యొక్క థీమ్ Share Facts on Drugs, Save Lives. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు తెలియజేయడం , అక్రమ రవాణాను అరికట్టడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ప్రపంచవ్యాప్తంగా ది యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యూఎన్ఓడిసి) ఈ రోజున మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. తాజాగా వియన్నాలోని యూఎన్ ఆఫీస్ ఆఫ్ డ్రగ్స్ అండ్ క్రైమ్ జూన్ 24న విడుదల చేసిన ప్రపంచ ఔషధ నివేదిక ప్రకారం గత ఏడాది(2020) ప్రపంచవ్యాప్తంగా 275 మిలియన్ల మంది మాదకద్రవ్యాలను ఉపయోగించగా.. 36 మిలియన్లకు పైగా ప్రజలు మాదకద్రవ్యాల వినియోగ రుగ్మతలతో బాధపడుతున్నారని పేర్కొంది. 15 నుంచి 64 మధ్య వయస్సు ఉన్న వారిలో 5.5 శాతం మంది గత సంవత్సరం ఒక్కసారైనా డ్రగ్స్ ఉపయోగించారని తెలిపింది. అంతేకాకుండా కరోనా వైరస్ మహమ్మారి కాలంలో చాలా దేశాల్లో గంజాయి వాడకం పెరిగిందని ఈ నివేదిక తెలిపింది. ఐక్యరాజ్యసమితి యొక్క జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 7, 1987న చేసిన తీర్మానం 42/112 ద్వారా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది..

## జాతీయ గణాంక దినోత్సవం (జూన్ 29)



జాతీయ గణాంక దినోత్సవాన్ని జూన్ 29న నిర్వహించారు. పి.సి.మహలనోబిస్ జన్మదినమైన జూన్ 29ని జాతీయ గణాంక దినంగా నిర్వహిస్తారు. మహలనోబిస్ 1931లో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌ను కోల్‌కతాలో స్థాపించారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం (డా. బీసీ రాయ్ జయంతి) జూలై 1



జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జూలై 1న నిర్వహించారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ వైద్య సంఘం (ఐఎంఏ) డాక్టర్లను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. కొవిడ్ మహమ్మారిపై పోరాడుతున్న తీరును, ఈ క్రమంలో ఎదురవుతున్న అనుభవాలను అక్షరబద్ధం (డాక్యుమెంటేషన్) చేయాలని వైద్యులకు నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఆ రికార్డులను భద్రపర్చాలని సూచించారు. డాక్టర్ బీదాన్ చంద్రరాయ్ జన్మదినం సందర్భంగా జూలై 1ని ప్రతి ఏటా జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారు.

### ముఖ్యమైన దినోత్సవాలు - జూలై

| | |
|---|---|
| జూలై 1 | - జాతీయ వైద్యుల దినోత్సవం (డా. బీసీ రాయ్ జయంతి)<br>ఆర్కిటెక్ దినోత్సవం |
| జూలై 6 | - ప్రపంచ రేబీస్ దినోత్సవం |
| జూలై 11 | - ప్రపంచ జనాభా దినోత్సవం |
| జూలై 12 | - మలాలా దినోత్సవం |
| జూలై 14 | - ఫ్రెంచి విప్లవ దినోత్సవం (1789) |
| జూలై 15 | - ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం |
| జూలై 18 | - నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం |
| జూలై 20 | - జాతీయ జెండా దత్తత స్వీకరణ దినోత్సవం |
| జూలై 26 | - కార్గిల్ విజయ్ దివస్ |
| తొలి శనివారం | - అంతర్జాతీయ సహకార దినోత్సవం |
| నాలుగో ఆదివారం | - పేరెంట్స్ డే |

## ప్రపంచ జూనోసిస్ దినోత్సవం (జూలై 6)

జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవంగా పాటించారు. 2021 ఏడాది దినోత్సవం యొక్క థీమ్ Let's Break the chain of Zoonotic Transmission ఏటా జూలై 6న ప్రపంచ జూనోసిస్ డేను పురస్కరించుకుని పెంపుడు జంతువులకు ఉచితంగా టీకాలు అందిస్తున్నారు. 1885 జూలై 6న లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త పిచ్చికుక్క కరిచిన ఓ బాలుడికి మొదటిసారిగా వ్యాధి నిరోధక టీకా (రేబిస్) ఇచ్చారు. ప్రయత్నం విజయవంతం కావడంతో అప్పటి నుంచి జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవంగా పాటిస్తున్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం (జూలై 11)



ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జూలై 11న నిర్వహించారు. ఈ ఏడాది దినోత్సవం యొక్క థీమ్ Rights and Choices are the Answer. 1989లో ఐక్యరాజ్య సమితి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. అంతకు ముందు 1987 జూలై 11న ప్రపంచ జనాభా 500 కోట్లు దాటింది. జనాభా విస్ఫోటనం జరుగుతుందని గుర్తించిన ఐక్యరాజ్య సమితి జనాభా పెరుగుదలపై ఫోకస్ కోసం ఈ నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచీ జూలై 11ను ప్రపంచ జనాభా దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

## ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం (జూలై 15)

ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవాన్ని(వరల్డ్ యూత్ స్కిల్ డే) జూలై 15న 'కరోనా తర్వాత యువతలో మిగిలి ఉన్న నైపుణ్యాలు(Reimagining Youth Skills Post-Pandemic)' అనే థీమ్‌తో నిర్వహించారు. యువతకు సరైన శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యం పెంచడం ద్వారా భవిష్యత్తులో వారు ఎంట్రప్రెన్యూర్లుగా, ఉద్యోగస్తులుగా రూపొందించడం వరల్డ్ యూత్ స్కిల్ డే ముఖ్య ఉద్దేశం.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad



కోపా అమెరికా ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ గురించి సరికానిది ?
1. 2021 కోపా అమెరికా కప్‌ను బ్రెజిల్‌ను ఓడించి అర్జెంటీనా గెలుచుకుంది 28 ఏళ్ల తర్వాత.
2. ఈ టోర్నీ బెస్ట్ ప్లేయర్స్‌గా మెస్సీ, నెయ్‌మార్ జూనియర్ ఇద్దరు సంయుక్తంగా నిలిచారు.
3. కోపా అమెరికా టోర్నీలో అత్యధిక టైటిళ్లు గెలిచిన (15 సార్లు) జట్టుగా ఉరుగ్వే సరసన అర్జెంటీనా కూడా చేరింది.
4. లియోనల్ మెస్సీ కెరీర్‌లో ఇదే చివరి ఇంటర్నేషనల్ మ్యాచ్ అర్జెంటీనా తరుపున అత్యధికంగా 4 టైటిళ్లు సాధించిన కెప్టెన్ ఇతనే.

వింబుల్డన్ టోర్నమెంట్-2021 టైటిల్ విజేతలు (మహిళలు, పురుషులు) ఎవరు ?
1. ఆష్లీ బార్టీ (ఆస్ట్రేలియా) నొవాక్ జొకోవిచ్ (సెర్బియా)
2. గార్బైన్ ముగురుజా, రాఫెల్ నాదల్ (స్పెయిన్)
3. సిమోనా హాలెప్ (రొమేనియా), ఆండీ ముర్రే (బ్రిటన్)
4. నవోమి ఒసాకా (జపాన్), రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్)

అంతర్జాతీయ మహిళా క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సరికొత్త రికార్డు సృష్టించింది ఎవరు ?
1. చార్లొట్టే ఎడ్వర్డ్స్ (ఇంగ్లండ్) 2. సుజీబేట్స్ (న్యూజిలాండ్)
3. మిథాలీ రాజ్ (ఇండియా) 4. స్టెఫానీ టేలర్ (వెస్టిండీస్)

ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ గురించి సరికాని అంశం ఏది ?
1. ఐసీసీ తొలిసారి నిర్వహించిన టెస్ట్ ఛాంపియన్ షిప్‌లో ఇండియాపై న్యూజిలాండ్ విజేతగా నిలిచింది.
2. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా జేమీసన్, డబ్ల్యూటీసీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా (14 మ్యాచ్‌ల్లో 71 వికెట్లు) రవిచంద్రన్ అశ్విన్ నిలిచారు.
3. ఈ ఛాంపియన్ షిప్‌లో అత్యధిక పరుగుల వీరుడిగా లబుషేన్ (1675), ఇండియా తరుపున రహానె (1159) నిలిచారు.
4. 2023లో జరగనున్న టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్స్‌కు ముంబయిలోని వాంఖడే స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది.

ప్రపంచ చెస్ చరిత్రలో గ్రాండ్ మాస్టర్ (జీఎం) హోదా పొందిన అతి పిన్న వయస్కుడిగా (12 సం॥రాల 4 నెలలు) ఎవరు నిలిచారు ?
1. అభిమన్యు మిశ్రా 2. సెర్జీ కర్జాకిన్
3. గుకేశ్ దొమ్మరాజు 4. జవొకీర్ సిందరోవ్

పెనాల్టీ షూటౌట్‌లో 3-2 తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించి యూరోకప్-2020ను గెలుచుకున్న దేశం ఏది ?
1. స్పెయిన్ 2. జర్మనీ
3. డెన్మార్క్ 4. ఇటలీ

7. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జరిగిన ప్రపంచకప్ స్టేజ్-3 టోర్నమెంట్‌లో మూడు స్వర్ణ పతకాలు గెలుచుకున్న తొలి భారతీయ ఆర్చర్‌గా ఎవరు రికార్డు నెలకొల్పారు ?
1. అంకితా బకత్ 2. దీపిక కుమారి
3. క్రిష్ణదాస్ 4. ముస్కాన్ కిరార్

8. అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీకి చెందిన బాక్సింగ్ టాస్క్‌ఫోర్స్ విడుదల చేసిన తాజా ర్యాకింగ్స్‌లో పురుషుల 52 కిలోల ఫ్లై వెయిట్ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్ స్థానాన్ని పొందిన ఏకైక భారత ఒలింపియన్ ఎవరు ?
1. వికాస్ క్రిష్ణయాదవ్ 2. శివ థపా
3. అమిత్ పంగాల్ 4. విజేందర్ సింగ్

9. మహిళల వెయిట్ లిఫ్టింగ్‌లో ఈ ఏడాది జరిగే టోక్యో ఒలింపిక్స్‌లో పోటీ చేయనున్న తొలి ట్రాన్స్ జెండర్‌గా గుర్తింపు పొందిన లారెల్ హబ్బర్డ్ ఏ దేశానికి ప్రాతినిథ్యం వహిస్తుంది ?
1. ఆస్ట్రేలియా 2. స్విట్జర్లాండ్
3. న్యూజిలాండ్ 4. అమెరికా

10. స్విమ్మింగ్‌లో ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన ముగ్గురు తొలి భారత స్విమ్మర్లుగా (పురుషుల, మహిళల) రికార్డులకెక్కారు అయితే అందులో లేనివారు ఎవరు ?
1. సాజన్ ప్రకాశ్ 2. సందీప్ సెజ్‌పాల్
3. మానా పటేల్ 4. శ్రీహరి నటరాజ్

11. టోక్యో ఒలింపిక్స్ 2021 ప్రారంభ వేడుకలో భారత త్రివర్ణ పతాకాన్ని చేతబూని భారత బృందాన్ని నడిపించే అవకాశం ఎవరికి లభించింది?
1. మేరీకోమ్, మన్‌ప్రీత్‌సింగ్
2. సీమాపూనియా, అతానుదాస్
3. బజరంగ్‌పునియా, పీ.వి.సింధు
4. ప్రియాంక గోస్వామి, గురుప్రీత్‌సింగ్

12. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ నుంచి జూడో క్రీడాంశంలో బరిలోకి దిగనున్న ఏకైక క్రీడాకారిణి ఎవరు (మణిపూర్‌కి చెందిన ఆమె) ?
1. సుశీలాదేవి 2. గరిమా చౌదరి
3. కల్పనా దేవి 4. రజ్వీందర్ కౌర్

13. 2026లో ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న దేశం ఏది ?
1. భారత్ 2. యూఏఈ
3. అమెరికా 4. చైనా

14. ఆలిండియా రేడియో (ఏఐఆర్) డైరెక్టర్ జనరల్‌గా నియమితులైన నూకల వేణుధర్‌రెడ్డి తెలంగాణలోని ఏ జిల్లాకు చెందిన వ్యక్తి ?
1. వరంగల్ 2. మహబూబాబాద్
3. జగిత్యాల 4. సిద్ధిపేట


Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

15. అంతర్జాతీయ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్‌కు సీఈవో కమ్ ఛైర్మన్‌గా విధులు నిర్వర్తించబోతున్న ప్రముఖ భారతీయుడెవరు ?
1. సుందర్ పిచాయ్ 2. శాంతాను నారాయణన్
3. సత్య నాదేళ్ల 4. రాజీవ్ సూరీ

16. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పడిన తర్వాత ఢిల్లీ క్రీడా విశ్వ విద్యాలయ (ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ) వైస్ ఛాన్సలర్‌గా (వీసీ) నియమితులైన వ్యక్తి ఎవరు ?
1. పీ.టీ. ఉషా 2. అభినవ్ బింద్రా
3. సర్దార్ సింగ్ 4. కరణం మల్లీశ్వరి

17. జతపరుచుము ?

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| 1. ఐరాస సెక్రటరీ జనరల్ | ఎ. గిరిధర్ అరమనె |
| 2. కెనడా సుప్రీంకోర్టు జడ్జి | బి. ఆంటెనియో గుటెరస్ |
| 3. NHAI ఛైర్మన్ | సి. ముక్కామల శ్రీనివాస్ |
| 4. కేంద్ర నిఘా కమిషనర్ | డి. సురేష్ ఎన్ పటేల్ |
| 5. అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఛైర్మన్ | ఇ. మొహమ్మద్ జమాల్ |

సరియైన జవాబును గుర్తించండి?
1. 1-ఎ, 2-సి, 3-డి, 4-బి, 5-ఇ
2. 1-బి, 2-ఇ, 3-సి, 4-ఎ, 5-డి
3. 1-బి, 2-ఇ, 3-ఎ, 4-డి, 5-సి
4. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ

18. క్రింది వానిలో సరికాని వాక్యం ఏది ?
1. ఇటీవల మరణించడంతో అంతర్జాతీయంగా వినబడుతున్న స్టాన్ స్వామి (84) గిరిజన హక్కుల కోసం 3 దశాబ్దాలకు పైగా అలుపెరగకుండా ఉద్యమించారు.
2. యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్ "మెకఫీ" సృష్టికర్త జాన్ మెకఫీ (75) స్పెయిన్‌లో మరణించారు.
3. "ఫ్లయింగ్ సిఖ్"గా పేరు గాంచిన మిల్కాసింగ్ (91) కోవిడ్ అనంతర సమస్యలతో జూన్ 18న చండీగఢ్‌లో మరణించారు.
4. భారతరత్న అవార్డు గ్రహీత దిగ్గజ నటుడు దిలీప్ కుమార్ (100) బెంగళూరులో జూలై 1వ తేదీన మరణించారు.

19. ఉత్తరప్రదేశ్‌లోని జన్పూర్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ నుండి ఎన్నికైన శ్రీకళారెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లాకు చెందిన వ్యక్తి ?
1. కరీంనగర్ జిల్లా గన్నేరువరం 2. సూర్యాపేట జిల్లా నడిగూడెం
3. జనగాం జిల్లా దేవరుప్పుల 4. ములుగు జిల్లా మంగపేట

20. జతపరుచుము ?

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| 1. భారతీయ భాషల కేంద్రం డైరెక్టర్ | ఎ. శైలేంద్ర మోహన్ |
| 2. నీతి ఆయోగ్ సీఈఓ | బి. అమితాబ్ కాంత్ |
| 3. అటార్నీ జనరల్ | సి. కే కే వేణుగోపాల్ |
| 4. విశాఖ స్టీల్ ప్లాంట్ న్యూ ఛైర్మన్ | డి. అతుల్ భట్ |
| 5. తెలంగాణ సాంస్కృతిక సారథి | ఇ. రసమయి బాలకిషన్ |

సరియైన జవాబును గుర్తించండి?
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
2. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
3. 1-బి, 2-ఇ, 3-ఎ, 4-డి, 5-సి
4. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి, 5-ఇ

21. సంస్కృత భాషలో వెలువడుతున్న ప్రపంచంలోనే ఏకైక దిన పత్రికగా పేరున్న "సుధర్మ" పత్రిక ఎడిటర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు ?
1. మూర్తి. వీ. నాయుడు 2. సిద్ధార్థ్ చంద్ర మిశ్రా
3. పగడపు రాజావర్మ 4. కేవీ సంపత్ కుమార్

22. భారత్‌లోని మిజోరాంలో శరణార్థిగా రక్షణ పొందుతున్న మయన్మార్‌లోని చిన్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు ?
1. మయింట్ మౌంగ్
2. ఫ్యోమిన్ థెయిన్
3. సలాయ్ లియన్ లూవాయీ
4. కెట్ అనుగ్

23. అథ్లెట్ మిల్కాసింగ్ గురించి సరికాని వాక్యం ఏది ?
1. పాక్ దిగ్గజ అథ్లెట్ అబ్దుల్ ఖాలిక్‌ను ఓడించడంతో అప్పటి పాక్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ లాహోర్‌లో మిల్కాకు "ఫ్లయింగ్ సిఖ్" బిరుదునిచ్చాడు.
2. కూతురు సోనియా సాన్వాకాతో కలిసి తన ఆత్మకథ "ది రేస్ ఆఫ్ మై లైఫ్" రాసుకున్నాడు.
3. "40 ఏళ్లు ఆలస్యమైందని" 2001లో కేంద్రం ఇచ్చిన అర్జున అవార్డును తిరస్కరించాడు.
4. 1960 రోమ్ ఒలింపిక్స్‌లో 0.1 తేడాతో స్వర్ణం కోల్పోయి రజత పతకం దక్కించుకున్నాడు.

24. ఇప్పటిదాకా 93సార్లు జరిగిన ప్రతిష్ఠాత్మక స్క్రిప్స్ జాతీయ స్పెల్లింగ్-బీ పోటీల చరిత్రలో తొలిసారిగా ట్రోఫీ నెగ్గిన ఆఫ్రికన్ అమెరికన్ ఎవరు ?
1. జైలా అవంట్ గార్డే 2. జేమ్స్ బల్డ్విన్
3. స్టాన్లీ క్రౌచ్ 4. ఆడమ్స్ జాన్

25. గ్లోబల్ అప్రూవల్ రేటింగ్‌పై అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన సర్వేలో వరుసగా తొలి 3 స్థానాల్లో నిలిచిన దేశాధినేతలు ఎవరు ?
1. నరేంద్రమోదీ, ఏంజెలా మెర్కెల్, జోబైడెన్
2. జోబైడెన్, జీజిన్‌పింగ్, యోషిహిదే సుగా
3. మోడీ, బైడెన్, షింజో అబే
4. బోరిస్ జాన్సన్, మోడీ, బైడెన్.

26. హిందూ మహాసముద్రంలో జూన్ 23,24 తేదీల్లో రెండు రోజుల పాటు పి-81, మిగ్ 29కే ఎయిర్‌క్రాఫ్ట్‌లతో పాటు ఇండియన్ నేవీ షిప్స్ కొచి, టెగ్ పాల్గొని ఏ దేశంతో సంయుక్త నౌకాదళ విన్యాసాలు నిర్వహించాయి ?
1. ఫ్రాన్స్ 2. అమెరికా
3. రష్యా 4. చైనా

27. ఇటీవల గుర్తు తెలియని దుండగుల చేతిలో హత్యగావించబడిన జొవెనల్ మోయిస్ ఏ దేశానికి అధ్యక్షుడు ?
1. హైతీ 2. పోర్ట్‌లూయిస్
3. ఘనా 4. కిరిబతి

28. జూన్ 19న వెలువడిన ఎన్నికల ఫలితాలలో ఇరాన్ నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎవరు ఎన్నికయ్యారు ?
1. హసన్ రౌహానీ 2. సయ్యద్ ఇబ్రహీం రైసీ
3. మహ్మద్ అహ్మదినెజాద్ 4. మొహమ్మద్ కాటామీ



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

29. మూడు సంవత్సరాలు వరుసగా మలేరియా కేసులు నమోదు కాకపోతే ఆ దేశం WHO కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ తర్వాత WHO పరిశోధన చేసి ఆ దేశాన్ని మలేరియా రహితంగా ప్రకటిస్తుంది. అయితే ఇటీవల ప్రకటించబడిన మలేరియా రహిత దేశమేది ?

1. స్విట్జర్లాండ్ 2. పాకిస్తాన్
3. చైనా 4. మయన్మార్

30. నేపాల్ పార్లమెంటులో ప్రతినిధుల సభను పునరుద్ధరించిన సుప్రీంకోర్టు, ప్రధానిగా బా[illegible]రి బాధ్యతలను ఎవరికి అప్పగించాలని తీర్పునిచ్చింది ?

1. కేపీ శర్మ ఓలీ 2. షేర్ బహదూర్ దేవ్‌బా
3. పుష్పకుమార్ దహాల్ 4. సుశీల్ కోయిరాలా

31. ఐరాస నివేదిక ప్రకారం ఎఫ్‌డీఐలు 2020లో భారత్‌కు ఎంత మొత్తం లో వచ్చాయి ?

1. 60 బిలియన్ డాలర్లు 2. 64 బిలియన్ డాలర్లు
3. 68 బిలియన్ డాలర్లు 4. 66 బిలియన్ డాలర్లు

32. క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి ?

ఎ. వరల్డ్ ఇన్వెస్ట్‌మెంట్-2021 నివేదికను యూఎన్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ వెలువరించింది. దేశ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ) పరిశ్రమ ఎక్కువ ఎఫ్‌డీఐలను ఆకర్షించినట్లు పేర్కొంది.

బి. దేశంలో 2019తో పోలిస్తే 25% (51 బిలియన్ డాలర్లు) ఎఫ్‌డీఐలు పెరిగినట్లు నివేదిక వెల్లడించింది.

సి. 2020లో అత్యధిక ఎఫ్‌డీఐలను ఆకర్షించిన ప్రపంచ దేశాల్లో భారత్ ఐదో స్థానంలో ఉంది.

డి. ప్రపంచవ్యాప్తంగా 2019తో పోలిస్తే 2020లో ప్రపంచంలో ఎఫ్‌డీఐల విలువ 1.5 ట్రిలియన్ డాలర్ల నుంచి 1 ట్రిలియన్ డాలర్లకు పడిపోయినట్లు పేర్కొంది.

1. 1, 2 మాత్రమే సరియైనవి 2. 3, 4 మాత్రమే సరియైనవి
3. 2,3,4 మాత్రమే సరియైనవి 4. పైవన్నీ సరియైనవి

33. భారతీయులు, భారత కంపెనీల సంపద స్విస్ బ్యాంకుల్లో 2020 చివరి నాటికి ఎంత మొత్తానికి చేరిందని స్విట్జర్లాండ్ సెంట్రల్ బ్యాంక్ (ఎస్‌ఎన్‌బీ) వెల్లడించింది ?

1. 20,700 కోట్లు 2. 25, 700 కోట్లు
3. 27,700 కోట్లు 4. 23,700 కోట్లు

34. అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ బీసీజీ తన నివేదికలో 2020లో భారతీయుల ఆర్థిక సంపద 11 శాతం వృద్ధి చెంది ఎంత మొత్తానికి చేరినట్లు నివేదికలో పేర్కొంది ?

1. 350 లక్షల కోట్లు 2. 300 లక్షల కోట్లు
3. 250 లక్షల కోట్లు 4. 200 లక్షల కోట్లు

35. అంతర్జాతీయ రేటింగ్ సంస్థ ఎస్‌అండ్‌పీ ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరంలో సవరించిన భారత వృద్ధి శాతం ?

1. 7.8 శాతం 2. 11 శాతం
3. 9.5 శాతం 4. 8.7 శాతం

36. [illegible] ప్రతిష్ఠాత్మక [illegible] గ్రాండ్ ప్రైజ్-2021 ఎవరికి లభించింది ?

1. [illegible] 2. [illegible]
3. [illegible] 4. [illegible]

37. క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి ?

ఎ. గ్లోబల్ కార్పొరేట్ టాక్స్ కనీసం 15 శాతం విధించాలన్న ప్రతిపాదనకు ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) సమావేశంలో 130 దేశాలు మద్దతు తెలిపాయి

బి. దీనివల్ల ప్రతి సంవత్సరం అదనపు 150 బిలియన్ డాలర్ల పన్నులు ప్రపంచ దేశాలు పొందుతాయని అంచనా

1. 1 మాత్రమే సరియైనది 2. 2 మాత్రమే సరియైనది
3. పై రెండు సరియైనవే 4. పై రెండు సరియైనవి కావు

38. సెంట్రల్ యూరోపియన్ యూనివర్సిటీ (సీఈయూ) ఓపెన్ సొసైటీ ప్రైజ్ 2021కు ఎంపికైన కేరళ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి ఎవరు ?

1. V.S. శివకుమార్ 2. A.R. మీనన్
3. K.K. శైలజ 4. P.K. శ్రీమతి

39. బ్రిటన్ ప్రభుత్వం అందించే ప్రతిష్ఠాత్మక యూకే కామన్వెల్త్ పాయింట్స్ ఆఫ్ లైట్ అవార్డుకు ఎంపికైన అజహర్ ముఖ్సూసి ఏ రాష్ట్రానికి చెందిన వ్యక్తి ?

1. కేరళ 2. ఉత్తరప్రదేశ్
3. జమ్ము & కాశ్మీర్ 4. తెలంగాణ

40. ప్రతిష్ఠాత్మక దయానా అవార్డు-2021 పురస్కార గ్రహీత హిమాన్షు రావు గంగాపూర్, యూసుఫ్‌ఖాన్ పల్లి గ్రామాల్లో 'శోభ' పేరుతో ఓ ప్రాజెక్టును ప్రారంభించాడు. ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం ఏమిటి ?

1. అత్యుత్తమ పర్యావరణ కార్యక్రమాలు, పర్యావరణ ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం.
2. పరిశుభ్రత, పచ్చదనం పెంపుదలకు సంబంధించిన పలు కార్యక్రమాలను నిర్వహించడం
3. ఆహార ఉత్పత్తుల్లో కల్తీ, కల్తీ లేని ఉత్పత్తులను తయారు చేయడంలో. గ్రామీణుల్లో అవగాహన కల్పించడం
4. గ్రామీణ భారత సంస్కృతిని, వారసత్వాన్ని పాశ్చాత్య దేశాలకు పరిచయం చేయడం.

41. ప్లాస్టిక్ తయారీతో పాటు, ఫార్మా రంగంలోనూ కీలకమైన 2 పదార్థాలను (పీటీబీపీ, పీటీబీటీ) సమర్థంగా తయారు చేయగల పద్ధతిని అభివృద్ధి చేసినందుకు గాను ఏ సంస్థ సాంకేతికాభివృద్ధి మండలి జాతీయ పురస్కారాన్ని దక్కించుకుంది ?

1. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ - హైదరాబాద్
2. సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ-హైదరాబాద్
3. నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్-హైదరాబాద్
4. నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్-హైదరాబాద్

42. కింది వాటిలో సరికానిది ఏది ?

1. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ రూపొందించిన గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ ఇండెక్స్-2020లో టాప్ 10 దేశాల్లో భారత్ 10వ స్థానంలో నిలిచింది.
2. ఆసియా పసిఫిక్ ప్రాంతం పరంగా భారతదేశం ఈ నివేదికలో నాల్గవ ర్యాంక్ సాధించింది.
3. గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ ఇండెక్స్-2019లో భారత్ 47వ ర్యాంకులో ఉంది.
4. నివేదిక ప్రకారం అమెరికా, చైనా, బ్రిటన్ దేశాలు సంయుక్తంగా ప్రథమ స్థానంలో నిలిచాయి.



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

43. కొవిడ్ మహమ్మారి వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆకలితో అలమటించే వారి సంఖ్య ఎంత శాతం పెరిగిందని "వార్షిక ఆహార భద్రత, పౌష్టికాహారం" నివేదిక పేర్కొంది ?

1. 16 శాతం 2. 18 శాతం
3. 20 శాతం 4. 22 శాతం

44. విజ్ఞాన, పర్యావరణ కేంద్రం (సీఎస్ఈ) నివేదిక ప్రకారం నివాసయోగ్యాల నగరాల జాబితాలో ఏ రాష్ట్ర రాజధాని అగ్రస్థానంలో నిలిచింది ?

1. ఢిల్లీ 2. ముంబాయి
3. బెంగళూర్ 4. భువనేశ్వర్

45. క్రింది వాటిలో సరియైనవి ఏవి ?

ఎ. ప్రపంచవ్యాప్తంగా నిమిషానికి 11 మంది ఆకలితో చనిపోతున్నారని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఆక్స్‌ఫామ్ 'ది హంగర్ వైరస్ మల్టిప్లైస్' పేరుతో విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

బి. అఫ్ఘనిస్థాన్, ఇథియోపియా, దక్షిణ సుడాన్, యెమెన్, సిరియా తదితర దేశాల్లో ఆకలి చావులు ఎక్కువగా ఉంటున్నాయని నివేదిక తెలిపింది.

1. 2 మాత్రమే సరియైనది 2. 1 మాత్రమే సరియైనది
3. పై రెండు సరియైనవే 4. పై రెండు సరియైనవి కావు

46. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణానికి గాను 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏ.పీ రాష్ట్రానికి 1.79 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. అయితే వీటి నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎంత ?

1. 70 : 30 2. 60 : 40
3. 50 : 50 4. 55 : 45

47. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల సంస్థ, ఏ.పీ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రెండు "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్-రీసెర్చ్ (ఐడీటీఆర్) లను రాష్ట్రంలో ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు.

1. బసవపురం, ధర్మపురి 2. రుద్రవరం, దుప్పాడు
3. మంకేనుల, సిరియాలపేట 4. డోన్, రాజపులోవ

48. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ప్రభుత్వం ఏటా ఎంత మొత్తం చొప్పున ఆర్థికసాయం అందించనుంది ?

1. రూ॥ 15,000/- 2. రూ॥ 18,750/-
3. రూ॥ 25,000/- 4. రూ॥ 20,750/-

49. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి వ్యాక్సిన్ తయారీ కేంద్రం ఎక్కడ ఏర్పాటు కానుంది ?

1. కోదూరు (అనంతపురం జిల్లా)
2. పీరాపురం (కర్నూలు జిల్లా)
3. బద్వేలు (వైఎస్సార్ కడప జిల్లా)
4. చంద్రగిరి (చిత్తూరు జిల్లా)

50. జిల్లా బ్యాంక కేటగిరిలో దక్షిణ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు నాబార్డు జాతీయ అవార్డు వరించింది ?

1. మంచిర్యాల జిల్లా 2. సిద్దిపేట జిల్లా
3. కరీంనగర్ జిల్లా 4. నిజామాబాద్ జిల్లా

51. కింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి.

ఎ. నూతన మార్గదర్శకాలతో రూపొందించిన వైఎస్సార్ బీమా కార్యక్రమం కింద 750 కోట్ల (2021-22) ప్రీమియం మొత్తాన్ని జులై 1న జగన్ మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తనక్యాంపు కార్యాలయం నుంచి విడుదల చేశారు.

బి. నూతన మార్గదర్శకాల ప్రకారం గతంలో సెర్ప్ విభాగం నోడల్ ఏజెన్సీగా ఉండగా తాజాగా గ్రామ / వార్డు సచివాలయ విభాగం నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది.

1. 1 మాత్రమే సరియైనది 2. 2 మాత్రమే సరియైనది
3. పై రెండు సరియైనవే 4. పై రెండు సరియైనవి కావు

52. కింది వాటిలో సరియైనవి ఏవి ?

ఎ. కేంద్ర విద్యాశాఖ గణాంకాల ప్రకారం జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా అమలుచేస్తున్న "డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ నాలెడ్జ్ షేరింగ్ (దీక్ష) కార్యక్రమం అమలులో ఏ.పీ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

బి. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల విద్యార్థులు, టీచర్లలో పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించే లక్ష్యంతో దీక్ష పోర్టల్‌ను రూపొందించారు.

1. 2 మాత్రమే సరియైనది 2. పై రెండు సరియైనవే
3. 1 మాత్రమే సరియైనది 4. పై రెండు సరియైనవి కావు

53. తన కొత్త అంతరిక్ష కేంద్రం తియాంగాంగ్‌కు ముగ్గురు వ్యోమగాములను తొలి సిబ్బందిగా పంపిన దేశం ?

1. అమెరికా 2. జపాన్
3. చైనా 4. ఇజ్రాయెల్

54. ఒడిశాలోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ చాందీపూర్‌లో విజయవంతంగా పరీక్షించిన అడ్వాన్స్‌డ్ రేంజ్ వెర్షన్ క్షిపణి పేరు ?

1. అభయ్ 2. ప్రహార్
3. ధృవ 4. పినాకా

55. టార్పెడోలు, సముద్ర అంతర్భాగాల్లో దూసుకెళ్లే ఆయుధాల తయారీకి దేశంలోనే తొలిసారిగా "ఎన్విరాన్‌మెంటల్ టెస్ట్ ఫెసిలిటీ సెంటర్" ను ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు ?

1. రత్నగిరి (మహారాష్ట్ర)
2. భారుచ్ (గుజరాత్)
3. విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
4. తూత్తుకుడి (తమిళనాడు)

56. దేశంలోనే తొలిసారిగా పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ "గ్రీన్ రోబోటిక్స్" అభివృద్ధి చేసిన "స్వీయ నియంత్రిత డ్రోన్ విధ్వంసక వ్యవస్థ" పేరు ?

1. శక్తిజాల్ 2. ఇంద్రజాల్
3. మునోస్కోప్ 4. కోలా

57. "డీప్ డైవ్" పేరుతో ప్రపంచంలోనే అత్యంత లోతైన స్విమ్మింగ్ పూల్‌ను ఇటీవల ఏ దేశంలో నిర్మించారు ?

1. దుబాయ్ 2. చైనా
3. ఉత్తర కొరియా 4. రష్యా



Downloaded From : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

58. జమ్మూ శివార్లలోని ఏ ప్రాంతంలో వున్న విమానాశ్రయంలోని భారత వైమానికదళ (ఐఏఎఫ్) స్థావరంపై తొలిసారిగా డ్రోన్లతో ఉగ్రదాడి జరిగింది ?
1. ఉదంపూర్ 2. బఠిండా
3. సియాచిన్ గ్లేసియర్ 4. సత్వారీ

59. కింది వాటిని జతపరచండి.

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| 1. జులై 1 | ఎ. నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం |
| 2. జులై 26 | బి. మలాలా దినోత్సవం |
| 3. జులై 18 | సి. ప్రపంచ జనాభా దినోత్సవం |
| 4. జులై 12 | డి. జాతీయ వైద్యుల దినోత్సవం |
| 5. జులై 11 | ఇ. కార్గిల్ విజయ్ దివస్ |

సరియైన జవాబును గుర్తించండి ?
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
2. 1-డి, 2-ఇ, 3-బి, 4-ఎ, 5-సి
3. 1-డి, 2-ఎ, 3-ఇ, 4-బి, 5-సి
4. 1-డి, 2-ఇ, 3-ఎ, 4-బి, 5-సి

60. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి కరోనా కారణంగా చనిపోతే ఆ కుటుంబ సభ్యులు వీధిన పడకుండా చేయూత ఇచ్చేందుకు జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ(ఎన్‌బీసీఎఫ్‌డీసీ) ఏ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ?
1. నిపుణ్ భారత్ 2. స్మైల్
3. ఆపరేషన్ రోష్నీ 4. ఆపరేషన్-ఖోయా-పాయా

61. భారత్ నెట్ ద్వారా ఎన్ని రాష్ట్రాల్లోని 3.61 లక్షల గ్రామాలకు రూ. 29,432 కోట్లతో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ (ఓఎఫ్‌సీ) బ్రాడ్ బ్యాండ్ కల్పించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది ?
1. 15 2. 17
3. 16 4. 18

62. భారతదేశంలో కోవిడ్ మూడో ఉధృతిని అడ్డుకొనేందుకు వీలుగా దేశంలో వైద్య రంగంలో మౌలిక వసతుల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయల కోవిడ్ అత్యవసర స్పందన ప్యాకేజీ-2ని ప్రకటించింది ?
1. రూ॥ 23,123 కోట్లు 2. రూ॥ 23,132 కోట్లు
3. రూ॥ 23,321 కోట్లు 4. రూ॥ 23,125 కోట్లు

63. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని సహకార వ్యవస్థలు బలోపేతం చేసేందుకు సహకార మంత్రిత్వ శాఖను నూతనంగా ఏర్పాటు చేసారు. అయితే ఆ మంత్రి పదవి చేపట్టిన తొలి వ్యక్తి ఎవరు ?
1. కిషన్‌రెడ్డి 2. ధర్మేంద ప్రధాన్
3. అనురాగ్ సింగ్ ఠాగూర్ 4. అమిత్‌షా

64. కింది వాటిని జతపరచండి.

| దినోత్సవం | థీమ్ |
|---|---|
| 1. ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం | ఎ. Share Facts on Drugs, save lives. |
| 2. మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం | బి. Rights and choices are the answer |
| 3. ప్రపంచ జనాభా దినోత్సవం | సి. Reimagining youth skills post pandemic |
| 4. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం | డి. Let's break the chain of Zoonotic transmission |

సరియైన జవాబును గుర్తించండి?
1. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
2. 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4. 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

65. భారతదేశ వ్యాప్తంగా ఎన్ని అమృత్ పట్టణాల్లో వంద శాతం సురక్షిత నీరు అందించడం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టనున్న జల్‌జీవన్ మిషన్-అమృత్ 2.0 ముసాయిదా మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది ?
1. 800 2. 600
3. 500 4. 700

66. సముద్ర వనరుల సుస్థిర వినియోగానికి వీలుగా రానున్న అయిదు సంవత్సరాలల్లో ఎన్ని కోట్ల రూపాయలను వెచ్చించేందుకు కేంద్ర భూశాస్త్ర మంత్రిత్వశాఖ చేసిన ప్రతిపాదన అయిన "డీప్ ఓషన్ మిషన్‌కు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది ?
1. రూ॥ 4,077 కోట్లు 2. రూ॥ 4,078 కోట్లు
3. రూ॥ 4,088 కోట్లు 4. రూ॥ 4,708 కోట్లు

67. భారతదేశంలో సమగ్ర విద్య, అక్షరాస్యత ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ఉద్దేశించిన ఏ కార్యక్రమాన్ని కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్ నిశాంక్ జులై 5న ప్రారంభించారు ?
1. సాక్షర భారత్-2
2. ఉదాన్-2021
3. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్
4. నిపుణ్ భారత్-2021

68. మనుషులకు స్వచ్ఛమైన ప్రాణ వాయువును అందజేయడంతో పాటు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్న వృక్షాలకు ఏ రాష్ట్ర ప్రభుత్వం "ప్రాణవాయు దేవత పింఛను" పథకంను ప్రకటించింది ?
1. హిమాచల్‌ప్రదేశ్ 2. మిజోరం
3. హర్యానా 4. ఉత్తరాఖండ్

69. ఈ క్రింది వానిలో సరికానిది ఏది ?
1. ఉత్తరాఖండ్ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ ఎమ్మెల్యే పుష్కర్‌సింగ్ ధామీ జులై 4న బాధ్యతలు స్వీకరించారు.
2. ఉత్తరాఖండ్‌లో గడిచిన నాలుగు నెలల్లో ముగ్గురు సీఎంలు మారారు
3. జులై 3న డెహ్రాడూన్‌లో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశం పుష్కర్ సింగ్ ధామీని తమ నూతన నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది
4. డెహ్రాడూన్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ బండారు దత్తాత్రేయ పుష్కర్ సింగ్ ధామీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.



Downloaded From : www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

https://telegram.me/upsc_iassquad Visit at : www.ourstudycircle.in https://telegram.me/upsc_iassquad

70. నాగాలాండ్ రాష్ట్రంను కల్లోల ప్రాంతంగా పేర్కొంటూ రాష్ట్రంలో సాయుధ దళాల (ప్రత్యేక అధికారాలు) చట్టం అమలును ఎన్ని నెలల పాటు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది ?

1. ఆరు నెలలు
2. ఎనిమిది నెలలు
3. ఏడు నెలలు
4. ఐదు నెలలు

71. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారాణాసిలో ఏ దేశ సహకారంతో నిర్మితమైన ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్-రుద్రాక్షను ప్రధాని నరేంద్ర మోడీ జూలై 15న ప్రారంభించారు ?

1. శ్రీలంక
2. అమెరికా
3. జపాన్
4. జర్మనీ

72. జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోని 81.35 కోట్ల మంది పేదలకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున అదనంగా ఉచితా ఆహార ధాన్యాలు పంపిణీ చేసేలా ఏ పథకాన్ని మరో ఐదు నెలల పాటు వర్తింపజేసే ప్రతిపాదనలకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది ?

1. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన
2. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన
3. ప్రధానమంత్రి ఉజ్వల యోజన
4. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన

73. ఈ క్రింది వానిలో సరికానిది ఏది ?

1. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఫాస్ఫేటిక్, పొటాసిక్ (పీఅండ్‌కే) రకం ఎరువులకు పోషకా ధారిత రాయితీ రేట్లను జూన్ 16న నిర్ధారించింది.
2. డీఏపీ (డై అమోనియం ఫాస్ఫేట్) ఎరువుపై సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం రూ॥ 700 పెంచింది.
3. తాజా నిర్ణయం ప్రకారం కిలో నైట్రోజన్ (ఎన్) ఎరువుకు రూ॥18.789, కిలో ఫాస్పరస్(పి)కు రూ॥ 45.323, పొటాష్(కె)కు రూ॥10.116, కిలో సల్ఫర్(ఎస్) ఎరువుకి రూ॥2.374 చొప్పున రాయితీగా అందిస్తారు.
4. కేంద్ర జాబితాలోని ఓబీసీల వర్గీకరణ కోసం జస్టిస్ జి.రోహిణి ఆధ్వర్యంలో ఏర్పాటైన కాలపరిమితిని కేంద్ర కేబినెట్ మరో సంవత్సరం పాటు పొడిగించారు.

74. విద్యుత్తు సరఫరా వ్యవస్థ ఐలోపేతానికి సంస్కరణల ఆధారంగా, ఫలితాల ప్రాతిపదికన డిస్కమ్‌లకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ఎన్ని కోట్ల రూపాయల విలువైన పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది ?

1. రూ॥ 3.02 లక్షల కోట్లు
2. రూ॥ 3.01 లక్షల కోట్లు
3. రూ॥ 3.03 లక్షల కోట్లు
4. రూ॥ 3.04 లక్షల కోట్లు

75. ఈ క్రింది వానిలో సరికానిది ఏది ?

1. ఉత్తరప్రదేశ్ లా కమీషన్ రూపొందించిన ఉత్తరప్రదేశ్ జనాభా (నియంత్రణ, స్థిరీకరణ, సంక్షేమం) బిల్లు-2021 వివరాలను ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విడుదల చేశారు.
2. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 2026 నాటికి రాష్ట్రంలో జననాల రేటును ప్రతివెయ్యి జనాభాకు 2.1 శాతానికి తగ్గించాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
3. ప్రతిపాదిత బిల్లు అమల్లోకి వస్తే ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలుండదు.
4. భారతదేశంలో అత్యాధిక జనాభా కలిగిన రాష్ట్రాల్లో ఉత్తర ప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది.

76. షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో) దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జూలై 14-15 తేదీల్లో ఎక్కడ జరిగింది ?

1. మాస్కో (రష్యా)
2. దుషాంబే (తజికిస్తాన్)
3. న్యూఢిల్లీ (ఇండియా)
4. తాష్కెంట్ (ఉజ్బెకిస్తాన్)

77. 2021 జూన్ 22 నుండి 24 తేదీలలో తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సీఎంఆర్‌సెట్ కళాశాలలో ఏ సదస్సు జరిగింది ?

1. టాయ్ కాథోన్-2021
2. వివా కాథోన్-2021
3. టామ్ కాథోన్-2021
4. సామ్ కాథోన్-2021

78. ఐవో వివాటెక్ సదస్సు-2021, జూన్ 16 నుంచి 19వ తేదీ వరకు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జరిగింది, అయితే ఈ సదస్సును ఏ సంవత్సరం నుండి నిర్వహిస్తున్నారు ?

1. 2015
2. 2014
3. 2013
4. 2016

79. 2021 జూన్ 21న జరిగిన 7వ అంతర్జాతీయ యోగ దినోత్సవం ఇతివృత్తం ఏమిటి ?

1. Yoga For Wellness
2. Yoga For Wealth
3. Yoga With Gurus
4. Yoga For Health-Yoga at Home

80. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏయే జిల్లాల్లో విస్తరించిన శ్రీవెంకటేశ్వర వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని పర్యావరణ సున్నిత మండలంగా ప్రకటిస్తూ కేంద్ర పర్యావరణ, అటవీశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది ?

1. చిత్తూరు, వైఎస్సార్ కడప
2. కడప, కర్నూలు
3. అనంతపురం, కర్నూలు
4. చిత్తూరు, కర్నూలు

81. ఈ క్రింది వానిలో సరికానిది ఏది ?

1. ప్రపంచంలోనే తొలి సారిగా "ఇన్నోవేటివ్ ఫ్లోటింగ్ ఐలాండ్ సిటీ" ని మాల్దీవుల దేశం నిర్మిస్తోంది.
2. నెదర్లాండ్స్‌కు చెందిన "డచ్ డాక్లాండ్స్" అనే సంస్థ ఈ ఫ్లోటింగ్ సిటీ డిజైన్‌ను ప్రతిపాదించింది.
3. "ఇన్నోవేటివ్ ఫ్లోటింగ్ ఐలాండ్ సిటీ"లో ఒక్కో ఇంటిని 3,50,000 డాలర్లకు (రూ॥2.85 కోట్లు) విక్రయించ నున్నారు.
4. భూమి లోపలికి సముద్రపు నీరు చొచ్చుకొచ్చి మడుగులుగా (లాగూన్స్) ఏర్పడిన ప్రదేశం మీద ఈ నగరాన్ని నిర్మించనున్నారు.

82. అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) జూన్ 23న వెల్లడించిన ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా వివిధ రాజకీయ పార్టీలకు 2019-20లో వచ్చిన విరాళాల్లో ఏ పార్టీకి అత్యధికంగా విరాళాలు వచ్చాయి ?

1. తృణమూల్ కాంగ్రెసు
2. కాంగ్రెసు
3. వైయస్ఆర్‌సిపి
4. భారతీయ జనతా పార్టీ

83. వలస కార్మికులకు ప్రయోజనం చేకూర్చే "ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు" పథకాన్ని ఎప్పటికల్లా దేశవ్యాప్తంగా అమలు కావాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది ?

1. 2021 జులై 31
2. 2021 ఆగస్టు 31
3. 2021 అక్టోబర్ 31
4. 2021 డిసెంబర్ 31



Downloaded From : www.ourstudycircle.in

**84.** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000లోని ఏ సెక్షన్ కింద ఇక నుండి ఏ విధమైన కేసులు నమోదు చేయకూడదని కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలను ఆదేశించింది ?

1. సెక్షన్ 124ఏ
2. సెక్షన్ 66ఏ
3. సెక్షన్ 125ఏ
4. సెక్షన్ 65ఏ

**85.** ఈ క్రింది వాటిని జతపరచండి.

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| 1. శర్వానంద సోనోవాల్ | ఎ. ఆరోగ్యశాఖ, రసాయనాలు, ఎరువులు |
| 2. జ్యోతిరాదిత్య సింధియా | బి. క్రీడలు, యువజన వ్యవహారాలు |
| 3. కిషన్ రెడ్డి | సి. ఓడరేవులు, జలరవాణా, ఆయుష్‌శాఖ |
| 4. మన్‌సుఖ్ మాండవీయ | డి. పౌర విమానయాన శాఖ |
| 5. అనురాగ్ సింగ్ ఠాకూర్ | ఇ. పర్యాటక, సాంస్కృతికశాఖ ఈశాన్య ప్రాంత అభివృద్ధి |

సరియైన జవాబును గుర్తించండి?

1. 1-సి, 2-డి, 3-ఇ, 4-బి, 5-ఎ
2. 1-సి, 2-బి, 3-ఇ, 4-ఎ, 5-డి
3. 1-సి, 2-డి, 3-ఇ, 4-ఎ, 5-బి
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ, 5-ఇ

**86.** ఈ క్రింది వానిలో సరికానిది ఏది ?

1. కొత్తగా నియమితులైన కేంద్ర మంత్రుల్లో పశ్చిమ బెంగాల్‌కి చెందిన 35 ఏళ్ల నిశిత్ ప్రమాణిక్ చిన్న వయస్సులోనే కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నాడు.
2. ప్రస్తుతం కేంద్ర మంత్రి మండలిలో మొత్తం మహిళా మంత్రుల సంఖ్య 11కి చేరింది.
3. తాజా మార్పులతో ప్రధానితో కలిపి మొత్తం కేంద్ర మంత్రుల సంఖ్య 80కి చేరింది.
4. కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో 12 మంది కేంద్ర మంత్రులు 2021 జులై 7న జరిగిన మంత్రివర్గ విస్తరణకు ముందు రాజీనామాలు సమర్పించారు.

**87.** భారత సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు (ఎస్‌డీజీ) సంబంధించి, నీతి ఆయోగ్-2020 సంవత్సరానికి గాను విడుదల చేసిన నివేదికలో తెలంగాణ "లైఫ్ ఆన్ ల్యాండ్" విభాగంలో ఎన్నవ స్థానంలో నిలిచింది ?

1. మొదటి స్థానం
2. నాలుగో స్థానం
3. రెండవ స్థానం
4. మూడవ స్థానం

**88.** ఈ క్రింది వాటిని జతపరచండి.

| లిస్ట్-I | లిస్ట్-II |
|---|---|
| 1. కిరణ్ రిజీజు | ఎ. డెయిరీ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ |
| 2. పశుపతి కుమార్ పారస్ | బి. సామాజిక న్యాయం, సాధికారత |
| 3. ధర్మేంద్ర ప్రధాన్ | సి. న్యాయశాఖ |
| 4. డాక్టర్ వీరేంద్ర కుమార్ | డి. విద్య, నైపుణ్యాభివృద్ధిశాఖ, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ |
| 5. పర్షోత్తమ్ రూపాల | ఇ. ఆహారశుద్ధి మంత్రిత్వ శాఖ |

సరియైన జవాబును గుర్తించండి?

1. 1-సి, 2-ఇ, 3-డి, 4-ఎ, 5-బి
2. 1-సి, 2-డి, 3-ఇ, 4-బి, 5-ఎ
3. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి, 5-ఇ
4. 1-సి, 2-ఇ, 3-డి, 4-బి, 5-ఎ

**89.** తెలంగాణ రాష్ట్రంలోనే తొలి "జియో థర్మల్ ప్లాంట్"ను ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు ?

1. రామగుండం, పెద్దపల్లి జిల్లా
2. జైపూర్, మంచిర్యాల జిల్లా
3. పడిగేరు, భద్రాది కొత్తగూడెం జిల్లా
4. వెంకటరావు పేట, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

**90.** ఈ క్రింది వాటిని జతపరచండి.

| లిస్ట్-I | లిస్ట్-II |
|---|---|
| 1. హరియాణా | ఎ. పీఎస్ శ్రీధరన్ పిళ్లై |
| 2. మిజోరం | బి. సత్యదేవ్ నారాయణ్ ఆర్య |
| 3. త్రిపుర | సి. థావర్ చంద్ గహ్లోత్ |
| 4. గోవా | డి. కంభంపాటి హరిబాబు |
| 5. కర్ణాటక | ఇ. బండారు దత్తాత్రేయ |

సరియైన జవాబును గుర్తించండి?

1. 1-ఇ, 2-డి, 3-ఎ, 4-బి, 5-సి
2. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
3. 1-ఇ, 2-సి, 3-బి, 4-ఎ, 5-ఇ
4. 1-ఇ, 2-డి, 3-బి, 4-ఎ, 5-సి

## KEY

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 4 | 2) 1 | 3) 3 | 4) 4 | 5) 1 | 6) 4 | 7) 2 | 8) 3 | 9) 3 | 10) 2 | 11) 1 | 12) 1 | 13) 1 |
| 14) 2 | 15) 3 | 16) 4 | 17) 3 | 18) 4 | 19) 2 | 20) 1 | 21) 4 | 22) 3 | 23) 4 | 24) 1 | 25) 1 | 26) 2 |
| 27) 1 | 28) 2 | 29) 3 | 30) 2 | 31) 2 | 32) 4 | 33) 1 | 34) 3 | 35) 3 | 36) 2 | 37) 3 | 38) 3 | 39) 4 |
| 40) 3 | 41) 1 | 42) 4 | 43) 2 | 44) 3 | 45) 3 | 46) 2 | 47) 4 | 48) 2 | 49) 1 | 50) 3 | 51) 3 | 52) 2 |
| 53) 3 | 54) 4 | 55) 3 | 56) 2 | 57) 3 | 58) 4 | 59) 4 | 60) 2 | 61) 3 | 62) 1 | 63) 4 | 64) 1 | 65) 3 |
| 66) 1 | 67) 4 | 68) 3 | 69) 4 | 70) 1 | 71) 3 | 72) 2 | 73) 4 | 74) 3 | 75) 4 | 76) 2 | 77) 1 | 78) 4 |
| 79) 1 | 80) 1 | 81) 3 | 82) 4 | 83) 1 | 84) 2 | 85) 3 | 86) 3 | 87) 2 | 88) 4 | 89) 3 | 90) 4 | |

Printed, Published by SAYYAD RAJA on behalf of SAEED PUBLICATIONS, Owned by SAEED PUBLICATIONS, Printed at Sri Charan Offset Printers, # 1-178/A, Chikkadpally, Near RTC 'X' Roads, Hyderabad-20, Telangana. Published from : SAEED PUBLICATIONS, Flat No.101, D.M Estate, Street No.8, Himayathnagar, Hyderabad-500029. Editor : SAYYAD RAJA, RNI No. TELTEL/2014/57442.



Downloaded From : www.ourstudycircle.in